# రాజనీతి శాస్త్రం

B.A.,రాజనీతి శాస్త్రం Semester-I


డా. కె. హరిబాబు
సహాయ అచార్యులు
రాజనీతి శాస్త్రం విభాగం
MSN క్యాంపస్
అదికవి నన్నయ విశ్వవిద్యాలయం
రాజమండ్రి

డా.కె.వి.అర్.శ్రీనివాస్
ఫ్యాకల్టీ
రాజనీతి శాస్త్రం విభాగం
అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్, గుంటూరు

డా. ఎ.హరికృష్ణ
అసిస్టెంట్ ప్రొపెసర్
SVRM కళాశాల
నాగారం, గుంటూరు

ప్రొ.కె.రవిశేఖర్
రాజనీతి శాస్త్రం విభాగం
అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్, గుంటూరు



Director

**Dr. NAGARAJU BATTU**

**M.B.A., M.H.R.M., L.L.M., M.Sc. (Phy), M.A. (Soc.), M.Ed., M.Phil., Ph.D.**

**దూర విద్యా కేంద్రము**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.

Ph: 0863-2346222, 2346208, 2346214
08632346259 (Study Material)

E-mail : anucdedirector@gmail.com
Website: www.anucde.info

# B.A. Political Science

Edition: 2021

**Reprint : 2022**

No. of Copies:

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of Distance Education, Acharya Nagarjuna University and this book is meant of limited circulation only.

Published by:

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

Printed at:

## ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతిపథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే A గ్రేడును సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి., మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ., ఎల్.ఎల్.యమ్., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు' అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి మున్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో-ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**
కులపతి
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

**SYLLABUS**

**B.A. POLITICAL SCIENCE**

**FIRST YEAR**

**FIRST SEMESTER**

**(Under CBCS w.e.f. 2020-21)**

**Course-1: INTRODUCTION TO POLITICAL SCIENCE**

**Learning Outcomes:**

On successful completion of the course the students will be able to;

- Recall the previous knowledge about Political Science and understand the nature and scope, traditional and modern approaches of Political Science.
- Understand concepts intrinsic to the study of Political Science.
- Have solid theoretical understanding of Rights and its theories along with the basic aspects of certain political ideologies.
- Apply the knowledge to observe the field level phenomena

| UNIT-I : | INTRODUCTION |
|---|---|
| | 1. Definition, Nature, Scope and Importance of Political Science – Relations with allied disciplines (History, Economics, Philosophy and Sociology) |
| | 2. Approaches to the study of Political Science:<br>Traditional Approaches-Philosophical, Historical.<br>Modern Approaches-BehavioralandSystem Approach. |

| UNIT-II : | STATE |
|---|---|
| | 1. Definition of the State, Elements of the State, Theories of Origin of the State-( Evolutionary and Social Contract). |
| | 2. Concepts of Modern State and Welfare State. |

| UNIT-III : | CONCEPTS OF POLITICAL SCIENCE |
|---|---|
| | 1. Law, Liberty, Equality. |
| | |

| UNIT-IV : | THEORIES OF RIGHTS |
|---|---|
| | 1. Meaning, Nature and Classification of Rights |
| | 2. Theories of Rights. |

| UNIT-V : | POLITICAL IDEOLOGIES |
|---|---|
| | 1. Individualism |
| | 2. Socialism |
| | 3. Idealism |

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| పాఠం- 1. | **రాజనీతి శాస్త్రం అధ్యయన దృక్పథాలు - సాంప్రదాయ - ఆధునిక దృక్పథాలు** | 1.1 - 1.4 |
| పాఠం- 2. | **రాజ్యం - లక్షణాలు** | 2.1 - 2.8 |
| పాఠం- 3. | **రాజ్యావతరణ సిద్ధాంతాలు** | 3.1 - 3.19 |
| పాఠం- 4. | **సంక్షేమ రాజ్యం** (Welfare State) | 4.1 - 4.8 |
| పాఠం- 5 | **శక్తి** | 5.1-5.14 |
| పాఠం- 6 | **అధికారం (Authority)** | 6.1-6.9 |
| పాఠం- 7. | **చట్టబద్ధత (Legitimacy)** | 7. 1 - 7. 1 0 |
| పాఠం- 8. | ఉదారవాదం | 8.1 - 8.7 |
| పాఠం- 9. | వ్యక్తి శ్రేయోవాదం | 9.1 - 9.10 |
| పాఠం- 1 0 | ఆరాచక వాదం | 10.-10.9 |
| పాఠం- 11 | **సామ్యవాదం** | 11.1-11.10 |

# రాజనీతి శాస్త్రం అధ్యయన దృక్పథాలు - సాంప్రదాయ - ఆధునిక దృక్పథాలు

**విషయసూచిక**


1..0 లక్ష్యాలు

1.1 పరిచయం

1.2 దృక్పథం, పద్ధతి, మెళకువ (Technique) ల స్వభావం - అర్థం

1.3 సాంప్రదాయ దృక్పథాలు

1.3.1 తాత్విక దృక్పథం

1.3.2 చారిత్రిక దృక్పథం

1.3.3 న్యాయపర దృక్పథం లేదా చట్టబద్ధ దృక్పథం

1.3.4 సంస్థాగత దృక్పథం


1.0 లక్ష్యము :

ఈ భాగము చదివిన తర్వాత మీరు రాజనీతిశాస్త్ర అధ్యయనానికి గల దృక్పథం అంటే ఏమిటో వివరించగలరు. సాంప్రదాయ, దృక్పథాలు వాటి వివరణను విశదీకరించగలరు.

**1.1 పరిచయం** :

శాస్త్రీయమైన అధ్యయనానికి నిర్దిష్టమైన పద్ధతులు అవసరం. ప్రతి శాస్త్రానికి ఒక అధ్యయన పద్ధతి ఉంటుంది. అధ్యయన పద్ధతి అంటే ప్రధానంగా జ్ఞానాన్వేషణకు ప్రాతిపదికగా ఉండే ఊహలను సూచించే ఒక విధానం. రాజనీతి శాస్త్ర అధ్యయనంలో ఒక ఖచ్చితమైన పద్ధతి అంటూ లేదు. 19వ శతాబ్దం వరకు అనుసరించిన పద్ధతులను సంప్రదాయ పద్ధతులు అనేవారు. 20వ శతాబ్దంలో రాజనీతిలో ప్రవేశపెట్టిన అధ్యయన పద్ధతులను ఆధునిక అధ్యయన పద్ధతులు అంటారు.

**1.2 దృక్పథం, పద్ధతి మరియు మెళకువ (Technique) ల స్వభావము మరియు అర్థము :**

దృక్పథాన్ని ఒక విషయాన్ని గురించి వివరించే విధానము అని నిర్వచించవచ్చు. వివరింపబడ్డ సమస్య మరియు వివరణ యొక్క విస్తరణ చిన్నదిగాని, పెద్దదిగాని (Inclusive or Exclusive) గా వుండవచ్చు. అదే విధము అంతర్విషయమైనదిగా కూడా ఉండవచ్చు. వివరణ ప్రామాణికమైనది లేక అనుభవాత్మకమైనది కావచ్చు. గుణాత్మకము లేక పరిమాణాత్మకము కావచ్చు. దృక్పథంలో వుండే ప్రక్రియను గూర్చి V. Van Dyke ఈ క్రింది విధంగా వివరించారు.

“దృక్పథంలో ప్రమాణాల ఎంపిక వుంటుంది.....ప్రమాణాల సమస్యను ఎంచుకోవటానికి లేక పరిగణనలోనికి తీసుకోవాల్సిన ప్రశ్నలు ఎంచుకోవటానికి ఉంటాయి. అది ప్రశ్నలు లేక (Data) దత్తాంశాన్ని ఏది వుంచాలి లేక దేనిని వదిలి వేయాలి అనే దానిని గూర్చి కూడా తెల్పుతుంది.

పద్ధతి (Method)దృక్పథం కన్నా ప్రవర్ధనము (Magnitude) లోనూ వ్యాప్తి (Range) లోనూ చిన్నది. అది నిర్దిష్టము (Specific) మరియు ఒక ఉపపత్తి (Hypothesis) కు గాని, లేక సోపోథిక (Hypothetical) అభ్యుపగమము (Assumptio

-ns) లను గానీ ఋజువు లేక ఋజువు చేయలేక పోవుటకు చేయుటకు తగిన డేటాను స్వీకరించు విధానము. V. Van Dyke .ఈ విధముగా వ్రాస్తాడు. "క్లుప్తంగా దృక్పథాలు సమస్యలను మరియు తగిన డేటాని ఎంచుకోవడానికి గల ప్రమాణాలను, పద్ధతులు, సేకరించిన డేటాని ఉపయోగించుకునే సంవిధానములు (Proceeders).

**మెళకువ** (Technique):

ఇంకా నిర్దిష్టము మరియు ఒక నిర్దిష్ట ప్రయోజనము / ఉద్దేశ్యములో ఉపయోగించబడేది. అది ఒక అధ్యయనంలో ఏకరూపంగా ( Uniform) వుండనవసరంలేదు.

**సాంప్రదాయ అధ్యయన పద్ధతి** (Traditional Approach):

రాజనీతి శాస్త్ర అధ్యయన పద్ధతుల్లో సాంప్రదాయ అధ్యయన పద్ధతి అత్యంత ప్రాచీనమైనది. సాంప్రదాయ పద్ధతి నైతిక విలువలపై ఆధారపడి వుంటుంది. నీతి సూత్రాలకు, రాజకీయాలకు వ్యత్యాసాలు గుర్తించని సమయంలో ఒక ప్రామాణిక వైఖరిగా సాంప్రదాయ పద్ధతిని ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకున్నది. సాంప్రదాయక పద్ధతులు స్వభావరిత్యా వర్ణణాత్మకంగా ఉండేవి. సాంప్రదాయ అధ్యయన పద్ధతుల్లో ఈక్రింది పేర్కొన్న అధ్యయన పద్ధతులు ప్రాముఖ్యమైనవి.

**తాత్విక దృక్పథం**( Philosophical Approach):

తాత్విక దృక్పథంను నిగమన పద్ధతిని (Deductive Method) అని కూడా అంటారు. రాజనీతి శాస్త్ర అధ్యయన దృక్ప ధాలలో తాత్విక దృక్పథం అత్యంత ప్రాచీనమైనది. నిగమనం అనగా కారణం నుంచి కార్యాన్ని సాధించడం. ఒక సాధారణ సూత్రాని న్ రూపొందించి దానిని వాస్తవాలకు అన్వయం చేయటం తాత్విక దృక్పథము. ఏదేని ఒక రాజకీయ సమస్య పరిష్కారానికి ముందే కొన్ని సూత్రాలను ప్రతిపాదించి వాటి ఆధారంగా ఆ సమస్యలను పరిష్కరించాలని ఈ దృక్పథం వివరిస్తుంది.

తాత్విక దృక్పథంను ప్రాచీన గ్రీకు సమాజాలలో ప్లేటో, అరిస్టాటిల్, మధ్యయుగాల కాలంలో సిసిరో, ఆగస్టిన్, ఆక్వినాస్ లు ఆధునిక కాలంలో హాబ్స్, లాక్, హెగెల్, బొసాంకే, కాంట్ మొదలైనవారు పాటించి ఆయా కాలముల సమాజాల రాజకీయ ప రిణామాలను వివరించారు. ప్లేటో తన రిపబ్లిక్ (Republic) గ్రంథములో తాత్విక ప్రభువులే రాజ్యాన్ని నిర్మించి తద్వారా వాస్తవ రాజ్యాలను అన్వయం చేయడానికి ప్లేటో ప్రయత్నించారు.

**తాత్విక దృక్పథం ( Philosophical Approach):**

అనగా సాధారణ సూత్రం నుంచి దాని పర్యావసానాలకు వెళ్ళి, హేతువాదంలో పరిశీలించడం అని అర్థము. రాజనీతిశాస్త్ర ంలో ఈ అన్వేషణ పద్ధతి మానవ స్వభావానికి సంబంధించిన కొన్ని అనిర్దిష్ట మౌలిక భావాలను ఆధారంచేసుకొని రాజ్యలక్ష్యం దాని స్వభావం మొదలైన వాస్తవ విషయాలను పరిశీలించి తమ సిద్ధాంతాలకు సార్థకతను నిరూపించడానికి ప్రయత్నిస్తారు. ప్రజలు, ప్ర భుత్వాలు ఎలా ప్రవర్తిస్తున్నారు అనే దానికన్నా ప్రజలుఎలా ప్రవర్తించాలి అనేదానిపై తాత్విక దృక్పథం ఎక్కువ ఆసక్తి కనబరుస్తుం ది.

**<u>చారిత్రిక దృక్పథం</u> (Historical Approach)**:

చారిత్రిక దృక్పథం అనగా గతంపై అనగా చరిత్రలో జరిగినదానిని గూర్చి తెలుపుతుంది. రాజనీతిశాస్త్ర అధ్యయన పద్ధతుల్లో చారిత్రిక పద్ధతి చాలా విలువైనది. రాజనీతి శాస్త్ర ప్రయోగాలకు ఆధారము చరిత్ర కాబట్టి, చారిత్రిక పరిశీలనల మీద, అనుభవాలమీద రాజనీతిశాస్త్ర ప్రయోగాలు ఆధారపడి వుంటాయి. వర్ధమాన రాజకీయ ప్రక్రియలను వివరించడానికి, సమస్యలను విశ్లేషించడానికి, సమకాలీన రాజకీయ సంస్థలు పని చేస్తున్న తీరు తెన్నులను పరిశీలించడానికి, చారిత్రక పరిణామాల అధ్యయనం ఎంతో అవసరం. చారిత్రక పద్ధతులకు చారిత్ర సాక్ష్యాధారాలే రాజకీయ సిద్ధాంతానికి ప్రాతిపదిక అవుతుంది. చారిత్ర దృక్పథంను సోక్రటీసు, ప్లేటో, అరిస్టాటిల్, హాబ్స్ వంటి తత్వవేత్తలు తమ సమాజాలను అప్పటి సమకాలిక పరిస్థితులకు అనుగుణంగా ప్రతిస్పందించారు. చారిత్రక దృక్పథము ప్రయోగాత్మక పద్ధతికి అనుబంధంగా వుంటుంది. రాజనీతిశాస్త్రంలో ఎటువంటి మార్పులు ఏర్పడ్డా, వాటికి మూలం చారిత్రకపరిణామాలు మాత్రమే. చారిత్రిక దృక్పథమునకు కొన్ని ప్రత్యేకతలున్నాయి. ఇవి ఆగమన (Inductive ) పద్ధతి క్రిందికి వస్తుంది.. కొన్ని ప్రత్యేక అంశాలను చరిత్రద్వారా అధ్యయనం చేసి సాధారణ భావాలను రూపొందించి వాటిని వాస్తవ పరిస్థితులకు అన్వయించి తద్వారా సిద్ధాంతీకరించడం చారిత్రిక దృక్పథం అంటారు.

రాజనీతి తత్వవేత్తలైన సబైన్, డన్నింగ్ వంటి రచయితలు ఆగమన పద్ధతిని తమ రచనలో అనుసరించారు. కమ్యూనిజం మూల పురుషుడు కారల్‌మార్క్స్ చరిత్రను అధ్యయనం చేసి నూతన సిద్ధాంత ప్రక్రియలను రూపొందించాడు. మార్క్స్ అభిప్రాయంలో చారిత్రక పద్ధతి ఒక సమగ్రమైన పద్ధతిగా ఉండేది.

చారిత్రిక దృక్పథంను మాంటెస్క్యూ, కారల్‌మార్క్స్, హెన్రిమెయిన్, సిలే, ఫ్రిమాన్, లాస్కీ, సబైన్, డన్నింగ్ వంటివారు తమరచనలో అనుసరించారు.

చారిత్రిక దృక్పథంలో కొన్ని బలహీనతలు లేకపోలేదు. జేమ్స్‌బ్రైస్ చెప్పినట్లు ఈ పద్ధతి రాజకీయ సంఘటనల విలువలను గుర్తించలేని, మంచి చెడును స్పష్టంగా నిర్ధారణ చేయలేదని విమర్శించాడు. అంతేగాకుండా చారిత్రిక దృక్పథంకు కొన్ని పరిమితులు వున్నాయి. ముఖ్యంగా సమకాలిన పరిస్థితుల అవగాహన గతంలోని అనుభవాలను ఆధారంగా చేసుకుని వాటి మీద సంపూర్ణంగా ఆధారపడటం సరికాదు. వర్తమాన సమస్యల పరిష్కారం గత నిర్ణయాల అనుభవాల ఆదారముగా చేయలేము. ప్రతియుగానికి ప్రత్యేక రాజకీయ సమస్యలు ఉంటాయి. అయినప్పటికీ రాజనీతిశాస్త్ర అధ్యయనంలో చారిత్రిక దృక్పథం అనుసరణ ఇంకా కొనసాగుతూనే ఉంది.

**<u>చట్టబద్ధమైన లేదా న్యాయపరమైన దృక్పథం</u> (Legal or Judicial Approach)**

రాజ్యాన్ని ఒక సాంఘిక సంస్థగా న్యాయ శాస్త్రజ్ఞులు భావించారు. రాజ్యం ఒక అధికార జనిత న్యాయసూత్రాల సమ్మేళనమని న్యాయశాస్త్ర పండితులు భావించారు. రాజకీయ సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన లేదా న్యాయపరమైన అంశాల ఆధారంగా రాజ్యాంగపరమైన పరిధిలో పరిష్కార మార్గాలను ఈ పద్ధతి అన్వేషిస్తుంది. చట్టం లేదా న్యాయ సూత్రాల ఆధారంగానే ప్రతిసమస్యకు పరిష్కారం జరగాలని ఈపద్ధతి తెలియచేస్తుంది. రాజకీయ సంస్థలు లేదా పౌరుల రాజకీయ చర్యలను వాటి పర్యవసానాలను న్యాయకోణంలో నుంచి విశ్లేషిస్తుంది.

రాజనీతి శాస్త్ర అధ్యయనం దేశంలోని న్యాయసూత్రాలు, న్యాయపాలన, స్వేచ్ఛా, సమానత్వాలు సామరస్యస్థితి , ఉనికితో ముడిపడి ఉంటుంది. ఆధునిక యుగ ప్రారంభ దశలో బోడిన్, హ్యూగో గ్రోషియస్, థామస్ హాబ్స్ న్యాయశాస్త్ర దృక్పథ ంను విరివిగా ఉపయోగించారు. వారు వివరించిన అంశాలలో సార్వభౌమాధికారం ముఖ్యమైన అంశం. రాజకీయ సంస్థల విశ్లేషణ కు ఈ దృక్పథము అంతగా ఉపకరించదు. రాజకీయ సంస్థల నిర్మాణము నిర్వహణలను ప్రభావితం చేసే అంశాలు మరెన్నో వుండ డమే దానికి గల ప్రధానకారణము. న్యాయం ప్రజల జీవితంలో ఒక అంశం మాత్రమే.

**<u>సంస్థాగత దృక్పథం</u> (Institutional Approach):**

రాజనీతి శాస్త్రం ఆవిర్భావం నుంచి రెండవ ప్రపంచ యుద్ధం వరకు అనేక మంది తత్వవేత్తలు విరివిగా అనుసరించిన అ ధ్యయన దృక్పథము సంస్థాగత దృక్పథము. రెండవ ప్రపంచ యుద్ధము కంటే ముందు రాజనీతి శాస్త్ర అధ్యయనం రాజ్యం, ప్రభు త్వం, రాజ్యాంగాలు, చట్టపరమైన సంస్థలు మొదలైన వాటిపైనే జరుగుతూ ఉండేది. సంప్రదాయక రాజనీతి శాస్త్రవేత్తల అభిప్రా యంలో రాజనీతి శాస్త్ర అధ్యయనమంతా రాజ్యానికి, ప్రభుత్వానికి సంబంధించినదే. ప్రభుత్వ అంగాలు అయిన శాసన, కార్యనిర్వా హక, న్యాయశాఖల అధ్యయనంను సంస్థాగత అధ్యయనంగా చెప్పుకోవచ్చు. మరొక విధంగా చెప్పాలంటే లాంచన, లాంచనేతర స ంస్థలు, రాజకీయ - రాజకీయేతర సంస్థలు ఆధారంగా అధ్యయనం కొనసాగడాన్నే సంస్థాగత దృక్పథం అంటారు.

సంప్రదాయ సంస్థలు అయిన రాజ్యం, ప్రభుత్వం, ప్రభుత్వాంగాలు రాజకీయ పార్టీలు, ప్రభావ వర్గాలు మొదలైన వాటి తోపాటు కులం, మతం, భాష, జాతి, తెగలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజంలోని అనేక సంస్థలు అధ్యయనానికి ప్రాధా న్యత ఇచ్చి ఆయాసంస్థలు రాజకీయప్రక్రియలో ఏవిధమైన క్రియాశీలక పాత్రను కలిగి వున్నాయి అనే విషయాలను సంస్థాగత దృక్పథం వివరిస్తుంది వాల్టర్ బేజ్ హాట్, హెర్మాన్, లాస్కీ, జేమ్స్ బ్రైస్‌ల రచనలు ఈ వైఖరికి మంచి ఉదాహరణలు. సంస్థాగత దృక్పథము పరిధి చాలా సంకుచితమైనది. రాజకీయ వ్యవస్థలో కీలకపాత్రను నిర్వహించే వ్యక్తులకు ఈపద్ధతి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వదు. కేవలం సంస్థలను విశ్లేషించడంలోనే ఈ దృక్పథం తృప్తిపడుతుంది. అందువల్ల అనేక ఆధునిక పద్ధతులు ఆవిర్భవించడం లో సంస్థాగత అధ్యయన దృక్పథం ప్రాముఖ్యం తగ్గింది. ఈ పద్ధతి అంతర్జాతీయ రాజకీయాలను అలక్ష్యం చేస్తుంది.

<u>1.4 మాదిరి ప్రశ్నలు</u>

1. రాజనీతి శాస్త్ర అధ్యయన దృక్పథాలు అయిన సంప్రదాయ దృక్పథాలను వివరించుము

2. సంప్రదాయ దృక్పథాలు అయిన తాత్విక, చారిత్రక దృక్పథాలను వివరించుము,

**1.5 - చదువ తగిన గ్రంథాలు:-**

1. Friedrich, C.J: Authority

2. Laski, H.J: Authority of the Modern State.

3. Dhal, R.A: Modern Political Analysis.

# Elements of the State
# రాజ్యం - లక్షణాలు


2.0 లక్ష్యము (Objective)

2.1 పరిచయం (Introduction)

2.2 రాజ్యం - నిర్వచనము (State - Definitions)

2.3 ఆధునికరాజ్యం - లక్షణాలు (Modern State – Characteristics)

2.3.1. ప్రజలు

2.3.2 ప్రదేశం / భూభాగం

2.3.3. ప్రభుత్వం

2.3.4. సార్వభౌమాధికారం

2.3.5. అంతర్జాతీయ గుర్తింపు

2.4 ముగింపు

2.5 ప్రశ్నలు

2.6 చదువ వలసిన గ్రంధాలు Reading book


**2.0 లక్ష్యము** (Objective):

ఈ పాఠ్యభాగం అధ్యయనం అనంతరము విద్యార్థులు రాజ్యం అనగానేమి, దాని అర్థము, నిర్వచనములు, రాజ్యం ప్రావ ఖ్యత లక్షణాలు గురించి అవగాహన చేసుక్సని ఆదునిక రాజ్యం స్వరూప స్వభావాలను అవగాహన / అర్థం చేసుకోగలరు.

**2.1 పరిచయం** (Introduction):

రాజనీతిశాస్త్ర ఆవిర్భావము నుంచి రాజ్యం అనే భావన దాని అధ్యయనానికి కేంద్రబిందువైనది. వాస్తవానికి రాజ్యం అనే భావన ఆధునిక సమాజం ఆవిష్కరించినదే. అది మన సమాజంలో రాజ్యాలు తెగల రూపంలో కొనసాగాయి. ప్రాచీనకాలంలో కుట ంబం విస్తరించి తెగలుగా మారి కాలక్రమంలో శక్తివంతమైన రాజ్యవ్యవస్థగా అవతరించింది. ప్రాచీన గ్రీకులకు రాజ్యం అనే పదం తెలియదు. ప్రాచీన గ్రీకులు రాజ్యాన్ని పోలీస్ (Polis) అని పిలిచేవారు. గ్రీకు భాషలో పొలిస్ అంటే "నగర రాజ్యం" అని అర్థం.

రాజ్యం అనే పదానికి సంపూర్ణమైన అర్థ వివరణను పరిశీలించి నట్లయితే ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రదేశానికి చెందిన ప్రజలు సమిష్టిగా తమ ప్రయోజనాలను తీర్చుకోవడానికి ఒకే విధమైన ప్రవర్తనారీతులు కల్గివుండి, ఒకే రకమైన న్యాయ సూత్రాలు ఆధారం గా జీవించడానికి ఏర్పరచుకున్న వ్యవస్థీకృతమైన సంస్థనే రాజ్యం అని వర్గీకరించవచ్చు. అంటే ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రదేశంలోని ప్ర జా సమూహం రాజకీయంగా వ్యవస్థీకృతం కావడం ద్వారా రాజ్యం ఎర్పడిందని చెప్పవచ్చు.

15వ శతాబ్దం చివరిలో రోమన్ సామ్రాజ్యం విచ్ఛిన్నం కావడంతో " ట్యుటానిక్ ట్రైబ్స్"(Tutonic Tribes ) ఒక రకమైన అధికార వ్యవస్థను ఏర్పరచుకున్నారు. దానిని "స్టేటస్" గా సంబోధించారు. ఆ పదమే తదనంతరం అం

గ్ల భాషలో "స్టేట్" (State) గా వాడుకలోనికి వచ్చింది. ఆ తరువాత 16వ శతాబ్దం ఇటలీకి చెందిన ప్రముఖ రాజనీతి పండితుడు మాకీయవెల్లి "ప్రిన్స్" (Prince) అనే గ్రంధంలో "స్టేటో" (Stato) అనే పదాన్ని నాటి రాజరిక ప్రభుత్వాలు ప్రజలు అందరిపై అధికారాన్ని కలిగి ఉన్నాయని అర్థంలో వాడటంతో రాజ్యం (State) అనే భావానికి అంగీకారం వచ్చింది. అటు పిమ్మట 18వ శతాబ్దంలో రాజ్యం అనే పదం ఆంగ్లభాషలో ప్రామాణికంగా గుర్తించబడి నాలుగు ప్రధాన లక్షణాలు వున్న వ్యవస్థగా వాడుకలోనికి వచ్చింది.

**2.2 <u>రాజ్యం - నిర్వచనాలు</u>** (State - Definitions)

రాజ్యం అనే పదాన్ని అనేకమంది రాజనీతి తత్వవేత్తలు వివిధ రకాలుగా నిర్వచించారు. కొందరు రాజ్యంను వర్గనిర్మితి వ్యవస్థగా ( Class Structure ) వివరించగా, మరికొందరు అధికార వ్యవస్థగా (Power System ) వివరించారు. మరికొందరు రాజనీతి పండితుల సంక్షేమ రాజ్యం (Welfare State ) గా వివరించారు. కొంతమంది రాజ్యవ్యవస్థను న్యాయ సూత్రాలకు సంబంధించిన వ్యవస్థగా కూడా తెలిపారు. ఏది ఏమి అయినప్పటికీ రాజ్య స్వభావాన్ని బట్టి, రాజ్యాన్ని నిర్మించుట అనేది ఎంతైనా ప్రాముఖ్యమైన విషయము. రాజ్యం నిర్వచనం పట్ల, దాని స్వభావం పట్ల రాజనీతి పండితులు మధ్య ఒక అభిప్రాయంను కల్గివుండలేదు.

రాజనీతి శాస్త్ర అధ్యయనంలో "రాజ్యం" ప్రదాన కేంద్రబిందువు. రాజనీతిశాస్త్రం రాజ్యం పుట్టుక, పరిణామక్రమము, దాని స్వరూప స్వభావాలను గురించి ప్రముఖంగా తెలుపుతుంది. రాజనీతి శాస్త్ర విశ్లేషణ రాజ్యానికి, దానికి గల ముఖ్య లక్షణాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుంది. రాజ్యానికి సంబంధించిన నిర్వచనాలు, దాని స్వరూప స్వభావాలు దానికి కల్గివున్న లక్షణాలను ఆధారం చేసుకునే వుంటాయి. అయితే (వారు) రాజనీతి పండితులు ఇచ్చిన నిర్వచనాల విషయంలో తత్వవేత్తలు లేదా రాజనీతి పండితుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. అందుకు గల ప్రధాన కారణం వారు రాజ్యంను పలురకాలుగా అర్థం చేసుకోవడమే. గ్రీకు తత్వవేత్త, రాజనీతి శాస్త్ర పితామహుడు అరిస్టాటిల్ "మానవుని స్వాభావిక సహజ కోరికల ద్వారా ఏర్పడి, అతని ప్రాథమిక అవసరాలు తీర్చటమే కాకుండా ఉత్తమ జీవితం ప్రసాదించడానికి కొనసాగుతుంది" అన్నారు.

ఆధునిక రాజనీతి పండితులు అయిన హాబ్స్, లాక్ మరియు రూసోలు మానవులు సామాజిక ఒడంబడిక ద్వారా, సమ్మతి సిద్ధాంతం ఆధారంగా ఏర్పడి వారి సమిష్టి సంక్షేమానికి పాటుపడుతుందని అభిప్రాయ పడ్డారు. ఆదర్శవాద రాజనీతి పండితులు అయిన హేగెల్, టి. హెచ్. గ్రీన్ వంటి తత్వవేత్తలు రాజ్యంను నైతిక పరమైన వ్యవస్థగా వివరించినారు.

ఆధునిక సమాజాలలో ప్రజలు అందరిపై అధికారాన్ని చెలాయించే వ్యవస్థగా రాజ్యం ఏర్పడింది అని అనేక మంది రాజనీతి పండితులు అభిప్రాయ పడినారు. వర్థమాన రాజనీతి శాస్త్రవేత్తలు రాజ్యాన్ని రెండు సైద్ధాంతిక కోణాలలో వివరించారు. అందులో కొందరు ఉదారవాద సిద్ధాంత కోణంలో నిర్వచించగా, మరికొందరు మార్క్సిస్టు కోణంలో రాజ్యంను నిర్వచించారు. ఉదారవాద సిద్ధాంతకర్తలు రాజ్యాన్ని సంస్థాగతమైనదిగాను, రాజ్యాంగ యంత్రాంగ రూపంలో అధికారాన్ని చెలాయించేదిగా, వివిరించేదిగా వివరించారు. మార్క్సిస్టు సిద్ధాంతకర్తలు రాజ్యాన్ని చారిత్రకంగా పరిణామం చెందినదిగా వర్ణించారు. మార్క్సిస్టు సిద్ధాంతం ప్రకారం (

పాచీనకాలంలో రాజరిక రాజ్యంగా, మధ్యయుగంలో "భూస్వామ్యరాజ్యం" గా ఆదునిక కాలంలో పెట్టుబడిదారి రాజ్యంగా అటుత రువాత రాజ్యరహిత, వర్గరహిత సమాజంగా రూపాంతరం చెందుతుందని వివరిస్తుంది.

రాజ్యానికి గల వివిధ సంప్రదాయ రాజకీయ పండితులు ఇచ్చిన నిర్వచనాలను పరిశీలించుదాము.

**అరిస్టాటిల్** : "మానవుని ప్రాథమిక అవసరాలను తీర్చడానికి అవతరించి, అతనికి ఉత్తమ జీవితం ప్రసాదించేది రాజ్యం" అరిస్టాటిల్ ప్రకారం రాజ్యం అనేది సహజ సిద్ధమైన సంస్థగా ఏర్పడి మానవునికి సుఖవంతమైన జీవితాన్ని అందించడానికి ఏర్పడిం దని భావించారు.

**బ్లంట్ షిలీ** : "ఒక నిర్ణీత ప్రదేశంలో నివశించే రాజకీయంగా వ్యవస్థీకృతమైన ప్రజాసముదాయమే రాజ్యం". ఇతని అభిప్రాయంలో ప్రజలు అందరూ రాజకీయంగా సంఘటితమై రాజ్యాన్ని వ్యవస్థాపితం చేసుకున్నారు.

**గార్నర్** : "ఒక నిర్దిష్ట ప్రదేశంలో స్థిరనివాసులై స్వతంత్రులుగా వుంటూ వ్యవస్థాపిత ప్రభుత్వానికి విధేయులుగా ఉండే ప్రజా సము దాయమే రాజ్యం" అని నిర్వచించారు.

**ఉడ్రోవిల్సన్**: "ఒక నిర్ణీత భూభాగంలో శాసనబద్ధమైన ప్రభుత్వం ఉన్న పౌర సమాజమే రాజ్యం". ఉడ్రోవిల్సన్ అభిప్రాయంలో రాజ ్యానికి నిర్దిష్ట భూభాగం, ప్రజలు మరియు ప్రభుత్వం అనే అంగాలు వుంటాయి.

**హెచ్. జె. లాస్కీ** : "ప్రజలు ప్రభుత్వం ఒకే వ్యవస్థలో నివశిస్తూ, పాలితులు, పాలకులుగా విభజితమై ఒక నిర్దేశిత భౌతిక ప్రదేశంల ో ఇతర వ్యవస్థలన్నింటిమీద ఆధిక్యత కల్గివుండే ప్రజాసముదాయమే రాజ్యం"

**ఆర్. ఎం. మేకైవర్** : "ఒక శక్తివంతమైన ప్రభుత్వానికి చట్టరిత్యా విధేయత కల్గివుండి, ఒక నిర్ణీత ప్రదేశంలో స్వతంత్ర్య ప్రతిపత్తి వు న్న సామాజిక వ్యవస్థ ఉన్న ప్రజాసముదాయమే రాజ్యం".

రెండవ ప్రపంచ యుద్ధ అనంతరం రాజనీతి శాస్త్రము ప్రవర్తనవాదము రాజనీతి శాస్త్రంను ఎంతో ప్రభావపరిచినది. ఆధు నిక రాజనీతి శాస్త్రవేత్తలు "రాజ్యం" (State) అనే పదానికి బదులు "రాజకీయ వ్యవస్థ" (Political System) గా రాజ్యాన్ని పేర్కొన్నారు. ప్రముఖంగా ఆధునిక రాజనీతి పండితుల ఉద్దేశ్యంలో రాజ్యాన్ని ఒక సంస్థగా పరిగణించక ండా రాజకీయ, రాజకీయేతర అంశాల కలయిక వలన ఏర్పాటు అవడం ద్వారా దానికి "రాజకీయ వ్యవస్థ" గా వ్యవహరించాలని పేర్కొన్నారు. వీరు రాజకీయ వ్యవస్థను ఈ క్రింది విధంగా నిర్వచించారు.

**డేవిడ్ ఈస్టన్**: "సమాజంలోని విలువలను (వనరులను) ప్రజలు అందరికి తనవిధానాల ద్వారా సాధికారికంగా కేటాయింపు జరిపే దే రాజకీయ వ్యవస్థ".

**గాబ్రియల్ జి. ఆల్మండ్** :".స్వతంత్ర సమాజాలలో పలురకాల నిర్మితులు విభిన్న విధులు నిర్వర్తించే న్యాయపరమైన భౌతిక అధికా రమే రాజకీయవ్యవస్థ".

**రాబర్ట్ థాల్** : " నిరంతర ఉద్రిక్తకరమైన మానవ సంబంధాలను అదుపు చేసే ప్రముఖమైన శక్తి, నియమం లేదా అధికారమే రాజకీ యవ్యవస్థ".

**మాక్స్‌వెబర్** : "ఒక నిర్ణీత భూభాగంలో నివశించే జనసమూహంపై న్యాయబద్ధమైన భౌతిక బల ప్రయోగాన్ని నెరపడానికి గుత్తాధిపత్యం కలిగిందే రాజకీయ వ్యవస్థ".

పైన పేర్కొన్న నిర్వచనాలను ఆధారంగా చేసుకుని పరిశీలించినట్లయితే ఒక నిర్ణీత లేదా హద్దులుకల భౌగోళిక ప్రదేశంలోని ప్రజలు వారి అవసరాల కోసం ఏర్పరచుకున్న వ్యవస్థీకృతమైన అధికార యంత్రాంగమే రాజ్యం అని చెప్పవచ్చు.

## 2.3 ఆధునిక రాజ్యం (Modern State – Characteristics) లక్షణాలు

పైన పేర్కొన్న నిర్వచనాలను ఆధారం చేసుకుని ఆధునిక రాజ్యానికి 5 ప్రధాన లక్షణాలు గలవని చెప్పవచ్చు. అవి

1. ప్రజలు (Population or people)

2.ప్రదేశం (Territory)

3. ప్రభుత్వం (Government)

4. సార్వభౌమాధికారం (Sovereignty)

5.అంతర్జాతీయ గుర్తింపు

### 2.3.1 ప్రజలు (Population or people):

ఆధునిక రాజనీతి తత్వవేత్తలైన హాబ్స్, లాక్, రూసోలు వారి రాజ్యావతరణ సిద్ధాంతం అయిన సామాజిక ఒడంబడిక సిద్ధాంతం ద్వారా రాజ్యావతరణకు ప్రజలు కారణము అని తెలిపారు. అంతేకాకుండా రాజనీతి శాస్త్ర పితామహుడు, గ్రీకు తత్వవేత్త ప్రజల అవసరాలు తీర్చడానికి రాజ్యం ఆవిర్భవించిందని తెలిపాడు. ఆధునిక రాజ్యానికి ప్రజలు మూలము అయినప్పటికీ, రాజ్యంలో ప్రజలు ఎంతమంది నివశించాలి లేదా వుండాలి అనే ఒక నిర్దిష్ట సంఖ్య వుండాలి అనే నియమము లేదు. రాజ్యంలో నివశించే జనాభాను గురించి రాజనీతి తత్వవేత్తలు వివిధ రకాలుగా పేర్కొన్నారు. గ్రీకు తత్వవేత్త ప్లేటో గ్రీకు నగర రాజ్యాలలో కేవలం 5 040 మంది ప్రజలు వుంటే సరిపోతుంది అని తెలిపారు. అరిస్టాటిల్ కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తూ రాజ్య జనాభా మరీ ఎక్కువగా గాని, మరీ తక్కువగాగాని, అతి తక్కువగా గాని ఉండరాదన్నారు. జనేచ్ఛ సిద్ధాంతర కర్త, ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని బలపరచిన రూసో ప్రకారం ఒక రాజ్య జనాభా 10,000 మించి వుండరాదన్నారు. ఆధునిక రాజ్య పండితుడు ఆర్. జి. గెటిల్ అభిప్రాయం ప్రకారం రాజ్యం పోషించగల జన సంఖ్య వుంటే సరిపోగలదని భావించాడు. అంతేకాకుండా మితిమీరిన జనాభా శాంతి భద్రతల సవస్యకీ, రాజకీయమైన అస్థిరతకు, ఆర్థిక వెనుకబాటు తనమునకు కారణం కాగలదని ఆర్. జి. గెటిల్ భావించాడు.

ఆధునిక కాలంలో జాతిరాజ్యాలు (Nation State ) ఆవిర్భవించడంతో రాజ్యం యొక్క ప్రాదేశిక పరిమితులు బాగా పెరిగాయి. జనాభా పెరుగుదలతోపాటు వారి అవసరాలు కోరికలు కూడా పెరిగాయి. అయినప్పటికీ నేటి సమకాలీన రాజ్యాలు వారి అవసరాలను, ప్రయోజనాలను తీర్చడంలో విజయం సాధిస్తున్నాయని చెప్పడానికి 120 కోట్లకు పైగా జనాభా కలిగి వున్న చైనా, భారతదేశాలే అందుకు మంచి ఉదాహరణ. ఈరెండు దేశాలు ఆర్థిక, సాంకేతిక రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. దీనిని బట్టి రాజ్యంలో ఎంత జనాభా ఉండాలన్న విషయ

ము ప్రాముఖ్యం కానప్పటికీ ఆయా దేశాలలోని జనసాంద్రత, వారి స్వభావాలు, ఆలోచనారీతులు రాజ్య ఔన్నత్యాన్ని పెంచుతాయి . ఏది ఏమైనప్పటికీ ఆయా దేశాల భౌగోళిక, భౌతిక పరిస్థితులు ఆధారంగా పరిమితి జనాభాను అనుసరించడం ఎంతైనా అవసరవ ు.

**2.3.2 ప్రదేశం లేదా భూభాగం** (Territory):

ఆధునిక రాజ్యానికి ఉన్న రెండవ ప్రాముఖ్య లక్షణము ప్రదేశం లేదా భూభాగం. మంచి లక్షణాలు ఉన్న ప్రజలతోపాటు అనువైన, నివాసయోగ్యమైన, సమృద్ధి ఉన్న ప్రదేశం లేదా భూభాగం కూడా ఎంతో అవసరం. ఒక నిర్దిష్ట ప్రదేశం లేకపోతే అది రాజ ్యం అనబడదు. సహజవనరులు సమృద్ధిగా కూడిన ప్రదేశం ప్రజలకు మంచి సుఖశాంతులను మరియు సుస్థిర ఆర్థిక జీవనాన్ని అ ందిస్తుంది. ‘‘డుగైట్ అనే శాస్త్రవేత్త ప్రకారం రాజ్యం చిన్నది అయినా, పెద్దది అయినా దానికి ఒక నిర్దిష్ట సరిహద్దులు గల భూభాగం వుండాలి అని అభిప్రాయపడినారు. అంతర్జాతీయ శాసనాల ప్రకారము రాజ్యానికి నిర్ణీతమైన ప్రదేశం వుండాలి. ప్రదేశం లేనిచో దా నిని రాజ్యముగా గుర్తించడం సాధ్యం కాదు. ప్రజలు నివశిస్తున్న ప్రదేశాన్ని అనుసరించి పౌరసత్వం ను నిర్ణయించడం జరుగుతుం ది. అంటే ఒక నిర్దిష్ట ప్రదేశంలోని ప్రజలు ఆరాజ్య పౌరసత్వాన్ని పొందగలరు.

జనాభా మాదిరిగా భూభాగం లేదా ప్రదేశం విషయంలో ఒక నిర్ణీత నియమం లేదు. నేడు ఆధునిక సమాజాలలో అన్ని అగ్రరాజ్యాల భూభాగం ఒకేవిధంగా లేదు. ఆధునిక రాజ్యాలు భౌగోళిక స్వరూపాన్ని బట్టి మారుతూ ఉంటాయి. నేటి ఆధునిక ప్ర పంచంలో కొన్ని విశాల భూభాగం గల రాజ్యాలున్నాయి. రాజ్యంలో ప్రదేశం లేదా భూభాగం అనేది చాలా ప్రాముఖ్యమైన అంశము . ఎందుకనగా ఒక ప్రదేశం సారవంతమై, సహజ వనరులు, ప్రకృతి సంపద, నదులు, ఖనిజ సంపద మొదలైనవి సమృద్ధిగా ఉన్నట్లై తే ఆ ప్రదేశంలోని రాజ్యం పటిష్టంగా ఉంటుంది. ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా అది పారిశ్రామిక ప్రగతికి తోడ్పడుతుం ది.

రాజ్య భూభాగం మీద రెండురకాల అభిప్రాయాలు ఉన్నాయి. ఒకటి : రాజ్య భూభాగం చిన్నది అయితే అందులోని ప్రజ లు కలిసి ఐకమత్యంతో , సమిష్టిగా శక్తివంతంగా ఉంటారు. అటువంటి రాజ్యాలలో ప్రత్యేక రాజకీయ సంస్కృతి ఏర్పడుతుంది. రె ండు: రాజ్యం భూభాగం పెద్దదిగా వుంటే జాతి, మత, భాష, ప్రాదేశిక, ఆర్థిక సమస్యలతో ఆరాజ్యం సతమతమవుతుంది. అదే విధ ంగా చిన్న రాజ్యాలు అయితే ఇతరుల ఆక్రమణలకు మరియు దౌర్జన్యాలకు ఆస్కారం ఉంటుంది. పెద్ద రాజ్యాలకు ఉండే ఆర్థిక వెసులుబాటు, వీటికి ఉండవని, విశాల భూభాగాలు ఉంటేనే వైవిధ్య భరితమైన సంపదను కలిగి ఉండటానికి ఆస్కారము గలద ని కొంతమంది అభిప్రాయము. రాజ్యాలు చిన్నవిగా ఉంటే బలహీనంగా ఉంటాయని, పెద్దవిగా ఉంటే శక్తిమంతంగా ఉంటాయని చెప్పడానికి ఆధారాలు లేవు. వర్తమాన పరిస్థితిలో అతి శక్తివంతమైన రాజ్యాలు కొన్ని ప్రత్యేక అంశాలలో చిన్న రాజ్యాలపై ఆధారప డక తప్పదు.

ఉదాహరణకు అమెరికా, ఇంగ్లాండు, చైనా, ఫ్రాన్స్ వంటి దేశాలు చమురు కోసం చిన్న రాజ్యాలు అయిన ఇరాన్, ఇరాక్ మరియు కువైట్ రాజ్యాలపై ఆధారపడవలసి వస్తుంది.

**2.3.3 ప్రభుత్వం** (Government)

రాజ్యానికి ప్రభుత్వం అనేది అత్యంత ప్రాముఖ్యమైన మరియు విలువైన సంస్థ. రాజ్యానికి ప్రాణం వంటిది ప్రభుత్వం. రాజ్య విధానాలను, చర్యలను, అనేక కార్యకలాపాలను అమలు పరిచే సంస్థ ప్రభుత్వం. ఒకమాటలో చెప్పాలి అంటే రాజ్యపాలనా యంత్రాంగమే ప్రభుత్వంగా వుంటుంది. రాజ్య పరిధిలోని ప్రజలు క్రమబద్ధమైన నియమాలు గల జీవన సరళి గలిగి వుండే విధం గా ప్రభుత్వం మార్గదర్శకాలను జారి చేస్తుంది. ప్రజల యొక్క పౌరజీవనాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించిన పాలనాయంత్రాంగమే ప్రభుత్వం.

రాజ్యాంగానికి ఉన్న వివిధ అంగాలలో ప్రభుత్వం ఒకటి. రాజ్యప్రతినిధిగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. రాజ్యం శాసనాలన ు అమలు పరుస్తుంది. ప్రజలు శాసనాలకు కట్టుబడి జీవించేలా నియంత్రిస్తుంది. రాజ్యం రూపొందించిన విధానాలను ప్రజలు అం దరి సమిష్ఠి ప్రయోజనాలకు అనుగుణంగా పంపిణీచేస్తుంది. ప్రజాభిప్రాయానికి అనుకూలంగా, శాసనాలను రూపొందిస్తుంది. రాజ్యానికి, ప్రభుత్వానికి, ప్రజా సంక్షేమానికి వ్యతిరేకంగా ప్రవర్తించేవారిని శిక్షిస్తుంది. ప్రజాసంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం లో ప్రభుత్వం ఎంతో అప్రమత్తతను కల్గి ఉంటుంది.

రాజ్యాన్ని ఒక ఆమూర్తభావనగా భావించినట్లైతే దాని వ్యవస్థీకృతమైన భౌతికరూపమే ప్రభుత్వం. రాజ్యం పేరుతో రూపొం దించే శాసనాలను, చట్టాలను, విధివిధానాలను సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజాభీష్టానికి అనుకూలంగా అమలు పరిచే యం త్రాంగమే ప్రభుత్వము. రాజ్యంలో న్యాయాన్ని, ధర్మాన్ని నిర్వహించేది ప్రభుత్వం. ప్రభుత్వం నిర్వహించిన న్యాయ విధులు ఎంత ఉన్నతంగా ఉంటే అంత శాంతి భద్రతలు కాపాడబడతాయి. ప్రభుత్వం శాంతిభద్రతలను మాత్రమే పర్యవేక్షించడమే కాకుండా ఇత ర ముఖ్యవిధులను కూడా నిర్వహిస్తుంది. ఉదాహరణకు రక్షణ వ్యవహారాలు, కరెన్సీ, విదేశీ సంబంధాలు, అంతర్జాతీయ లావాదేవీ లు, ఒప్పందాలు మొదలైన వాటితో పాటు దేశీయంగా జరిగే అభివృద్ధి చర్యలను, రోడ్లు, వంతెనలు, విద్య, వైద్యం లాంటి ఎన్నో అంశాలు ప్రభుత్వ పర్యవేక్షణలో జరుగుతాయి. అదేవిధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సేవలకుగాను, ప్రజలవైపు నుంచి సేవలు పొ ందిన వివిధ వర్గాలనుంచి పన్నులను కూడా ప్రభుత్వమే వసూలు చేస్తుంది.

రాజ్యం ఆకాంక్షలను సర్వం తానై నిర్వహించినప్పటికీ రాజ్యం - ప్రభుత్వం ఒకటి కానేరవు. ఎందుకంటే రాజ్యం శాశ్వతం అయినది. ప్రభుత్వం తాత్కాలికమైనది. ప్రజలు విశ్వాసం, మద్దతు ఉన్నంతకాలం ప్రభుత్వం అధికారాన్ని చెలాయిస్తుంది. ప్రజల విశ్వాసం, మద్దతు కోల్పోయిననాడు ప్రభుత్వం కూలిపోతుంది. రాజ్యాధికారాన్ని నిర్వహించేది ప్రభుత్వమే అయినప్పటికీ, ప్రజామద్ద తును కోల్పోయినపుడు బలహీన పడుతుంది. వాస్తవానికి ప్రభుత్వం లేని రాజ్యం ప్రాణం లేని దేహం వంటిది. ఎందుకంటే రాజ్య ప్రాణవాయువును ప్రభుత్వం తన ప్రధాన అంగాలైన శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల ద్వారా సమాజమంతటికి వెదజల్లుతుం ది. ప్రభుత్వం లేకుండా నాగరిక జీవనం అసాధ్యం అని చెప్పవచ్చు.

### 2.3.4 సార్వభౌమాధికారం (Sovereignty) :

సార్వభౌమాధికారం రాజ్యానికి వున్న అత్యంత మౌలిక లక్షణాలలో ఒకటి. రాజకీయంగా వ్యవస్థీకృతం అయిన సమాజం లో సార్వభౌమాధికారం ద్వారా రాజ్యం గుర్తింపును పొందుతుంది. అంటే రాజ్యానికి మాత్రమే సార్వభౌమాధికారం వుంటుంది. మరి యే సంస్థ లేదా వ్యవస్థ కు ఈ సార్వభౌమాధికారం వుండదు.సార్వభౌమాధికారం అంటే రాజ్యానికి గల అత్యున్నతమైన అధికారం.

రాజ్యవ్యవస్థలో ప్రజలు, ప్రదేశం, ప్రభుత్వం వంటి లక్షణాలు వున్నప్పటికీ సార్వభౌమత్వం లేనిదే రాజ్యం కానేరదు. సార్వభౌమాధి కారంను కల్గిన రాజ్యం చట్టాలను, శాసనాలను, రాజకీయ నిర్ణయాలను అనేక అభివృద్ధి పథకాలను ప్రజా సంక్షేమం కోసం రూపొం దిస్తుంది. అనునిత్యం ప్రజలమధ్య, వివిధ వర్గాల మధ్య, తెగలు, జాతులు మధ్య వారి దైనందిన జీవితాలలో ఉత్పన్నమయ్యే సవ ుస్యలను సామరస్యంగా పరిష్కరిస్తుంది. అంతేకాకుండా పరిష్కార నియమాలను నియంత్రణ పద్ధతులను రూపొందిస్తుంది. వాస్త వానికి సార్వభౌమాధికారం అంటే ఒక నిర్దిష్ట భూభాగంలో నివశించే ప్రజలపై రాజ్యానికి ఉన్న అత్యున్నతమైన నిర్ణయాధికారం.

సార్వభౌమాధికారం కల్గిన రాజ్యాల ప్రభుత్వంద్వారా శాసనాలను, చట్టాలను అమలు చేస్తుంది. రాజ్యంలోని ప్రజలు అం దరూ వాటికి విధేయులై వుండే విధంగా ప్రజలను కట్టడి చేస్తుంది. నేరస్తులను శిక్షించడం, ఉత్తమపౌరులను గౌరవించడం తన వి ధిగా భావిస్తుంది. ఏ ఇతర పొరుగు రాజ్యాధికారానికి లోబడకుండా తన పరిధిలో స్వతంత్ర్యంగా నిర్ణయాధికారాన్ని పాటించడమే సార్వభౌమత్వం. కొంతమంది రాజనీతి పండితులు సార్వభౌమాధికారాన్ని రెండురకాలుగా విభజించారు. అవి

1. అంతర్గత సార్వభౌమాధికారం
2. బాహ్య సార్వభౌమాధికారం

**<u>1. అంతర్గత సార్వభౌమాధికారం</u>** (Internal Sovereignty ) :

ఒక దేశంలోని సమస్త ప్రజలకు, అన్ని వ్యవస్థలకు వర్తించే అధికారమే అంతర్గత సార్వభౌమాధికారం. ప్రముఖ రాజనీతి పండుతుడి అభిప్రాయం ప్రకారం రాజ్యం తన ప్రదేశంలోని సమస్త ప్రజలకు, అన్ని వ్యవస్థలకు ఆజ్ఞలను జారీచేస్తుంది. రాజ్యం జారీ చేసిన ఈ ఆజ్ఞలను ధిక్కరించడం గానీ, నిరాకరించడంగానీ, ఆవి విధేయత చూపడంగాని నేరంగా భావించడం జరు గుతుంది. అలాంటివారు శిక్షకు అర్హులు. ఒక మాటలో చెప్పాలి అంటే అంతర్గత సార్వభౌమాధికారం ప్రజలను శాసిస్తుంది. నియం త్రిస్తుంది. అంతర్గత సార్వభౌమాధికారం చట్టబద్ధమైనది, కావున ప్రజలు అందరూ దానికి విధేయులై ఉండాలి. అయితే ప్రజాస్వా మ్య రాజకీయ వ్యవస్థలో అంతర్గత సార్వభౌమాధికారం అంటే ప్రజాభీష్టం మేరకు రాజ్యం చేపట్టే చర్యలుగా భావించాలి అని రాజ నీతి పండితుల అభిప్రాయం.

**<u>2. బాహ్య సార్వభౌమాధికారం</u>** (External Sovereignty ) :

ఒక రాజ్యం ఇతర రాజ్యాలతో రాజకీయ సంబంధాలు నెలకొల్పుకునే సందర్భంగా సర్వస్వతంత్ర్యంగా వ్యవహరించడాన్ని బాహ్య సార్వభౌమాధికారం అంటారు. మరో విధంగా చెప్పాలి అంటే రాజ్యం ఇతర రాజ్యాలను అనుసరించటంగాని, పొరుగు రాజ్యాల వత్తిడికి గురికావడంగాని కాకుండా ఒక స్వతంత్ర్య రాజ్యంగా మరొక స్వతంత్ర్య రాజ్యంతో రాజకీయ సంబంధాలను కల్గి వుండే విధానాన్ని బహిర్గత సార్వభౌమాధికారం అంటారు. కొంతమంది ఆధునిక రాజనీతి పండితులు రాజ్యానికిగల బహిర్గత స్వేచ్ఛ ను సార్వభౌమాధికారంగా వర్ణించడానికి అభ్యంతరాలను వ్యక్తపరిచారు.

**2.3.4 <u>.అంతర్జాతీయ గుర్తింపు</u>** (International Recognisation):

పైన పేర్కొన్న నాలుగు లక్షణాలు మాత్రమేకాక అంతర్జాతీయంగా గుర్తింపు పొందడం రాజ్యానికి చాలాప్రాముఖ్యం. శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి ఫలితంగా రాజ్యాల మధ్య అంతరాలు అంతమైపోతున్నాయి. ప్రపంచం చాలా చిన్నదిగా

తయారైంది. ఒక రాజ్యం వేరే రాజ్యంతో ఏ రకమైన సంబంధం పెట్టుకోకుండా వుండజాలదు. రాజ్యాల మధ్య సహాయ పరస్పర సహకారాలు ఎంతో ముఖ్యం. ఒక రాజ్యానికి ఇతర రాజ్యాల గుర్తింపు అవసరం. ఎందుకంటే సాంఘీక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల లో అంతర్జాతీయ సహకారం వుంటేనే రాజ్యాలు సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతాయి. ఒక రాజ్యాన్ని ఇతర రాజ్యాలు గుర్తించడం అ నేది ఐచ్ఛికం. ఒకరాజ్యం రాజ్యాంగ పరంగా ప్రభుత్వం ఏర్పరచుకొన్నపుడు ఇతర రాజ్యాలు దాన్ని గుర్తించడం ఆధునిక రాజకీయ సంప్రదాయం. ఇతర రాజ్యాలు గుర్తించనంత మాత్రాన ఒకరాజ్యం ఉనికికి ఏరకమైన భంగం వాటిల్లదు. కాని అంతర్జాతీయంగా పొదవలసిన ప్రయోజనాలన్నింటిని పొందలేక పోవచ్చు.

**2.4 <u>ముగింపు</u>** (Conclusion):

ఆధునిక కాలంలో రాజనీతిశాస్త్ర అధ్యయనంలో రాజ్యం ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. సామాజిక పరిణామ క్రమం లో మానవ వికాసానికి ప్రతిబింబంగా వెలసిన వ్యవస్థే రాజ్యం. రాజనీతి శాస్త్రం ఆవిర్భావం నుంచి రాజ్యం అనే భావన దాని అధ్య యనానికి కేంద్రబిందువు అయింది. రాజ్యానికి అంతిమరూపంలేదు. సంపూర్ణరూపం లేదు. రాజ్యం సామాజిక మానవుడి సాధనం మాత్రమే అని మెకైవర్ భావించాడు.

**<u>మాదిరి ప్రశ్నలు :</u>**

వ్యాస రూప ప్రశ్నలు

1. రాజ్యాన్ని నిర్వచించి, దాని ముఖ్యలక్షణాలను చర్చించండి.

**2.6 చదవ వలసిన గ్రంథాలు**

1. Friedrich, C.J: Authority

2. Laski, H.J: Authority of the Modern State.

3. Dhal, R.A: Modern Political Analysis.

# రాజ్యావతరణ సిద్ధాంతాలు

విషయసూచిక

3. 0 లక్ష్యాలు (Objectives)

3.1 పరిచయం (Introduction)

3.2 దైవ దత్తాధికార సిద్ధాంతం (Devine Right Theory)

3.2.1 రాజుల దైవికాధికారాలు (Devine Right of King)

3.2.2 ముఖ్యలక్షణాలు

3.2.3 సిద్ధాంత విమర్శ

3.3 బల ప్రయోగ సిద్ధాంతం

3.3.1 సమీక్ష

3.4 సామాజిక ఒడంబడిక సిద్ధాంతం

3.4.1 థామస్ హాబ్స్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం

3.4.2 జాన్ లాక్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం

3.4.3 రూసో సామాజిక ఒడంబడిక సిద్ధాంతం

3.4.4 హాబ్స్, లాక్ మరియు రూసో సిద్ధాంతాల తులనాత్మక పరిశీలన

3.5 చారిత్రక లేదా పరిమాణాత్మక సిద్ధాంతం

3.5.1 రాజ్య పరిణామానికి దోహదం చేసిన అంశాలు

3.6 మాతృస్వామిక, పితృస్వామిక సిద్ధాంతాలు

3.7 నమూనా ప్రశ్నలు

3.8 చదవదగిన పుస్తకాలు

**<u>లక్ష్యాలు</u>**:

ఈ భాగం చదివిన తరువాత మీరు

— ఎందుకు అనేక ఊహాగాన రాజ్యావతరణ సిద్ధాంతాలు అభివృద్ధి చెందాయి - అనే విషయాన్ని అర్థం చేసుకుని వాటి గురించి వివరించగలరు.

— చారిత్రక లేదా పరిణామక్రమ సిద్ధాంతాన్ని అర్థంచేసుకుని అధి ఎందుకు ఆమోదయోగ్యమైన సిద్ధాంతమో వివరింపగలరు

— ఒక రాజ్యావతరణ సిద్ధాంతంగా సామాజిక ఒడంబడిక సిద్దాంతాన్ని అర్థం చేసుకుని వివరించగలరు.

— హాబ్స్, లాక్, రూసోల సామాజిక ఒడంబడిక సిద్ధాంతాను పూర్వరంగాలను దృష్టిలో వుంచుకుని వివరించగలరు

— ప్రాకృతిక వ్యవస్థ, ఒడంబడికలపై హాబ్స్, లాక్ మరియు రూసోల భావాలను తులనాత్మకంగా పరిశీలించగలరు

— సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించగలరు.

**3.1 పరిచయం** (Introduction):

రాజ్యం మానవుని కోర్కెలను అవసరాలను తీర్చడానికి ఏర్పడ్డ సంస్థ. గ్రీకు శాస్త్రజ్ఞుడైన అరిస్టాటిల్ ప్రజలు సుఖజీవనం గడపడానికి రాజ్యం అవతరించిందని నిర్వచించాడు. రాజ్యం ఎప్పుడు అవతరించింది, ఏవిధంగా ఏర్పడింది అనేది రాజనీతి సిద్ధాంతంలో ఒక ముఖ్యమైన ప్రశ్న. ఈ ప్రశ్నకు సరియైన సమాధానం లేదు. దీనికి గల ప్రధానమైన కారణం చరిత్రకు పూర్వపుయుగపు మానవుడు రాజ్యావతరణ గురించి తగినంత సమాచారాన్ని ఆధునిక యుగానికి అందించకపోవడమే దీనికి కారణము. మధ్యయుగం తరువాత రాజ్యావతరణ గురించి శాస్త్రజ్ఞులు కొన్ని పరిశోధనలు చేశారు. 16వ శతాబ్దం నుంచి రాజ్యావతరణ గురించి పరిశోధనలు చేసి రాజనీతి శాస్త్రజ్ఞులు కొన్ని సిద్ధాంతాలను ప్రతిపాదించారు.

రాజ్యావతరణ సిద్ధాంతాలలో ముఖ్యమైనవి ఈ క్రింది విధంగా కలవు. అవి :

1. దైవదత్తాధికార సిద్ధాంతం (Devine Right Theory)
2. బలప్రయోగ సిద్ధాంతం(Force Theory)
3. సామాజిక ఒడంబడిక సిద్ధాంతం (Social Contract Theory)
4. చారిత్రక లేదా పరిణామాత్మక సిద్ధాంతం
5. మాతృస్వామిక - పితృస్వామిక సిద్ధాంతాలు

**దైవదత్తాధికార సిద్ధాంతం** (Devine Right Theory)

రాజ్యావతరణ సిద్ధాంతాలలో దైవదత్తాధికార సిద్ధాంతం అత్యంత ప్రాచీనమైనది. రాజ్యం గురించి ఆలోచన అనేది ఎంత ప్రాచీనమైనదో, దైవదత్తాధికార సిద్ధాంతం కూడా అంతే ప్రాచీనమైనది. ఈ సిద్ధాంతం ప్రకారం రాజ్యం భగవంతుని సృష్టి, దాని నిర్వహణ, బాధ్యత అతని ప్రతినిధిగా రాజుకు అప్పగించడం జరిగింది. దైవప్రతినిధిగా రాజు, రాజ్యాన్ని పరిపాలించేవాడు. రాజు యొక్క అధికారానికి విధేయులై వుండటం ప్రజల కర్తవ్యం. రాజును ధిక్కరిస్తే భగవంతుని ఆజ్ఞను ధిక్కరించినట్లు అవుతుంది అని పూర్వీకులు భావించారు. అంతేకాకుండా అటువంటి దిక్కరణ పాపకార్యంగా పరిగణించబడుతుంది. రాజుపై తిరుగుబాటు చేసే హక్కు ప్రజలకు లేదు. ప్రాచీన కాలంలో చాలా దేశాలలో దైవదత్తాధికార సిద్ధాంతం ప్రచారంలో వుండేది.

రాజ్యం భగవంతుని సృష్టి అని ప్రాచీన మహాభారతం, రామాయణం, వేద ఉపనిషత్తుల్లో చెప్పడం జరిగింది. రాజుకు భగవంతుని నుంచి అధికారాలు సంక్రమించాయని పాత నిబంధన (Old Testment) బైబుల్ ద్వారా తెలుస్తుంది. మధ్యయుగంలో ఈ సిద్ధాంతం తిరుగు లేకుండా ప్రచారంలోకి వచ్చింది.రాజు భగవంతుని ప్రతినిధి (King is the Representative of God) అనే భావన ప్రజలో ఏర్పడింది.

ఈ సిద్ధాంతం అనాదికాలం నుంచి ఆచరణలో వుంది. రాజ్యాలు దైవదత్తాధికారం ద్వారా నిర్మించారని చరిత్రకారుల పరిశోధనల ద్వారా తెలుస్తుంది. రాజ్యాధికారాలు మానవునికి తెలియని అనూహ్య శక్తుల ద్వారా లభించాయని చరిత్రకారుల పరిశోధనల ద్వారా తెలుస్తున్నది. ప్రాచీన యుగంలో రాజ్యం, మతం అనే అంశాలలో ఎలాంటి బేధాలు వుండేవి కావు. మహ్మదీయ (Islamic States ) రాజ్యాలు మతప్రధాన రాజ్యాలుగా (Theoratic States) రూపొందాయి.

క్రైస్తవ రాజనీతిజ్ఞుడు సెయింట్ థామస్ ఆక్వినాస్ దైవదత్తాధికార వాదనను సమర్థించాడు. క్రైస్తవ మతాచార్యులు కూడా ఈ వాదాన్ని బలపరిచారు. ప్రతివ్యక్తి రాజ్యాధికారానికి బద్ధుడైవుండాలి అనే భావనను దైవదత్తాధికార సిద్ధాంతం ప్రభోదిస్తుంది. ఎవరైనా ఈ అధికారాన్ని వ్యతిరేకిస్తే భగవంతుని ఆదేశాలను ధిక్కరించినట్లని శాసించడం జరిగింది. యూదులకు దైవదత్తాధికారం పట్ల దృఢమైన విశ్వాసం వుంది. "మానవులు పాపాత్ములై వున్నందువల్ల శాపగ్రస్తులై రాజ్యంలో జీవిస్తున్నారని" మధ్యయుగపు క్రైస్తవ శాస్త్రజ్ఞుడు సెయింట్ ఆగస్టీన్ (Saint Augustine) భావించాడు. పౌరుని సుఖశాంతుల కోసం రాజ్యం అవసరం అయితే ఆత్మపరిశుద్ధతకోసం భగవంతుని సాన్నిధ్యం పొందడానికి, మోక్ష ప్రాప్తికి మతం అవసరం. మతాచార్యుని ఆదేశాలు రాజులు పాటించాలని సెయింట్ థామస్ ఆక్వినాస్  అభిప్రాయపడినాడు. ఆధునిక రాజ్యాలలో పాకిస్థాన్, ఇరాన్ రాజ్యాలు మహమ్మదీయ రాజ్యాలనీ ప్రకటించుకున్నాయి.

**<u>3.2.1 రాజుల దైవికాధికారాలు</u>** (Devine Right of King)

క్రీ.శ. 16, 17 శతాబ్దాలలో దైవదత్తాధికార సిద్ధాంతం రాజుల దైవహక్కు సిద్ధాంతం గా మారింది.  ఈ సిద్ధాంతం ప్రకారం రాజుకు అధికారం ప్రత్యక్షంగా భగవంతుని నుండి సంక్రమించింది. కాబట్టి రాజు అధికారానికి భగవంతుని అనుమతి ఉంది. ఇంగ్లాండులో స్టూవర్ట్ రాజ వంశానికి చెందిన మొదటి జేమ్స్, ఫ్రాన్సులో పథ్నాలుగో లూయీ తమ నిరంకుశ రాజ్యాధికారాన్ని బలపరుచుకోవడానికి ఈ సిద్ధాంతాన్ని సమర్థించారు. "భూమి మీద భగవంతుని సజీవ ప్రతినిధులే రాజులు"అని ఒకటవ జేమ్సు ప్రకటించాడు. కాబట్టి రాజును ధిక్కరిస్తే భగవంతుని ధిక్కరించినట్లే. ఇంగ్లాండులో సర్ రాబర్ట్ ఫిల్మర్ (Sir Robert Filmer) ఫ్రాన్స్‌లో బోస్సే (Bossuet) కూడా ఈ సిద్ధాంతాన్ని సమర్థించిన వారిలో ప్రముఖులు.

**ముఖ్య లక్షణాలు**:

దైవదత్తాధికార ముఖ్యలక్షణాలను ఆచార్య జి. పి. గౌభ ఈ క్రింది విధంగా తెలిపారు.

1. రాజరికాన్ని(Monarchy) భగవంతుడే ఆజ్ఞాపించాడు.

2. రాజరికం దైవదత్తమైనది. రాజుకు అధికారం దైవం నుంచి సంక్రమించింది

3. రాజరికం వంశపారంపర్యంగా ఏర్పడిన పాలనా వ్యవస్థ. దానిని ప్రశ్నించే అధికారం ఎవ్వరికీ లేదు.

4. రాజు భగవంతునికి మాత్రమే బాధ్యుడు. కేవలం భగవంతునికే రాజు సమాధానం చెబుతాడు. ఏ విధంగాను ప్రజలకు బాధ్యత వహించడు.

5. న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన రాజు అధికారాలను ధిక్కరించే హక్కు ప్రజలకు లేదు.

### 3.2.3 సిద్ధాంత విమర్శ (Criticism):

రాజనీతి పండితుల అభిప్రాయాన్ని అనుసరించి రాజ్యం ప్రాథమికంగా మానవ నిర్మిత సంస్థ. రాజు భగవంతుని ప్రతినిధి అని నిరూపించే ఆధారాలు లేవు. ఆధునిక రాజ్యవ్యవస్థలలో ఈ సిద్ధాంతం అనేక విమర్శలకు లోనైంది.

1. ఆధునిక పౌర సమాజంలో దైవదత్తాధికార సిద్ధాంతం ఆమోదయోగ్యమైనదికాదు. ఈ సిద్ధాంతం కేవలం మత ప్రధానమైన సిద్ధాంతం అని రాజకీయ పరమైన సిద్ధాంతం కాదు. ఇది ప్రధానంగా మత విశ్వాసాలు, మూఢనమ్మకాలపై ఆధారపడింది. ఇది హేతుబద్ధమైన సిద్ధాంతమే కానేరదు.

2. ఈ సిద్ధాంతం అ శాస్త్రీయమైనదే గాక చారిత్రక విరుద్ధమైనది. దీనిని సమర్థించే చారిత్రకమైన ఆధారాలు లేవు. రాజ్యాన్ని భగవంతుడు సృష్టించాడు అని చెప్పడానికి గల చారిత్రక ఆధారాలు లేవు.

3. మానవుని కనీస అవసరాలు తీర్చడానికి ఏర్పడిన రాజకీయ సంస్థగా రాజ్యాన్ని ఈ సిద్ధాంతం అంగీకరించలేదు. రాజ్యం దైవికంగా అవతరించిందని ఆధునిక రాజనీతి శాస్త్రంలో ఎక్కడా పేర్కొనలేదు.

4. ప్రజలే రాజ్యానికి మూల ఆధారము అనే ప్రజాస్వామ్య వాదుల అభిప్రాయానికి ఈ సిద్ధాంతం వ్యతిరేకమైనది. ఈ సిద్ధాంతం ప్రజాస్వామ్య భావజాలానికి ఆధునికయుగంలో అత్యంత ప్రాచుర్యంలో ఉన్న ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని ఇది అంగీకరించదు.

5. ఈ సిద్ధాంతం భగవంతుని పేరుతో అవినీతి, అక్రమాలకు పాల్పడే రాజుల దైవిక అధికారాలు అరాచకానికి దారితీసే పరిస్థితులు ఏర్పడతాయి.

**<u>సుగుణాలు</u>** :

పైన పేర్కొన్న లోపాలు వున్నప్పటికీ దైవదత్తాధికార సిద్ధాంతంలో కొన్ని సుగుణాలు వున్నాయి. అవి :

1. రాజ్య క్రమాభివృద్ధిలో మతం పోషించిన పాత్రను ఈ సిద్ధాంతం వివరించింది.

2. రాజ్యం దైవ నిర్మితమని వివరించడం ద్వారా రాజ్యానికి నైతిక హోదాను కల్పించింది.

3. అంధయుగాలుగా పేర్కొనబడిన మధ్యయుగంలో అరాచకాన్ని నిరోధించి శాంతి భద్రతలను కాపాడడానికి ఈ సిద్ధాంతం తోడ్పడింది.

4. రాజ్యాధికారానికి కొంత గౌరవం తెచ్చిపెట్టింది. ప్రజలు తమను తాము పాలించుకునే స్థితిలో లేనపుడు వారికి రాజ్య బద్ధతను నేర్పించింది.

5. రాజులకు నైతిక బాధ్యతలను ఈ సిద్ధాంతం నొక్కి చెప్పింది.

### <u>3.3 బలప్రయోగ సిద్ధాంతం (Force Theory) :</u>

రాజ్యావతరణ సిద్ధాంతాలలో బలప్రయోగ సిద్ధాంతము ఒకటి. రాజ్యవ్యవస్థ నిర్మాణంలో బలప్రయోగం నిర్మాణాత్మకమైన పాత్రపోషించింది అని చెప్పడంలో ఈ సిద్ధాంతం ప్రముఖమైనది. యుద్ధం కారణంగా రాజు అవతరించాడని ఒక ప్రాచీన సామెత చెప్పింది. ఈ సామెతపై బలప్రయోగ సిద్ధాంతం ఆధారపడి ఉందని చెప్పవచ్చు. దీనిప్రకారం బలప్రయోగం ద్వారా రాజకీయ సమాజం ఏర్పడింది. ఈ సిద్ధాంతాన్ని బలపరిచిన వారిలో ప్రముఖులుగా డేవిడ్ హ్యూమ్, లికాక్, జెంక్స్, ట్రిటస్కీలు మొదలైనవారు వు

న్నారు. ఈ సిద్ధాంత కర్తల అభిప్రాయాన్ని అనుసరించి ప్రాచీన మానవ సమాజాలలో వివిధ తెగల మధ్య అంతర్యుద్ధాలు జరిగి, ఓడిన సమూహ ఆస్తులను గెలిచినవారు స్వాధీనంచేసుకుని ఆయాసముదాయాలను తమఆధీనంలోకి తెచ్చుకుని రాజ్యాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. E.జెంక్స్ తన గ్రంథమైన "A History of Politics" నందు తన అభిప్రాయాన్ని తెలియపరుస్తూ యూరప్ ఖండంలోని అనేక రాజ్యాలు బలప్రయోగాన్ని ఆధారంగా చేసుకుని ఏర్పడ్డాయని భావించాడు. సాదారణంగా శారీరకంగా బలవంతులు అయినవారు బలహీనులను లొంగదీసుకుని శాశ్వతంగా వారిని నియంత్రించి తమ అధీనంలోకి తీసుకునేవారని ఈ సిద్ధాంత కర్తలు తెలియజేసారు. ఇతరులపై అజమాయిషీ కల్గి ఉండాలి అనే కోరిక, అధికారం పట్ల వ్యామోహం ప్రాకృతిక సమాజాలలో నిరంతర యుద్ధాలకు దారితీసిందనే అభిప్రాయాన్ని వీరు బలపరిచారు.

ప్రాచీనకాలంలో కొన్ని రాజ వంశాలు, కొంతమంది నియంతలు బలప్రయోగ, హింసాత్మక పద్ధతుల ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్నట్లు చరిత్ర తెలుపుతుంది. ప్రాచీనకాలంలో ఈజిప్టులో అనేక రాజ వంశాలు పైన వివరించిన పద్ధతుల ద్వారా అధికారానికి వచ్చినట్లు చరిత్ర తెలియచేస్తుంది. 20వ శతాబ్దంలో రష్యా, జర్మనీ, ఇటలీ, స్పెయిన్ దేశాలలో నియంతలు బలప్రయోగం ద్వారా అధికారంలోకి వచ్చారు.

ఈ సిద్ధాంతాన్ని వివిధ రచయితలు విభిన్న ప్రయోజనాల కొరకు వినియోగించారు. మధ్యయుగంలో మతాచార్యులు చర్చ రాజ్యం కంటే గొప్పదని నిరూపించడానికి, ఆధునిక యుగంలో వ్యక్తి స్వేచ్ఛా వాదులు, అరాచకవాదులు వ్యక్తి స్వేచ్ఛను సమర్థించడానికి బలప్రయోగ సిద్ధాంతాన్ని ఉపయోగించారు. రాజ్యం ఒక దోపిడి సంస్థ కాబట్టే దానిని సంస్కరించవలసిన అవసరం వుందని చెప్పడానికి సామ్యవాదులు ఈ సిద్ధాంతాన్ని వుపయోగించారు. స్థిరమైన రాజ్య వ్యవస్థను ఏర్పాటు చేయాలి అంటే ఖచ్చితంగా వ్యవహరించే నిరంకుశ పాలకుడే అవసరమని, ప్రజలలో భయ భక్తులను పెంపొందించి, దేశభక్తి, జాతీయత సాధించాలి అంటే బలప్రయోగం తప్పదనీ ట్రిటస్కీ, బెర్హార్ట్ ఈ సిద్ధాంతాన్ని బలపరిచారు. కౌటిల్యుడు, మాకీయవెల్లిలు కూడా ఈ సిద్ధాంతాన్ని ఆవెాదించారు. హిట్లర్, ముస్సోలినీలు ఈ సిద్ధాంతాన్ని ఆచరించి చూపించారు.

3.3.1 **<u>సమీక్ష</u>** (Review)

బలప్రయోగ సిద్ధాంతంలో కొంత నిజముందని చెప్పవచ్చు. రాజ్యావతతరణకు, దానికి మనుగడకు సైనిక బలం అవసర అని చెప్పవచ్చు. కానీ రాజ్యావతరణకు, దాని అభివృద్ధికి సైనిక బలంతోపాటు, రక్త సంబంధం, మతం, వ్యక్తిగత ఆస్థి, రాజకీయ చైతన్యం మొదలగు అనేక అంగాలు తోడ్పడ్డాయి. ఏ రాజ్యం కూడా ఒక్క బలం మీదే ఆధారపడి శాశ్వతంగా మనుగడ సాగించలేదు. దాని మనుగడకు ప్రజల యొక్క సమ్మతి కూడా అవసరమే. "రాజ్యానికి మూలాధారం జనేచ్ఛేగాని, శక్తికాదని " T. H. గ్రీన్ అన్నారు. ఈ సిద్ధాంతం రాజ్యాధికారాన్ని ప్రతిఘటించే హక్కు ప్రజలకు ఇవ్వలేదు ఇందులో వ్యక్తిస్వేచ్ఛకు కూడా స్థానం లేదు.

**<u>లోపాలు ( Defects)</u>**

1. బల ప్రయోగ సిద్ధాంతం కేవలం బలాధిక్యకతమైన రాజ్య నిర్మాణానికీ ప్రాముఖ్యత నిచ్చింది కానీ, ఇతర ప్రాముఖ్య అంశాలు అయిన స్వేచ్ఛ, సహకారం, సమ్మతి వంటి నైతిక విలువలకు ఈ సిద్ధాంతం ప్రాధాన్యత ఇవ్వలేదు.

2. బలమే వాస్తవం అని నమ్మే ఈ సిద్ధాంతం రాజ్యం అంతర్గతం లోనే కాక అంతర్జాతీయంగా కూడా ప్రమాదకరమైన భావన.

3. సహజ గుణాలు అయిన దయ, కరుణ, మర్యాదవంటి ఉన్నత మానవ గుణాలను ఈసిద్ధాంతం విస్మరించింది.

4. బలమున్న వాడే బ్రతకాలి, బలమే వాస్తవమే సూత్రాలు మానవులను క్రూరులుగాను, దుర్మార్గులుగాను తయారుచేస్తాయి.

5. సిద్ధాంతం ప్రజలకు రాజ్యాధికారాన్ని ప్రతిఘటించే హక్కు ఇవ్వలేదు. ఇందులో వ్యక్తి స్వేచ్ఛకు స్థానం లేదు. ఈ లోపాలవలన ఈ సిద్ధాంతం అంత ఆమోద యోగ్యమైనది కాదు.

## 3.4 సామాజిక ఒడంబడిక సిద్ధాంతం (Theory of Social Contract):

రాజ్యావతరణకు సంబంధించిన ఊహాగాన సిద్ధాంతాలలో సామాజిక ఒడంబడిక సిద్ధాంతం ఒకటి. చారిత్రకంగా ఈ సిద్ధాంతం ప్రసిద్ధి చెందింది. ప్రాచీన భారతకాలంలో బౌద్ధులు రాజకీయాధికారానికి ప్రజలు ఒడంబడిక కారణమని విశ్వసించారు. తూర ్పుదేశాలలో కూడా ఎంతోమంది శాస్త్రజ్ఞులు ఈ సిద్ధాంతాన్ని బలపరిచారు. థామస్ హాబ్స్, జాన్ లాక్ మరియు రూసో అనే ప్రముఖ రాజనీతి తత్వవేత్తలు ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఒడంబడిక అనగా ఒప్పందం అని అర్థము. ప్రజలు చేసుకున్న ఒప్పందం ద్వారా రాజ్యం అవతరించిందని ఈ సిద్ధాంతము తాత్పర్యము.

సామాజిక ఒడంబడిక సిద్ధాంతానికి ఎంతో ప్రాముఖ్యత కల్పించారు. మధ్యయుగం తరువాత రాజనీతి శాస్త్ర గ్రంథాలలో ఈ సిద్ధాంతం ప్రచారంలోకి వచ్చింది. తొలిసారిగా సామాజిక ఒడంబడికకు ప్రాధాన్యత అవసరాలను తీర్చుకొనుటకు రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఇది యాంత్రిక దృక్పథానికి చెందిన సిద్ధాంతం. ఎందుకనగా ఈ సిద్ధాంతం రాజ్యాన్ని ఒక కృత్రిమ సాధనంగా పరిగణించింది. ఈ సిద్ధాంతం ఉదారవాద భావాలను వెల్లడిస్తుంది. ఇది దైవదత్తాధికార సిద్ధాంతానికి విరుద్ధమైనది.

**సామాజిక ఒడంబడిక సిద్ధాంతం : అర్థ వివరణ**

రాజ్యావతరణ ముందు వున్న పరిస్థితిని ప్రాకృతిక వ్యవస్థ అంటారు. ప్రాకృతిక వ్యవస్థలో జీవించే ప్రజలు ఒప్పందం ద్వారా రాజ్యాన్ని నిర్మించుకున్నారని సామాజిక ఒడంబడిక చెపుతుంది. ఈ ఒప్పందంవవల్ల సమాజం కూడా ఏర్పడింది. ఈ సిద్ధాంతంలో రెండు ముఖ్యమైన అంశాలు ఇమిడి వున్నాయి.

1. ప్రాకృతిక వ్యవస్థ

2. ఒడంబడిక

రాజ్యావతరణకు ముందు ఉన్న పరిస్థితిని ప్రాకృతిక వ్యవస్థ అంటారు. రాజ్యానికి ముందు ఎటువంటి మానవ, సామాజిక, రాజకీయ వ్యవస్థలులేవు. ప్రజలు సహజన్యాయ సూత్రాలు అనుసరిస్తూ జీవించేవారు. అదే విధంగా వ్యవహరించేవారు. ప్రాకృతిక వ్యవస్థలో మానవుని పరిస్థితిని గురించి భిన్న అభిప్రాయాలు వున్నాయి. ప్రాకృతిక వ్యవస్థలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రజలు ఒక ఒడంబడికను కుదుర్చుకున్నారు. దాని ద్వారా రాజకీయ సమాజం ఏర్పడింది. ఈ ఒప్పందం ద్వారా కలిగే ప్రయోజనాలను పొందడానికి ప్రజలు వారు కలిగిఉన్నటువంటి కొన్ని సహజ హక్కులను వదులుకున్నారు. ఒప్పందం కారణంగా ప్రజలకు రాజ్య రక్షణ లభించింది. ప్రాకృతిక వ్యవస్థ ఒడంబడికలపై హాబ్స్, లాక్, రూసోలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసారు.

**ఒడంబడిక సిద్ధాంత ప్రతిపాదకులు** :

సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వారిలో ముఖ్యులు ఆంగ్ల రాజనీతి తత్వవేత్తలు థామస్ హాబ్స్ ( 1588 - 1679) జాన్‌లాక్ (1632 - 1704) మరియు ఫ్రెంచ్ రాజనీతి తత్వవేత్త రూసో (1712 - 1772). సామాజిక ఒడంబడిక సిద్ధాంతం వీరి రచనలలో క్రమబద్ధంగా చర్చించబడింది. ఈ సిద్ధాంతానికి వారు ఆధునిక రూప కల్పన చేశారు.

**3.4.1 హాబ్స్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం** (Thomas Hobbes Social Contract Theory)

థామస్ హాబ్స్ 1588లో జన్మించాడు. ఇంగ్లాండులోని ఆనాటి రాజకీయ పరిస్థితుల ప్రభావం హాబ్స్ రచనలలో కన్పిస్తుంది. ఇతని కాలంలో ఇంగ్లాండు లో జరిగిన అంతర్యుద్ధంలో ప్రభు వర్గ పక్షం వహించాడు. అంతేకాకుండా ఇంగ్లాండులో జరిగిన అంతర్యుద్ధాన్ని, దానివలన ఏర్పడిన పరిణామాలను దృష్టిలో వుంచుకుని రాజ్యావతరణం పట్ల అతడు తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. దేశాన్ని కాపాడి, శాంతి భద్రతలను నెలకొల్పడానికి సర్వాధికారాలు గల సార్వభౌముడు అవసరం అని హాబ్స్ అభిప్రాయ పడినాడు. ఈ సిద్ధాంతం ద్వారా రాజ్యానికి సంపూర్ణాధికారాలు గల పాలకుడిని సమర్థించడం ద్వారా తిరుగులేని నిరపేక్ష సార్వభౌమాధికారాన్ని ఆపాదించాడు. హాబ్స్ తన జీవితకాలంలో ఎక్కువభాగం విదేశీపర్యటనకు, గ్రంథ రచనకు వినియోగించాడు.

**థామస్ హాబ్స్ ముఖ్య రచనలు :**

1. డి. కార్పొరా పొలిటికో (De Corpore Politico - 1642)
2. డి. సివి (De Cive - 1642)
3. లెవియాథాన్ (Leviathan - 1651) గ్రంథంలో హాబ్స్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతంను వివరించాడు.

**ప్రాకృతిక వ్యవస్థపై హాబ్స్ అభిప్రాయాలు :**

ప్రాకృతిక వ్యవస్థ లో మానవ జీవన విధాన వర్ణనతో హాబ్స్ సిద్ధాంతం ప్రారంభమైనది. సామాజిక రాజకీయ జీవన విధానం లేని మానవుని స్థితిని హాబ్స్ ప్రాకృతిక వ్యవస్థ గా వర్ణించాడు. ప్రాకృతిక వ్యవస్థను వివరించే ముందు హాబ్స్ మానవ స్వభావంను వివరించాడు. హాబ్స్ ప్రకారం ప్రాకృతిక వ్యవస్థలో మానవుడు స్వార్థపరుడు, క్రూరుడు, అవినీతిపరుడు, ఎప్పుడూ తన భద్రత గురించి అధికారాన్ని గురించి తాపత్రయపడేవాడు. హాబ్స్ అభిప్రాయంలో మానవుడు సంఘ వ్యతిరేక జంతువుగా భావించాడు. మానవుడు తన సంపదను కాపాడుకోవడం కొరకు నిరంతరం సంఘర్షణలకు దిగుతాడు. మానవుని జీవనం ప్రాకృతిక వ్యవస్థలో దుర్భరమైనదిగా హాబ్స్ చిత్రీకరించాడు. మానవుడు ఏకాకి, దురాలోచనగల ప్రాణి. సమాజంలో అధికారం గౌరవం కోసం ఒకరితో ఒకరు పోటీపడి ప్రమాదకరమైన సంఘర్షణకు దారితీసే పరిస్థితులు ప్రాకృతిక వ్యవస్థలో కలవని హాబ్స్ వివరించాడు. హాబ్స్ మానవ స్వభావంలో సంఘర్షణకు దారితీసే ప్రధాన కారణాలుగా పోటీతత్వం, అధికారదాహం, అధిక గౌరవ హోదాల కొరకు ప్రాకులాడడమేనని అభిప్రాయపడినాడు. ప్రాకృతిక వ్యవస్థలో మానవుని మధ్య సంబంధాలు దెబ్బతిని నిరంతర వైరంతో కూడిన యుద్ధ వాతావరణ పరిస్థితి ఏర్పడింది. హాబ్స్ అభిప్రాయంలో ప్రాకృతిక వ్యవస్థలో మానవుడు "ఒంటరిగా, దారిద్ర్యంతో, పశుప్రాయంగా, అల్పాయువుతో జీవించేవాడని" తెలిపాడు.

**<u>సామాజిక ఒడంబడిక</u>** (Social Contract) :

దుర్భరమైన ప్రాకృతిక వ్యవస్థ నుండి బయటపడడానికి ప్రజలు అందరూ ఒక ఒడంబడిక ద్వారా రాజకీయ సమాజం ఏర ్పరచుకున్నారు అని హాబ్స్ భావించాడు. ఆ ఒప్పందం ప్రజల మధ్యే జరిగింది. ఆ ఒడంబడికను ప్రతిఒక్కరు అందరితోనూ, అందర ూ ప్రతి ఒక్కరితోనూ చేసుకున్నారు. ప్రజలమధ్య చేసుకున్న ఒడంబడిక ఫలితంగా రాజ్యం, సార్వభౌమాధికారం ఏర్పడ్డాయని హాబ్స్ సామాజిక ఒడంబడిక సిద్ధాంత సారాంశము. దీని ఫలితంగా ఏర్పడిన సార్వభౌమునికి ప్రాణరక్షణ హక్కును మినహాయించి మిగిలి న హక్కులన్నింటిని అప్పగించారు. ఈ ఒప్పందం ప్రకారం ప్రజల ప్రాణ రక్షణ హక్కును కాపాడడమే సార్వభౌముని ముఖ్యవిధి.

హాబ్స్ అభిప్రాయంలో ఒడంబడిక అనేది ప్రజల మధ్య జరుగుతుంది. కాబట్టి ఈ ఒప్పందంలో సార్వభౌముడు భాగస్వా మి ఒప్పంద ఫలితంగా సార్వభౌమునకి నిరపేక్షమైన సార్వభౌమాధికారం కాడు. ఎందుకంటే సార్వభౌముడు ఒప్పంద ఫలితంగా ఏర్పడతాడు. ఒప్పందంలోని షరతులు సార్వభౌముకి వర్తించవు సంక్రమిస్తుంది. సార్వభౌముని ధిక్కరించే అధికారంప్రజలకు లేదు. హాబ్స్ రాజ్యానికి, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి వ్యత్యాసం చూపించలేదు. హాబ్స్ ఉద్దేశ్యంలో ఒడంబడిక ద్వారానే రాజకీయ సమాజం ఏర్పడుతుంది. రాజ్యాధికారియైన సార్వభౌముడు ఒడంబడిక ఫలితంగా తనకు లభించిన అధికారాలను శాంతి భద్రతల పరిరక్షణ కోసం వినియోగించాలి.

**<u>సార్వభౌముడు</u>** :

హాబ్స్ ప్రకారం సార్వభౌముడు న్యాయాన్యాయాలను నిర్ణయిస్తాడు. సార్వభౌముని ఆజ్ఞలే శాసనాలుగా చలామణి అవుతా యి. సార్వభౌముని చర్యలను ప్రశ్నించే అధికారం ప్రజలకు లేదు. సార్వభౌముడు అనుమతించినదే స్వేచ్ఛ. సార్వభౌముడు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించ లేనపుడు ప్రజలు అతనిపై తిరుగుబాటు చేయవచ్చు. అయినప్పటికీ సార్వభౌమాధికారి నిరపేక్షమైన అ ధికారాన్ని కల్గివుంటాడు. సార్వభౌముని అధికారాలు అవిభాజ్యమైనవి. ఆసాంఘీక మానవులనుంచి సమాజాన్ని పరిరక్షించి శాంతి భద్రతలు ఏర్పరచడానికి అపరిమితమైన సార్వభౌమాధికారం అవసరం అని హాబ్స్ భావించాడు. హాబ్స్ రాజరికాన్ని సమర్థించాడు. హాబ్స్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం కొన్ని విమర్శలకు గురైంది.

1. హాబ్స్ వెలిబుచ్చిన ప్రాకృతిక వ్యవస్థ, మానవ స్వభావాలను కొందరు విమర్శకులు తప్పుపట్టారు. హాబ్స్ ప్రకారం మానవుడు స్వార్థ పరుడు, సంఘ వ్యతిరేకి, మృగప్రాయుడిగా ఉన్న మానవుడు ఒప్పందం ద్వారా పౌరసమాజాన్ని ఏర్పరచుకుని శాంతియుత జీవనం గడపాలనే భావన ఆకస్మికంగా ఎలావస్తుందని విమర్శకుల అభిప్రాయం. మానవుడు సంఘజీవి అని హాబ్స్ గుర్తించలేదు

2. హాబ్స్ వివరించిన ఒడంబడిక లో హేతుబద్ధత లేదు. ఎందుకనగా ప్రాకృతిక వ్యవస్తలో ప్రజలు ఒప్పందం చేసుకునే అవకాశం లేదు. ఎందుకనగా ఆ దశలో ఒప్పందాలను అమలు చేసే సార్వభౌముడు లేడు. హాబ్స్ ప్రకారం ప్రాకృతికవ్యవస్థలో ప్రజల సహజ న్యాయ సూత్రాల ద్వారా హక్కులను అనుభవించారని చెప్పాడు. వారికి బాధ్యతలు లేవు. బాధ్యతలు లేని హక్కులు ఏవిధంగా అ నుభవించారో ఊహకందడం లేదని విమర్శకుల భావన.

3. హాబ్స్ వర్ణించినప్రకారం ప్రాకృతిక వ్యవస్థలో మానవుడు నివశించాడు అని చెప్పడానికి చారిత్రక ఆధారాలు లేవు.

4. హాబ్స్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం ప్రజాస్వామ్య భావాలకు వ్యతిరేకమైనది.

5. హాబ్స్ రాజ్యానికి, ప్రభుత్వానికి మధ్య తేడాలను గుర్తించలేదు. ప్రభుత్వం రాజ్యానికి ఒక లక్షణం మాత్రమే గుర్తించాడు.

6. హాబ్స్ శాసన సార్వభౌమాధికారాన్ని మాత్రమే గుర్తించాడు. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన రాజకీయ సార్వభౌమాధికారాన్ని గుర్తించలేదు.

పై లోపాలు వున్నప్పటికీ రాజనీతి తత్వవిచార చరిత్రలో హాబ్స్‌కి విశిష్ట స్థానము ఉన్నదని చెప్పవచ్చు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడానికి, బలమైన సార్వభౌమాధికారి వుండాలని హాబ్స్ భావించాడు. హాబ్స్ తన సిద్ధాంతాన్ని చెప్పే విధానం సహేతుకంగా వుంటుంది హాబ్స్ క్రమబద్ధమైన రాజనీతి సిద్ధాంతాన్ని చెప్పిన మొదటి ఆంగ్లేయుడిగా గుర్తించబడినాడు.

### 3.4.2 జాన్ లాక్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం (John Lock's Social Contract – Theory)

17వ శతాబ్దానికి చెందిన జాన్‌లాక్ ప్రముఖ ఆంగ్ల రాజనీతి తత్వవేత్త. ఇతడు ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని బలపరిచాడు. ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని బలపరచడానికి లాక్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. దానికి కారణం 1688లో ఇంగ్లాండులో రక్తపాతరహిత విప్లవం సంభవించినపుడు, ఇంగ్లాడు రాజుపై పార్లమెంట్ ఆధిక్యత ఏర్పడటం. పార్లమెంట్ ఆధిక్యతను బలపరచడానికి దానికి అనుగుణమైన సిద్ధాంతాన్ని రూపొందిస్తూ లాక్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. లాక్ రచించిన "పౌర ప్రభుత్వం" (Two Treatises on Civil Government) అనే గ్రంథంలో సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని వ్యక్తపరిచాడు. రాజు నిరంకుశంగా పాలించి ప్రజల హక్కులను కాలరాస్తే అటువంటి రాజును అధికారంనుంచి తొలగించే అధికారం ప్రజలకు వుంటుంది అని లాక్ భావించాడు. లాక్ తన గ్రంథంలో హాబ్స్ చెప్పిన నిరపేక్ష సార్వభౌమాధికార సిద్ధాంతాన్ని వ్యతిరేకించాడు. లాక్ "FirstTreatise" అనే గ్రంథంలో రాజుల దైవ హక్కుల సిద్ధాంతాన్ని వ్యతిరేకించాడు.

**ప్రాకృతిక వ్యవస్థ** (State of Nature):

హాబ్స్ చెప్పిన ప్రకారముగానే లాక్ కూడా తన సిద్ధాంతాన్ని ప్రాకృతిక వ్యవస్థతోనే ప్రారంభించాడు. అయితే లాక్ అభిప్రాయంలో ప్రాకృతిక వ్యవస్థలో మానవులకు రాజకీయ జీవనం లేకపోయినా సాంఘీక జీవనం ఉండేది అని మరియు మానవుడు సహకార స్వభావం కలవాడు అంతేకాకుండా సహజీవనాన్ని కోరుకునేవాడు.

లాక్ అభిప్రాయంలో ప్రాకృతిక వ్యవస్థ అరాచకమైనది కాదు. మానవుల పరస్పర సంబంధాలను క్రమబద్ధం చేయడానికి సహజన్యాయం ఉండేది. మానవునికి ఉన్న న్యాయాన్యాయ విచక్ష జ్ఞానమే సహజన్యాయం. ఈ సహజ న్యాయంను ప్రతి ఒక్కరూ ఇతరుల హక్కులకు భంగం కలుగకుండా ప్రవర్తించేవారు. ప్రాకృతిక వ్యవస్థలో లాక్ ప్రకారం కొన్ని సహజ హక్కులు వుండేవి.

అవి : 1 ప్రాణ రక్షణ హక్కు

2. స్వేచ్ఛ హక్కు

3. ఆస్తి హక్కు. ఈమూడింటిలో ఆస్తి హక్కుకు లాక్ అధిక ప్రాధాన్యతను ఇచ్చాడు. ఈ సహజ హక్కులను అందరూ సమానంగా అనుభవించేవారు. లాక్ ప్రకారం ప్రాకృతిక వ్యవస్థలో మానవుడు శాంతి, సద్భావన, పరస్పర సహకారం, సంరక్షణతో జీవించేవాడు.

ప్రాకృతిక వ్యవస్థలో ప్రజలు శాంతియుత సహకార జీవనాన్ని గడిపినప్పటికీ కొన్ని ఇబ్బందులను కూడా ఎదుర్కొన్నారు.ఈ ఇబ్బందులు ఎదురు అవడానికి గల కారణము సహజ హక్కులను అందరూ అనుభవించాలనే పోటీ పడటం వల్ల సహజన్యాయం అందుబాటులోనికి రాలేదు. దానికి గల ప్రధాన కారణాలను లాక్ పేర్కొన్నాడు. అవి :

1. సహజ న్యాయాన్ని నిర్వచించి, వివరించే వ్యవస్థ లేక పోవటం.
2. సహజ న్యాయాన్ని అమలు చేసే యంత్రాంగం లేకపోవడం.
3. సహజ న్యాయానికి అర్థవివరణ ఇచ్చే న్యాయవ్యవస్థ లేకపోవడం

పైన పేర్కొన్న కారణాల వల్ల ప్రజల హక్కులకు అప్పుడప్పుడు భంగం వాటిల్లేది. ప్రజల మధ్య సంఘర్షణ, అశాంతి ఏర్పడేది. ఈసమస్యల నుండి బయటపడడానికి ఒక రాజ్యవ్యవస్థ అవసరం అని ప్రజలు భావించారు.

**<u>సామాజిక ఒడంబడిక</u>** (Social Contract)

ప్రాకృతిక వ్యవస్థలోని లోపాలను సవరించడానికి, రాజకీయ వ్యవస్థ రూపొందించడానికి ఒడంబడిక అవసరం అయింది. లాక్ సిద్ధాంతంలో రెండు ఒడంబడికలు వున్నాయి. అవి :

1. సామాజిక ఒడంబడిక
2. ప్రభుత్వ ఒడంబడిక

మొదటి సామాజిక ఒడంబడిక ఫలితంగా ప్రాకృతిక వ్యవస్థ స్థానంలో పౌరసమాజం ఏర్పడింది. ఈ ఒడంబడికను ప్రతి ఒక్కరూ ప్రతిఒక్కరితో చేసుకున్నారు. శాంతియుత జీవనం గడుపుతూ, భద్రంగా సహజ హక్కులను అనుభవించే లక్ష్యంతో ఒడంబడిక చేసుకున్నారు. ఈ ఒడంబడిక ద్వారా సహజ న్యాయాన్ని అమలు పరిచే హక్కును వదులుకున్నారు. సార్వభౌమాధికారం ను సమాజానికి అప్పగించారు. వారిహక్కుల రక్షణను సహజ న్యాయాన్ని అమలు చేసే అధికారం పౌరసమాజానికి అప్పగించారు.

రెండవ ఒడంబడిక పౌరసమాజానికి, పాలకునికి మధ్య జరిగింది. దీని ప్రకారం ఒప్పంద షరతులు పాలనా యంత్రాంగానికి లేదా ప్రభుత్వానికి వర్తిస్తాయి. దీని ద్వారా సహజ న్యాయం సహజ హక్కులు అందరికి కొన్ని షరతులకు లోబడి అందుబాటులోకి వచ్చాయి. ఈ ఒడంబడికను ప్రభుత్వ ఒడంబడికగా లాక్ పేర్కొన్నాడు. ఈ ఒప్పంద షరతులు అనుసరించి ప్రజల సమ్మతిపైన ప్రభుత్వం కొనసాగుతుంది. ప్రజలకు ప్రభుత్వము ధర్మకర్తగా మాత్రమే వ్యవహరిస్తుంది. సహజహక్కులను అందుబాటులోనికి తేలేని ప్రభుత్వాన్ని తొలగించి వేరొక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే అధికారం పౌరసమాజానికి వుంటుంది అని లాక్ పేర్కొన్నాడు.

లాక్ ప్రకారము రాజ్యానికి పరిమితమైన అధికారాలు మాత్రమే వుంటాయి. ఒడంబడికలో పేర్కొన్న విధుల నిర్వహణకు మాత్రమే రాజ్యానికి అధికారం ఉంటుంది. ప్రభుత్వ అధికారానికి మూలం ప్రజలు. ప్రజల సమ్మతిపైనే ప్రభుత్వం ఆధారపడి పనిచేస్తుంది. శాసనం జనాభిష్టాన్ని వ్యక్తం చేస్తుంది. అది సార్వభౌముని ఆజ్ఞ మాత్రమే కాదు. సహజ న్యాయానికి అనుగుణంగా శాసనంను రాజ్యం రూపొందించాలి. ప్రజా వ్యతిరేక పాలకులను తొలగించే హక్కు ప్రజలకు వుంటుంది. సార్వభౌమాధికారం పౌర సమాజానికే వుంటుందని, ప్రభుత్వానికి పరిమితమైన కొన్ని అధికారాలు మాత్రమే దత్తం చేయటం జరిగిందని లాక్ భావించాడు. అందువలన లాక్ ది పరిమిత ప్రభుత్వాధికార సిద్ధాంతమని అంటారు.

**<u>విమర్శ</u>** (Criticism):

లాక్ సిద్ధాంతంలో కొన్ని లోపాలున్నాయి అవి :

1. సమాజంలో పౌరసమాజ వ్యవస్థకీ, రాజకీయ వ్యవస్థకీ మధ్య గల వ్యత్యాసాన్ని వివరింపలేక పోయాడు.

2. లాక్ రాజకీయ సార్వభౌమాధికారంను గుర్తించాడు కానీ శాసన సార్వభౌమాధికారంను గుర్తించలేదు.

3. సహజ న్యాయం, సహజ హక్కులతో కొనసాగుతున్న ఆదర్శయుతమైన ప్రాకృతిక వ్యవస్థను వివరిస్తూనే, ఒడంబడిక ద్వారా పౌర సమాజం ఏర్పరచుకున్నారనడం న్యాయసమ్మతంగా లేదు అనే విమర్శవుంది.

4. ప్రజాసమ్మతి లేని ప్రభుత్వాలను ఎదిరించే హక్కు ప్రజలు కలిగి వుండటం వలన నిరంతర తిరుగుబాటులు ఏర్పడే ప్రమాదము ంది.

**<u>ప్రాముఖ్యత</u>** :

లాక్ వివరించిన సామాజిక ఒడంబడిక సిద్ధాంతం పైన కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ ప్రజల సమ్మతిపైన ఆదారపడే ప్రభుత్వాన్ని ప్రతిపాదించాడు. రాజనీతి తత్వ చరిత్రలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాడు. జాన్ లాక్ చెప్పిన సహజహక్కుల సిద్ధాంతం రాజనీతి సిద్ధాంతంలో ప్రాముఖ్యమైన స్థానాన్ని కల్గివుంది. వ్యక్తి అభ్యున్నతికి ఈ హక్కులు తప్పని సరిగా అవసరం అయినవి. ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణానికి అవి పునాదులు వంటివి. రాజ్యానికి పరిమితమైన అధికారాలు మాత్రమే ఇచ్చి వ్యక్తి శ్రేయోవాదిగా సహజహక్కుల సిద్ధాంత కర్తగా ఉదారవాద పితామహునిగా పేరుగాంచాడు.

**<u>3.4.3 రూసో సామాజిక ఒడంబడిక సిద్ధాంతము</u>** (Rousseau's Social Contract Theory):

జాన్ జాక్ రూసో (1712 - 1778) 18 వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఫ్రెంచ్ రాజనీతి తత్వవేత్త. రూసో భావాలకు మూల ఆధారం అతని అనుభవాలే అని చెప్పవచ్చు. రూసో 1712 వ సంవత్సరంలో జనీవాలో జన్మించాడు. పుట్టిన కొన్ని రోజులకే అతని తల్లి మరణించిది. రూసో తండ్రి ఐజాక్ పేదవాడు. రూసోను క్రమపద్ధతిలో పెంచలేక పోయాడు. 16వ ఏట జనీవా విడిచిపెట్టి కొన్నాళ్ళపాటు దేశదిమ్మరిగా ఐరోపాలో తిరిగాడు. బీదరికం వలన రూసో చిన్న చిన్న దొంగతనాలకు కూడా పాల్పడేవాడు. చివరికి 1744లో స్థిరపడ్డాడు.

రూసో అనేక వ్యాసాలను గ్రంథాలను రచించాడు. వాటిలో

1. " ద డిస్కోర్సెస్ (The Discourses )

2. ది ఆరిజన్ ఆఫ్ ఇన్ ఈక్వాలిటీ (The Origin of Inequality)

3. సోషల్ కాంట్రాక్ట్ (Social Contract)

4. ఎమిలీ (Emile)

ముఖ్యమైనవి అని చెప్పవచ్చు. వీటిలో చివరి రెండు గ్రంథాలలో రూసో తన సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని వివరించాడు. 1789 లో సంభవించిన ఫ్రెంచ్ విప్లవానికి ఇతని సిద్ధాంతాలు కారణం అని చెప్పవచ్చు.

హాబ్స్, లాక్ వలె రూసో కూడా తన సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని ప్రాకృతిక వ్యవస్థ తోనే ప్రారంభించాడు. కాని రూసో , ఆంగ్లతత్తవేత్తలు అయిన హాబ్స్, లాక్‌లు చెప్పిన దానకి భిన్నంగా ప్రాకృతిక వ్యవస్థను, మానవ స్వభావాన్ని చిత్రీకరించాడు.

**ప్రాకృతిక వ్యవస్థ** : హాబ్స్ చెప్పినట్లు రూసో ప్రాకృతిక వ్యవస్థ నిరంతర యుద్ధ స్థితి కాదు. రూసో ప్రకారం ప్రాచీన అనాగరిక మానవుడు స్వతహాగా మంచివాడు. ఆదిమ మానవుడు 'Noble Savage'
అని రూసో వర్ణించాడు. స్వర్గతుల్యమైన జీవితాన్ని గడిపాడు. నిరాడంబరంగా ప్రశాంతంగా జీవించాడు. స్వేఛ్ఛా సమానత్వాలను అనుభవిస్తూ ప్రశాంతమైన జీవితాన్ని ప్రాచీన అనాగరిక మానవుడు గడిపాడు అని రూసో భావించాడు.

కాని అటువంటి స్వర్గతుల్యమైన జీవన స్థితి ఎంతోకాలం కొనసాగలేదు. సమాజంలో వచ్చిన కొన్ని మార్పుల వలన మానవుని పతనం ప్రారంభమైంది. జనాభా పెరుగుదల, తార్కిక బుద్ధి, వ్యక్తిగత ఆస్థి పెరగడం వలన సమాజంలో అశాంతి ప్రబలింది. ఈ కారణాలు సమాజంలో అనేక అనర్థాలకు దారితీసాయి. హింస, నేరాలు, ఓర్వలేని తనం వంటివి సమాజంలో చోటు చేసుకున్నాయి. వీటితోపాటు అసమానతలు సంఘర్షణలు మొదలైనాయి. ఈ అనర్థాలకు వ్యక్తిగత ఆస్థి మూలకారణమని భావించాడు. హత్యలు, యుద్ధాలు సంభవించాయి.. ఇటువంటి పరిస్థితి బయట పడడానికి ఒడంబడిక ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడం జరిగింది అని రూసో చెప్పాడు.

## సామాజిక ఒడంబడిక (Social Contract)

పౌరస్వేచ్ఛను పొందడానికి సామాజిక ఒడంబడిక అవసరం అని రూసో భావించాడు. ఈ ఒడంబడిక ద్వారా వ్యక్తులు తమ సర్వహక్కులను సమాజానికి దారాదత్తం చేశారు. స్వేచ్ఛగా పుట్టిన మానవుడు సర్వత్రా సంకెళ్ళలో ఉన్నాడనే వాక్యంతో "సోషల్ కాంట్రాక్ట్" అనే గ్రంథాన్ని రూసో ప్రారంభించాడు. రాజ్యం ఏర్పడటం వలన మానవుడు సహజ స్వేచ్ఛను కోల్పోయినా పౌర స్వేచ్ఛను పొందాడు. పౌరస్వేచ్ఛ అనేది రాజ్యం ద్వారానే సాధ్యమవుతుంది. భద్రతతోకూడిన స్వేచ్ఛను అనుభవించడమే రూసో చెప్పిన ఒడంబడిక ముఖ్యలక్ష్యం.

రూసో సిద్ధాంతంలో ఒకే ఒప్పందం వున్నది. అది సామాజిక, రాజకీయ ఒప్పందాల రెండింటి లక్షణాలను కల్గివుంటుంది. ఈ ఒడంబడికను ప్రజలు తమలో తామే చేసుకున్నారు. అంటే ప్రతి వ్యక్తీ పోగొట్టుకున్న సహజ హక్కులన్నింటినీ తిరిగి సమాజ సభ్యునిగా పొందాడు. ఈ ఒప్పందం వలన సమాజానికి సార్వభౌమత్వం సంభవించింది. ఈ సార్వభౌమత్వానికి సహజ ప్రతినిధిగా జనేచ్ఛ వుంటుంది.

## జనేచ్ఛ (General Will):

రూసో సిద్ధాంతములో జనేచ్ఛ సార్వభౌమాధికారి. ఇది సమాజానికి అంతటికి ప్రతినిధి. ఇందులో సమాజ సభ్యులందరకీ, సభ్యత్వం వుంటుంది. జనేచ్ఛను రూసో ఈ క్రింది విధంగా వివరించాడు. ప్రతివ్యక్తికి "ఒక వ్యక్తిగత ఇచ్ఛ" ఒక "యదార్థ ఇచ్ఛ" అని రెండు వుంటాయి. మొదటిది వ్యక్తి స్వలాభాన్ని కోరుతుంది, రెండవది సమాజ శ్రేయస్సును కోరుతుంది. సమాజంలోని ప్రజలందరి యదార్థాల ఇచ్ఛల పూర్తి మొత్తాన్ని "జనేచ్ఛ" అని రూసో భావించాడు. జనేచ్ఛ సార్వభౌమాధికారి. దీనికి ముఖ్యముగా రెండు లక్షణాలను కల్గి వున్నది. అవి :

1. ఇది ఎల్లపుడు సంఘ శ్రేయస్సును కోరుతుంది. కాబట్టి జనేచ్ఛ ఆజ్ఞలను పాటించడమే నిజమైన స్వేచ్ఛను అనుభవించడమని రూసో భావించాడు.

2. జనేచ్ఛ ప్రజలు అందరి నుంచి జనించి అది అందరికీ వర్తిస్తుంది. జనేచ్ఛ అధికారం నిరపేక్షమైనది, అవిభాజ్యమైనది. అన్యాక్రాంతం చేయడానికి వీలులేనిది. దానికున్న మూడో లక్షణాన్ని అనుసరించి రూసో ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని సమర్థించాడు అని చెప్పవచ్చు.

రాజ్యానికి ప్రభుత్వానికి మధ్యతేడాను రూసో గుర్తించాడు. జనేచ్ఛ మీద ఆధారపడిన సమాజాన్ని రూసో రాజ్యమని బావించాడు. జనేచ్ఛ శాసనం ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుంది. సార్వభౌమునికి ప్రభుత్వం ఒక ఏజెంటుగా పనిచేస్తుంది. దీనికి దత్తత అధికారాలు మాత్రమే వుంటాయి.

రూసో ప్రజా సార్వభౌమాధికారాన్ని బలపరిచాడు. ప్రభుత్వం సమిష్ఠి శ్రేయస్సుకు భంగకరంగా ప్రవర్తిస్తే తిరుగుబాటు చేసే హక్కు ప్రజలకు వుంటుంది. శాసనాధికారం సమిష్టిగా ప్రజలు అందరికీ వుంటుంది. జనేచ్ఛ నిర్ణయాలను అమలుచేసేదే కార్యనిర్వాహక వర్గం. రూసో యాంత్రిక రాజ్య సిద్ధాంతాన్ని మార్పుచేసి ఆంగిక రాజ్య సిద్ధాంతాన్ని పునరుద్దరించాడు.

**<u>విమర్శ (Criticism):</u>**

1. రూసో సిద్ధాంతంలో రెండు విభిన్న సిద్ధాంతాలు దొరణులు కనిపిస్తున్నాయి. అతని జనేచ్ఛ సిద్ధాంతం ఆంగిక సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది. అతని సామాజిక ఒడంబడిక సిద్ధాంతం యాంత్రిక రాజ్య దృక్పథాన్ని ప్రతిబింబచేస్తుంది. ఈ రెండు దొరణులు పరస్పర విరుద్ధమైనవి.

2. రూసో జనేచ్ఛ సిద్ధాంతం అస్పష్టమైనది. వ్యక్తి ఇచ్ఛను వ్యక్తిగత ఇచ్ఛగా, యదార్థ ఇచ్ఛగా విభజించడం అసంభవం.

3. రూసో ప్రజా సార్వభౌమాదికార భావన జనేచ్ఛ భావన ఈ రెండు సంపూర్ణాధికార ప్రజాస్వామ్య రాజ్యానికి నాంది పలుకంతున్నాయి.

4. రూసో సమాజానికి - రాజ్యానికి మధ్య తేడాను వివరించలేదు..

**<u>ప్రాముఖ్యత</u>** :

రూసో మొట్టమొదటి గొప్ప ఆధునిక తత్వవేత్త. ప్రజా సార్వభౌమాధికారాన్ని ప్రజాస్వామ్య విలువలను, ఆదర్శాలను సమర్థించాడు. విప్లవాలనుకూడా సమర్థించాడు. అమెరికా, ఫ్రాన్సు రాజ్యాంగాలపై ఇతని సిద్ధాంత ప్రభావం వుంది. ఇతని సార్వభౌమాధికార సిద్ధాంతం అదికారానికి, స్వేచ్ఛకు రాజీ కుదిర్చింది. ఆధునిక రాజనీతి తత్వవేత్తలలో కాల్పనిక సిద్ధాంతానికి రూసో మూల పురుషుడు.

**<u>3.4.4 హాబ్స్, లాక్, రూసో సిద్ధాంతాల తులనాత్మక పరిశీలన :</u>**

హాబ్స్ సిద్ధాంతాలలో ప్రతిపాదనలను, లాక్ సిద్ధాంతాలలో ముగింపును రూసో సిద్ధాంతం ముగింపు చేసింది. ఈ ముగ్గురు తత్వవేత్తలు సామాజిక ఒడంబడిక ద్వారా రాజ్యం ఏర్పడింది అని అంగీకరించారు. మానవ స్వభావం, ప్రాకృతిక వ్యవస్థ , ఒడంబడిక తత్ఫలితంగా ఏర్పడిన సార్వభౌమాధికారం వంటి వాటిపై ముగ్గురూ భిన్న అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మానవ స్వభావం పై లాక్‌తో రూసో ఏకీభవించాడు. హాబ్స్ సిద్ధాంతం ప్రకారం ప్రాకృతిక వ్యవస్థ లోమానవునికి సామాజిక జీవనంగానీ, రాజకీయ జీవనంగానీ లేవు. లాక్, రూసో ల సిద్ధాంతం ప్రకారం ప్రాకృతిక వ్యవస్థ లో మానవునికి సామాజిక జీవనం వుంది. కానీ రాజకీయ జీవితం లేదు.

హాబ్స్, రూసో సిద్ధాంతాలలో ఒక సామాజిక ఒడంబడిక ప్రస్తావన మాత్రమే వుంది. కానీ ఈ ఒడంబడిక వలన ఏర్పడిన సార్వభౌమాధికార స్వరూప స్వభావాలు భిన్నంగా వున్నాయి. లాక్ సిద్ధాంతంలో రెండు ఒడంబడికలు వున్నాయి. 1) సామాజిక ఒడంబడిక 2) ప్రభుత్వ ఒడంబడిక.

హాబ్స్ సిద్ధాంతంలో సార్వభౌమాధికారం ఒక వ్యక్తి చేతిలోగాని, కొద్దిమంది వ్యక్తుల చేతిలోగాని వుంది. లాక్ సిద్ధాంతలో సార్వభౌమాధికారం ప్రజలకు వుంటుంది. రూసో సిద్ధాంతంలో జనేచ్ఛ సార్వభౌమాధికారి. సార్వభౌమాధికార సిద్ధాంతంలో హాబ్స్, రూసోల సిద్ధాంతాల మధ్య సామ్యం ఉంది. హాబ్స్ సార్వభౌముని పై తిరుగుబాటు చేసే హక్కు ప్రజలకు ఇవ్వలేదు. లాక్,రూసోలు ఈ హక్కును ప్రజలకు ఇచ్చారు. రూసో సిద్ధాంతంలో హాబ్స్, లాక్ సిద్ధాంతాల ప్రభావం కన్పిస్తుంది.

## సామాజిక ఒడంబడిక సిద్ధాంతం విమర్శ (Criticism of Social Contract Theory)

సామాజిక ఒడంబడిక సిద్ధాంతం 17వ శతాబ్దంలో చాలా ప్రాచుర్యం పొందింది. కాని 19వశతాబ్దంలో చాలా విమర్శలకు గురి అయింది. రాజ్యం మానవ ఒడంబడిక ద్వారా ఆవిర్భవించింది అనే సిద్ధాంతాన్ని ప్రముఖ రాజనీతిజ్ఞులు అయిన హ్యూమ్, బెంథామ్, బర్క్, జాన్ ఆస్టిన్, టి. హెచ్. గ్రీన్, హెన్రీమైన్ మొదలైన వారు ఈ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం ను విమర్శించారు. ఈ క్రింది విమర్శలకు లోనైంది.

1. సామాజిక ఒడంబడిక సిద్ధాంత మనేది కల్పితమైనదిగా మరియు ఈ సిద్ధాంతానికి ఎటువంటి చారిత్రక ఆధారాలు లేకపోవటం అనేది ప్రధానమైన విమర్శ. ప్రాచీన కాలంలో మానవులు ప్రాకృతిక వ్యవస్థలో నివశించినట్లుగానీ, ఆవ్యవస్థలో మానవులు ఒక ఒప్పందం ద్వారా రాజ్యాన్ని ఏర్పరుచుకున్నట్లుగాని చారిత్రకమైన సాక్ష్యాధారాలు లేవు.

2. ఈ సామాజిక ఒడంబడిక సిద్ధాంతం న్యాయ సమ్మతమైనదని నిరూపించడానికి రాజ్యవ్యవస్థ అనుమతి అవసరం. హాబ్స్, లాక్, రూసోలు వివరించిన సామాజిక ఒడంబడిక సిద్ధాంతాలకు ఎలాంటి రాజ్యపరమైన అనుమతిలేదు.

టి. హెచ్. గ్రీన్ ప్రకారం అధికారంలేకుండా చేసుకున్న ఒడంబడిక న్యాయ సమ్మతమైనది కాదు అని పేర్కొన్నాడు.

3. సర్ హెన్రిమొయిన్ ఈ సిద్ధాంతంలోని లోపాలను తెలుపుతూ "సామాజిక ఒడంబడిక సిద్ధాంత కర్తలు తెలిపినట్లుగా" అభివృద్ధి చెందిన నాగరిక సమాజాలలో ఒక వ్యక్తి విలువ అతని పుట్టుకపై ఆధారపడి వుంటుంది అని పేర్కన్నాడు. ఒడంబడికలు అనేవి సమాజ పూర్వ స్థితిలో సాధ్యం కావు గాని అభివృద్ధి చెందిన పౌర సమాజాలలో మాత్రమే ఒడంబడికలు స్థానం వుంటుంది అనేది విమర్శకుల వాదన.

4. సామాజిక ఒడంబడిక సిద్ధాంతాలో మానవులు ప్రాకృతిక వ్యవస్థలోనే సహజ హక్కులు, సహజ స్వేచ్ఛలు అనుభవించారు అనే భావనను విమర్శకులు విమర్శించారు. ఎందుచేతననగా హక్కులు, స్వేచ్ఛ అనే భావనలు శాసన నిర్మాణం కాని వ్యవస్థలో అంధరికి లభించడం అనేది కేవలం అభూతకల్పన మాత్రమే.

5. రాజ్యం అనేది కాలక్రమేణ క్రమబద్ధంగా అభివృద్ధి చెందే విషయాన్ని సామాజిక ఒడంబడిక సిద్ధాంత కర్తలు విస్మరించారు. ఒప్పందం ద్వారా ఒక నిర్దిష్టకాలంలో రాజ్యాన్ని మానవుడు ఏర్పాటు చేసుకున్నాడు అనే విషయం విమర్శలకు లోనైంది.

**ముగింపు:**

సామాజిక ఒడంబడిక సిద్ధాంతము కొన్ని విమర్శలకు గురిఅయినప్పటికీ దానికి కొంత ప్రాముఖ్యతను కల్గివుంది. ఈ సిద్ధాంతం సార్వభౌమాధికార భావన అభివృద్ధికి తోడ్పడినది. రాజ్యానికి, పౌరునికి మధ్య వున్న సంబంధమును ఈ సిద్ధాంతం గుర్తించినది. రాజ్యాధికారానికి మూలం ప్రజాసమ్మతి అనే ప్రజాస్వామిక భావాన్ని ఈ సిద్ధాంతం తెలిపింది. రాజ్యాధికారం మానవుల ద్వారానే లభించింది అనే అంశాన్ని స్పష్టంచేసింది. హాబ్స్ నిరపేక్ష సార్వభౌమాధికారాన్ని సమర్థిస్తే లాక్ పరిమిత సార్వభౌమాధికారాన్ని బలపరిచాడు. అదేవిధంగా రూసో ప్రజా సార్వభౌమాధికారంను ప్రతిపాదించాడు. మొత్తంమీద ప్రజా సార్వభౌమాధికార సిద్ధాంతం ప్రజాస్వామ్య యుగానికి పునాది వేయడమే గాక రాజ్యంపై ప్రజల ఆధిపత్యాన్ని సిద్ధాంతీకరించింది.

**3.5 చారిత్రక లేదా పరిణామాత్మక సిద్ధాంతం** (Historical or Evolutionary Theory) :

రాజ్యావతరన సిద్ధాంతాలలో కెల్లా వాస్తవమైనదిగా శాస్త్రీయమైనదిగా చారిత్రక లేదా పరిణామాత్మక సిద్ధాంతంను చెప్పవచ్చు. రాజ్యం సక్రమముగా వివిధ దశలలో అభివృద్ధి చెందినదని ఈ సిద్ధాంత కర్తల వాదన. ఈ సిద్ధాంతం ప్రకారం కాలక్రమేణా సామాజిక అభివద్ధి ఫలితంగా రాజ్యం ఏర్పడింది. రాజ్యాభివృద్ధికి వివిధ దశలలో అనేక అంశాలు దోహదపడినాయి. ఈ సిద్ధాంతం వలన రాజ్యం దైవ సృష్టికాదని తెలుస్తుంది. గార్నర్ పండితుని అభిప్రాయంలో "దైవం వల్లగాని, బలప్రయోగంవల్లగాని రాజ్యం అవతరించలేదు" అతడి అభిప్రాయంలో శాస్త్రీయమైన ఆధారాలతో కూడిన రాజ్యావతరణ సిద్ధాంతం చారిత్రక లేదా పరిమాణాత్మక ఈ సిద్ధాంతము. మరొక రాజనీతి పండితుడు అయిన గెటిల్ అభిప్రాయంలో ఇతర సాంఘీక సంస్థల మాదిరిగా రాజ్యం వివిధ పరిస్థితులలో అనేక కారణాలవలన అభివృద్ధి చెందింది. చారిత్రక, మానవ, సామాజిక శాస్త్రాలలోని పరిశోధనలను ఆదారంగా చేసుకుని పరిణామాత్మక సిద్ధాంతం రూపాంతరము చెందింది. అతి సామాన్యమైన ప్రాచీన సామాజిక సంస్థల నుంచి దీర్ఘకాలంలో క్రమేణా అభివృద్ధి జరిగిన కారణంగా రాజ్యం ఏర్పడింది అని బర్జెస్, మెకైవర్, గార్నర్ మరియు గెటిల్ లు అభిప్రాయపడినారు. ఈ సిద్ధాంతాన్ని అనుసరించి భౌతిక పరిసరాలు, భౌగోళిక పరిస్థితుల ప్రభావమే కాకుండా అనేక ఇతర అంశాలు రాజ్యావతరణకు, దాని అభివృద్ధికి దోహద పడినాయి. వాటిని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. రాజ్య పరిణామానికి దోహదం చేసిన అంశాలు

1. బంధుత్వం
2. మతం
3. వ్యక్తిగత ఆస్తి
4. యుద్ధం
5. రాజకీయ చైతన్యం

పై అంశాలను ఈ క్రింది విధంగా క్లుప్తంగా వివరించవచ్చు

**3.5.1. బంధుత్వం (Kinship):**

బంధుత్వం అనగా రక్తసంబంధం. తొలి పౌర కర్తవ్యాన్ని అభివృద్ధి పరచడంలో మంచి పాత్ర పోషించింది. కుటుంబ సభ్యులను బంధుత్వం ఏకం చేసింది. బంధుత్వం మీద ఆధారపడిన కుటుంబ వ్యవస్థ సమాజ నిర్మాణానికి దోహదపడింది. కుటుం

బాల విస్తరణవల్ల వంశాలు, గోత్రాలు మరియు తెగలు ఏర్పడినవి. ఒకే మూలపురుషుని సంతతివారమనే నమ్మకం ఒక తెగ వారి అందరినీ ఏకం చేసింది. ఈ నమ్మకం వలన తెగ నాయకుని ఆదేశాలు పాటించి, అతని అధికారం పట్ల తెగ సభ్యులు విధేయతన ు చూపించారు. ఒక తెగవారు ఇతర తెగలవారిని శత్రువులుగా భావించేవారు. ప్రాచీన రాజ్యాల ప్రాదేశిక సంబంధాల కంటే వ్యక్తిగ త సంబంధాలకే అధిక ప్రాధాన్యం వుండేది. అంతేగాక ప్రాచీనకాలంలో ఒక నిర్ణీత ప్రదేశంలో నివశించే ప్రజలకే పాలకులమనే భావ న పాలకులలో వుండేది. పైవివరణను అనుసరించి బంధుత్వం ప్రాచీన మానవ సమూహాలలో ఏకత్వాన్ని కల్గించి, రాజ్య నిర్మాణం లో ప్రముఖ పాత్ర వహించింది. మేకైవర్ చెప్పినట్లు " బంధుత్వం సమాజ వ్యవస్థకు దారితీస్తే, సమాజ వ్యవస్థ రాజ్య వ్యవస్థకు దా రితీసింది" ఆజ్ఞ - విధేయత అనే ప్రభుత్వ మూల సూత్రాన్ని మొట్టమొదట కుటుంబ వ్యవస్థలోనే మానవుడు నేర్చుకున్నాడు.

### <u>3.5.2. మతం</u> (Religion):

రాజ్యం నిర్మాణంలో మతం మరొక ప్రముఖమైన అంశంగా పనిచేసింది. కుటుంబాలు క్రమేణా తెగలుగా విస్తరించడంతో బంధుత్వ సంబంధాలు క్రమంగా బలహీనపడ్డాయి. ఈ సమయంలో మతం రంగప్రవేశం చేసి బలహీనపడుతున్న ఏకత్వాన్ని బల పరిచింది. తొలిదశలో ఆదిమానవుడు పితృదేవారాధన చేసేవాడు. పితృదేవతల పూజా విధానం కుటుంబ సంఘాల సమైఖ్యతను బ లపరిచింది.

పితృదేవతల ఆరాధనతోపాటు ప్రకృతి శక్తులను ఆరాధించడం కూడా ప్రారంభమైంది. తుఫానులు, వరదలు, ఉరుములు , మెరుపులు మొదలగు ప్రకృతి రహస్యాలైన అద్భుతాలు ఆదిమ మానవుల అవగాహనకు అంతుపట్టలేదు. ఈ కారణం వలన ఆది మ మానవుడు ప్రకృతిశక్తులను పూజించడం ప్రారంభించాడు. ఈ దశలో మోసగాడేన మాంత్రికుడు ఆదిమమానవులను వంచనతో మూఢ నమ్మకాలను కల్గించి వారిపై అధికారాన్ని చెలాయించడం ప్రారంభించాడు. మాంత్రికుల మోసాలు తెలిసిన తరువాత ప్రజ లు వారిపై అధికారానికి తెరపడింది. మాంత్రికులు తరువాత పురోహితులు నాయకులు అయినారు. ఆదిమకాలంలో పాలకులను "పురోహిత - రాజులు" అని పిలిచారు. ఉత్సవాల నిర్వహణ, మత నియమపాలనకూడా వారి కర్తవ్య పరిధిలో వుండేవి. అనాగరిక ఆదిమవాసులలో అరాచక ప్రమాదాన్ని మతం తొలగించింది. అధికారంపట్ల విధేయతను కూడా ఆదిమ మానవులకు మతం నేర్పిం ది. ప్రజల్లో జాతి, జాతీయత భావాలను పులికొల్పి రాజ్యావతరణకు కారణం అయింది.

### <u>3.5.3. వ్యక్తిగత ఆస్తి (Personal Property):</u>

ఆదిమ మానవుల ఆర్థిక కార్యకలాపాలు కూడా ఎన్నోవిధాలుగా రాజ్యావతరణకు దోహదమైనవి. పశుపోషణ ఆదిమ మా నవుని ఆర్థిక విధానంలో తొలిదశ. తరువాత వ్యక్తిగత ఆస్తి అభివృద్ధి చెందింది. ఆర్థిక విధానంలో వచ్చిన ఈ మార్పులు సామాజిక వ్యవస్థల అభివద్ధిలో ఒక మైలు రాయి వంటిది. ఈ నూతన ఆర్థిక వ్యవస్థలు ఏర్పడటం వలన సామాజిక నియంత్రణ,నాయకత్వం అవసరం తెల్పింది.

తరువాత కొంతకాలానికి మానవుని ఆర్థిక విధానంలో వ్యవసాయక దశ ప్రారంభమైనది. ఈ దశలో సంపద పెరిగి వ్యక్తిగ త ఆస్తికి ప్రాముఖ్యత లభించింది. ధనవంతులు -బీదవారి మధ్య వర్గ బేధాలు అవతరించాయి. ఆస్తులకు సంబంధించిన వివాదా లు తలెత్తాయి. ఇటువంటి వివాదాల పరిష్కారానికి అవసరమగు నియమాలు, శాసనాలు తయారుచేసి అమలు చేసే అధికారులు

అవసరం అయ్యారు. వ్యవసాయక దశలో మానవుడు ఒక ప్రదేశంలో స్థిర నివాసి అయ్యాడు. ఈ కారణం ద్వారా ప్రాదేశిక రాజ్యం అవతరించింది. స్థిరనివాసం వలన ఒక ప్రదేశంతో బంధుత్వాన్ని మరింత పటిష్టం చేసింది. ఈ విధంగా రాజ్యనిర్మాణంలో ఆర్థిక అంశాలు ప్రముఖ పాత్ర వహించాయి. కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రకారం ఆర్థిక అవసరాలు తీర్చడానికి రాజ్యం ఏర్పడింది. అది ధనిక వర్గాల స్వార్థ ప్రయోజనాలు తీర్చడానికి పని చేస్తుందని సామ్యవాదుల వాదన.

**3.5.4. యుద్ధం (War):**

యుద్ధం ద్వారా ఇతర రాజ్యాలను జయించాలనే కాంక్ష రాజ్యావతరణకు దారితీసింది. యుద్ధ సమయాలలో ఆత్మరక్షణకు గాని, దురాక్రమణ చేయడానికి గానీ, ఐక్య నాయకత్వం అడుగుజాడలలో సైనికులు నాయకుని అదుపు ఆజ్ఞలకు లోబడినడుచుకోవలసి వస్తుంది. యుద్ధంలో విజయం సాధించిన నాయకుని పాలకునిగా ప్రజలు గుర్తించేవారు. ఓడిన వారు గెలిచిన నాయకుని పట్ల విధేయతతో మెలిగేవారు. ఈ విధంగా యుద్ధం, బల ప్రయోగం రాజ్యావతరణకు తోడ్పడినాయి.

**3.5.5. రాజకీయ చైతన్యం (Political Consciousness) :**

సమిష్ఠి లక్ష్యసాధనకు ఒక ప్రభుత్వం అవసరం అనే భావనే రాజకీయ చైతన్యం. శాంతి భద్రతలు, దేశరక్షణ. ప్రజాసంక్షేమము మొదలగునవి సమిష్ఠి లక్ష్యాలకు ఉదాహరణ. ఈ సమిష్ఠి లక్ష్యాల సాధనకు ప్రజల సాంఘిక సంబంధాలను క్రమపరచడానికి ఒక ప్రభుత్వ వ్యవస్థ అవసరం అని అన్నికాలాలలో ప్రజలు గుర్తించారు. ఇటువంటి గుర్తింపే రాజకీయ సంస్థల స్థాపనకు దారితీసింది. వివిధ జాతులు, తెగలు, సమూహాలు తమ సామూహిక ఉనికిని కాపాడుకోవడానికి ప్రత్యేక రాజ్యాలుగా అవతరించడానికి ప్రయత్నం చేయడం ద్వారా రాజ్యం అవతరించింది.

పైన పేర్కొన్న విధంగా రాజ్యం అనేక పరిణామాల ఫలితంగా ఏర్పడిందని పరిణామాత్మక సిద్ధాంతం తెలుపుతుంది. ఈసిద్ధాంతం రాజ్యావతరణ ఏ విధంగా జరిగిందో తెలియపరచడంలో సఫలీకృతమైనది. ఈ సిద్ధాంతం శాస్త్రీయమైనదిగా, హేతుబద్ధమైనదిగా నిరూపించడం జరిగింది.

**3.6 మాతృస్వామిక, పితృస్వామిక సిద్ధాంతాలు (Matriarchal and Patriarchol Theories)**

**మాతృస్వామిక సిద్ధాంతం (Matriarchal theory)**

మాతృస్వామిక కుటుంబం రాజ్యావతరణకు మూలం అని ఈసిద్ధాంతం తెలుపుతుంది. జె. ఇ. మెక్లినాస్, ఎల్. హెచ్. మోర్గాన్, ఎడ్వర్డ్ జెంక్సు మాతృస్వామిక సిద్ధాంతాన్ని సమర్థించిన వారిలో ప్రముఖులు. "Primitive Society" (1865) అనే గ్రంథంలో మెక్లినాస్,"Studies in Ancient Society" (1877) అనే గ్రంథంలో మోర్గాన్, "A History of Politics" (1900) అనే గ్రంథంలో జెంక్స్ మాతృస్వామిక సిద్ధాతం పై వారి అభిప్రాయాలను తెలిపారు. వారి అభిప్రాయాలను అనుసరించి ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

1. ప్రాచీన కాలంలో మాతృస్వామిక కుటుంబ వ్యవస్థ మొట్టమొదట వుండేది.
2. కుటుంబానికి తల్లి యజమానురాలు
3. ఆస్తిపాస్తులకు వారసులు స్త్రీలే

4. బహుభర్తృత్వ విధానం ప్రాచీనకాలంలో ఆచరణలో ఉండటంద్వారా వంశ నిర్ధారణ స్త్రీల ద్వారా జరిగేది

5. అనేక దశలలో మాతృస్వామిక కుటుంబాలు విస్తరించడం వల్ల రాజ్యం ఏర్పడిందని ఈ సిద్ధాంతం వివరిస్తుంది.

పైన తెల్పిన అంశాలు మాతృస్వామిక సిద్ధాంతం యొక్క ముఖ్య లక్షణాలుగా చెప్పవచ్చు.

**విమర్శ** :

ప్రాచీన కాలంలో మాతృస్వామిక కుటుంబవ్యవస్థ ఉన్నమాట వాస్తవమే అయినప్పటికీ ఆ కుటుంబ వ్యవస్థ సార్వజనీన మైనది కాదు. ఇదే అతి ప్రాచీన వ్యవస్థ అని కూడా చెప్పలేము. రాజ్యావతరణ వివరణ కంటే సామాజిక వ్యవస్థను ఈసిద్ధాంతం వివరిస్తుంది. ఇది కుటుంబ వ్యవస్థ పుట్టు పూర్వోత్తరాలను ఎక్కువగా వివరిస్తుంది.

**పితృస్వామిక సిద్ధాంతం (Patriachial Theory):**

వివాహ వ్యవస్థ ద్వారా కుటుంబాలు వంశాలుగా, వంశాలు తెగలుగా విస్తరించి వాటి కలయిక వలన ఏర్పడిన సంఘటిత వ్యవస్థే రాజ్యం అని పితృస్వామిక సిద్ధాంతం వివరిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని బలపరిచిన వారిలో అతి ముఖ్యుడు సర్. హెన్రిమెయిన్ "Ancient Law" (1861), Early History of Institutions (1875) అనే రెండు గ్రంథాలలో ఈ సిద్ధాంతాన్ని హెన్రిమెయిన్ వివరించాడు.

ఈ సిద్ధాంత ముఖ్యలక్షణాలను ఈ క్రింది విధంగా తెలుపవచ్చు.

1. కుటుంబానికి యజమాని తండ్రి. అతనికి కుటుంబ సభ్యులపై సంపూర్ణ అధికారం ఉంటుంది.

2. పురుషుని ద్వారా బంధుత్వం సంక్రమిస్తుంది.

3. శాశ్వత వివాహ వ్యవస్థ

4. అధికారం పితృ సంబంధమైనది

**విమర్శ** :

మెక్లివాన్ ఈసిద్ధాంతాన్ని విమర్శించిన వారిలో ముఖ్యుడు. ప్రాచీన కాలంలో పితృస్వామిక కుటుంబం సార్వజనీనమైనది కాదని ఇతను చెప్పాడు. ఆదిమ మానవ సమాజంలో మాతృస్వామిక కుటుంబవ్యవస్థ ఆచరణలో వుండేది. అంతేకాక ఆకాలంలో శాశ్వత వివాహ వ్యవస్థ లేదు. ఇది పురుషుని ద్వారా సంక్రమించే బంధుత్వానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఇది రాజ్యావతరణకు, దాని అభివృద్ధికి, బంధుత్వం పాత్రను వివరించింది. అయినప్పటికీ, రాజ్యావతరణ సిద్ధాంతంగా దీనికి ప్రాధాన్యత లేదు.

**ముగింపు** (Conclusion) :

చారిత్రక, దైవదత్తాధికార, బలప్రయోగ, సామాజిక ఒడంబడిక, మాతృస్వామిక మరియు పితృస్వామిక రాజ్యావతరణ సిద్ధాంతాలను ఈ భాగంలో మనం చర్చించాము. ఒక్కొక్క సిద్ధాంతము ఒక్కొక్క విధంగా రాజ్యావతరణ ను వివరించాయి. రాజ్యం దైవ సృష్టి అని దైవదత్తాధికార సిద్ధాంతం చెప్పింది.

యుద్ధాలు రాజ్యావతరణకు దారితీసాయి అని బలప్రయోగ సిద్ధాంతం వివరిస్తుంది. జన్య సిద్ధాంతం (Genetic Theory) మాతృ, పితృ స్వామికల సిద్ధాంతాలు ప్రకారం కుటుంబాల విస్తరణల వల్ల రాజ్యం ఏర్పడింది. సామాజిక ఒడంబడిక దా

ద్వారా రాజ్యం అవతరించింది అని సామాజిక ఒడంబడిక వాదుల వాదన. అయితే ఈ సిద్ధాంతాలు అన్నింటికి ఆధారాలు లేనందున వీటిని ఎవరూ అంగీకరించలేదు. ప్రస్తుతం అందరికి ఆమోదయోగ్యమైన సిద్ధాంతం చారిత్రక లేదా పరిణామాత్మక సిద్ధాంతం. రాజ్యం ఎన్నోరకాల కారణాలవల్ల క్రమ క్రమంగా అభివృద్ధి చెందింది అని చారిత్రక లేదా పరిణామాత్మక సిద్ధాంతం వివరిస్తుంది.

**3.7 మాదిరి ప్రశ్నలు:**

1. రాజ్యావతరణానికి సంబంధించిన సిద్ధాంతాలను సంక్షిప్తంగా వివరించుము?
2. చారిత్రక లేదా పరిణామాత్మక రాజ్యావతరణ సిద్ధాంతంను వివరించుము?

ఈ క్రింది వానికి ఒక్కొక్క దానికి 15 పంక్తులలో జవాబులిమ్ము

1. దైవ దత్తాధికార సిద్ధాంతంను పరిశీలించుము
2. బలప్రయోగ సిద్ధాంతం గురించి సంక్షిప్త వివరణ నిమ్ము?
3. మాతృస్వామిక సిద్ధాంతంను వివరించుము?
4. పితృస్వామిక సిద్ధాంతంను వివరించుము?

మాదిరి ప్రశ్నలు

1. సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని సంక్షిప్తంగా వివరించండి
2. హాబ్స్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని వర్ణించండి
3.లాక్ సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని విశదీకరించండి
4. రూసో సామాజిక ఒడంబడిక సిద్ధాంతాన్ని పరిశీలించండి

**సంక్షిప్త ప్రశ్నలు**

1. హాబ్స్ వర్ణించిన ప్రాకృతిక వ్యవస్థ
2. రూసో జనేచ్ఛ
3. లాక్ సహజ హక్కుల సిద్ధాంతం

**3.8 చదవవలసిన గ్రంథాలు:**


1. Friedrich, C.J: Authority
2. Laski, H.J: Authority of the Modern State.
3. Dhal, R.A: Modern Political Analysis.

# సంక్షేమ రాజ్యం (Welfare State)

4.0 లక్ష్యం

4.1 పరిచయం (Introduction)

4.2 అర్థము - (Meaning)

4.3 సంక్షేమ రాజ్య ఆవిర్భావము (Origin of Welfare State)

4.4 సంక్షేమ రాజ్య నిర్వచనము (Definition of Welfare State)

4.5 సంక్షేమ రాజ్యం విధులు - కార్యకలాపాలు

- 4.5.1 నిర్బంధక, సంరక్షిత కార్యకలాపాలు
- 4.5.2 సామాజిక సేవలు
- 4.5.3 అభివృద్ధి కార్యకలాపాలు

4.6 భారతదేశం - సంక్షేమ రాజ్యం

4.7 భారత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ రాజ్య కార్యక్రమాలు

4.8 సంక్షేమ రాజ్య కార్యక్రమాలు అమలుకు గల అడ్డంకులు

4.9 ముగింపు

4.10 ప్రశ్నలు

4.11 చదువగల్గిన పుస్తకాలు

4.0 **లక్ష్యం**: ఈ పాఠ్య భాగంను అధ్యయనం చేసిన తరువాత సంక్షేమ రాజ్యం అనగా నేమి, దాని ఆవిర్భావ క్రమము, సంక్షేమ రాజ్యంగా ఏర్పడ్డ తరువాత నిర్వర్తించే వివిధ రకాలు అయిన విధులు - కార్యక్రమాలు గురించి తెలుసుకుంటారు. అంతేగాకుండా భారతదేశం సంక్షేమ రాజ్యంగా అవతరించి ఏవిధమైన సంక్షేమ కార్యక్రమాలను - విధులను నిర్వహిస్తుందో వివరంగా తెలుసుకునే అవకాశం ఈ పాఠ్యభాగము అధ్యయనం అనంతరం తెలుసుకోగలరు.

4.1 **పరిచయం** (Introduction)

సంక్షేమ రాజ్యం (Walfare State) అనే భావన ఆదునికమైనది. రాజకీయ ప్రపంచంలో ఆధునికమైన అనేక రాజకీయ భావాలలో ఇది ప్రముఖ స్థానమును ఆక్రమించుకున్నది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని అనేక దేశాలు వలసవాదం నుంచి విముక్తి పొంధి నూతన స్వతంత్ర రాజ్యాలుగా ఆవిర్భవించిన తరువాత రాజ్య స్వరూప స్వభావాలతో సంబంధం లేకుండా అందరిని ఆకర్షించిన భావనే సంక్షేమ రాజ్య భావన.

4.2 **అర్థము** - (Meaning)

సంక్షేమ రాజ్యంఅనే భావన ఆధునిక రాజకీయ ప్రపంచంలో అందరిని ఆకర్షించిన, అందరూ అంగీకరించిన ఆదర్శ భావన. స్థూలంగా చెప్పాలంటే ప్రజలందరూ సంక్షేమం కోసం పాటుబడే రాజ్యమే సంక్షేమ రాజ్యం. రాజకీయ సిద్ధాంతాలుగా పేరెన్నికగన్న రాజరికం, పెట్టుబడి దారీ వ్యవస్థ, సోషలిజం, కమ్యూనిజం మరియు ఉదారవాద సిద్ధాంతాలలో అంతర్లీనంగా దాగివున్న భావనే ఈ సంక్షేమ రాజ్య భావన.

హాబ్‌మన్ ప్రకారము సంక్షేమ రాజ్యం అనగా " అటు కమ్యూనిస్టు సిద్ధాంతానికి ఇటు మితిమీరిన వ్యక్తి శ్రేయోవాదానికి మధ్యే మార్గంగా వుండే రాజ్యమే సంక్షేమ రాజ్యం" అని నిర్వచించాడు.

**4.3 సంక్షేమ రాజ్య ఆవిర్భావము** (Origin of Welfare State)

ఆధునిక రాజ్యాన్ని సంక్షేమ రాజ్యమని వర్ణిస్తారు. "Citizen and Churchmen" అనే గ్రంథంలో ఆర్చిబిషప్ విలియం టెంపుల్ "సంక్షేమ రాజ్యము" అనే పదాన్ని మొట్ట మొదట వినియోగించాడు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో వెలువడిన బేవరిడ్జ్ నివేదికలో (1942) సంక్షేమ రాజ్య సిద్ధాంతాన్ని గురించి మొదటిసారిగా వివరించడం జరిగింది. జీవనాధారంలేని నిరుద్యోగులకు, రోగులకు, వృద్ధులకు, ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని బ్రిటన్‌లో ఈ నివేదిక స్పష్టం చేసింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అధికారంలోకి వచ్చిన లేబర్‌పార్టీ ప్రభుత్వం అనేక సాంఘిక, ఆర్థిక, సంక్షేమ పథకాలను అమలు పరచడంతో సంక్షేమ రాజ్యం కార్యరూపం దాల్చింది.

సంక్షేమ రాజ్య భావన ఇంగ్లాండ్‌లో విజయవంతంగా అమలు జరిగిన తరువాత అది నార్వే, స్వీడన్, డెన్మార్క్ దేశాలకు విస్తరించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం భారతదేశంతో సహా అనేక దేశాలలో ప్రచారంలోకి వచ్చింది. భారతరాజ్యాంగంలో 4 వ భాగంలో చేర్చిన ఆదేశ సూత్రాల లక్ష్యం దేశంలో సంక్షేమ రాజ్యాన్ని స్థాపించడమే. ప్రజలు సంక్షేమాన్ని పెంపొందించడానికి మన ప్రభుత్వం అనేక కార్యకలాపాలను చేపట్టి అమలు చేసింది. ఉదాహరణకు పంచవర్ష ప్రణాళికలను అమలుపరచడము.

**4.2.1 సంక్షేమ రాజ్య నిర్వచనము** (Definition of Welfare State) :

సంక్షేమ రాజ్యాన్ని వివిధ రచయితలు వివిధరకాలుగా నిర్వచించారు. అందరికి ఆమోదయోగ్యమైన నిర్వచనం ఏదీలేదు.

**టి. డబ్ల్యూ. కెంట్** : "విస్తృతమైన సాంఘీక సేవలను పౌరులకు సమకూర్చే రాజ్యమే" సంక్షేమ రాజ్యం అని తెలిపారు. ప్రజలకు సేవలను చేసే ఒక రాజకీయ వ్యవస్థే సంక్షేమ రాజ్యం అని దాని అర్థం. దీనికి రాజకీయ సిద్ధాంతాలతో సంబంధం లేదు.

**జి. డి. హెచ్. కోల్** "ప్రతిపౌరునికి కనీస జీవన ప్రమాణాన్ని కల్పించడమే సంక్షేమ రాజ్యం" అని నిర్వచించాడు.

**4.4 సంక్షేమ రాజ్య లక్షణాలు** ( Feature of Welfare State) )

సంక్షేమ రాజ్య లక్షణాలు ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు. అవి :

1. సంక్షేమ రాజ్యం క్రియాత్మక రాజ్యం. ఇది సంవర్థక రాజ్యం. ప్రజాసంక్షేమాన్ని పెంపొందించడానికి, ఇది ఎన్నో ప్రజోపకరమైన కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

2. ఉదారవాదాన్ని, సామ్యవాదాన్ని సంక్షేమ రాజ్యం సమన్వయం పరుస్తుంది. ఉదారవాదం వలె సంక్షేమ రాజ్యం వ్యక్తి స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇస్తుంది. సామ్యవాదం వలె ఇది అధిక రాజ్య కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది.

3. సంక్షేమ రాజ్యం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిధిలో పనిచేస్తుంది. ప్రజాస్వామ్య పద్ధతులద్వారా ప్రజాసంక్షేమాన్ని అభివృద్ధి పరచడానికి పాటుపడుతుంది. వీలైనంత ఎక్కువగా ప్రజల అందరికి స్వేచ్ఛ, సమానత్వాలను కల్పిస్తుంది.

4. సంక్షేమ రాజ్యం వ్యక్తిగత ఆస్థిని అనుమతిస్తుంది. కాని ప్రయోజనాల దృష్ట్యా అటువంటి ఆస్థిని క్రమబద్ధం చేస్తుంది. సంక్షేమ రాజ్యంలో ఏ ఒక వర్గం ఇంకొక వర్గాన్ని దోపిడి చేయడానికి అవకాశం వుండదు.

5. మిశ్రమ ఆర్థిక విధానాన్ని సంక్షేమ రాజ్యం ప్రోత్సహిస్తుంది. ఈ విధానం వల్ల పెట్టుబడిదారీ విధానంలో ఉన్న దుష్ఫలితాలను సంక్షేమ రాజ్యం తగ్గిస్తుంది.

సంక్షేమ రాజ్యం 20వ శతాబ్దంలో ప్రాచుర్యం పొందినప్పటికీ, దాని (పరిణామక్రమము) ఆవిర్భావము మరియం పరిణామక్రమము 18వ శతాబ్దంలోనే అవతరించింది. ఫ్రెంచ్ విప్లవం అనేది సంక్షేమ రాజ్య భావనకు పుట్టుక అని ప్రముఖ రాజనీతి పండితులు అయిన జెర్మి బెంథామ్, జె. ఎస్. మిల్ సిద్ధాంతాలలో ఈ సంక్షేమ రాజ్య భావన వేళ్ళూరుకోవడం జరిగింది. ఆర్థిక సిద్ధాంత కర్తలు అయిన కీన్స్ వంటి తత్వవేత్తలు ఆర్థిక సమానత్వం సాధన మరియు సంక్షేమ మూలాలు వంటి అంశాలపై విశేషవైన కృషి చేయడం జరిగింది. సిడ్నివెబ్ వంటి మేధావులు సంక్షేమ రాజ్య భావన దాని ఆచరణ భావనను ఆకర్షించేలా చేశారు. ప్రావఖ్యంగా 2వ ప్రపంచ యుద్ధానంతరం జాతి రాజ్యాలుగా అవతరించిన ఆసియా, ఆఫ్రికా, మరియు లాటిన్ అమెరికా దేశాలు సంక్షేమ రాజ్యాలుగా అవతరించడానికి రాజకీయ వ్యవస్థ స్వరూపాలతో సంబంధం లేకుండా ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ సమానత్వము ద్వారా సంక్షేమ రాజ్యాలుగా మనుగడ కొనసాగించడానికి నేటికి ప్రయత్నాలను కొనసాగిస్తున్నాయి.

**4.5 సంక్షేమ రాజ్యం విధులు - కార్యకలాపాలు** :

సంక్షేమ రాజ్య విధులను మరియు కార్యకలాపాలను నిర్థారించడం చాలా కష్టసాధ్యమైనవి అని చెప్పవచ్చు. ఎందుకనగా ఆయా రాజ్యాలలో ఉన్న సాంఘీక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ స్వరూప స్వభావాలలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి వాటిని అనగా అసమానతనలు తగ్గించి తద్వారా సమానత్వ సాధనకు తోడ్పడే వివిధ కార్యక్రమాలను మరియు విధులను సంక్షేమ రాజ్యం అనుసరిస్తున్నాయి మరియు చేపడుతున్నాయి.

స్థూలంగా సంక్షేమ రాజ్య కార్యక్రమాలు మరియు విధుల స్వభావాలను అనుసరించి మూడు రకాలుగా వర్గీకరించారు. అవి :

1. నిర్బంధక, సంరక్షక కార్యకలాపాలు
2. సామాజిక సేవలు
3. అభివృద్ధి కార్యకలాపాలు

**4.5.1 నిర్బంధక, సంరక్షక కార్యకలాపాలు** :

నిర్బంధక, సంరక్షక కార్యకలాపాలు చాలా ప్రాముఖ్యమైన స్థానాన్ని కల్గి వున్నవి. ఇవి అన్నియు నిర్భంధముగా మరియు స్థాయిలతో సంబంధము లేకుండా నిర్వహించే కార్యక్రమాలు అవి :

1. విదేశీ దండయాత్రలు, దురాక్రమణలనుంచి దేశాన్ని రక్షించడం
2. దేశ స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను మరియు సార్వభౌమాధికారాన్ని రక్షించడము.

3. రాజ్యములో శాంతి భద్రతలను కల్గివుండేలా చర్యలు చేపట్టడము.

4. రాజ్యంలో వర్తక, వాణిజ్యాలను మరియు ఇతర ఆర్థిక కార్యకలాపాలను క్రమబద్ధం చేయుట ద్వారా ఏ ఒక్కరి ఆధిపత్యం మార్కెట్‌పై లేదా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం లేకుండా చేయడం.

5. పన్నులు విధించి వసూలు చేయడం.

6. ప్రజల ఆస్తులను రక్షించడం

7. విదేశాలతో సామరస్యపూర్వక, స్నేహపూర్వక సంబంధాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా అంతర్జాతీయ సంబంధాలను కల్గిఉండడానికి అవకాశం ఏర్పడుతుంది.

**4.5.2. సామాజిక సేవలు** (Social Services )

సామాజిక సేవల ద్వారా సమాజంలో అంతర్‌లీనంగా దాగివున్న అనేక సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ఆర్థిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన వర్గాల వారిని అభివృద్ధి వైపు నడిపించే విధంగా నేడు అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈసామాజిక సేవల కార్యక్రమాలకు ప్రాముఖ్యతను ఇచ్చి నిర్వహిస్తున్నాయి. అవి :

**1. విద్యాభివృద్ధి**

సమాజంలో అందరికి విద్య అందుబాటు లోకి వచ్చే విధంగా మరియు ప్రత్యేకమైనటువంటి విద్యాపరమైన పథకాలు ప్రవేశపెట్టి వెనుకబడిన మరియు విద్యకు దూరంగా వున్న సామాజిక శ్రేణులకు విద్యను అందించి వారిని అభివృద్ధి మార్గంలోనికి తీసుకుని రావడానికి అనేక సంక్షేమ కార్యకలాపాలు రూపొందించి అమలు చేయుట జరుగుతున్నది.

**2. ఆరోగ్యాభివృద్ధి** :

'ఆరోగ్యమే మహా భాగ్యము' అనే నానుడి ఆరోగ్యమునకు సమాజంలో ఇచ్చే ప్రాధాన్యతను తెలుపుతుంది. రాజ్యంలో ప్రజల ఆరోగ్యం కొరకు ప్రభుత్వం వివిధ రకాలు అయిన కార్యక్రమాలను చేపట్టుట అనేది అందరికి సుపరిచితమైన విషయమే. ముఖ్యముగా శిశువు గర్భం దాల్చిన నాటి నుంచి, వృద్ధాప్యము సమీపించే వరకు ప్రభుత్వం వివిధ రకాలుగా సామాజిక ఆరోగ్య సేవలు ప్రవేశపెట్టి ప్రజల ఆరోగ్యాబివృద్ధి కొరకు కృషి చేయుట అనేది సంక్షేమ రాజ్య ప్రధాన కార్యక్రమముగా వున్నది.

**3. మాతా - శిశు సంరక్షణ కార్యకలాపాలు** :

అభివృద్ధి చెందుతున్న దేశాలలో మాతా - శిశు సంరక్షణకు ప్రత్యేక ఆరోగ్య భద్రతను ఇచ్చే కార్యకలాపాలు చేపట్టడం జరిగింది. దానికి గల ప్రధాన కారణము అభివృద్ధి చెందుతున్న దేశాలలో శిశు మరణాలు ఎక్కువగా వుండటము. అందువలన స్త్రీ గర్భం దాల్చిన నాటినుంచి ప్రభుత్వాలే పోషక ఆహారం అందించేలా తగు కార్యక్రమాలను చేపడుతున్నాయి. అంతేకాకుండా ప్రాథమిక వైద్యశాలలను ప్రజలకు అందుబాటులో వుంచుట మరియు శిశు సంరక్షణ చర్యలు చేపట్టుట వంటి ప్రత్యేక కార్యకలాపాలు నిర్వహించుట జరుగుతున్నది.

**4. వికలాంగులకు మరియు వృద్ధులకు ప్రత్యేక రక్షణ :**

రాజ్యంలో వుండేటటువంటి వికలాంగులకు మరియు వృద్దులకు ప్రత్యేక రక్షణ, ఆర్థిక తోడ్పాటు కార్యక్రమాల ను రూపొందించుట జరుగుతున్నది. వికలాంగులకు జీవన ప్రమాణ స్థాయిలను పెంచేటువంటి ఆర్థిక సహాయ కార్యక్రమాలను లే దా పథకాలను రూపొందించటము మరియు వారి అభివృద్ధికి చర్యలు చేపట్టుట వంటి కార్యక్రమాలను కల్గివుండటం. వృద్ధుల సంక్షేమం కొరకు నేడు ప్రత్యేక ఆరోగ్య, సంరక్షణ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాయి.

**5. రవాణా సౌకర్యాల కల్పన :**

సంక్షేమ రాజ్యాలలో ప్రజా రవాణా వ్యవస్థ కీలకమైన స్థానాన్ని కల్గివుంది. ప్రజల నిరంతర నిర్వహించే వారి కార్యసిద్ధి విషయాలకు ప్రజా రవాణా వ్యవస్థనే వారు ఆశ్రయించుట జరుగుతున్నది. కావున రోడ్ల నిర్మాణము, రవాణాసౌకర్యాలు కల్పన ప్రజల అభివృద్ధికి దోహదపడి వారి సంక్షేమానికి గుర్తులుగా వుంటాయి.

**6. మంచినీటి సరఫరా :**

(తాగు నీటిని కల్పి) ప్రజల ఆరోగ్యము సక్షేమ రాజ్యాల ప్రధాన విది. ఈ విధిని నిర్వణ కొరకు ప్రభుత్వాలు పౌరులకు మంచినీటి సరఫరా లేదా త్రాగునీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది. దీనికొరకు చేతి పంపులు ఏర్పాటు, మంచినీటి ట్యాంకుల నిర్మాణము మరియు సామాజిక త్రాగునీటి పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాయి.

**7. పౌర సరఫరాలు :**

పౌరసరఫరాలు పంపిణీ అనేది సంక్షేమ రాజ్యాలలో సామాజిక సేవా కార్యకలాపాలలో అగ్రస్థానాన నిలిచినది. (సమాజంలో) దేశంలో పేదరికం నుంచి ప్రజలను పైకి తీసుకుని రావడానికి మరియు పోషక ఆహారంను ప్రజలకు అందించడానికి రాజ్యవ్యవస్థలు పౌరసరఫరా పంపిణీని క్రియాశీలకంగా వినియోగిస్తున్నాయి. ఈ పౌరసరఫరా ద్వారా ప్రజలకు అవసరం అయ్యే ఆహారధాన్యాలు, ఇతరత్రా వంటివి సబ్సిడి ద్వారా ఈ పౌరసరపరాలు ద్వారా అందిస్తున్నాయి.

### 4.5.3 అభివృద్ధి కార్యక్రమాలు (Development Activities )

సంక్షేమ రాజ్యాలు ప్రముఖంగా ప్రజల సంక్షేమముతో పాటు వారి ప్రజల అభివృద్ధిని కూడా ప్రాధాన్యతను ఇవ్వటం జరుగుతుంది. ఈ అభివృద్ధి అనేది వివిధ రంగాలలో వున్న ప్రజలకు చేయూతనిచ్చి వారి ఆర్థిక వృద్ధికి ప్రత్యేక పథకాలు రూప కల్పన చేసి వాటిని అమలు పరుస్తున్నాయి. అవి వివిధ రంగాలుగా వర్గీకరించి వాటి ప్రాధాన్యతను అనుసరించి చర్యలు చేపడుతున్నాయి . అవి :

1. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు
2. పట్టణాభివృద్ధి కార్యక్రమాలు
3. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు
4. పారిశ్రామిక అభివద్ధి కార్యక్రమాలు
5. బలహీన వర్గాల సంక్షేమ కార్యక్రమాలు
6. ఉపాధికల్పన కార్యక్రమాలు

**4.6 భారతదేశం - సంక్షేమ రాజ్యం** :

భారతదేశం సంక్షేమ రాజ్యమే. పై భాగాలలో పేర్కొనబడిన వివిధ ఆర్థిక, సాంఘీక సంక్షేమ కార్యకలాపాలు భారతదేశం కూడా వివిధ రూపాలుగా అమలుపరుస్తుంది. రాజ్య కార్యకలాపాలకు మూలం ఏది? దీనికి సరియైన సమాధానం చెప్పడం కష్టం. సాధారణంగా ప్రతి రాజ్యం తప్పని సరిగా నిర్వహించవలసిన సంక్షేమ విధులు, కార్యకలాపాలు కొన్ని వున్నాయి. దీనికి తోడు రాజా ్యనికి మౌలిక శాసనమైన రాజ్యాంగం కూడా కొన్ని విధులను, కార్యకలాపాలను పేర్కొంటుంది. భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వలు చేయవలసిన కార్యకలాపాలు రాజ్యాంగంలోని మూడు మరియు నాల్గవ అధ్యాయాలలో పేర్కొనడం జరిగింది. మూడో అధ్యా యంలో ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమికహక్కులు ఉన్నాయి. అవి :

1. సమానత్వపు హక్కు
2. స్వాతంత్ర్యపు హక్కు
3. పీడనాన్ని నిరోధించే హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు
5. సాంస్కృతిక విద్యావిషయక హక్కు
6. రాజ్యాంగ పరిరక్షణ హక్కు.

ఈ ప్రాథమిక హక్కులు ప్రజలు అనుభవించుట ఎదురయ్యేసమస్యలను పరిష్కరించే బాధ్యత కూడా రాజ్యానిదే. అదే భారత రాజ్యాంగంలో ప్రభుత్వాలు చేయవలసిన పనులను సూచించడమైనది. ఆదేశ సూత్రాలు పలురకాలు కావడం వల్ల వాటిని సులభంగా వర్గీకరించలేము. ఆదేశ సూత్రాలను ఒక రచయిత సామ్యవాద, గాంధేయవాద, ఉదారవాద ఆదేశాలుగా వర్గీకరించాడ ు. ఆదేశసూత్రాలు ప్రకారం రాజ్యం లేదా ప్రభుత్వం నిర్వర్తించవలసిన కార్యకలాపాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

1. పౌరుల జీవనోపాధికి తగిన సౌకర్యాల కల్పన
2. సమిష్ఠి సౌభాగ్యం కోసం దేశంలోని భౌతిక సంపదలను సక్రమంగా పంపిణీ చేయడం.
3. దేశ సంపద, ఉత్పత్తి సాధనాలు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడటం.
4. స్త్రీ, పురుషులకు సమానవేతనాలు ఏర్పాటు.
5. పిల్లలు, యువకులు అనైతిక, భౌతిక దుర్వ్యసనాలకు గురికాకుండా కాపాడటం.
6. కార్మికుల ఆరోగ్య రక్షణ
7. స్వేచ్ఛగా, హుందాగా బాలలు వికాసం పొందడానికి అవకాశాలు కల్పించడం
8. స్వపరిపాలనా సంస్థలుగా గ్రామ పంచాయితీలను స్థాపించడం
9. .పనిలో న్యాయమైన వాతావరణం, ప్రసూతి సౌకర్యాలు కల్పించడం
10. కార్మికులకు తగిన వేతనాలు, ప్రామాణిక జీవనం, విశ్రాంతి వైజ్ఞానిక కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం కల్పించడం
11. కుటీర పరిశ్రమలను స్థాపిచడం
12. పౌరులందరికీ ఒకే పౌరశాసనం ఏర్పరచడం

13. పరిశ్రమలు ఏర్పాటు చేయడం

14. సమాన అవకాశాలుండే న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయటం, ఆర్థిక, తదితర కారణాలవలన న్యాయం పొందలేనివారికి న్యాయసహాయం అందించడం.

15.వన్యప్రాణులను, అటవీ సంపదను రక్షించడం

16. వెనుకబడిన వర్గాలకు, ప్రత్యేకంగా షెడ్యూల్ కులాలకు, తరగతులకు - విద్య, ఆర్థిక వ్యవహారాలలో అవకాశాలను పెంపొందించడం వారు సాంఘీక అన్యాయాలకు గురికాకుండా చూడటం

17. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 10 సంవత్సరాలలో 14 సంవత్సరాల లోపు బాలబాలికలందరికీ ఉచితంగా ప్రాథమిక విద్యను బోధించడం

18. మద్యపానం, మత్తు పదార్థాల వినియోగాన్ని నిషేధించడం

10. ఆధునిక శాస్త్ర పద్ధతుల్లో వ్యవసాయం, పశుపోషణలను పెంపొందించడం, ప్రత్యేకంగా ఆవులను, దూడలను, వాటి జాతులను కాపాడి వృద్ధి చేయడం - గోవధను నిషేధించడం

20. చారిత్రక ప్రాధాన్యం, కళాత్మక ప్రాధాన్యం ఉన్న పురాతన కట్టడాలను కాపాడటం.

21. కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుపరచడం

22. అంతర్జాతీయ రంగంలో శాంతి భద్రతలను, పరస్పర గౌరవ సంబంధాలను పెంపొందించడం. అంతర్జాతీయ న్యాయ ఒప్పందాల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించటం, అంతర్జాతీయ వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడాన్ని ప్రోత్సహించడం.

**4. 7 సంక్షేమ రాజ్య కార్యకలాపాల అమలుకు అడ్డంకులు** :

రాజ్యం పలు విధముల అయిన సంక్షేమ కార్యకలాపాలు అమలులో వుంచడం అంత సులువు అయిన పనికాదు. సంక్షేమ పథకాలు అమలులో ఏన్నో అడ్డంకులు మరియు అవరోధాలు ఎదురవుతూ ఉంటాయి. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య వ్యవస్థ పరిధిలో రాజ్యకార్యకలాపాలు ఎప్పుడూ ఒకేవిధంగా వుండవు. అధికారం కోసం పోటీ పడే రాజకీయపార్టీల ఎన్నికల ప్రణాళిక ఆధారంగా రాజ్యం యొక్క కార్యకలాపాలు మారుతూ వుంటాయి. ఎటువంటి రాజ్యకార్యకలాపాలలో సాధారణంగా ఎదుర్కొనే అడ్డంకులు కొన్ని వుంటాయి. అవి :

1. పెరుగుతున్న జనాభా
2. సంకుచిత దురాభిమానాలు
3. సాంఘీక దురాచారాలు
4. దీక్షా దక్షతల లోపం
5. రాజకీయాలలో నిబద్ధత లేకపోవడం
6. రాజకీయ పార్టీలలో కార్యసాధకత లోపించడం
7. ప్రజలలో చైతన్య స్థాయి తక్కువగా వుండటం

8. పాలకులకు అధికార వ్యామోహం ఎక్కువగా వుండటం

9. ప్రజా సంక్షేమం కన్నా రాజకీయాల పట్ల అధిక శ్రద్ధ చూపించడం

10. ఆర్థిక వనరుల లేమి.

**4.8 ముగింపు** :

ఆధునిక రాజ్యాల స్వరూప స్వభావాలు వేరుగా వున్నప్పటికీ అందరినీ ఆకర్షించిన, అందరూ ఆమోదించిన భావన సంక్షేమ రాజ్యము. సంక్షేమ రాజ్యము అనేక విభిన్న కార్యకలాపాల కూడికగా కలిగి ప్రజల సంక్షేమమే ప్రధానమనే భావన కల్గి వుంటుంది. వనరుల లేమి వెంటాడుతున్న, ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నప్పటికీ మరియు సంక్షేమ కార్యకలాపాలు అమలు చేసే రాజకీయ నాయకులు దక్షత లోపించినప్పటికీ రాజ్యాంగ కాంక్ష సంక్షేమరాజ్య సాధనకు ఆశను కల్గిస్తున్నది. సంక్షేమ రాజ్య భావన అన్ని రాజకీయ సిద్ధాంతాలు మమేకమై ఒక ఆదర్శ భావనగా నేడు ప్రపంచదేశాలు ఆచరణకు ప్రయత్నిస్తున్నాయి.

**4.9 ప్రశ్నలు :**

1. సంక్షేమ రాజ్య భావనను నిర్వచించి దాని లక్ష్యాలను మరియు విధులను వివరింపుము?

2. సంక్షేమరాజ్యంను విమర్శనాత్మకంగా పరిశీలించుము?

4.10 రీడింగ్ బుక్


1. Friedrich, C.J: Authority

2. Laski, H.J: Authority of the Modern State.

3. Dhal, R.A: Modern Political Analysis.

# పాఠం - 5

# శక్తి

**విషయ క్రమం:-**

5.0 - లక్ష్యం

5.1 - ఉపోద్ఘాతం

5.2 - నిర్వచనాలు

5.3 - శక్తిని గురించిన మార్గాలు

5.4 - శక్తి ప్రాతిపదికలు

5.5 - శక్తి ఆధారాలు

5.6 - శక్తి లక్షణాలు

5.7 - శక్తి రకాలు

5.7.1 - సంప్రదాయ శక్తి

5.7.2 - రాజ్యాంగబద్ధ శక్తి

5.7.3 - ప్రత్యక్ష శక్తి

5.7.4 - పరోక్ష శక్తి

5.7.5 - ఆర్థిక శక్తి

5.7.6 - పాలనా శక్తి

5.7.7 - సాంఘిక శక్తి

5.8 - శక్తి కారకాలు / మూలాలు

5.8.1 - భౌగోళిక కారకాలు

5.8.1 (a) - సహజ సంపద

5.8.1 (b) - వాతావరణం

5.8.1 (c) - సరిహద్దులు

5.8.2 - జనాభా

5.8.3 - ఆర్థిక వ్యవస్థ

5.8.4 - సాంకేతిక పరిజ్ఞానం

5.8.5 - రాజకీయ వ్యవస్థ

5.9 - శక్తిని వినియోగించే పద్ధతులు

5.8.1 - అనునయ పద్ధతి

5.9.2 - బహుమతుల ప్రదాన పద్ధతి

5.9.3 - బలప్రయోగం

5.9.4 - రాజకీయ శక్తి

5.10 - సారాంశం

5.11 - మాదిరి ప్రశ్నలు

5.12 - చదువ తగిన గ్రంథాలు

**5.0 - లక్ష్యం:-** శక్తి అనే భావన చాలా విశాలమైన భావన. దీనిని అనేక విధాలుగా ప్రదర్శిస్తుంటారు. అయితే శక్తి రకాలు, శక్తిని వినియోగించే పద్ధతులు తెలుసుకోవటం ఈ పాఠం యొక్క ముఖ్య ఉద్దేశం.

## శక్తి (Power)

### 5.1 ఉపోద్ఘాతం:-

రాజనీతి శాస్త్ర అధ్యయన అంశాలలో శక్తి ముఖ్యమైంది. సాంఘిక, రాజకీయ జీవి అయిన మానవుని రాజకీయ జీవన ప్రక్రియలో శక్తి అంతర్భాగం. శక్తి లేనిదే రాజకీయ ప్రక్రియ సాధ్యం కాదు. శక్తి అనే పదాన్ని ఎలా నిర్వచించాలనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఎందుకంటే శక్తి పేరుతో అనేక పదాలు వాడుకలోకి వచ్చాయి. అశ్వక శక్తి (Horse Power), ఆలోచన శక్తి (Idea Power), ఆర్థిక శక్తి (Economic Power), దైవిక శక్తి (Divine Power) , సామాజిక శక్తి (Social Power) , స్వస్థతా శక్తి (Healing Power) , మేధో శక్తి (Mind Power) , కొనుగోలు శక్తి (Purchasing Power), కార్యనిర్వాహక శక్తి (Executive Power), సైనిక శక్తి (Military Power), మొదలైనవి ఈ సందర్భంలో వాడుకలోకి వచ్చాయి.

శక్తి భావాలను గురించి ఆధునిక కాలంలో మొట్టమొదటిసారిగా 17వ శతాబ్దంలో థామస్ హబ్స్ వివరించాడు. 1651లో ప్రచురించిన లెవియాథన్ (Levianthan) లో శక్తికి సంబంధించిన ప్రస్తావన ఉంది. హబ్స్ తరవాత 18వ శతాబ్దంలో జర్మన్ తత్వవేత్త హెగెల్ రచనలలో ఈ భావన గురించి ప్రస్తావన చేయబడింది. 19వ శతాబ్దంలో నిషే (Nietzlasa), ట్రైట్స్కీ (Tritshkea), బెర్న్‌హార్డీ (Bernhardi)తమ

రచనలలో శక్తిభావన గురించి వివరించారు. 20వ శతాబ్దంలో హన్స్ జె.మార్గంథో తనగ్రంథం "Politics among Nations" లో ఈ భావన గురించి విస్తృతంగా ప్రచారం గావించాడు.

శక్తి అనేది ఎంతో విశాలమైన భావన. ఇది పైకి వినాశకంగా కనిపిస్తుంది. అయితే దీనిని మేధో శక్తిగాను (Mind Power), ఆత్మ శక్తిగాను (Soul Power), ఆలోచన శక్తిగాను (Idea Power) కొందరు భావించారు. మహాపురుషులైన గౌతమబుద్ధుడు మొదలుకొని గాంధీజీ వరకు ఉన్న అనేకమంది తాత్వికులు తమ ఆలోచనలు, ఆత్మ శక్తితో మానవుల ఆలోచనను ప్రవర్తనను ప్రభావితం చేసినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. కౌటిల్యుని దృష్టిలో సహకారమనేది ఒక రకమైన శక్తి. బ్రేటెంట్ (Bretent) శక్తిని ప్రజల న్యాయ జ్ఞానం (Science of Justice) గా వర్ణించాడు.

"మైకేల్ కుర్టిస్" ఉద్దేశంలో శక్తిఅనేది రాజనీతి శాస్త్రానికి సంబంధించిన కొన్ని ఆలోచనలు, విలువలతో కూడిన సంఘటిత వ్యవస్థ గురించి తెలియజేస్తుంది. శక్తి ఏ విధంగా సంక్రమిస్తుంది. ఏ విధంగా వినియోగమవుతుందనే విషయాన్ని తెలుసుకోవడానికి రాజనీతి శాస్త్రం ఉపకరిస్తుంది.

**5.2 నిర్వచనాలు:-**

శక్తి అనే పదం ఫ్రెంచ్ భాషలో "Pouvir" అనే పదం నుంచే ఉద్భవించింది. శక్తి అనే పదాన్ని రాజనీతి శాస్త్ర రచయితలు కింద పేర్కొన్న విధంగా విభిన్న రకాలుగా నిర్వచించారు.

1. ఎడ్వర్డ్ షిర్స్: "ఒక వ్యక్తి తాను కోరినవిధంగా ఇతర వ్యక్తులు, ప్రజాసముదాయం వ్యవహరించేటట్లుగా చేయగలిగిన సామర్ధ్యమే శక్తి".
2. ష్వార్జన్ బెర్జర్: "నిర్వంధాలను విధించడం ద్వారా వ్యతిరేకతను తొలగించి వ్యక్తులు తమ అభీష్టం ప్రకారం వ్యవహరించేటట్లు చూపించే సామర్ధ్యమే శక్తి".
3. హెర్బర్ట్ గోల్డ్ థామర్: "తన ఉద్దేశాల ప్రకారం ఇతరులు వ్యవహరించేటట్లు వారిప్రవర్తనను ప్రభావితం చేసేదే శక్తి".
4. థామస్ హబ్స్: "అందుబాటులో ఉన్న సాధనాలతో ఒక వ్యక్తి భవిష్యత్తు ప్రయోజనాలను సాధించడమే శక్తి".
5. రాబర్ట్ ఎ డాల్: "ఒక వ్యక్తితో వేరొక విధంగా చేయించలేని పనిని చేయించడమే శక్తి.
6. ఆర్. హెచ్. టానీ: "ఇతరుల సముదాయాల ప్రవర్తనను తనకు నచ్చేవిధంగా మార్చడానికి వ్యక్తికి లేదా వ్యక్తుల సముదాయాలకు ఉన్న సామర్ధ్యమే శక్తి".

7. క్విన్స్ రైట్: "కొందరి ప్రయోజనాలను ఇతరుల వ్యతిరేకత ముందు ఉంచడానికి వర్గాలను ప్రభావితం చేయగల, మార్చగల లేదా అదుపులో ఉంచగలిగే కళయే శక్తి".

పైన పేర్కొన్న నిర్వచనాలను పరిశీలిస్తే శక్తి అనేది రాజకీయ సమాజంలో వ్యక్తుల మధ్య సంబంధాలను విశేషంగా ప్రభావితం చేసే అంశంగా పరిగణించవచ్చు. శక్తి కేవలం ఒకరిద్దరికీ లేదా కొందరికి సంబంధించిన అంశం కాదు. వ్యక్తుల ప్రవర్తన, పరిస్థితులు, పలుకుబడి, సామర్థ్యం సంబంధాలు వంటి అంశాలతో శక్తి ప్రభావితం అవుతుంది.

### 5.3 శక్తిని గుర్తించే మార్గాలు (Ways of identifying Power):-

నిర్దిష్టమైన ప్రత్యేక పరిస్థితులలో శక్తిని తెలుసుకొని గుర్తించడం సాధ్యమేనని రాబర్ట్ ఎ. డాల్ తన గ్రథం "మోడరన్ పొలిటికల్ అనాలసిస్" (Modern Political Analysis) లో పేర్కొన్నాడు. అతడు శక్తిని గుర్తించడానికి ప్రధానంగా నాలుగు మార్గాలు ఉంటాయన్నాడు. అవి: 1. పదవి 2. అధికారపదవులకు సాన్నిహిత్యం 3. వాస్తవ నిర్ణయప్రక్రియ విశ్లేషణ 4. భాగస్వాముల కార్యకలాపాల విశ్లేషణ.

### 5.4 శక్తి ప్రాదిపదికలు (Bases of Power):-

శక్తికి నాలుగు ప్రాతిపదికలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. అవి 1. సంపద 2. సాధనాలపై నియంత్రణ 3. నైపుణ్యం 4. సామర్థ్యం.

పైన పేర్కొన్న ప్రాతిపదికలు అన్ని వ్యవస్థలలో ఒకే రకంగా ఉండవు. అవి సంస్కృతిని బట్టి మారుతుంటాయి. సంస్కృతి స్థాయిని బట్టి ప్రభావితమవుతుంది.

### 5.5 శక్తి ఆధారాలు (Sources of Power):-

రాజకీయ వ్యవస్థలో కొంతమంది వ్యక్తులు ఇతరులతో పోల్చినప్పుడు శక్తివంతులుగా రూపొందుతారు. అనేక మంది శక్తి హీనులుగా మిగిలిపోతారు. వ్యక్తులు గానీ, వ్యక్తుల సముదాయాలుగానీ శక్తిని సమకూర్చుకోవడానికి అనేక అంశాలు దోహదపడతాయి. అలాంటి అంశాలను శక్తికి గల ఆధారాలు అని అంటారు. శక్తికి అనేక ఆధారాలు ఉంటాయి. వాటిలో జ్ఞానం, పటిష్టమైన వ్యవస్థ, అధికారం, చట్టబద్ధత అనేవి ప్రధానమైనవి.

జ్ఞానం ద్వారా కొంతమంది వ్యక్తులు తమకు గల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. వారు తమకు గల సామర్థ్యాలను, పాటవాలను పెంచుకుంటారు. జ్ఞానం ద్వారా నాయకత్వ సామర్థ్యాన్ని ఇనుమడించుకొని శక్తిని పొందుతారు. పటిష్టమైన వ్యవస్థ కూడా శక్తికి ఆధారమవుతుంది. వ్యవస్థ సంఘటితమవుతున్న కొద్దీ శక్తి అధికమవుతూ వ్యక్తుల రాజకీయ, సాంఘిక జీవనం ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా సాఫీగా కొనసాగడానికి అనుకూల వాతావరణం నెలకొంటుంది. వ్యక్తులు నిర్దిష్టమైన నియమనిబంధ

నలను అనుసరిస్తూ శక్తి పట్ల విధేయత చూపుతూ తన కార్య కలాపాలను కొనసాగిస్తుంటారు. శక్తికి చట్టబద్ధమైన పద్ధతులు కూడా ఆధారమవుతాయి. చట్టబద్ధమైన పద్ధతులను వ్యవస్థలోని సభ్యులందరూ ఎలాంటి ఆంక్షలు విధించకుండా ఆమోదిస్తారు. వ్యవస్థలోని చట్టాలను, రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించే వ్యక్తుల చర్యలను ప్రజలు అంగీకరించరు. అలాగే చట్టబద్ధమైన ఆంక్షలను ప్రజలు అయిష్టతలోనైనా గౌరవిస్తారు. అందువల్ల ఆంక్షలు ప్రజల నైతిక సూత్రాలకు విరుద్ధంగా ఉండరాదు.

### 5.6 శక్తి లక్షణాలు (Features of Power):-

శక్తి కొన్ని విశిష్ట లక్షణాలను కలిగి ఉంటుంది.

1. శక్తిని ప్రత్యక్షంగా కాకుండా తెర వెనక నుంచి వినియోగించడం జరుగుతుంది.

2. శక్తి ఆంక్షల ద్వారా చెలాయించబడుతుంది.

3. శక్తి సాపేక్షమైంది. ఎవరికి వాళ్ళు కాకుండా అందరినీ ఉద్దేశించి వినియోగించబడుతుంది.

4. శక్తి చట్టబద్ధమైంది.

5. శక్తి అందరిచేత గుర్తింపు పొందుతుంది.

6. తన చర్యలను అంగీకరించనివారిపై ఉక్కుపాదం మోపడంవల్ల వారిని శక్తి నియంత్రిస్తుంది.

7. శక్తి "వాస్తవిక పరిస్థితులకు" అనుగుణంగా ఉంటుంది.

8. శక్తి సంపూర్ణమైంది, స్పష్టమైంది.

9. శక్తి వ్యక్తుల ఆశయాలు, ఆకాంక్షల సాఫల్యతకు దోహదపడుతుంది.

10. శక్తి అనేది దాన్ని వినియోగించేవారి సామర్థ్యం బట్టి వ్యక్తమవుతుంది.

11. శక్తి అనేది ఆధిపత్యపోటీలో నెగ్గిన వారికి దక్కుతుంది.

12. శక్తి నిర్బంధమైంది. అవసరమైతే బలప్రయోగం ద్వారా అమలవుతుంది.

13. శక్తి మానవ ప్రవర్తనను క్రమబద్ధం చేస్తుంది.

14. అధికారాన్ని చెలాయించినవారి ఉద్దేశాలు, ప్రయోజనాల స్వభావం ప్రకారం శక్తి వినియోగించబడుతుంది.

15. ఇతరుల ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.

16. మానవ సంబంధాలను సూచిస్తుంది.

### 5.7 శక్తి రకాలు (Kinds of Power):-

శక్తి అనేక రకాలుగా ఉంటుంది. వాటిలో క్రిందివి ప్రధానమైనవి.

#### 5.7.1 సంప్రదాయశక్తి (Traditional Power):-

సంప్రదాయశక్తి లాంఛన ప్రాయమైన స్వభావాన్ని కలిగి ఉంటుంది. రాజకీయ సమాజంలోని ప్రజల ఆచార సాంప్రదాయాలు వాడుకలు, విశ్వాసాల ఆధారంగా సంప్రదాయశక్తి వినియోగించబడుతుంది. సాధారణంగా సంప్రదాయ శక్తిని రాజకీయ వ్యవస్థలోని వ్యక్తులందరూ అలవాటు పూర్వకంగా గౌరవించి విధేయత చూపిస్తారు. సంప్రదాయశక్తికి అనుగుణంగా తమ దైనందిన కార్యకలాపాలను కొనసాగిస్తారు. వారు ఏ విధమైన ఘర్షణకు, వివాదాలకు అవకాశం ఇవ్వకుండా సర్దుబాటు, సహనంతో వ్యవహరిస్తారు. అంయితే సంప్రదాయ శక్తి ఎంతమేరకు చెల్లుబాటు అవుతుందనేది ప్రజల ప్రవర్తన, ఆలోచనా విధానం నిర్మాణాత్మక వైఖరిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా సంప్రదాయ శక్తి లాంఛనప్రాయమైన సమాజాలలో చెల్లుబాటవుతుంది. మత విశ్వాసాలు, కులాచారాలు, కుటుంబ పెద్దల ప్రాబల్యం వంటివి సాంప్రదాయక శక్తి స్వరూప స్వభావాలను విశేషంగా ప్రభావితంచేస్తాయి.

### 5.7.2 రాజ్యాంగబద్ధ శక్తి (Constitutional Power):-

రాజ్యాంగతావాదం (Constitutionalism) క్రమేణా ప్రాచుర్యం పొందటంతో రాజ్యాంగబద్ధ శక్తి వెలుగులోకి వచ్చింది. రాజ్యాంగబద్ధ శక్తి స్పష్టమైంది. ఖచ్చితమైంది. లిఖితపూర్వకమైంది. ఒకటి లేగా కొన్ని రాత ప్రతులలో నిక్షిప్తమై ఉంటుంది. రాజ్యాంగ శక్తి సామాజిక వ్యవస్థలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకోసం ప్రజలు చేసిన పోరాటం ఫలితంగా రూపొందింది. సామాజిక వ్యవస్థలో అది అత్యున్నతమైంది. శక్తికి సామాజిక వ్యవస్థ పరిధిలో ప్రజాసముదాయంపై ఆధిపత్యం ఉంటుంది. ఏ ఒక్కరూ ఆ శక్తిని వినయోగించేవారి ఆజ్ఞను అతిక్రమించకూడదు. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం విచారించబడతారు. నాగరికత, అక్షరాస్యత, రాజకీయ చైతన్యం పెంపొందుతున్న కొద్దీ రాజ్యాంగబద్ధశక్తి ప్రాధాన్యత పెరుగుతూ వస్తుంది.

### 5.7.3 ప్రత్యక్ష శక్తి (Direct Power):-

ప్రత్యక్ష శక్తి అనేది వ్యక్తుల ప్రవర్తనలో వచ్చే మార్పులకు అనుగుణంగా వినియోగించడం జరుగుతుంది. నిర్బంధం, బలప్రయోగం, ఘర్షణ, భిన్నాభిప్రాయాలు వంటి అంశాలనే అది ప్రభావితమవుతుంది. అది సమాజంలో ఆమోదించక, ధిక్కారానికి పాల్పడితే, ప్రత్యక్ష శక్తిని వినియోగిస్తారు. అయితే సాధారణంగా ప్రత్యక్షశక్తిని అరుదైన సందర్భాలలో మాత్రమే వినియోగించడం జరుగుతుంది. విప్లవాలు, తిరుగుబాట్లు, శాసనోల్లంఘనలువంటి పరిస్థితులలో ఉద్రిక్తతలు తలెత్తితే ప్రత్యక్ష శక్తి వినియోగించడం జరుగుతుంది. తద్వారా సంఘవ్యతిరేక, రాజ్య విచ్ఛిన్న, విధ్వంసకరచర్యలకు అడ్డుకట్ట వేయడం జరగుతుంది.

### 5.7.4 పరోక్ష శక్తి (Indirect Power):-

పరోక్షశక్తి అనేది ఆధునిక ప్రజాస్వామ్య దేశాలలో వాడుకలో ఉంటుంది. పార్లమెంటరీ వ్యవస్థలో శక్తిని దుర్వినియోగపరచే అధికారులపై చర్యలు తీసుకొని ప్రజలను ఓదార్చడానికి ప్రజల మన్ననలను పొందడానికి, మంత్రిమండలి దేశాధ్యక్షుడి పేరుతో ఈ శక్తిని వినియోగిస్తుంది. అధ్యక్ష వ్యవస్థలో దేశాధ్యక్షుడే స్వయంగానూ లేదా తనకు విధేయులైన మంత్రులు ఉన్నతాధికారుల ద్వారానూ దీనిని వినియోగిస్తాడు. అనేక సందర్భాలలో ఉన్నత పదవులలో ఉన్నవారు పరోక్ష శక్తిని వినియోగించుకోవడానికి సుముఖులుగా ఉంటారు.

### 5.7.5 ఆర్థిక శక్తి (Economic Power):-

ఆర్థిక శక్తి పెట్టుబడిదారీ సమాజంలో గోచరిస్తుంది. పెట్టుబడిదారుల చేతిలో కీలకసాధనంగా ఆర్థిక శక్తి ఉంటుందని మార్క్సిస్టులు భావించారు. ఒక పరిశ్రమలోని చిన్న చిన్న వర్తక, వాణిజ్య సంస్థలు వ్యాపార అవసరాల దృష్ట్యా విలీనమై పెద్ద సంస్థగా ఏర్పడతాయి. దాంతో వాటి ఆర్థిక శక్తి పెరుగుతుంది. పోటీకి తట్టుకోలేక చిన్న పెట్టుబడిదారీ సంస్థలు ప్రభుత్వ సహాయాన్ని, జోక్యాన్ని అర్థిస్తాయి. ఆర్థికశక్తి సాంఘిక, రాజకీయ శక్తులచేత ప్రభావితం అవుతుంది. రాజ్యంలో శాంతిభద్రతలు నెలకొంటే ఆర్థిక శక్తి మనుగడ సాగిస్తుంది.

### 5.7.6 పాలనా శక్తి (Administrative Power):-

పరిపాలన విధానాలను రూపొందించి వాటిని అమలులో ఉంచే శక్తియే పాలనా శక్తి. ఈ రకమైన శక్తి ప్రభుత్వేతర సంస్థలలో కూడా ఉండవచ్చు. నియోజిత శాసనం, సమన్యాయపాలన, పాలనలో నిపుణుల సలహాలు వంటి అంశాలు పాలనాశక్తికి ఆధారంగా ఉంటాయి. పాలనా శక్తిని ఉన్నతాధికారుల బృందం కూడా చెలాయిస్తుంది. అయితే పాలనాశక్తిపై శాసనసభలు, న్యాయస్థానాలు, పార్లమెంటరీ కమిటీలు కొన్ని పరిమితులను విధిస్తాయి.

### 5.7.7 సాంఘిక శక్తి (Social Power):-

సాంఘిక శక్తి అనేది సామాజిక వ్యవస్థలో ఆస్థి, పదవి, హోదా వంటి అంశాల ఆధారంగా రూపొందుతుంది. సాంఘిక శక్తికి కార్మిక నాయకులు, కులపెద్దలు, మతాచార్యులు, గాయనీగాయకులు, చలనచిత్ర తారలు ప్రతీకలుగా ఉంటారు. అలాగే ప్రజాభిప్రాయం, వార్తాపత్రికలు, టెలివిజన్, రేడియో వంటివి సాంఘిక శక్తిపై తమ ప్రభావాన్ని చూపిస్తుంటాయి.

### 5.8 శక్తి కారకాలు / మూలాలు (Elements / Bases of Power):-

ప్రతి ఒక్క రాజ్యం జాతీయ ప్రయోజనాలను సాధించడానికి శక్తిని వినియోగిస్తుంది. అలాంటి శక్తి కొన్ని కారకాలు మూలలపై ఆధారపడి ఉంటుంది. వాటిని ఏడు రకాలుగా పేర్కొనవచ్చు. ఒక్కొక్కసారి ఒక్కొక్కకారకం / మూలానికి కొన్ని ఉపకారకాలు / ఉపమూలాలు కూడా ఉంటాయి.

### 5.8.1 భౌగోళిక కారకాలు (Geographical Elements):-

ఏ రాజ్యానికైనా సహజమైన శక్తి భౌగోళిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. భౌగోళిక కారకాలలో కింద పేర్కొన్న నాలుగు ఉపకారకాలు ఉంటాయి.

5.8.1 ఎ. సహజ సంపద:- సహజసంపద అంటే అడవులు, పర్వతాలు, నదులు, సేద్యపు భూమి, ఖనిజాలు మొదలైనవి. సహజసంపద అధికంగా ఉన్న రాజ్యం అధిక శక్తిని కలిగి ఉంటుంది. కొన్ని సందర్భాలలో రాజ్యం అంతర్జాతీయ వ్యవహారాలలో ఇతర రాజ్యాల ఆర్థిక విధానాలను ప్రభావితం చేయగలుగుతుంది. ఉదాహరణకు శ్రీలంక తేయాకు, అరబ్‌దేశాలు చమురు వనరులద్వారా శక్తిని పొందాయి. శక్తివల్ల రాజ్యాలు పారిశ్రామికంగా పురోగమించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించగలుగుతుంది.

### 5.8.1 బి. వాతావరణం (Climate):-

దేశంలో వాతావరణ పరిస్థితులు దేశాభ్యున్నతికి, విశేషంగా దోహదపడతాయి. అధిక ఉష్ణోగ్రత గల దేశాలకంటే సమశీతోష్ణ మండలంలోని దేశాలు పురోగమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు అంటార్కిటిక్, సహారా ప్రదేశాలలో గల దేశాలు అభివృద్ధి చెందడం సాధ్యంకాదు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఆర్థికాభివృద్ధి చెందడానికి ఆ దేశాలలోని అనుకూల వాతావరణమే కారణంగా వాతావరణ శాస్త్రవేత్తలు, ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు.

### 5.8.1 సి. సరిహద్దులు (Boundaries):-

అనేక దేశాలు జాతీయశక్తి పై సరిహద్దులు విశేష ప్రభావాన్ని చూపిస్తాయి. ఉదాహరణకు ఫ్రాన్స్, జర్మనీల మధ్య సరిహద్దు విషయంలో 1874, 1914లో యుద్ధాలు జరిగాయి. అలాగే జర్మనీ, ఆస్ట్రియా దేశాలు కూడా సరిహద్దు విషయంలో అనేక సార్లు ఘర్షణలకు దిగాయి. ఇక ప్రపంచంలో జనాభాపరంగా అదిపెద్ద దేశమైన చైనా పదిహేనుకు పైగా దేశాలతోనూ, భారతదేశం ఎనిమిదికి పైగా దేశాలతోనూ సరిహద్దులు ఉండడంవల్ల ఎప్పుడూ ఏదో ఒక దేశంతో సరిహద్దు వివాదాలను ఎదుర్కొంటూనే ఉన్నాయి.

### 5.8.2 జనాభా (Population):-

శక్తి కారకాలలో జనాభా ముఖ్యమైంది. జనాభా అధికంగా ఉన్న దేశాలు శక్తివంతమైన దేశాలుగా అవతరిస్తాయని కొందరు పేర్కొన్నారు. అధిక జనాభా వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను అధికం చే

యడానికి తోడ్పడుతుంది. వినిమయ మార్కెట్లపై అధిపత్యం చెలాయించడానికి వీలు కల్పిస్తుంది. జనాభా తక్కువగా ఉండే దేశాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటాయి. పరిమిత జనాభా గల జర్మనీ రెండో ప్రపంచ యుద్ధానికి ముందు, యుద్ధ సమయంలోనూ ఆక్రమిత ప్రాంతాలను తన ఆధీనంలో ఉంచుకొనే విషయంలో సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది.

అయితే అధిక జనాభా దేశ సామర్థ్యానికి, జాతీయ శక్తికి అనర్థాలు కల్పించే అవకాశం లేకపోలేదని పామర్, పెర్కిన్స్‌లు పేర్కొన్నారు. జనాభాను నిర్మాణాత్మక కార్యక్రమాలలో వినియోగించడంలో రాజ్యాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటాయి. ప్రజలకు ఆరోగ్యం, ఆహారపు అలవాట్లు, దేహధారుఢ్యం, సంకల్పబలం, మెరగైన విద్య, నైపుణ్యం, ప్రేరణ కలిగించి పెంపొందించడానికి అధిక జనాభాగల దేశాలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెరిగే జనాభా మానవ వనరుల విషయంలో ఆ దేశాలు ఎదుర్కొనే బాధలు వర్ణనాతీతం.

### 5.8.3 ఆర్థిక వ్యవస్థ (Economy):-

శక్తి కారకాలలో ఆర్థికవ్యవస్థ ముఖ్యమైంది. "ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండే దేశం దౌత్యనీతి, సమతౌల్య ప్రాబల్యం, సమిష్టి రక్షణ, యుద్ధంవంటి సాధనాల ద్వారా జాతీయ ప్రయోజనాలు ఇనుమడింప చేసుకోగలుగుతుంది. ఆర్థిక వ్యవస్థకు గుండెకాయగా భావించబడే వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా, సేవల రంగాలలో అభివృద్ధి బాగా జరిగితే, ఆ దేశం స్వయం పోషకత్వం, స్వావలంబలను సాధించి, విదేశీ వర్తకంలో ప్రయోజనాలను పొందగలుగుతుంది. ప్రజల జీవన ప్రమాణం, జాతీయ ఆదాయం, తలసరి ఆదాయ స్థాయిలు అధికంగా ఉండే ఆర్థిక విధానాలను అనుసరిస్తుంది. దేశంలో లభించే ప్రకృతి సిద్ధమైన సహజ వనరులను, మానవ సంపదలను సద్వినియోగం చేసుకున్నట్లయితే, ప్రపంచదేశాలలో అగ్రస్థానంలో ఉంటుంది. అంతర్జాతీయ సంబంధాలలో ప్రాబల్యాన్ని కలిగి ఉంటుంది.

### 5.8.4 సాంకేతిక పరిజ్ఞానం (Technical Knowledge):-

సాంకేతిక పరిజ్ఞానం దేశ శక్తిని పెంపొందించే కారకంగా భావించడం జరుగుతుంది. పారిశ్రామిక, సాంకేతిక పరిజ్ఞానం అధికంగా ఉన్న దేశాలు జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ ప్రభవం కలిగి ఉంటాయి. ఆర్థిక సంబంధమైన మిగులును సాధించుకొని ఇతర దేశాలపై ప్రాబల్యం చెలాయిస్తాయి. విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించుకొని ఆర్థిక స్వావలంబనతో పురోగమిస్తాయి. దేశ రక్షణ, అణుశక్తి, నూతన వస్తుసేవల అన్వేషణ వంటి విషయాలలో ఇతర దేశాలకంటే అగ్రస్థానంలో ఉంటుంది.

**5.8.5 రాజకీయ వ్యవస్థ (Political System):-**

శక్తి కారకాలలో రాజకీయ వ్యవస్థ ఒకటి. రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామ్య లక్షణాలు కలిగి ఉంటే , రాజకీయ స్వేచ్ఛ అధికంగా ఉంటుంది. అలాంటి వ్యవస్థలో ప్రజలు పరిపాలన, శాసన వ్యవహారాలలో పాల్గొని దేశభక్తి, త్యాగనిరతి కలిగి ఉండి, దేశాభివృద్ధి ప్రక్రియలో పాల్గొనగలుగుతారు. అలా కాకుండా ని యంతృత్వ, కులీన పాలనలో మగ్గే ప్రజలు రాజకీయాలలో చొరవను ప్రదర్శించక, దేశాభివృద్ధి ప్రక్రియలో యాంత్రికంగా పాల్గొంటూ, కష్టనష్టాలకు గురి అవుతారు. సైనిక జోక్యం అధికంగా ఉన్న దేశాలు కూడా ఆశించిన రీతిలో దేశ ప్రగతిని సాధించలేవు. జాతీయ సమైక్యతా భావాలు పెంపొంది, దేశం శక్తివంతమైం దిగా రూపొందాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థయే అభిలషణీయమైందిగా మేధావులు పేర్కొన్నారు.

పై అంశాలతో పాటు శక్తి కారకాలలో 1. నాయకత్వం 2. సైనిక దళాల పాత్ర వంటివి కూడా ఉ న్నాయి.

**5.9 శక్తిని వినియోగించే పద్ధతులు (Methods of availing power):-**

ఆధునిక కాలంలో రాజ్యాధికారాన్ని, శక్తిని పొందడం అంత తేలికైన విషయం కాదు. ఎన్నో ప్రతిక ూల, సంక్లిష్ట భిన్న పరిస్థితులను, అంశాలను తట్టుకొని, బేరీజు వేసుకుంటూ, దృఢ సంకల్పంతో శక్తిని సవ ఋపార్జించాల్సి ఉంటుంది. సంపాదించిన శక్తిని వినియోగించే విషయంలోనూ ఎన్నో నియమ నిబంధనలన ు, రాజ్యాంగ ధర్మాలను శాసన పరిమితులను దృష్టిలో ఉంచుకోవాలి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా శక్తిని వినియోగించే వారి ప్రతిష్ట, గౌరవం దెబ్బతింటాయి. అసమ్మతి, అసంతృప్తి, తిరుగుబాట్లు వంటివి వ్యవస్థ లో దావాగ్నివలె వ్యాపించి ఎంతో కష్టనష్టాలకులోను కావలసి ఉంటుంది.

**5.9.1 అనునయ పద్ధతి (Imitation method):-**

పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎంతో సంయమనంతో శక్తిని వినియోగించుకోవాలి ్సి ఉంటుంది. శక్తిని సమర్ధవంతంగా, సమయస్ఫూర్తితో వినియోగించుకోవాలి. అందుకోసం మొట్టమొదట అనునయపద్ధతిని వినియోగించడం జరుగుతుంది. సాధ్యమైనంతవరకు వ్యవస్థలోని మెజారిటీ ప్రజలకు నచ్చజెప్పి, మెప్పించి, ఒప్పించే ప్రయత్నాలను ముమ్మరంగా చేపట్టాలి. శక్తిని కలిగి ఉన్నవారు తమ ప్రత్య ర్థులలో సైతం నెలకొన్న అశాంతి, అసహనం, అపోహలను పోగొట్టడానికి కృషిచేయాలి. ఎదుటివారి సందే హాలకు తగినరీతిలో జవాబు ఇవ్వాలి.

ఆధునిక రాజ్యాలలో ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో పై పద్ధతిని వినియోగిం చడం జరుగుతుంది. అంతర్జాతీయ వ్యవహారాలలో మొత్తం ప్రపంచం ప్రజలను హడలెత్తిస్తున్న "మాఫియ ా గాంగ్" నిర్హేతుక చర్యలపై వివిధ రాజ్యాలు చర్యలు, సంప్రదింపులు జరిపి ఇరుగు పొరుగు రాజ్యాల

సహకారంతో ఆ సమస్యకు పరిష్కారం కనుగొనవలసి ఉంటుంది. అలాగే జాతీయంగా దేశంలో ఆందోళన లు, అసమ్మతులను నివారించడానికి ప్రభుత్వాలు ఈ పద్ధతిని వినియోగించాయి. ఉద్యమకారులు, కార్మి కసంఘాల నాయకులతో సంప్రదింపులు జరిపితే ఏరకమైన, ఎంతటి సమస్య అయినా సులభంగా పరిష్క రించడం జరుగుతుంది.

### 5.9.2 బహుమతుల ప్రధాన పద్ధతి (Rewards method):-

శక్తి వినియోగపద్ధతులలో ఇది ఒకటి. శక్తి సామర్ధ్యాలు, హోదాగల వ్యక్తులు, సంస్థలు ఇతర వ్యక్తులకు, సంస్థలకు బహుమతులను ఇవ్వడం ద్వారా ఆశించిన ప్రతిఫలాలను పొందే ప్రయత్నం జరుగుత ుంది. ప్రతిఫలాలు అనేక రూపాలలో ఉంటాయి. అవి సైనిక పరమైనవి. ఆర్ధికపరమైనవి, వస్తుసేవల రూ పంలోను, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ రూపంలో ఉండే అవకాశం ఉంది. ఉదాహరణకు అగ్రరాజ్యాలు అ ంతర్జాతీయ వ్యవహారాలలో తమ ఆధిక్యతను నిలుపుకోవడానికి లేదా ప్రదర్శించడానికి అభివృద్ధి చెందుత ున్న, వెనకబడిన రాజ్యాలలోని పాలక ప్రముఖులకు విదేశీమారక ద్రవ్య సహాయం, ఆయుధాల సరఫరా, యుద్ధరీతులలో శిక్షణ, ఆర్ధికాభివృద్ధికి సాంకేతిక, ఆర్ధిక, మనుష్య పరమైన తన ఆర్ధిక పరమైన సహాయం అందించడం బహుమతి ప్రధానం కిందికి వస్తుంది. సాధారణంగా బహుమతులు అందుకొన్న నాయకులు లేదా దేశాధిపతులు బహూకరించిన రాజ్యం పాలకులకు ఏదో రూపంలో సహాయం అందించడానికి సుమ ుఖంగా ఉంటారు.

### 5.9.3 బల ప్రయోగం (Force Method):-

శక్తిని వినియోగించే పద్ధతులలో ఇది చిట్టచివరిది. అన్ని పద్ధతులద్వారా ఒకరాజ్యం వేరొక రాజా ్యన్ని ప్రభావితం చేయలేకపోతే ఆ రాజ్యంలో ఉన్నత పదవులలో, ఉన్నవారు చివరికి బల ప్రయోగానికి పా ల్పడటం జరుగుతుంది. సాధారణంగా బల ప్రయోగంవల్ల రెండు రాజ్యాల మధ్య స్నేహ సంబంధాలు దె బ్బతిని ప్రతికూల పరిస్థితులు నెలకొంటాయి. చివరికి బల ప్రయోగంవల్ల రాజ్యాల మధ్య యుద్ధాలు జరో ిగ ప్రమాదం ఉంది. యుద్ధాల వల్ల కలిగే ప్రయోజనాలకంటే, దుష్ఫలితాలే ఎక్కువగా ఉంటాయి.

### 5.9.4 రాజకీయ శక్తి (Political power):-

సాధారణంగా రాజనీతి శాస్త్రంలో శక్తి అనే పదాన్ని "రాజకీయ శక్తిగా" భావించబడి వినయోగించ డం జరుగుతుంది. ఎందుకంటే ఆధునిక రాజ్యాల పాలకులు రాజకీయ శక్తిపై ఆధారపడి మనుగడ కొనస ాగిస్తూ "పౌరసమాజంపై, వ్యక్తుల కార్యకలాపాలపై" నియంత్రణ చెలాయిస్తుంటారు. రాజకీయ వ్యవహార ంలో శక్తి అత్యంత కీలకమైన అంశంగా ఆధునిక ప్రవర్తనావాదులు విశ్వసిస్తారు. హెరాల్డ్ లాస్వెల్ తన "P olitics who get what when and how" గ్రంథంలో రాజకీయ శక్తిని ఎవరు ఎప్పుడు ఏ విధంగా

చెలాయిస్తారో అనే అంశంపై విస్తృతంగా అధ్యయనం చేశారు. రాజకీయ సమాజంలో తలెత్తే ఘర్షణలను ఎలా పరిష్కరించవచ్చునో, రాజకీయ పార్టీలు అందుకు తగిన విధంగా ఏ వైఖరిని అనుసరిస్తాయోననే విషయం రాజకీయ శక్తి భావనలో ఇమిడి ఉంటుంది. అలాగే మానవ సమాజంలో రాజకీయ శక్తి ఏ విధంగా పంపిణీ అవుతుందనే అంశం మీద ఈ సందర్భంలో చర్చనీయాంశం అయింది.

ఆధునిక రాజ్యాలలో "శక్తి ప్రజలందరి మధ్య సమానంగా పంపిణీ అయ్యే అవకాశం లేదని రాజకీయ సమాజ శాస్త్ర విశ్లేషకులు భావించారు. సాధారణంగా రాజకీయ శక్తి కొద్దిమంది అధీనంలో ఉంటుందని వారు పేర్కొన్నారు. రాజకీయ వ్యవస్థలోని కొద్ది సంఖ్యలో ఉన్న ఐశ్వర్యవంతులు, ఉన్నతోద్యోగులు, విద్యావంతులు, పార్టీల నాయకుల వద్ద రాజకీయ శక్తి కేంద్రీకృతమై ఉంటుంది. రాజకీయ శక్తిని కలిగి ఉండి, వినియోగించేవారిని రాజకీయ శిష్టులు (Political elities)గా పిలుస్తారు. జనాభాలో తక్కువ సంఖ్యలో మైనరిటీలకు చెందిన ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించడానికి రాజకీయ శక్తి సరయిన సాధనంగా పరిగణించబడింది.

రాజకీయ శక్తిని కలిగి ఉన్న కొద్దిమంది ఆ శక్తిని ప్రజలందరు పొందడానికి వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనను ప్రజల్లో ప్రచారం చేశారు. కానీ వాస్తవానికి రాజకీయ శక్తి ఏ విధంగా అమలులో ఉంటుందనేది, దాన్ని చెలాయించేవారి హోదాబట్టి ఉంటుంది. ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యాలలో రాజకీయ శక్తిని ఒకే విధంగా చెలాయించడంలేదు. ఉదాహరణకు బ్రిటన్‌వంటి పరిమిత రాజరికం, పార్లమెంటరీ పాలనా పద్ధతి అమలులో ఉన్న దేశాలలో రాజ్యాంగ రీత్యా ఒకరు, వాస్తవ పరిస్థితులనుబట్టి వేరొకరు రాజకీయ శక్తిని వినియోగించడం జరుగుతుంది. బ్రిటన్‌లో రాజు (రాణి) లాంఛన ప్రాయమైన కార్యనిర్వాహక అధినేత (త్రి) కాగా, వాస్తవంలో రాజు (రాణి) పేరుతో పార్లమెంటు దిగువసభలో మెజారిటీ సభ్యుల మద్దతుగల పార్టీ ప్రధానమంత్రితో కూడిన మంత్రివర్గం రాజకీయ శక్తిని కలిగి ఉంటుంది. భారతదేశం బ్రిటన్‌లో నెలకొన్న రాజకీయ సంవిదానాన్నే అనుసరిస్తున్నది. అందువల్ల రాష్ట్రపతి నామమాత్ర, రాజ్యాంగ, చట్టబద్ధమైన కార్యనిర్వాహక అధిపతిగా వ్యవహరిస్తే, అతడి పేరుతో లోక్‌సభలో మెజారిటీ ఉండి, లోక్‌సభకు బాధ్యత వహించే ప్రధానమంత్రి నాయకత్వాన ఉన్న మంత్రిమండలి నిర్వాహక అధికారాలను చెలాయిస్తూ రాజకీయ శక్తికి ప్రతీకగా ఉంటుంది.

అధ్యక్ష కార్యనిర్వాహక వ్యవస్థ గల అమెరికాలో రాజకీయ శక్తి దేశాధ్యక్షుని ఆధీనంలో ఉంటుంది. అధ్యక్షుడు రాజ్యాధినేతగానూ, ప్రభుత్వ ప్రధాన నిర్వాహకుడిగానూ రెండురకాల పాత్రను నిర్వహిస్తాడు

రాజకీయ శక్తి గల వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా రాజకీయ సమాజంలోని వ్యక్తులు, సంస్థలన్నింటిపై ఆధిక్యత కలిగి ఉంటారు. ప్రజలందరి చర్యలను ప్రభావితం చేయగలుగుతారు. ప్ర

జలు పాలకపార్టీ మంత్రివర్గం లేదా ప్రభుత్వం విధి విధానాలను అలవాటు పూర్వకంగానే ఆమోదించి విధేయత చూపి వాటి అమలుకు సహకరిస్తారు. రాజకీయ శక్తి నిర్బంధమైందిగా ఉండటమే అందుకు కారణం. పాలకుల చర్యలను గౌరవించకపోతే శాసన ధిక్కారానికి గురవుతామనే సందేహం లేదా భయంవల్ల రాజ్య పాలకుల చర్యలు, విధివిధానాలు గౌరవించబడతాయి. ఒకవేళ ఎవరైనా రాజకీయ శక్తిగల నాయకుల చర్యలను ఖండించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై బలప్రయోగం జరపబడి, చట్టప్రకారం విచారణ ప్రారంభించబడుతుంది.

రాజకీయ శక్తి సాపేక్ష గుణాన్ని కలిగి ఉంటుంది. అది పరిస్థితులకు అనుగుణంగా మారుతుంది. రాజకీయ సమాజం ఆకాంక్షలకు అది ప్రతీకగా ఉంటుంది. రాజకీయ శక్తి కేంద్రీకృతంగానూ, వికేంద్రీకృతంగానూ ఉంటుంది. అధ్యక్ష ప్రభుత్వ విధానంలో రాజకీయ శక్తి దేశాధ్యక్షుని అధీనంలోఉండగా, పార్లమెంటరీ వ్యవస్థలో అది శాసనసభకు బాధ్యత వహించే, శాసనసభ విశ్వాసం పొందిన మంత్రిమండలి అధీనంలో ఉంటుంది.

**5.10 సారాంశం:-**

రాజకీయ శాస్త్ర అధ్యయనంలో శక్తి భావన అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. రాజ్యావతరణం మొదలుకొని ఆధునిక నాగరిక పౌర రాజకీయ సమాజం ఏర్పాటువరకు గల అన్ని దశలలో శక్తి భావన కీలకస్థానాన్ని ఆక్రమించింది. పౌరులు రాజ్యంలో శాసనబద్ధమైన జీవనం గడిపి తమ వ్యక్తిత్వాలను వికసింపచేసుకోవడంలోనూ, రాజ్య సుస్థిరత, అభివృద్ధికి వారు సహకరించే విషయంలో శక్తి విశేషమైన ప్రభావాన్ని చూపిస్తుంది. పౌరులు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అనుభవిస్తూనే రాజ్యం యొక్క అధికారానికి, చట్టం విధించే పరిమితులకు లోబడి తమ వ్యవహారాలను నిర్వహించుకోవాల్సి ఉంటుందనే విషయాన్ని శక్తి భావన తెలుపుతుంది. రాజ్యవ్యవస్థలో అరాచకత్వం, అస్థిర, గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో సంతృప్తికర జీవనం గడపడానికి అవసరమైన సామాజిక వాతావరణాన్ని సృష్టించడంలో శక్తికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అలాగే అంతర్జాతీయ సంబంధాలలో సైతం రాజ్యాలమధ్య దౌత్య సంబంధాలు, సుహృద్భావమైత్రి ఏర్పడే విషయంలో శక్తి భావన ఇటీవలికాలంలో విశేషమైన ప్రాముఖ్య సంతరించుకుంది. మొత్తం మీద శక్తి లేకుండా ఏ ఒక్క రాజ్యమూ మనుగడ సాగించలేని పరిస్థితి వర్తమాన ప్రపంచంలో నెలకొందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

**5.11 - మాదిరి ప్రశ్నలు:-**

1. శక్తి అనగానేమి, నిర్వచించి దాని యొక్క ఆవిర్భావాన్ని వివరింపుము.

2. శక్తి యొక్క రకాలను వివరింపుము.

3. శక్తిని వినియోగించే పద్ధతులను వివరింపుము.

**5.12 - చదువ తగిన గ్రంథాలు:-**


1. Friedrich, C.J: Authority
2. Laski, H.J: Authority of the Modern State.
3. Dhal, R.A: Modern Political Analysis.

# పాఠం - 6

# అధికారం (Authority)

**విషయక్రమం**

6.0 - లక్ష్యం

6.1 - ఉపోద్ఘాతం

6.2 - నిర్వచనాలు

6.3 - అధికారం - లక్షణాలు

6.4 - అధికారం - రకాలు

6.4.1 - న్యాయబద్ధమైన అధికారం

6.4.2 - సంప్రదాయ అధికారం

6.4.3 - సమ్మోహన అధికారం

6.5 - అధికారం - దృక్పథాలు

6.5.1 - చట్టబద్ధమైన అధికారం

6.5.2 - హెూదా

6.5.3 - మానవ సంబంధాలు

6.6 - అధికారం - శక్తి

6.7 - సారాంశం

6.8 - మాదిరి ప్రశ్నలు

6.9 - చదువతగిన గ్రంధాలు

**6.0 :- లక్ష్యం:-**

రాజనీతి శాస్త్రంలో అధికారం అనే భావన గురించి చాలామంది రచయితలు వివిధ రకాలుగా వివరించారు. అయితే అధికారం రకాలు, అధికారం దృక్పథాలు అనే అంశాలను తెలుసుకోవటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

# అధికారం (Authority)

**6.1 ఉపోద్ఘాతం:-**

రాజనీతి, పరిపాలనా శాస్త్రాలలో అధికారం అనే భావన విశేషమైన ప్రాధాన్యతను సంతరించుకుంది. అధికారం అనే పదం రాజ్యం అనే పదానికంటే పురాతనమైందని బెట్రాండ్ డి. జోవిలిన్ పేర్కొన్నాడు. ప్రాచీన గ్రీకు తత్వవేత్తలైన సోక్రటీస్, అరిస్టాటిల్ రచనలలో అధికార భావన గురించి ప్రస్తావన ఉంది. అధికారం ముసుగులో రాజ్యం విధించిన న్యాయంతో ఏకీభవించక, ఆ రాజ్య పౌరసత్వాన్ని కోల్పోవడం ఇష్టంలేక రాజ్యం విధించిన తీర్పు న్యాయసమ్మతమైందని అంగీకరించి విషం తీసుకొని సోక్రటీస్ పరమపదించాడు. రాజనీతిలో సార్వభౌమాధికార, స్వేచ్ఛ, నైతికలతో పాటుగా అధికార భావన కూడా ప్రాముఖ్యతగల అధ్యయన అంశంగా సోక్రటీస్ కాలంనుంచీ గుర్తింపు లభించింది. అధికార భావన ఆగస్టీన్, అక్వినాస్, మాకియవెల్లి, హాబ్స్‌లాక్, రూసోల రచనలలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. 20 వ శతాబ్దంలో మిచెల్స్, మాక్స్‌వెబర్, కార్లఫెడరిక్, మెకైవర్, రాబర్ట్‌ఎడాల్, రాబర్ట్ ఇ. డౌస్, జాన్. ఎ. హ్యూజెస్, ఆర్. ఎస్. పీటర్స్ వంటి శాస్త్రవేత్తలు అధికార భావన గురించి తమ రచనలలో వివరించారు.

"అధికారం" అనే పదం ప్రాచీన రోమన్ పదాలైన ఆక్టర్ (Auctor), ఆక్టోరిటోస్ (Auctoritos ) అనే పదాల నుండి ఏర్పడింది. రోమన్ భాషలలో ఆ పదాలకు సలహా, సూచన, సంప్రదింపులు అని అర్థం. ప్రాచీన రోమ్‌లో విజ్ఞులు అనే అనుభవజ్ఞులైన పెద్దలు సభ్యులుగా ఉన్న సెనేట్, ప్రజాసభ తీసుకున్న నిర్ణయాలను ఆమోదించడం లేదా తిరస్కరించడానికి అధికారముంది. ప్రజాసభ ఆమోదించిన శాసనలు లేదా తీసుకున్న నిర్ణయాలు సంప్రదాయాలు, మతసూత్రాలు, నైతిక విలవలకు అనుగుణంగా ఉన్నాయో లేవో అనే అంశాన్ని సెనేట్ సభ్యులు పరిశీలించి నిర్ధారణ చేసేవారు. సెనేట్ ఆమోదం లభించిన నిర్ణయాన్ని లేదా శాసనాన్ని ఆక్టోరిటాస్ (Authority - అధికారం) గా పరిగణించేవారు. "కార్ల్ ఫెడిరిక్" అధికారం గురించి ప్రస్తావిస్తూ విజ్ఞతకు ప్రతిరూపమే అధికారంగా పేర్కొన్నాడు. అధికారం అనేది హేతువులు, కారణాలను వివరించగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉన్నవారి సాధనంగా అతడూ పరిగణించాడు. అధికారం అనేది మాటలు, చేతలు, ప్రసంగాలు, బలం ద్వారా వెల్లడవుతుంది. అధికారాన్ని వినియోగించేవారు తాము తీసుకున్న నిర్ణయాలకు గల కారణాలను ఇతరులకు వివరించగలిగే సామర్థ్యం కలిగి ఉంటారు.

**6.2 నిర్వచనాలు (Definitions):-**

అధికారం అనే పదాన్ని రాజనీతిశాస్త్ర రచయితలు, ప్రభుత్వ పాలనశాస్త్ర విశ్లేషకులు కింద పేర్కొన్నట్లు అనేక రకాలుగా నిర్వచించారు.

1. మిస్ ఫోలెట్: "అధికారం అంటే పలుకుబడి, స్వచ్ఛంద ఏకాభిప్రాయసాధనకు రూపం".

2. మాక్స్‌వెబర్: "జారీచేసిన ఆజ్ఞ ఒకానొక వ్యక్తుల సముదాయంతో ఆమోదించబడనున్న సంభావ్యతయే అధికారం".

3. వెల్డన్: "సంబంధిత ప్రజల సమ్మతితో వినియోగించే శక్తియే అధికారం".

4. ఆర్. ఎస్. పీటర్స్: "బలం, ప్రోత్సాహకాలు, ప్రచారంవంటి పద్ధతులకు పాల్పడకుండా వ్యక్తుల ప్రవర్తనను క్రమబద్ధీకరించే పద్ధతియే అధికారం".

5. మిచెల్స్: "కొంతమంది వ్యక్తులపైన ప్రాధాన్యం వహించే సహజమైన లేదా ఆర్జించిన సామర్థ్యమే అధికారం".

6. మెకైవర్: "సాంఘిక వ్యవస్థలో విధానాలను నిర్ణయించడానికి, ప్రస్తుత అంశాలపై తీర్పులు ప్రకటించడానికి, వివిధ వివాద అంశాలను పరిష్కరించడానికి లేదా నాయకుడి గా వ్యవహరించడానికి లేదా ఇతరులకు మార్గదర్శకత్వం వహించడానికి అవసరమైన ప్రతిష్ఠాపిత హక్కే అధికారం".

**6.3 అధికారం - లక్షణాలు (Features of Authority):-**

జర్మన్ తత్వవేత్త మాక్స్‌వెబర్ అధికారంఅనే భావనకు కింది లక్షణాలు ఉంటాయని పేర్కొన్నాడు

1. అధికారం అనేది పాలన చేసే వ్యక్తుల సముదాయానికి ప్రతీకగా ఉంటుంది.

2. పాలితుల ప్రవర్తనకు ప్రభావితం చేయడానికి జారీచేసే ఆజ్ఞ.

3. పాలకుల ఆజ్ఞలను అమలులో ఉంచడానికి కొన్ని నిర్దేశకాలకు నిదర్శనంగా ఉంటుంది.

4. పాలకుల ఆజ్ఞలను పాలితులు పాటిస్తున్నారనే అంశాన్ని సూచిస్తుంది.

5. విధాన ఆచరణకు సంబంధించిన సమ్మతిపొంది, శాసనసభ అనుమతిపొందిన నేపథ్యాన్ని కలిగి ఉంటుంది.

6. సమీకృతమైన లక్ష్యాలను సాధించడానికి క్రమానుగతంగా విభజించిన అధికారిక - అధీన కార్యాచరణ ప్రక్రియ.

7. వ్యవస్థపరమైన లక్ష్యాలను సాధించడానికి నియుక్తులైన వ్యక్తుల లేదా నిపుణుల సముదాయాలను సమిష్టిగా సమన్వయపరిచే మౌలిక చట్ట ప్రతిరూపం.

8. నిర్దిష్టమైన పరిధిలో ఉన్నత స్థాయి కార్యనిర్వాహకులు జారీచేసే అంశాలపై అనుమతికి సంబంధించింది.

9. అధీనోద్యోగుల పనితీరును పర్యవేక్షణ జరపడానికి ఉద్దేశించిన ప్రక్రియ.

10. వ్యవస్థ వ్యవహారాల నిర్వహణకోసం అవసరమైన నిర్ణయాలను తీసుకోవడానికి సహేతుకమైన ప్రక్రియకు వీలు కల్పిస్తుంది.

### 6.4 అధికారం - రకాలు (Kinds of Authority):-

ప్రతి సమాజంలో కొన్ని అధికార వర్గాలు ఏర్పడతాయి. అవి కొన్ని విశ్వాసాలు, నమ్మకాలు ప్రాతిపదికగా వ్యవహరిస్తాయి. అధిక సంఖ్యాకులు అల్పసంఖ్యాక వర్గాలపై అధికారం చెలాయిస్తుంటారు. పాలకులకు, పాలితులకు మధ్య వారధిలా ఉండటానికి, పాలకుల ఆజ్ఞలను సకాలంలో సమర్ధవంతంగా అమలులో ఉంచడానికి సిబ్బంది ఉంటారు. మాక్స్‌వెబర్ చట్టబద్ధత, పాలనావ్యవస్థ అనే రెండు అంశాలను ప్రాతిపదికగా తీసుకొని అధికార సిద్ధాంతాన్ని (Domination theory) ప్రతిపాదించాడు. ఆ సందర్భంలో అతడు అధికారాన్ని మూడు రకాలుగా పేర్కొన్నాడు. వాటిని కింది విధంగా వివరించవచ్చు.

#### 6.4.1 న్యాయబద్ధమైన అధికారం (Legal Authority):-

ఉన్నత పదవులలోని వ్యక్తులు నిర్దేశితమైన హక్కులు, విధుల ప్రకారం ఈ రకమైన అధికారాన్ని వినియోగిస్తారు. అధికారంలో ఉన్న వ్యక్తిని బట్టి కాకుండా, ఆ పదవికి చట్టబద్ధంగా ఉన్న అధికారంరీత్యా విధేయత చూపిస్తారు. న్యాయబద్ధమైన అధికారం గురించి మాక్స్‌వెబర్ కింద విధంగా వివరించాడు. "న్యాయబద్ధమైన అధికార పదవిలో ఉండి, ఆ అధికార పదవి పరిధిలో మాత్రమే వ్యవహరిస్తూ, ఆ పదవిని అనుసరించి ఆదేశాలు జారీచేయడం ద్వారా ఆ పదవిలో ఉన్న వ్యక్తికి అధికారం సంక్రమిస్తుంది." న్యాయబద్ధమైన అధికారాన్నే రాజ్యాంగబద్ధమైన అధికారమని కూడా పిలుస్తారు. ఉదాహరణకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో ఉన్న దేశాలలో రాజ్యాధినేత, ప్రభుత్వాధిపతులు, వారి మంత్రివర్గ సభ్యులకు వ్యక్తిగతమైన అధికారం అంటూ ఏదీ ఉండదు. వారు నిర్వహిస్తున్న పదవిని బట్టి అధికారం సంక్రమిస్తుంది. ఆయా రాజ్యాంగాలు వారి అధికారాలు, పరిమితుల గురించి లిఖితపూర్వకంగా స్పష్టీకరిస్తాయి. వారు జారీచేసే ఆజ్ఞలు వ్యక్తిగత హోదాలో కాకుండా "రాజ్యాంగ చట్టాల ప్రకారం అమలవుతాయి. వారి ఆదేశాలనం ప్రజలు సహేతుకమైనవిగానూ, న్యాయబద్ధమైనవిగాను పరిగణిస్తారు. వారి ఆదేశాలను సక్రమంగా అమలులో ఉంచడానికి ఉద్యోగబృందం (bureaucracy) ఉంటుంది. పాలకులు, పాలితుల మధ్యగల సంబంధాలు వ్యక్తిగత అంశాల ప్రాతిపదికపై ఏర్పడక, చట్టాల ప్రకారమే నిర్దేశించబడతాయి. క్రమానుగత శ్రేణి (Hierarchy), పదోన్నతి (Promoton), సర్వీసు నిబంధనలు (servic conditions) భర్తీ పద్ధతంలు (recruitment methods) వంటి అంశాలను న్యాయబద్ధమైన అధికారం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది.

న్యాయబద్ధమైన అధికారం అభివృద్ధి చెందుతున్న దేశాలకంటే అభివృద్ధిచెందిన దేశాలలో ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. అయితే భారతదేశంవంటి కొన్ని వర్ధమాన ప్రజాస్వామ్య దేశాలలో న్యాయబద్ధమైన అధికారం జవహర్‌లాల్ నెహ్రూ". ఇందిరాగాంధీ హయాంలో వారి సమ్మోహన శక్తివల్ల కూడా ప్రభావితమైందని చెప్పవచ్చు.

### 6.4.2 సంప్రదాయ అధికారం (Traditional Authority):-

ఈ రకమైన అధికారం అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలకు అనుకూలంగా ఉంటుంది. ఇలాంటి అధికారం నిరపేక్షమైనదికాదనీ, వ్యక్తిగత విచక్షణ ప్రకారం ప్రభావితమవుతుందని వెబర్ పేర్కొన్నాడు. అభివృద్ధి చెందని తెగలు గల సమాజాలలో ఈ రకమైన అధికారం వాడుకలో ఉంటుంది. ప్రభుత్వ యంత్రాంగంలో నాయకుడి బంధువులు, సేవకులు, మిత్రుల అభిప్రాయాలు చెల్లుబాటులు ఉంటాయి. నేపాల్, భూటాన్‌లలో ఒకప్పుడు రాజరిక వ్యవస్థ చెల్లుబాటు అయిన రోజుల్లో ఈ రకమైన అధికారం వాడుకలో ఉండేది. సామాజిక వ్యవస్థ పట్టణీకరణ, పారిశ్రామీకరణ దిశవైపు పయనిస్తున్న దేశాల్లో ఈ రకమైన అధికారం ప్రభావం, ప్రాధాన్యత క్రమేణా క్షీణించింది.

### 6.4.3 సమ్మోహన అధికారం (Charismatic Authority):-

ఈనాడు అనేక రాజ్యాలలో సమ్మోహన అధికారం ప్రాధాన్యతను సంతరించుకుంది. న్యాయబద్ధమైన అధికారం అమలులో ఉన్నప్పటికీ కొంతమంది రాజకీయనాయకులు రాజ్యాంగబద్ధమైన పదవులవల్ల కాకుండా తమ వ్యక్తిగత గుణగణాల ద్వారా ప్రాచుర్యం పొంది తమ అనుచరులను ఉత్తేజిత పరుస్తుంటారు. అలాంటి అధికారాన్ని సమ్మోహన అధికారం అని పిలుస్తారు. సమ్మోహన అధికారంగల నాయకులు తమ ఆదర్శవంతమైన గుణాలు, అకర్షణీయ వ్యక్తిత్వం, చిత్తశుద్ధి, ప్రజలపట్ల అంకితభావం వంటి ప్రత్యేక గుణాల ద్వారా ప్రజలను సమ్మోహనపరుస్తారు. ఉదాహరణకు భారతజాతీయోద్యమంలో బాలగంగాధర్ తిలక్, మహాత్మాగాంధీ వంటివారు. స్వాతంత్ర్యం తరువాత రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేల్, ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు, ఇందిరాగాంధీలు. ప్రాంతీయ స్థాయిలో షేక్ అబ్దుల్లా (జమ్మూ కాశ్మీర్), ఎం.జి. రామచంద్రన్ (తమిళనాడు), ఎన్.టి. రామారావు (ఆంధ్రప్రదేశ్) వంటి నాయకులు ఈ రకమైన అధికారానికి ప్రతీకలుగా నిలిచారు.

సమ్మోహనాధికారం ఎక్కువగా వ్యక్తిగతమైంది. కొంతవరకు సంప్రదాయ అధికారానికి దగ్గరగా ఉంటుంది. కొందరు ఇలాంటి అధికారం నాయకుడికి ఉండకూడదంటారు. ఎందుకంటే సమ్మోహనాధికారి రాజ్యాంగ సూత్రాలకు, చట్టాలకు బద్ధుడై ఉండడు. వ్యక్తిగత విచక్షణమేరకు అతడు నిర్ణయాలు తీసుకుంటాడు. స్వీయ అవసరాలు, ప్రయోజనాలమేరకు నిర్ణయాలు తీసుకుంటాడు. సమ్మోహన అధికారం, అ

ధికారి ఒక్కరై ఉంటారు. అధికారానికి అతడు చిహ్నంగా ఉంటాడు. అధికారానికి ఆధారం, సాధనం రెండ ు అతడే. పాలనా స్థిరత్వం అతడి దక్షతపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ అతడు తన అధికార బాధ్యతల నిర్వహణలో విఫలుడైతే మొత్తం వ్యవస్థ కూడా విఫలమవుతుంది. ఎందుకంటే వ్యవస్థ చట్టబద్ధత యావత ్తు నాయకుడు అనుచరగణంపై ఆధారపడి ఉంటుందని డబ్ల్యు. జి. రున్సిమర్ పేర్కొన్నాడు. సమ్మోహనాధి కారం కాలక్రమేణా హేతుబద్ధ, సంప్రదాయ అధికారంగా పరివర్తన చెందడానికి ప్రయత్నాలు జరుగుతాయ ని మాక్స్‌వెబర్ భావించాడు.

పైన పేర్కొన్న మూడురకాల అధికారాలలో న్యాయబద్ధమైన అధికారం శ్రేష్ఠమైనదనీ, ఆధునిక ప్ర భుత్వాలకు ఉత్తమమైనదని వెబర్ ఉద్ఘాటించాడు.

### 6.5 అధికారం - దృక్పథాలు (Approaches of Authority):-

అధికారాన్ని మూడు దృక్పధాల దృష్ట్యా పరిశీలించవలసి ఉంటుందని రాజనీతిశాస్త్ర విశ్లేషకులు భావించార ు అవి 1. చట్టబద్ధమైన అధికారం(Legal Authority). 2 హోదా (Status) 3. మానవీయ సంబంధా లు (Human Relations) వాటిని కింది విధంగా వివరించవచ్చు.

### 6.5.1 చట్టబద్ధమైన అధికారం (Legal Authority):-

అధికారం అనేది రాజ్యంలో వాడుకలో ఉన్న రాజ్యాంగ సుత్రాలు, శాసనాల ద్వారా వెల్లడి అవు తుంది. రాజ్యాంగ నిబంధనలు, శాసనఅంశాలను ప్రతి ఒక్కరు విదిగా శాసనాలను గౌరవించి అచరించాలి . ప్రతి శాఖలోని ఉన్నతాధికారులు, శాఖాధిపతిలు, శాఖలలో కొత్తవారిని నియమించుకోవడానికి, అనుహ్య మైన వ్యయాలను భరించడానికి కొంతమొత్తాన్ని వాడుకునే అధికారం కల్పించడం జరుగుతుంది. అ అధి కారాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది. చట్టబద్ధమైన అధికారంతో నాయకు డు ఇతరుల ప్రవర్తనను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కాలక్రమేణా అది లాంఛన ప్రాయమైన అధికారంగా పొందవచ్చు.

### 6.5.2 హోదా (Status):-

ప్రతి వ్యవస్థలో ఉద్యోగి హోదాను బట్టి అ వ్యక్తి అధికారం సంక్రమిస్తుంది. పై స్థాయి లో ఉన్న అధికారులకు ఎక్కువ హోదా ఉంటుంది. వారి మౌఖిక, లిఖిత పూర్వక ఆదేశాల మేరకు శాఖలోని వార ందరు ఖచ్చితాంగ పాటిస్తారు. వయస్సు, అనుభవం, సీనియారిటీ, వ్యక్తిత్వం, ప్రత్యేక పరిజ్ఞానం వంటి అంశాలు ఉన్నతాధికారుల హోదా, స్థాయిలను పెంచుతాయి.

### 6.5.3 మాన వసంబంధాలు (Human Relations):-

అధికారానికి మరొక ధృక్పధం మానవ సంబంధాలు, ప్రభుత్వంలో వివిధ శాఖలను వివిధ హోదాలలో నిర్వర్తిస్తున్న వారందరూ తమకింద పనిచేసే అధీనోద్యోగులతో చక్కని మానవ సంబంధాలను నెలకొల్పుకుంటే, వ్యవస్థలోని సభ్యుల మధ్య ఎలాంటి గొడవలు, స్పర్ధలు లేకుండా వ్యవస్థలో సహకారా సంఘీభావాలు వెల్లివిరుస్తాయి. వ్యవస్థలోని సభ్యులందరిలో సమ్మతి (Complince) ని సాధించడమే అధికారంగా కొందరు ఈ సందర్భంలో పేర్కొన్నారు.

### 6.6 అధికారం - శక్తి (Authority and Power):-

రాజనీతిశాస్త్రంలో అధికారం, శక్తి అనేవి రెండు స్వతంత్ర భావనలు, అయితే సాధారణ పరిభాషలో ఆరెండింటిని అనేకమంది పర్యాయపదాలుగా పరిగణిస్తూ వాడుతున్నారు. కానీ ఆ రెండింటి మధ్య కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. రాజనీతి శాస్త్ర ప్రముఖ రచయితలైన హబ్స్, మాకియవెల్లిలు మానవ జీవనంలో శక్తి ప్రాముఖ్యతను, ప్రాబల్యాన్ని గురించి మాత్రమే వివరించారు. అధికార భావన గురించి వారి రచనలలో ఎక్కడ ప్రస్తావించలేదు. శక్తి కోణం నుంచి అధికార భావనను పరిశీలించి విశ్లేషించవలసిన అవసరం లేదని కొందరు రాజనీతి శాస్త్రవేత్తలు భావించారు. ఎందుకంటే అధికారం అనేది శక్తికి సంబంధించిన అంశంకాదు. అధికారం, శక్తికి వేరువేరు అర్థాలు ఉన్నాయి. శక్తి భావనకు బలం, ప్రోత్సాహకాలు, ప్రచారంవంటివి ప్రతిపాదికగా ఉంటాయి. అలాంటి అంశాలతో ప్రమేయంలేకుండానే వ్యక్తుల ప్రవర్తనను కొన్ని పద్ధతుల ద్వారా క్రమబద్ధీకరించేది అధికారమని ఆర్. ఎస్. పీటర్స్ పేర్కొన్నాడు. అధికారమనేది శక్తిరకాలలో ఒకటికాదని, అది శక్తికి అనుబంధంగా ఉంటుందని సి. జె. ఫెడరిక్ ఉద్ఘాటించాడు.

అధికారం, శక్తి అనేవి వేర్వేరు మార్గాల ద్వారా వ్యక్తుల సామాజిక ప్రవర్తనను, నిర్వహణను నియంత్రిస్తాయి. అధికారం వినియోగించేవారు తమ చర్యలపై హేతుబద్ధమైన వివరణ ఇవ్వగలిగిన సామర్థ్యాన్ని కలిగి ఉంటూ సామాజిక ప్రవర్తనను నియంత్రించ గలుగుతారు. వారు అమలుచేసే విధానాలను, ఇతరులనుంచి వారు ఆశిస్తున్న చర్యలను, విశ్వసించదగిన అంశాలతో వివరించగలిగే సామర్థ్యాలు వారికి ఉంటాయి. అందువల్ల ప్రజలు వారి అధీకృత చర్యలను ఆమోదించి మద్దతునిస్తారు. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడి అధికారాన్ని అమెరికన్లు విశ్వసిస్తారు. అతడి చర్యలు జాతీయప్రయోజనాలను పెంపొందిస్తాయని వారు నమ్ముతారు. ఇక శక్తి విషయంలో అలాంటి పరిస్థితి గోచరించదు. సామాజిక ప్రవర్తనను శక్తి అధికారంలాగా కాకుండా భిన్నమైన పద్ధతులద్వారా నియంత్రించాలని ఉద్దేశిస్తుంది. హేతుబద్ధమైన వివరణద్వారా కాకుండా బలం, ప్రచారం, బహుమతి ప్రదానం, ఆటంకాలు కల్పిస్తాయని భయపెట్టడం వంటి పద్ధతుల ద్వారా శక్తి వ్యక్తుల సాముదాయక ప్రవర్తనను నియంత్రించడానికి ప్రయత్నం చేస్తుంది.

అధికారం - శక్తి రెండూ వేర్వేరు కారణాలవల్ల మార్పులకు గురౌతాయి. ఆ రెండింటిలో హెచ్చు తగ్గులు ఏర్పడటానికి పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. వ్యక్తుల వయస్సు పెరుగుతున్నకొద్దీ అధికారం వా

రి చేతులనుంచి యువతరానికి మారుతుంటుంది. యువతరం వారి పెద్దవయస్సువారి నిర్ణయాలను అనేక సందర్భాలలో అవగాహన చేసికొని ఆమోదించడానికి సంసిద్ధంగా ఉండరు. అలాగే తొందరపాటుతనం, పక్షపాతవైఖరి, భావోద్వేగాలువంటి అవాంఛనీయ ధోరణులవల్ల అధికారం క్షీణించే అవకాశం ఉంది. అందుకు విరుద్ధంగా సంపదను కోల్పోవడం, సైనిక బలాల మద్దతు దూరంకావడంవంటి అంశాల ప్రభావం వల్ల శక్తి క్షీణిస్తుంది.

అధికారం, శక్తి అమలు విషయంలో కూడా వ్యత్యాసాలు ఉన్నాయి. అధికారం అనేది ఉన్నత పదవులలో ఉన్న వ్యక్తులు రాజ్యాంగం చట్టాలు నిర్దేశించిన పద్ధతుల ప్రకారం వ్యవహరించాలని నిర్దేశిస్తుంది. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే వారిని అభిశంసనకు గురవడమో లేదా తొలగించడమో జరుగుతుంది. శక్తి విషయంలో అలాంటి పరిస్థితి ఉత్పన్నంకాదు. శక్తిని వినియోగించేవారు వ్యవస్థలోని సభ్యులపై సావ ఎదాన భేద దండోపాయాలను ప్రయోగించి తమదారికి తెచ్చుకుంటారు. భయానికి గురిచేయడం, బెదిరించడం, లంచాన్ని ఇవ్వడం, బహుమతులు అందించడం, ఇతర మార్గాల ద్వారా వారిని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అన్ని రకాల ప్రత్యక్ష, పరోక్ష చర్యలద్వారా సామాజిక వ్యవస్థను తమచెప్పుచేతలలో ఉంచుకుంటారు.

అధికారం అనేది వ్యక్తులు కొన్ని నియమనిబంధనలు గౌరవించి పాటించినంతకాలం ప్రాబల్యతను కలిగిఉంటుంది. సమాజంలో కొద్దిమంది నియమనిబంధనలను అంగీకరించకపోతే అధికారం పనిచేయదు. అప్పుడు అధికారం "శక్తికి" ఆధరంగా మారుతుంది. అంటే వ్యవస్థలో అవిధేయులైన వారిపై శక్తిని వినియోగించి దారికి తెచ్చుకోవడం జరుగుతుంది.

అధికారం, శక్తికి సంబంధించిన విషయం పరిశీలించేటప్పుడు ఒక అంశాన్ని తప్పనిసరిగా దృష్టిలో ఉంచుకోవాలి. ప్రతి సమాజంలో కొద్ది సంఖ్యలో ఉన్న వ్యక్తులు మాత్రమే వ్యవస్థకు సంబంధించిన ఉమ్మడి విషయాలలో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు. అధిక సంఖ్యాక ప్రజలు పాలన, రాజకీయ, శాసన విషయాల పట్ల తగిన అవగాహన, నైపుణ్యం, సమయం, ఆసక్తి కలిగి ఉండకపోవడంవల్ల వారు జ్ఞానం, నైపుణ్యం, సామర్థ్యం అవగాహన గల కొద్దిమంది నిర్ణయాలను హేతుబద్ధమైనవిగా పరిగణించి వాటికి తమ ఆమోదాన్ని తెలుపుతారు.

**6.7 సారాంశం:-**

అధికారం, శక్తి మధ్యపైన పేర్కొన్న వ్యత్యాసాలు ఉన్నప్పటికీ ఆరెండింటి మధ్య కొన్ని పోలికలు లేకపోలేదు. ఆ రెండు భావనల ఉద్దేశం కొంతమేరకు ఒకటిగా ఉంటాయి. సామాజిక వ్యవస్థలోని సభ్యులందరికి శాంతిభద్రతను కల్పించి వారి సంపూర్ణ వికాసానికి అవసరమైన పరిస్థితులను నెలకొల్పడానికి

ఆ రెండు భావనలు దోహదపడతాయి. శక్తి కొంతమేరకు "నిర్బంధ స్వభావం కలిగిఉంటే", అధికారం విశ్వాసం ప్రాతిపదికపై సమాజంలో చెల్లుబాటవుతుంది. సమకాలిన ప్రజాస్వామ్య రాజ్యాలలో ఆ రెండు భావనలు విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాలకు ప్రత్యేక స్థానం ఉన్న రాజ్యాలలో అధికారం, శక్తి వినియోగం విషయంలో వాటిని కలిగి ఉన్నవారు ఎంతో సంయమనంతో వ్యవహరించి, ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాలకు ఎలాంటి హాని కలగని రీతిలో వ్యవహరించి ప్రజల ప్రశంసలకు పాత్రులు కావాలి. అప్పుడే పౌర జీవనం ప్రశాంతంగా కొనసాగుతుంది.

**6.8:- మాదిరి ప్రశ్నలు:-**

1. శక్తి అనగానేమి, దాని యొక్క ఆవిర్భావం మరియు దాని యొక్క నిర్వచనాలు వివరింపుము.
2. అధికారం యొక్క లక్షణాలు మరియు రకాలను వివరింపుము.
3. అధికారం యొక్క దృక్పధాలను వివరింపుము.

**6.9:- చదువతగిన గ్రంధాలు:-**


1. Laski, H.J: Authority of the Modern State.
2. Friedrich, C.J: Authority
3. Dhal, R.A: Modern Political Analysis.

**పాఠం - 7**

# చట్టబద్ధత (Legitimacy)

**విషయక్రమం**

7.0 - లక్ష్యం

7.1 - ఉపోద్ఘాతం

7.2 - నిర్వచనాలు

7.3 - చట్టబద్ధత భావన ఆవిర్భావం

7.4 - శాసన బద్ధత మూలాలు

7.4.1 - సిద్ధాంతపరమైన మూలం

7.4.2 - నిర్మితులపరమైన మూలం

7.4.3 - వ్యక్తులనాశ్రయించు కొన్ని శాసనబద్ధత

7.5 - చట్టబద్ధత ఆధారాలు

7.5.1 - అధికారం

7.5.2 - సంప్రదాయాలు

7.5.3 - ప్రజాకర్షణ

7.5.4 - శాసనసభలు

7.5.5 - ప్రణాళికలు

7.6 - చట్టబద్ధత - సవాళ్ళు

7.7 - శాసనబద్ధత - వివిధ సిద్ధాంతాలు

7.7.1 - ఆదర్శ సిద్ధాంతం

7.7.2 - Perspective Theory

7.7.3 - ఉదారవాద సిద్ధాంతం

7.7.4 - మార్క్సిస్టు సిద్ధాంతం

7.8 - చట్టబద్ధత సారాంశం

7.9 - మాదిరి ప్రశ్నలు

7.10 - చదువతగిన గ్రంథాలు

**7.0 లక్ష్యం:-**

చట్టబద్ధత అనే అంశాన్ని పరిశీలించినట్లైతే ప్రస్తుత రాజకీయ వ్యవస్థ, దాని సంస్థలు ప్రస్తుత పరిస్థితులలో అత్యుత్తమమైనవి అని ప్రజలు భావించటంలోనే శాసనబద్ధత ఇమిడి ఉంది. ఈ పాఠం ద్వారా శాసనబద్ధత - రకాలు వివిధ సిద్ధాంతాలు తెలియపరచటం ప్రధానమైన లక్ష్యం.

**7.1 ఉపోద్ఘాతం:-**

శక్తి అధికారాలలో అత్యంత సన్నిహితమైన భావనే చట్టబద్ధత. ఈ భావన గురించి రాబర్ట్ ఎ డాల్, ఐన్‌స్టీడ్, మాక్స్‌వెబర్, వైజ్‌మాన్, బిండర్, లిప్సెట్, జీన్ బ్లాండెల్ తమ రచనలలో వివరించారు. ఆధునిక రాజకీయ వ్యవస్థలో చట్టబద్ధత ఎంతో కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది. వాస్తవానికి రాజకీయ వ్యవస్థ నిర్మాణ, నిర్వహణలు, వాటి భవిష్యత్తు చట్టబద్ధత భావనపైనే ఆధారపడి ఉంటాయి. అంతేకాకుండా రాజకీయ వ్యవస్థ స్థిరత్వం చట్టబద్ధతతో ముడిపడి ఉంది. చట్టబద్ధత అధికంగా ఉన్న దేశాలలో స్థిరమైన ప్రభుత్వాలు కొనసాగుతున్నాయి.

న్యాయబద్ధమైన - అంటే శాసనబద్ధత గల ప్రభుత్వమే ప్రజల విధేయతను పొందగలిగి ప్రజలను రాజ్యంకోసం ఏ త్యాగానికైనా వెనకాడకుండా సంసిద్ధులను చేస్తుంది. అందుకే రాజకీయ వ్యవస్థ విలువలు, ప్రజల విలువలు ఒకటే అని ప్రజా సమూహం భావించినప్పుడు శాసన బద్ధత భావన కలుగుతుంది. అధికారానికి వ్యవస్థలకు మద్దతు శాసన బద్ధత భావన నుంచి ప్రధానంగా లభ్యమవుతుంది. అధికారాన్ని వినియోగించుకోవడంలో సాధారణంగా ప్రతి ప్రభుత్వం బలం, ప్రతిఫలం, లేదా బహుమానం (reward) పై ఆధారపడి ఉంటుంది. ఈ రెండూ - అంటే బలం, బహుమానం శాసనబద్ధతపై ఆధారపడి ఉంటాయి. ప్రజలు తమ బాగోగులకోసం ప్రభుత్వం బలాన్ని ఉపయోగించడానికి తమ సమ్మతి తెలపటంలో శాసన బద్ధత కనబడుతుంది. అంటే ప్రభుత్వ బలం ప్రజల ఉమ్మడి బలమే. ప్రభుత్వబలం ప్రజల సమ్మతిపై ఆధారపడి ఉంటుంది. అంటే ప్రజలు తమ ఇష్టపూర్వకంగానే ప్రభుత్వాధికారానికి లోబడి ఉంటారు. ప్రభుత్వాధికారంలో తమ అధికారానికి లోబడి ఉంటారు. ప్రభుత్వాధికారంలో తమ అధికారాన్నిగాని, తమ సవ్మతినిగాని వారు చూడగలుగుతారు. శాసనబద్ధత ముఖ్య గుణాలను సమర్ధతలో, సామర్ధ్యం, కార్యసాధనలో ప్రభావితం చేసే శక్తి, సమస్యలను విడదీసే యోగ్యతలుగా గుర్తించవచ్చు. ఈ శక్తులున్న వ్యవస్థకు ప్రజల మద్దతు, సహకారం లభించినప్పుడు దానికి అధికార యోగ్యత కలుగుతుంది. అధికార భావనలో శాసనబద్ధత భావన అంతర్లిప్తమై ఉంటుంది. చాలా రాజకీయ వ్యవస్థలలో శాసనబద్ధత ప్రభుత్వానికి మద్దతు తెలిపే భావన ప్రజలలో పెరగడానికి దోహదమవుతున్నది. ప్రజలలో ఐకమత్యం పెంపొందించే సంప్రదాయ వ్యవస్థలు శాసన బద్ధత భావనను పెంపొందించడానికి తోడ్పడుతున్నాయి. ఎప్పుడైతే ప్రజలలో నూతన వర్గాలు రాజకీయంగా చైతన్యవంతమవుతాయో వారికి న్యాయబద్ధమైన రాజకీయ వ్యవస్థలను అందుబ

ాటులోకి తేవడం ద్వారా వారి విధేయతను రాజకీయ వ్యవస్థలు పొందుతున్నాయి. తద్వారా ఇదివరకు అ ధికారంలో ఉన్న వర్గాలు తమ ఉనికిని సంరక్షించుకోవగలుగుతున్నాయి.

**7.2 నిర్వచనాలు:-**

చట్టబద్ధత అనే పదానికి అనేక నిర్వచనాలు ఉన్నాయి.

1. జీన్ బ్లాండెల్: "ప్రశ్నించకుండా ప్రజలు వ్యవస్థను అంగీకరించడమే చట్టబద్ధత".

2. ఎస్. ఎం. లిప్సెట్: "వ్యవస్థ తమ అవసరాలకు అనుగుణంగా ఏర్పడి తమ అభిమతం, అవసరాలను తీర్చడానికి అవి పనిచేస్తున్నాయనే భావనను ప్రజలలో కలిగించే సామర్థ్యమే చట్టబద్ధత".

3. రాబర్ట్ ఎడాల్: "ప్రభుత్వం తీసుకున్న చర్యలలోని మంచి చెడులను విస్మరించి ఆ చర్యలు తీసుకునే నాయకులకు, అధికారులకు నైతికబలం ఉందని ప్రజలు విశ్వసించడమే చట్టబద్ధత".

**7.3 చట్టబద్ధత భావన ఆవిర్భావం (Emergence of Authority):-**

'చట్టబద్ధత' అనే పదం అనేక అర్థాలలో వినియోగించడమైంది. సాధారణ అర్థంలో ఆ పదాన్ని క ుటుంబ నేపథ్యంలో వినియోగించడం పరిపాటయింది. వివాహబంధం ద్వారా జన్మించిన పిల్లలు హోదాను సూచించడానికి ఆ పదాన్ని వాడుతున్నారు. భార్యాభర్తలకు వివాహానంతరం జన్మించిన పిల్లలకు చట్టబద్ధంగా కొన్ని హక్కులు, బాధ్యతలు సంక్రమిస్తాయి. ఇక సాధారణ అర్థంలో 'చట్టబద్ధత' అనే పదం వ్యక్తుల ప్రవర్తన వర్తమాన చట్టాలు, గుర్తింపు పొందిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందనే విషయాన్ని సూచిస్తుంది. సుప్రసిద్ధ జర్మన్ తత్వవేత్త మాక్స్ వెబర్ అభిప్రాయంలో చట్టబద్ధత అనే భావన ఏ రకమైన పాలకవర్గం ఉన్నప్పటికీ కొన్ని నమ్మకాలపై ఆధారపడే ఆజ్ఞాపాలనకు సంకేతంగా ఉంటుంది. చట్టబద్ధత 1. సంప్రదాయం 2. ఉద్యోగవైఖరులు 3. హేతువాదం 4. స్వచ్ఛందమైన అంగీకారం అనే నాలుగు మార్గాల ద్వారా వ్యక్తీకరించబడుతుందని వెబర్ వెల్లడించాడు. చట్టబద్ధత అనే భావన సామాజిక దృక్పథం గల రాజకీయ వ్యవస్థకు ప్రతీకగా ఉంటుందనే అభిప్రాయాన్ని ఐన్‌స్టీడ్ తెలిపాడు. అతడి దృష్టిలో చట్టబద్ధతలో మూడు అంశాలున్నాయి. అవి 1. చట్టబద్ధమైన గుత్తాధిపత్యం 2. వ్యవస్థ నిర్వహణ కోసం నిర్దేశించిన కొన్ని బాధ్యతలు 3. అంతరంగిక సమగ్రత పరిరక్షణ, విదేశీ సంబంధాల నిర్వహణ.

ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం రాజకీయ వ్యవస్థలో అధికారాన్ని చట్టబద్ధం చేయడంగా విజ్‌మన్ (Wiezman) పేర్కొని, ఆ కర్తవ్యాన్ని ప్రభుత్వం ఎంతో చాకచక్యంగా నిర్వర్తించాలని సూచించాడు. రాజకీయ వ్యవస్థలో ప్రజలందరూ, సంస్థలన్నీ సహకారం, సర్దుబాటు, సమన్వయాలతో వ్యవహరించి, ప్రభుత్వంతో సంబంధాలు కొనసాగించడం ద్వారా చట్టబద్ధత దృఢంగా ఏర్పడుతుందని అతడు పేర్కొన్నాడు. చట్టబద్ధత రాజ్యంలోని అన్ని సంఘాలు, వ్యక్తులకు ఎలాంటి తారతమ్యాలు లేకుండా వర్తిస్తుందని బిండర్

(Binder) ఉద్ఘాటించాడు. ప్రభుత్వాలు కొన్ని చర్యల ద్వారా తమ భూభాగంలోని ప్రజలు, సంస్థలలో శాశ్వత ప్రాతిపదికపై అధికార సంబంధాలు నెలకొనడానికి కృషిచేయాలని, ఆ కృషియే క్రమేణా చట్టబద్ధతగా రూపుదిద్దుకుంటుందని అతడు భావించాడు.

ఫ్రెంచ్ విప్లవం తరువాత చట్టబద్ధత భావనకు విస్తృతంగా ప్రచారం, ప్రాధాన్యత లభించాయి. పంథొమ్మిదో శతాబ్దపు ఉదారవాదుల రచనల్లో చట్టబద్ధత అంటే ప్రజాప్రభుత్వం, స్వేచ్ఛాయుత ఆర్థికవ్యవస్థ, మతసహనం, పౌరస్వేచ్ఛ, వ్యక్తిగత ఆస్తి హక్కులతో కూడిన సమాజ వాతావరణం. ఆధునిక రాజ్యాంగ బద్ధవాదులు చట్టబద్ధత స్వరూప స్వభావాలకు బదులుగా చట్టబద్ధత ప్రక్రియలపట్ల ఆసక్తి ప్రదర్శించారు.

ఆధునిక రాజకీయ వ్యవస్థలో చట్టబద్ధత అనేది ప్రభుత్వ విధాన నిర్ణయ ప్రక్రియకు సంబంధించింది. అధికారంలో ఉన్నవారు ప్రభుత్వ పాలనకు సంబంధించిన నిర్ణయాలను ఏ విధంగా తీసుకోవాలనే విషయాన్ని చట్టబద్ధత సూచిస్తుంది. అధికారంలో ఉన్నవారు ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే అంశంపై చట్టబద్ధత ఖచ్చితమైన మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదిస్తుంది. ఈ సందర్భంలో లిఖిత పూర్వక రాజ్యాంగాలు అటు పాలకులకు, ఇటు పాలితులకు ఎంతో ప్రయోజనకారిగా ఉంటాయి. ఎందుకంటే రాజ్యాంగాలలో పాలకులు అధికారాలు, అధికారాల పరిమితులు అంటే కర్తవ్యాలు, పౌరుల హక్కులు, విధులు, ప్రభుత్వాంగాల విధివిధానాలు: ప్రభుత్వం, పౌరుల మధ్య ఉన్న సంబంధం వంటి అనేక అంశాల గురించి సంపూర్ణమైన వివరణలు ఉంటాయి. ఆ వివరణలన్నీ చట్టబద్ధతకు సంబంధించి ఉంటాయి. దాంతో పాలకులు, పాలితులు తమ తమ అధికారాలు, బాధ్యతలను గుర్తుంచుకొని బాధ్యతతో వ్యవహరించగలుగుతారు.

చట్టబద్ధత భావనలో అనుకూల, ప్రతికూల అంశాలు రెండూ ఇమిడి ఉంటాయి. వ్యవస్థలో సభ్యులు నిర్వర్తించవలసిన విధులు, పాలకులు చెలాయించవలసిన అధికారాలు వంటి విషయాలు చట్టబద్ధతలో ఇమిడి ఉండి వ్యవస్థ నిరాటంకంగా కొనసాగడానికి అనుకూల పరిస్థితులను సృష్టించడం జరుగుతుంది. దీంతో ఎవరిలో కూడా ఎలాంటి సంశయం, సందేహం లేకుండా తమ వ్యవహారాలను నిర్వర్తించడానికి వీలవుతుంది. అదే సమయంలో వారు చేయకూడని పనులేమిటో సూచించడం జరుగుతుంది. రాజకీయ వ్యవస్థ పరంగా పరిశీలిస్తే చట్టబద్ధత భావన అధికార తరహాల గురించి కాకుండా అధికారం లక్ష్యాలు, ప్రయోజనాల నిర్ధారణ గురించి ఎక్కువగా తెలియజేస్తుంది. మొత్తం మీద చట్టబద్ధత భావనలో 1. అధికారం 2. ప్రయోజనాలు అనే రెండు అంశాలు ఇమిడి ఉంటాయని చెప్పవచ్చు.

**7.4 శాసన బద్ధతకు మూడు ముఖ్యమైన మూలాలున్నాయి**. అవి

7.4.1. సిద్ధాంతపరమైనవి (Ideological), 2. నిర్మితులపరమైనవి (Structural) 3. వ్యక్తులనాశ్రయించుకొన్నవి (Personal).

**7.4.1 సిద్ధాంతపరమైన మూలం:-**

రాజకీయ లక్ష్యాలు సాధించడంకోసం ఏర్పరుచుకొన్న కొన్ని భావనల సమూహాల సిద్ధాంతం, క్రియోన్ముఖమైన రాజకీయ భావనల సిద్ధాంతం సూచిస్తుంది. రాజకీయ భావనలను క్రియారూపంలో అమలుపరచడంలో సిద్ధాంతం ప్రధానపాత్ర నిర్వహిస్తుంది. దీనిలో క్రియ, సంసిద్ధతలు నిబిడీకృతమై ఉన్నాయి. రాజకీయాలకు లక్ష్యం, గమ్యం, వ్యవస్థ, సరిహద్దులను నిర్ణయించేదే సిద్ధాంతం. రాజకీయాధికారం ఒక సిద్ధాంతాన్ని నమ్మి ఆచరించడానికి ప్రయత్నం చేసినప్పుడు ప్రజలు ఆ సిద్ధాంతానికి తమ మద్దతు, సహకారం, విధేయతను అందించాలనుకొన్నప్పుడు ఆ సిద్ధాంతానికి, ఆ రాజకీయ వ్యవస్థకు, శాసనబద్ధత లభించినట్లే. సిద్ధాంత ఆచరణలో ప్రజలు తమ సంక్షేమం చూసుకొన్నప్పుడు ప్రజల మద్దతు వ్యవస్థకు లభించడం ద్వారా వ్యయవస్థ శాసన బద్ధతను సంతరించుకొంటుంది. ఒక్కొక్కప్పుడు బలం ద్వారా కూడా వ్యవస్థ ప్రజల మద్దతు సంపాదించుకోవచ్చు. కానీ ఇది శాశ్వతంకాదు. స్వచ్ఛందంగా లభించిన మద్దతు శాశ్వతమైంది. ఐచ్ఛికంగా అందించే మద్దతుపై ఆధారపడిన శాసనబద్ధత నిరంతరంగా కొనసాగుతుంది. ప్రజలను ఆకట్టుకొన్న సిద్ధాంతాన్ని Legitimating ideology గా భావించవచ్చు. Legitimating ideology ప్రజల మద్దతును రెండు ప్రాతిపదికలపై కూడగట్టుకొంటుంది. 1. సిద్ధాంతం, పనితీరు, 2. మానసికంగా సిద్ధాంత భావన ప్రజలను ఏ మేరకు సిద్ధాంత భావనలను ప్రజలకు అర్థమయ్యేలాగా వివరిస్తారో, ఏ మేరకు సిద్ధాంత ఆచరణలో అంగబలాన్ని సమకూర్చుకొనడంలో కృతకృత్యులవుతారో అన్న వాటిపై కూడా శాసన బద్ధత సిద్ధాంతపరంగా లభ్యంకావడానికి దోహదపడుతుంది.

**7.4.2 నిర్మితులపరమైన మూలం:-**

వ్యవస్థలకున్న నిర్మితులు, అవి వ్యవస్థీకృతమైన విధానం, అవి పనిచేసే తీరు, వాటిని నడిపించే సూత్రాలు ప్రజలను ప్రభుత్వాధికారానికి విధేయులుగా ఉండేటట్లుచేస్తాయి. ఇక్కడ శాసనబద్ధతకు మూలం నిర్మితులే. వ్యవస్థలకున్న నిర్మితుల ద్వారా అధికారాన్ని నడిపినప్పుడు ఆ అధికారానికి శాసనబద్ధత తనంతట తానే సమకూరుతుంది. నిర్మితులపై ప్రజలకున్న విశ్వాసమే శాసనబద్ధతకు మూలం. అధికారం న్యాయబద్ధంగా పొంది నిర్మితుల ద్వారా శాసనబద్ధంగా నిర్వహించినప్పుడు అధికారాన్ని వినియోగించడం శాసనబద్ధతకు మూలం. దీనినే Structural legitimacy అని అంటారు. నిర్మితులను పొందటంలో వాటికున్న అధికారాలను నిర్వహించటంలో శాసనబద్ధతను పాటించటాన్ని ప్రజలు సమ్మతించిన అధికారానికి శాసనబద్ధత ఉన్నట్లే.

### 7.4.3 వ్యక్తులనాశ్రయించుకొన్న శాసనబద్ధత:-

ఒక్కొక్కసారి అధికారాన్ని న్యాయబద్ధంగా సంపాదించుకొన్నారా, లేదా న్యాయసమ్మతంగా దాన్ని వినియోగించడం జరుగుతోందా అన్నదానికి ప్రాధాన్యం ఇవ్వకుండా అధికారాన్ని నిర్వహించే వ్యక్తిని ఆధార ంగా చేసుకొని మద్దతునివ్వడం జరుగుతూ ఉంటుంది. శాసనబద్ధత ఇక్కడ వ్యక్తికి మద్దతు ఇవ్వాలనే భా వన శాసనబద్ధత ఆపాదించడానికి కారణమవుతుంది. ఈ నైతిక సమర్ధన అనేక విషయాలపై ఆధారపడి ఉ ంటుంది. అవి 1. ఆకర్షణ 2. వ్యక్తిత్వ ప్రభావం 3. అధికారంలో ఉన్న వ్యక్తిని తమవాడుగా భావించడం 4. అధికారంలో ఉన్నవారిని తప్పక సమర్థించడం లాంటివి ఏవైనా కావచ్చు. ఇక్కడ వ్యక్తికున్న వ్యక్తిగతమైన అర్హతలే ప్రజల మద్దతు సంపాదించుకోవడానికి కారణమవుతాయి. ఈ విధంగా తమ అధికారానికి శాసన బద్ధతను కల్పించుకొనే వారు ఆచరణలో ఉన్న సిద్ధాంతాలను, సూత్రాలను తోసిరాజనవచ్చు. ఇక్కడ వ్యక్తి అధికారానికి ప్రజలు ఇష్టపూర్వకంగా దాసోహం అంటున్నారు. వ్యక్తిగతమైన యోగ్యతలు, విలువలనుంచి వ్యక్తిగత శాసనబద్ధత (Personal legitimacy)ఉద్భవిస్తుంది.

### 7.5 చట్టబద్ధత ఆధారాలు (Sources of legitimacy):-

మాక్స్ వెబర్‌వంటి రచయితలు చట్టబద్ధతకు కింద పేర్కొన్న ఆధారాలుంటాయని పేర్కొన్నారు.

### 7.5.1 అధికారం (Power):-

చట్టబద్ధతకు ప్రధాన ఆధారమే అధికారం. చట్టబద్ధత తమకు ఉందని ప్రకటించుకొనే వ్యక్తులు చట్టం ద్వారానే అధికారాన్ని పొందుతారు. కొన్ని సందర్భాల్లో రాజ్యాంగ నిబంధనల ద్వారానో, శాసనాల ద్వా రానో కొందరికి అధికారం సంక్రమిస్తుంది. రాజ్యాంగబద్ధమైన అధికారాన్ని వినియోగించడం తమ ప్రత్యేకత అని వారు భావిస్తారు. తమ ఆజ్ఞలను పాటించడం ప్రజల కర్తవ్యమని విశ్వసిస్తారు. ఒకవేళ ఎవరైనా తమ ఆజ్ఞలను అతిక్రమించినట్లయితే కొన్ని చట్టబద్ధమైన ఆంక్షల ద్వారా తమ ఆజ్ఞలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటారు.

### 7.5.2 సంప్రదాయాలు (Traditions):-

సంప్రదాయాలు చట్టబద్ధతకు మరో ఆధారంగా పరిగణించడం జరిగింది. ఎంతోకాలంగా ప్రజలు ఆమోదించిన, అనుసరిస్తున్న సాంప్రదాయాలను ప్రభుత్వాలు గుర్తించి, గౌరవించి, వాటికి అనుగుణంగా పరిపాలనను నిర్వహిస్తాయి. దాంతో ప్రభుత్వాలు రూపొందించి అమలులో ఉంచబడే చట్టాలు, విధానాలు తమ ప్రయోజనాలకు, అభ్యుదయానికి భంగం కలిగించని రీతిలో ఉన్నాయని ప్రజలు భావిస్తారు. వారు ప్రభుత్వ చట్టాల పట్ల విధేయత చూపిస్తారు. ఆధునిక కాలంలో ఎంతో అభివృద్ధి చెందిన జపాన్, సింగపూ

ర్, అమెరికా, జర్మనీ వంటి దేశాలలోని ప్రభుత్వాలు ప్రజల సంప్రదాయాలకు అనుగుణంగా పాలనావిధానాలను కొనసాగించడం ఇందుకు తార్కాణం.

### 7.5.3 ప్రజాకర్షణ (Charisma):-

ప్రజాకర్షణ కూడా చట్టబద్ధతకు ఆధారమవుతుంది. కొందరు వ్యక్తులు ప్రజలవద్ద నుంచి చట్టం ద్వారాగానీ, సంప్రదాయకంగా కానీ, ఏ విధమైన విధేయతను పొందలేరు. కానివారికి ప్రజలలో ఆకర్షణ ఉన్నట్లయితే వారి చర్యలకు ప్రజల ఆమోదం లభిస్తుంది. ప్రజాకర్షణ అనేది వాక్చాతుర్యం వల్లనో, ధీరోదాత్త చర్యలవల్లనో, ప్రత్యేక ప్రవర్తన తీరు, పనిచేసే విధానమో ఏదో ఒక రూపంలో ఉంటుంది. ఉదాహరణకు భారత జాతీయోద్యమంలో మహాత్మాగాంధీ నీతినిజాయితీలు, సత్యసంధత, నిర్భీతి, సామాన్య వేషధారణ, సంకల్పబలం భారతీయులను ఆకర్షించాయి. గాంధీజీకి ఆనాడు ఎలాంటి అధికార పదవులు లేకపోయినప్పటికీ, జాతీయోద్యమంలో అతడి ఆలోచనలు, ఆచరణాత్మక విధానాలు మొత్తం భారతజాతికి ఆదర్శంగా నిలిచాయి. క్రమేణా బ్రిటీష్ ప్రభుత్వం కూడా గాంధీజీ మాటలకు విలువ ఇవ్వడం ప్రారంభించింది. అలాగే స్వాతంత్ర్యానంతరం జవహర్‌లాల్ నెహ్రూ అభ్యుదయ విధానాలు "గరీబీహటావో", బ్యాంకుల జాతీయికరణ, రాజభరణాల రద్దు, బంగ్లాదేశ్ విమోచనవంటి సందర్భాలలో ఇందిరాగాంధీ ప్రదర్శించిన సాహసోపేత నాయకత్వం భారతీయులపై విశేషమైన ప్రభావాన్ని చూపించాయి.

### 7.5.4 శాసన సభలు (Legislatures):-

శాసన సభలు కూడా చట్టబద్ధత భావనను బలపరిచేవిగా ఉంటాయి. శాసన నిర్మాణంలో శాసన సభ్యులు వ్యవహరించేతీరు, జరిపే చర్చలు, అనుసరించే విధివిధానాలు ప్రభుత్వపాలనలో చట్టబద్ధతకు బలాన్నిస్తాయి. ప్రభుత్వాధికారులు శాసనసభలు ఆమోదించే శాసనాల స్ఫూర్తికి ఏ మాత్రం భంగం కలగకుండా అనేక అభ్యుదయ పథకాలను రూపొందించి అమలుచేస్తుంటారు. దాంతో సహజంగానే ప్రజలు వాటికి తమ ఆమోదాన్ని తెలుపుతారు.

### 7.5.5 ప్రణాళికలు (Plans):-

ప్రణాళికలు కూడా చట్టబద్ధత భావానికి ఆధారంగా ఉంటాయి. ఎందుకంటే ప్రణాళికలనేవి ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే పథకాలు అమలుకు దోహదపడతాయి. సామాజిక వ్యవస్థ అన్ని రంగాలలో అభ్యుదయ పథాన పయనించడానికి అవి అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయని ప్రజలు విశ్వసిస్తారు. అందువల్లనే ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి జరిగిన దేశాలలో ప్రజలు చట్టబద్ధత భావనకు మద్దతునిస్తారు. అలాంటి పరిస్థితి అభివృద్ధి మందకొడిగా జరిగిన సమాజాలలో కనిపించదు.

**7.6 చట్టబద్ధత - సవాళ్ళు (Challenges of Legitimacy):-**

ఆధునిక కాలంలో అనేక రాజ్యాలలో అధికార వినియోగం, చట్టబద్ధతల విషయంలో అనేక సవాళ్ళు ఎదురవుతున్నాయి. ఆయా రాజ్యాలలో సామాజిక, రాజకీయ, ఆర్థికపరమైన పరిణామాల ఫలితంగానే చట్టబద్ధత ఉనికినే ప్రశ్నించడం జరుగుతుంది. అలాంటి సవాళ్ళకు కింది కారణాలు ఉంటాయి.

1. వ్యవస్థ నిర్మాణంలో మార్పులు సంభవించేకాలంలో ప్రాచీన ఆచారాలు, సంప్రదాయాలు, హెూదాలకు ఆటంకం ఏర్పడటం.

2. వ్యవస్థ లో మార్పులు జరిగేకాలంలో ప్రధాన సామాజిక వర్గాలకు రాజకీయపరమైన ప్రవేశంపై ఆంక్షలు విధించడం.

3. సమాజంలోని ప్రధాన సామాజిక వర్గాల అంచనాలకు అనుగుణంగా వ్యవస్థ రూపుదిద్దుకోకపోవడం.

పైన పేర్కొన్న సవాళ్ళను ఎదుర్కొని, చట్టబద్ధతను స్థాపించడానికి కింద పేర్కొన్న చర్యలు అవసరమవుతాయి.

1. ప్రభుత్వంలోనూ, చట్టాలలోనూ తగిన మార్పులు తీసుకురావడం.
2. వ్యవస్థలో సంప్రదాయాలు కొనసాగేటట్లు చూడటం.
3. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శాసన నిర్మాణంగావించటం.
4. రాజకీయ అధికారం నుంచి సైనిక శక్తులను విడదీయడం.
5. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుచేయడం.
6. నూతన సామాజిక వర్గాలకు శాసన సంస్థలలో ప్రవేశం కల్పించడం.
7. పౌరులలో జాతీయ సమగ్రతా భావాలను పెంపొందించడం.
8. వ్యవస్థలో ఏకాభిప్రాయం, సమ్మతిని సాధించడం.
9. ఆర్థిక స్తోమత, ఆర్థికశక్తులను వికేంద్రీకరించడం.
10. సామాజిక న్యాయాన్ని అట్టడుగు వర్గాల వారికి అందించడం.

7.7 శాసన బద్ధత - వివిధ సిద్ధాంతాలు

**7.7.1 ఆదర్శ సిద్ధాంతం:-**

శాంతియుత, క్రమబద్ధమైన వ్యవస్థకు శాసనబద్ధత లభించునవి ఈ సిద్ధాంతం తెలుపుతుంది. సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ మొదలుకొని రూసో, కాంట్, హెగిల్ వరకు ఈ వాదనలో ఏకీభవించే రాజనీతిజ్ఞులు అనేకులున్నారు. న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన పాలన ఇచ్చే వ్యవస్థలకు శాసనబద్ధత ఉంటుందని వీరిభావన. వ్యక్తి పరిపూర్ణుడు. రాజ్యవ్యవస్థను తీర్చిదిద్దుతాడు కాబట్టి రాజ్యానికి శాసనబద్ధత లభిస్తుందని ఆదర్శవాదుల వాదన అందుకే వారు రాజ్యవ్యవస్థకు మూలం సమ్మతేకాని బలం కాదన్నారు.

### 7.7.2 Perspective Theory:-

సాంప్రదాయిక బలమే శాసనబద్ధతకు మూలం అని ఈ సిద్ధాంత భావన. సంప్రదాయాల, ఆచార వ్యవహారాల మద్దతు అధికారం శాసన బద్ధమవుతుంది. సంప్రదాయవాదాన్ని బట్టి వ్యవస్థ శాసనబద్ధతనీ నిర్ణయించవచ్చు.

### 7.7.3 ఉదారవాద సిద్ధాంతం:-

గ్రీకుతత్వవేత్తల నుంచి నేటి రాజనీతిజ్ఞుల వరకు ప్రజామోదం కలిగిన అధికార వ్యవస్థను కనుకో ్కవడంలో నిమగ్నమయ్యారు. పాలకమండలికి శాసనబద్ధతయన్నది ముఖ్యమని వెబర్ అభిప్రాయం. అధిక ార వ్యవస్థకు సార్వజనీనత చాలా ముఖ్యమని ఈ సిద్ధాంతం భావిస్తుంది. ప్రజా సమ్మతిలేని అధికార వ్యవ స్థ మనలేదు. ప్రజలు ఐచ్ఛికంగా ఇచ్చిన సమ్మతే రాజ్యవ్యవస్థకు శాసనబద్ధత ఇస్తుంది.

### 7.7.4 మార్క్సిస్టు సిద్ధాంతం:-

వర్గపోరాట సిద్ధాంతంలో శాసనబద్ధత భావనను మార్క్స్ చూడగలిగాడు. ఆర్థిక ఆధిపత్యం ద్వారా బూర్జువాలు అధికారం సంపాదించుకొన్నారని ఆధిపత్యం శ్రామికవర్గానికి లభించిన శాసనబద్ధతకు శ్రామికుల మద్దతు లభించడం ద్వారా ప్రజల మద్దతు ప్రభుత్వానికి లభ్యమైనట్లుగా భావించవచ్చు. కమ్యూనిస ్ట వ్యవస్థలో అందరూ శ్రామికులే. కాబట్టి రాష్ట్ర వ్యవస్థ శ్రామికులదే అవుతుంది. వర్గపోరాటంలో బూర్జువా లు అంతంకావడం ద్వారా శ్రామికులు అధికారాన్ని హస్తగతం చేసుకొంటారు. శ్రామికుల విలువలకు, శ్రా మిక ప్రభుత్వ విలువలకు భేదం ఉండదు కాబట్టి ప్రజల మద్దతు ప్రభుత్వానికి స్వచ్ఛందంగా లభ్యమవుత ున్నందువల్ల ప్రభుత్వానికి శాసనబద్ధత లభిస్తుంది.

శాసనబద్ధతలో ఈ మధ్య సమస్యలను తరుచు చూస్తున్నాం. శాసనబద్ధతలో సమస్యలు రాజ్యా ంగ నిర్ణయాలు విఫలం కావడంవల్ల గాని, లేదా ప్రభుత్వ వ్యవస్థల పనితీరు లోపంవల్లగాని సంభవిస్తాయి. అధికార స్వభావాన్ని అర్థం చేసుకోవడంలో విభేదాలు తలెత్తడం ద్వారా ఈ వైఫల్యాలు సంభవించవచ్చు. మార్పుకు సంబంధించిన సమస్యలు శాసనబద్ధత సమస్యలకు దారితీయవచ్చు. సామాజిక, ఆర్థిక, రాజకీ య రంగంలో తలెత్తే సమస్యలు శాసనబద్ధతలో సమస్యలను సృష్టించవచ్చు.

రాజకీయ విధేయతా భావనకు శాసనబద్ధత భావన ముఖ్యమైన పూరకం. ప్రభుత్వానికి ప్రజలు విదేయులై ఉంటారు. దీనికి ప్రదాన కారణం ప్రభుత్వానికి శాసనబద్ధత ఉన్నదని ప్రజలు భావించడమే. అ ందుకే రాజ్య శాసనాలను ఆజ్ఞలను శిరసావహించడానికి తమ ప్రాణాలను త్యాగం చేయడానికి కూడా ప్రజ లు సిద్ధపడతారు. చరిత్రగతిలో ఎన్నో విధాలైన వ్యవస్థలు చాలా కాలం మనగలగటానికి ప్రధాన కారణం వీటికి శాసనబద్ధత ఉందని ప్రభుత్వాలు భావించడమే. వీటికి ప్రజలు మద్దతు ఇవ్వడంతో వీటికి శాసనబ

ద్ధత లభించినట్లయింది. ఏ రాజ్యవ్యవస్థ మనుగడకైనా ప్రజల మద్దతు కావాలి. ఈ మద్దతు వ్యవస్థకు శాస నబద్ధతను కల్పిస్తుంది. వ్యవస్థ శాసనబద్ధతను ప్రజల గుర్తింపు ద్వారా మాత్రమే లభిస్తుంది.

**7.8 చట్టబద్ధత సారాంశం:-**

ఆధునిక యుగం ప్రజాస్వామ్య యుగం. అందువల్ల చట్టబద్ధత భావనను, ఆధునిక ప్రజాస్వామ్య భావాలకు అనుగుణంగా రూపొందించి వ్యవస్థలో ఉద్రిక్తతలను, ఘర్షణలను నివారించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవస్థలోని విభిన్న భావాలకు, సిద్ధాంతాలకు అవకాశం కల్పిస్తూనే రాజకీయ సుస్థిరత ధ్యేయ సాధనకోసం చట్టబద్ధతను వినియోగించాలి. రాజకీయ అభివృద్ధికి, రాజకీయ సంస్కృతికి ఏ విధమైన ఆటంకాలు సృష్టించని రీతిలో చట్టబద్ధత భావన పెంపొందవలసిన అవసరం ఎంతైనా ఉంది. రూసో ప్రతిపాదించిన జనేచ్ఛ సూత్రానికి అనుగుణంగా సమన్వయపరచి అమలులో ఉంచాలి. రాజకీయ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందించే దిశలో చట్టబద్ధత భావనను అన్వయించాలి. అప్పుడే చట్టబద్ధత సార్థకమవుతుంది.

**7.9 మాదిరి ప్రశ్నలు:-**

1. చట్టబద్ధత ఆవిర్భావవన్ని మరియు చట్టబద్ధత మూలాలను వివరింపుము.
2. చట్టబద్ధతకు గల ముఖ్యమైన ఆధారాలు వివరింపుము.
3. నేటి కాలంలో చట్టబద్ధత ఎదుర్కొంటున్న సవాళ్ళను వివరింపుము.

**7.10 చదువతగిన గ్రంథాలు:-**


1. Dhal, R.A: Modern Political Analysis.
2. Friedrich, C.J: Authority
3. Laski, H.J: Authority of the Modern State.

పాఠం 8

# ఉదారవాదం (Liberalism)

విషయమానిక


8.0 లక్ష్యం
8.1 ఉదారవాద ఆరంభం, అభివృద్ధి.
8.2 ఉదారవాదపు లోతుపాతులు.
8.3 సాంప్రదాయక ఉదారవాదం.
8.4 వాస్తవిక ఉదారవాదం.
8.4.1 వాస్తవిక ఉదారవాదం ముఖ్య లక్షణాలు.
8.5 సమకాలీన ఉదారవాదం.
8.6 సంగ్రహ ఉదారవాదం.
8.7 సమీక్ష.


## 8.0 లక్ష్యం :

గత నాల్గు శతాబ్దాలుగా పాశ్చాత్య దేశాలలో ఉదారవాదం ప్రధానమైన రాజనీతి తత్వంగా ప్రజ్వరిల్లింది. అనేక మంది రాజనీతి తాత్వికుల భావాల ఫలితమే ఈ సిద్ధాంతం. కాని దీనికి నిర్దిష్టమైన ఆదర్శాలు, లక్ష్యాలు లేక వివిధ దశల్లో వివిధ రూపాల్లో ఏర్పడింది. అనేక భావలను , అభి ప్రాయాలను , సిద్ధాంతాలను తనలో కలుపుకొని ఈ వాదం ప్రవహించింది. ఉదారవాదం ఒక ఆధ్యాత్మిక తత్వమని కొంతమంది తాత్వికులు భావించారు. మేధా సంపత్తితో కూడుకుందన్నారు. ఉదారవాదం, వ్యక్తి శ్రేయోవాదం రెండు ఒకటన్నారు, మరికొందరు ఇదే సాంఘిక ప్రజాస్వామ్యం అని కూడా అన్నారు. దీన్ని శాస్త్రీయ సిద్ధాంతం అనీ అనలేం. ఆదర్శ ప్రాయమైన సిద్ధాంతం అనీ చెప్పలేం. ఇది ఒక అవ్యవస్థిత భావన. కాలానుగుణంగా మార్పు చెందుతూ వచ్చింది. లాస్కి ఈ విధంగా అన్నారు "Liberalism may be viewed as a temperament, a passion for liberty and a power of tolerance" సామాజిక , రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వైవిధ్యాలతో కూడిప బహుళ సమాజస్థాపనయే దీని ప్రధాన లక్ష్యం.

## 8.1 ఉదారవాద ఆరంభం , అభివృద్ధి :

16వ శతాబ్దంలో సార్వభౌమత్యం, భూస్వామ్య చర్చి వ్యవస్థల నియంతృత్వానికి వ్యతిరేకంగా ఈ ఉ ద్యమం ప్రారంభమయింది. మత సంస్కరణోద్యమము, వ్యక్తి శ్రేయోవాదం, మధ్య తరగతులలో విజ్ఞాన శాస్త్ర ప్రభావం దోహదం చేస్తాయి. ఈ వాదం, వ్యక్తినీ, సమాజాన్నీ, రాజ్య ప్రభుత్వ బంధాలనుంచి

అవరోధాలను, తొలగించి ముక్తి కల్గించటానికి కృషి చేసింది. రాజ్య నియంతృత్వానికి వ్యతిరేలకంగా వ్యక్తి స్వేచ్ఛను, హక్కులను కాపాడటమే ఈ సిద్ధాంతపు ప్రధాన లక్ష్యం. అందుచేత ఉదారవాదంలో పెట్టుబడిదారీ చిహ్నాలు కనపడుతాయి. తదనంతరం జాన్ లాక్ , మాంటెస్క్యూ థామస్ పేయిన్‌ల భావాలు దీనికి పుష్టినిచ్చాయి. 17, 18 శతాబ్దాలలో ఉదారవాద తత్వానికి మూలపురుషుడైన జాన్ లాక్ రాజకీయ స్వాతంత్రం, పరిమితమైన, రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వం అవసరం అని వాదించాడు. సహజమైన వ్యక్తి స్వేచ్ఛను కాపాడటానికే ప్రజాభీష్టంతో నెలకొల్పబడిన ప్రభుత్వం ఉండాలన్నాడు. వ్యక్తిలో సహజంగా ఉన్న శక్తి సామర్ధ్యాలు, హేతువాదంలో విశ్వాసం , ఉదారవాద తత్వానికి వెలుగు బాట అన్నారు. మాంటెస్క్యూ, థామస్, పేయిన్ , బెంథాం, రూసోలు అమెరికా స్వాతంత్ర్య ప్రకటన, ఫ్రెంచి విప్లవపు మానవహక్కుల ప్రకటన, వ్యక్తి సహజ హక్కుల సహజ న్యాయాన్ని బలపరిచాయి. 17, 18 శాతాబ్దాలలో ఉదారవాదానికి వేసిన పునాదులలో కాలక్రమేణా మార్పులు వచ్చాయి.

## 8.2 ఉదారవాదపు లోతుపాతులు :

ఈ వాదాన్ని సరిగా అర్థం చేసుకోవటానికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ కోణాల నుంచి పరిశీలించాలి. సాంఘిక దృక్పథంతో పరిశీలిస్తే వ్యక్తి వికాసాన్ని అదుపు చేసే అన్ని నిర్బంధాలను , కృత్రిమమైన ఒత్తిడులను వ్యతిరేకిస్తుంది. ఉదారవాదం, సాంప్రదాయాలు , సంస్థల పాతడిపోవటం చేత వానిలో వ్యక్తి వికాసారికి స్థానం లేదు. జీవితం ఫలప్రదం కావటానికి సామాజికాభివృద్ధిలో అవరోధాలు తొలగించటానికి ప్రగతి ప్రవాహానికి అనేక మార్గాలు కల్పించాలి.

ఆర్థిక రంగంలో ఉదారవాదం స్వేచ్ఛా వ్యాపారాన్ని, ఉత్పత్తి సమర్థిస్తుంది. ఎగుమతి, దిగుమతిలలో ఏ నిర్బంధం పనికిరాదని , సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవటానికి వ్యక్తికి పూర్తి సేవచ్ఛ ఉండాలని వాదించింది. 17, 18 శతాబ్దాలలో వృద్ధి చెందిన ఈ ఉదారవాదం ఆధునిక యుగంలో సోషలిజంగా ప్రజాధారణ పొందడంల వలన అనేక మార్పులు సంతరించుకొంది. అణగత్రొక్కబడ్డ వర్గాల సముద్ధరణకు ఆర్థిక కార్యకలాపాలను క్రమబద్ధం చేయటానికి రాజ్యం శ్రద్ధవహించాలన్నది ప్రస్తుత వదాం. భిన్న రంగాలలో మానవుడు స్వేచ్ఛ అనుభవించాలంటే రాజకీయ స్వేచ్ఛ ప్రధానం వ్యక్తి స్వేచ్ఛకు రాజ్యం జోక్యం కలిగించుకోరాదన్న వాదనలతో ఉదారవాదం ప్రారంభం అయింది. వ్యక్తి , సహజ స్వేచ్ఛలు అతి పవిత్రమైనది, వానిని రాజ్య శాసనం ద్వారా పరిరక్షించాలి. చట్టబద్ధమైన పరిపాలన, అధికార వికేంద్రీకరణ , అల్ప సంఖ్యాకుల పరిరక్షణ, కార్య నిర్వహక వర్గంపై పార్లమెంటు అధికారం, న్యాయ సమీక్షలకు సంబంధించిన మొదలగు భావాలను సమర్ధించారు. ఉదారవాదులు అధికార ప్రజలకు చెందానలి , ప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహించాలని అందుకు సకాలంలో ఎన్నికలు జరగాలి ఉదారవాద సిద్ధాంత సారాంశం. ఉదారవాద లక్షణాలు పరిశీలిద్దాం.

## 8.3 సాంప్రదాయక ఉదారవాదం :

17, 18 శతాబ్దాలలో ప్రారంభమైంది సాంప్రదాయా ఉదారవాదం. వ్యక్తి స్వేచ్ఛ, హేతువాదం, వ్యక్తి గౌరవాలకు ప్రాధాన్యం యిచ్చింది. వ్యక్తికి సంబంధించినంత వరకు రాజ్య నిర్బంధాలు లేకపోవటమే వ్యక్తి స్వేచ్ఛగా పరిగణించింది. వ్యక్తి వికాసము, వ్యక్తి సేవచ్ఛలలో సిద్ధాంతపరమైన విశ్వాసం వుంచింది. రాజ్యమనేది కృత్రిమ సంస్థ. అది వ్యక్తి అభీష్టం పైననే ఆధారపడి ఉండాలి. వ్యక్తి ప్రధానమైన స్వేచ్ఛలకు అడ్డుతగలకుండా రాజ్యం తన కనీస విధులు నిర్వర్తించాలి. ప్రైవేటు ఆస్తి హక్కు పవిత్రమైనది. వర్తక వ్యాపారాలలో స్వేచ్ఛ అత్యవసరం ప్రొఫెసర్ హెలోవెల్ దృష్టిలో ఉదారవాదం వ్యతిరేకవాదం అనీ దానిని సమర్థిస్తూ యీక్రింది అంశాలు పేర్కొన్నారు.

1. వ్యక్తిత్వ విశ్వాసాలలో పైరులకు సమానత్వం.
2. హేతువాదంలోను, వ్యక్తి సక్రమ ప్రవర్తనపైన ఇది ఆధారపడి వుంటుంది.
3. స్వేచ్ఛ, జీవనము , ఆస్తి వంటి సహజమైన మానవహక్కులను సమర్థిస్తుంది.
4. హక్కుల రక్షణ నిమిత్తం వ్యక్తి ఏమేర వరకు అంగీకరిస్తే అంతవరకే రాజ్య విధుల నిర్వహణ.
5. రాజ్యానికి , వ్యక్తికి మధ్య ఒప్పందానికి లోబడే రాజ్య కార్యకలాపాలు జరగాలి. ఈ ఒప్పందానికి భంగం కలిగితే ప్రభుత్వ పతనానికి కృషి చేసే హక్కు వ్యక్తికి వుంటుంది.
6. చట్ట బద్ధమైన పాలన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వము అన్న సిద్ధాంతాలను సమర్థిసుతందే కాని కొద్దిమంది వ్యక్తుల నిరకుశాది కారాన్ని అంగీకరించదు.
7. కాని రాజ్యం తప్పని సరి కాబట్టి పరిమితమైన విధులే నిర్వర్తించాలి.
8. రాజకీయ , సాంఘిక, నైతిక , ఆధ్యాత్మిక స్వేచ్ఛలకు ప్రాధాన్యం ఇస్తుంది.
9. ప్రధానంగా మానవుడు హేతువాది. తన హక్కులను కాపాడుకొనే యత్నంలో సమాజపు హక్కులను కూడా కాపాడగలుగుతాడు. అందుచేత వ్యక్తి హక్కులకు , సామాజిక హక్కులకు వైరుధ్యంలేదు.

## 8.4 వాస్తవిక ఉదారవాదం :

19వ శతాబ్దం ముగిసేనాటికి సాంప్రదాయ ఉదారవాదం విఫలమై వాస్తవిక ఉదారవాదం ప్రచారంలోకి వచ్చింది. అంతవరకు పెట్టుబడి దారులకు స్వార్థపరులకు యిచ్చిన స్వేచ్ఛ శ్రామికులను అధోగతిపాలు చేసింది. సమాజంలో నెలకొన్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు దృష్టిలో వుంచుకొని వాస్తవిక ఉదారవాదానికి బలం చేకూరింది. ఉన్న పరిస్థితులు మారాలని పేదవారి నుండి ఒత్తిడి వచ్చింది. పేద, బడుగు వర్గాల పరిస్థితి మెరుపడాలని వాస్తవి దృక్పథం వెలుగులోకి వచ్చింది. ఏవిధమైన నిర్బంధాలు లేని సాంప్రదాయక ఉదారవాదం వల్ల కర్మాగాల ప్రాబల్యం హెచ్చి శ్రామికులు దారిద్ర్య ఆనారోగ్య పరిస్థితులలో పీడింపబడుతున్నారని , ఈవిధానంలో మార్పులు అవసరం అనే మార్క్సిస్టుల వాదంలో ఉ దారవాదుల ఏకీభవించక తప్పలేదు. ఈ పరిస్థితులవల్ల సాంప్రదాయ వాదం మరుగన పడి వాస్తవిక వాదం ప్రచారంలోకి వచ్చింది.

వ్యక్తి స్వేచ్ఛకు , అధిక సంఖ్యాకుల సుఖ సంతోషాలకు సమన్వయంకుదర్చాల్సిన అవసరం ఉందని జెర్మి బెంధాం, జె.ఎస్.మిల్ గుర్తించి విద్య, న్యాయ, జైలు, రాజకీయ సంస్కరణలు ప్రతిపాదించి పేదరవానికి వీలైనంత మేలు చేకూర్చటానికి కృషి చేశారు. సమాజ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాజ్యము యొక్క విధులు వృద్ధి చెందాలని , ప్రాతినిద్య ప్రజాస్వామ్యం, వ్యక్తి స్వేచ్ఛలలో అంచంచల విశ్వాసం ఉన్న జె.ఎస్.మిల్ కుడి ఒప్పుకోక తప్పలేదు. సమాజ సంక్షేమ కార్యక్రమాలలో రాజ్య జోక్యం అవసరం అని ఒత్తిడి చేశాడు. నిర్భంధ విధ్యావిదానం అవసరం అనీ , బానిసత్వము, వివామము, గుత్తాధిపత్యము లాంటి నిబంధలన నుంచి స్వేచ్ఛను కల్గించి పని గంటల నియామకం , కనీస వేతనం చెల్లింపు , సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలనీ అన్నాడు. శాంతి సౌహార్ధము, మేధాసంపత్తి, సౌశీల్యము గల స్వేచ్ఛా సమాజస్థాపన అవుసరం. సామాజిక జీవతంలో అజ్ఞానము, పేదరికము , మారక పదార్థాల వినియోగము అన్న మూడు రంగాలలో రాజ్యం ప్రత్యక్షంగా జోక్యం కల్గించుకొవాలని టి.హెచ్ గ్రీన్ కూడా అభిప్రాయపడ్డాడు. ఒక అదర్శ వాదిగా రాజ్యం శాంతిభద్రతల పరిరక్షణకై పరిమితంకాక సంక్షేమ కార్యక్రమాలను స్వేచ్ఛగా నిర్వర్తించటానికి అవరోధాలన్నీ తొలగింగాలని విశ్వసించాడు. సాంప్రదాయ వాదంలో వ్యతిరేక లక్షణాలను తొలగించి వ్యక్తి శ్రేయోవాదంలో మానవతా లక్షణలకు ఇదేకాంలో పెంపొందించాడు.

### 8.4.1 వాస్తవిక ఉదారవాదపు ముఖ్య లక్షణాలు :

i. రాజ్యం అనర్ధదాయకం కాదు. ప్రజా సంక్షేమకృషికి అది ఒక సాధనం. అందుచేత రాజ్యం ప్రాముఖ్యాన్నితగ్గించరాదు. సాంఘిక, ఆర్ధిక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో రాజ్యానిదే ప్రముఖపాత్ర.

ii. వ్యక్తి మేధాసంపత్తికి నైతిక వికాశానికి రాజ్యం తోడ్పడుతుంది.

iii. హక్కులు స్వతస్సిద్దమైనవి, పవిత్రమైనవి కావు. హక్కులను రాజ్యం కల్పించింది. కాబట్టి వాటిపై రాజ్యం నిర్భందం విధించవచ్చు.

iv. సామాజిక ఆర్ధిక జీవితాన్ని క్రమబద్దం చేసి అవసరమైన సంస్కరణకు అంకాశం కల్పిస్తుంది. రాజ్యాంగ బద్ధమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యన్ని సమర్ధిస్తుది.

v. శాంతి భద్రతలు నెలకొల్పే లక్షణంతో మానవత్వము, లౌకిక వాదము అన్నవి. ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుంటుంది.

vi. పారిశ్రామిక వ్యవహారలలో ప్రజా నియంత్రణ, విద్యారంగలో సాముహిక బాధ్యత, గృహవసతి, పారిశ్రమిక సమస్యలు, ఆరోగ్య కార్యక్రమాలలో శ్రద్ధ వహించాలి.

vii. విదేశీ పాలన నుంచి విమోచన వ్యవస్థయొక్క వివిధ స్థాయిలలో స్వయం పాలన సాధిస్తుంది.

## 8.5 సమకాలీన ఉదారవాదం :

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఉదారవాద సిద్దాంతంలో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు

దానిని సమకాలీన ఉదారవదాం అంటున్నారు. బ్రెయిన్ ఛాప్‌మన్, షుంపీటర్, రాబర్ట్ ధాల్, జానరాల్, జానడెవి, మారిస్ రఫియిల్ కాహెన్ మొదలగువారు. దీనిని సమర్ధించారు. ప్రపంచాన్ని నియంతృత్వాన్నుంచి కాపాడి న్యాయము , సమాత్వాలు ప్రాతాపదికంగా వుండాలని అన్నారు. వ్యక్తిత్వ వికాసము, సామూహికాభివృద్ధి, అంసరం అని కూడా వారు స్పష్టికరించారు. వారి దృష్టిలో రాజ్యం శ్రేణు సముహాల సమైఖ్యగా ఉండాలన్నారు. అందరికి సమానావకాశాలు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉండాలి. ప్రజాస్వామ్య విధానాలే ఉత్తమమైనవి షుంపీటర్ అంగీకరించలేదు. రాజ్యధికారం చేజిక్కించుకోవాటానికి ప్రజల ఓట్లు కొనుక్కొవటానికి తరచుగా ప్రజాస్వామ్య విధానాలను దుర్వినియోగం చేస్తారని ఆయని అభిప్రాయం. రాబర్ట్‌థాల్ దృష్టిలో ప్రజాస్వామ్యం మాత్రమే ప్రజలందరికి న్యాయం చేకూర్చే యాంత్రాంగం అసమానతలు అనివార్యం అనే జానరాల్ వాదన. వర్గవైవిధ్యం ఉన్న సమాజంలో సామాజిక న్యాయం, నైతిక విలువలకు స్థానం వుండాలి. జాన్‌డెవి మారిస్ రఫియిన్ కోహెన్‌ల దృష్టిలో సమకాలీన ఉదారవాదం ఒక వైఖిరి, ఒక కార్యక్రమం మాత్రమే. వైఖరిగా హేతేబద్ధమైన సామాజిక కార్యకలాపాలకు విలువ నివ్వాలి. కార్యక్రమాంగా పరిశ్రమలపై రాజ్యపు యాజమాన్యం ఆర్ధిక వాస్తవాలను తెలుసుకోవటానికి ప్రజలకు తగు సమాచారం అందజేయటం అవసరం. సాంప్రదాయ వాస్తవిక ఉదారవాదం వల్ల ఏర్పడిన అగాధాన్ని నింపి బహుళ సమాజ స్థాపనకు దారి తీయుటమే దీని సారంశం. బహుతావాదానికి దారి తీస్తుందనేదే దీని సారాంశం.

### 8.6 సంగ్రహ ఉదారవాదం [Possesive Liberalism] :

టోరంటో విశ్వవిద్యాలపు ప్రొఫెసర్ మక్‌ఫరసన్ దృష్టిలో ఈ వాదానికి ఆధారాలు యిలా యిచ్చారు.

1. వ్యక్తి శక్తి సామర్ధ్యాలు తన ఆధీనంలోనే ఉంటాయి. సమాజంలో సబంధంలేకుండా వాటిని తన ఇష్టం వచ్చినట్లుగా ఉపయోగించు కొనవచ్చును.
2. సమాజాంలో ప్రాబల్యం ఉన్నవారు అణగదొక్కబడ్డవారు అన్న బేధాలులేవు హక్కులు బాధ్యతలు పంచుకొటానికి వ్యక్తి. సమాజం పరస్పరం సహకరించుకోవాలి అందుకే సమాజంలో సమాన హక్కులున్న వుంటారు. వస్తువులను సేవలను మార్పిడి చేసుకోవటం ద్వారా సమాజ వ్యవహారాలు సాగిపోతాయి. ఆస్థిని వ్యక్తి జీవనాన్ని స్వేచ్ఛని కాపాడుకోవటానికి రాజకీయ సమాజం అనేది హేతుబద్ధమైన సాధాన కాబట్టి యీవాదనలో వ్యక్తి స్వేచ్ఛను ఆస్థిని హక్కుల రక్షణను శక్తి సమార్ధాలను కాపాడటానికి ప్రముఖ స్థానం ఉంది. ప్రొఫెసర్ ఆంద్రూ హకర్ ఉదావాదాన్ని 4 బాగాలు చేశాడు. 1. స్వేచ్ఛ వ్యాపార ఉదారవాదం , 2. సంస్కరణకు సంబంధింత ఉదారవాదం, 3. ఊహాతీతమైన ఉదారవాదం, 4. ప్రజాస్వామ్య ఉదారవాదం.

ఉదార వాదం

| స్వేచ్ఛ వ్యాపారం (Free Market) | సంస్కరణపమమైన (Reformist) | ఊహాతీతమైన (Utotian) | ప్రజాస్వామ్య (Democratic) |
|---|---|---|---|

ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ఆడంస్మిత్ స్వేచ్ఛా మార్కెట్ ఉదారవాదన్ని సమర్థించాడు. పరిశ్రమలకు ప్రాధాన్యం ప్రైవేట్ ఆస్తి అధిక ఉత్పత్తి సమర్ధవంతమైన పోలిసుదళం రాజ్య రక్షణకు బలిష్టమైన సైన్యం, వివాద పరిష్కారాలకు న్యాయ వ్యవస్థ ప్రతికా స్వేచ్ఛ, ఓటింగు హక్కు, సమావేశ స్వేచ్ఛ యీవాదంలో వుంటాయి.

సంస్కరణ ఉదారవాదంలో రాజ్యానికి అధికారాలు యింకా ఎక్కువగా ఉంటాయి. శాసనాలను వేగంగా చేసి సాంఘీక ఆర్థిక సమస్యలను పరిష్కరించాలి. సంస్కరణ స్వేచ్ఛా మార్కెట్ వాదాలను ఆదర్శాలలో బేధాలన్నాయి ఉహాతీత ఉదారవాదం ప్రకారం మనిషి సహజంగా హేతువాది మంచి స్వభావం కలవాడు. ఈ సిద్ధాంతం అస్తికత్వాన్ని వ్యతిరేకిస్తుంది. సమాజమే వ్యక్తులను దోషులుగాను అవినీతిపరులుగానూ తయారు చేస్తుంది. మానవత్వానికి మానవతా విలువకు ప్రాముఖ్యాన్నిస్తుంది. అందువల్ల ఇది ఊహాతీతమైనది. భావాత్మకమైనది. ప్రజాస్వామ్య ఉదారవాదం రాజ్యాంగబధ్యమైన ప్రభుత్వం, ప్రజల సమ్మతము, పార్లమెంటు ఆధిక్యకత, న్యాయసమీక్ష, పత్రికాస్వేచ్ఛ సకాంలో ఎన్నికల నిర్వహణలలో విశ్వాసం ఉంచుతుంది.

## 8.7 సమీక్ష :

ఉదారవాద సిద్ధాంతాలలో కాలక్రమేణా చాలామార్పులు వచ్చాయి. సోషలిజం శ్రేయోరాజ్య భావనలతో ఒక సిద్ధాంతంగా ఉదావాదానికి విలువ లేకుండా పోయింది. రాజకీయ పరిస్థితుల ప్రకారం అనేక మార్పులు చెందుతూ వచ్చింది. జాన్‌లాక్ నుంచి ప్రొఫెసర్ ఓక్‌షాట్ వరకు వివిధ తాత్వికులు స్వేచ్ఛా రాజ్య ప్రాబల్యాల మధ్యగల సంబంధాన్ని గూర్చి వివిధ రకాలుగా వ్యాఖ్యానం చేశారు. వీరి అభిప్రాయాల మధ్య పొత్తు కుదరదు. సాంప్రదాయవాదులు రాజ్యానికి పరిమితమైన అధికారాలు యిస్తే వాస్తవికులు రాజ్య కార్యకలాపాలను విస్తృతం చేశారు. పెట్టుబడిదారీ వర్గం వారు వ్యవస్థలో స్థిరత్వం సమతవ్వము సాధించడానికి తెలివిగా వేసిన ఎత్తుగడయో ఉదారవాదం అని కొందరు అంటారు వారి దృష్టిలో ప్రజా సంక్షేమం అంటే పెట్టుబడిదారీ వర్గాల సంక్షేమమే. ప్రైవేటు ఆస్తిని రద్దు చేయటం, విప్లవాత్మకమైన సాంఘీక, ఆర్థిక మార్పులు తేవడం వారి కార్య క్రమాంలో లేదు.

సాంప్రదాయవాదులు శాంతిభద్రతలు కాపాడటం వరకే రాజ్యకార్యకలాపాలను పరిమితం చేయటం వల్ల ఒక రకమైన అరాచక పరిస్థితులేర్పడి, ఉన్నవారు గుత్యధిపత్యం వహించి లేని వారిని అన్ని విధాలా పీడించసాగారు. వాస్తవి వాసులు రాజ్యానికి అనేక అధికారాలు కట్టపెట్టి వ్యక్తి స్వేచ్ఛ లేకుండా చేశారు. సామాజిక ఆర్థిక మార్పులను శాంతియుతంగా మాత్రమే తేవాలన్న ఉదారవాదల అభిప్రాయాల్ని సోషలిష్టులు తీవ్రంగా ఖండించారు. ఆర్థిక వనరులు చేజిక్కించుకున్న వారు సమాజంలో ఏ మార్పులకు అంగీకరించరు. కాబట్టి సామాజిక ఆర్థిక న్యాయం చేకూర్చటానికి విప్లవాత్మకమైన, రాజ్యాంగబద్ధమైన పద్ధతులను అవలంభించాలని కోరారు పెట్టుబడిదారులు స్వలాభం కోసం కుతంత్రంలో ప్రతిపాదించబడిన సిద్దాంతమే ఉదారవాదం అని సోషలిస్టుల అభిప్రాయం. వర్గ వైరుధ్యం , సాంఘీక ఆర్థిక న్యాయం అన్న సిద్దాంతాల

ప్రాముఖ్యాన్ని వారు గ్రహించలేరు. ఈ లోపాలున్నప్పటికీ, స్వేచ్ఛ, సమానత్వము, న్యాయములాంటి ఆదర్శ ప్రాయమైన సిద్ధాంతాలకు ఉదారవాదం ఎంతో తోడ్పడింది. ఉదార ప్రజాస్వామ్యము రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వము, చట్ట బద్ధమైన పరిపాలన మేధావి వర్గంలో ఉదారవాద సాంప్రదాయము వృద్ధి చెందటానికి ఉదారవాదం ఎంతో తోడ్పడింది.

**చదవలసిన గ్రంథాలు :**


| | | | |
|---|---|---|---|
| 1. | J.Salwyn Schapiro | : | Liberalism its Meaning and History |
| 2. | Mul ford Q. Sibley | : | Politial Ideas and Ideologies |
| 3. | George H. Sabine | : | A History of Political Theory |
| 4. | R.P. Sharma | : | Modern Western political Thought (from Hobbes to the present day) |
| 5. | W. Ebenstein | : | Modern Political Thought |
| 6. | M. Freeden | : | The Liberalism an Ideology of social reforms |
| 7. | L.T. Hobhouse | : | Liberalism |
| 9. | H.J. Laski | : | The Rise of European Liberalism |
| 9. | Lawremce C. Wanlass | : | Genttlle's History of Political Thought |
| 10. | M.P. Jan | : | Political Theory, Liberal Marxian |
| 11. | అంద్రూ హాకర్ | : | పొలిటికల్ థియరీ |
| 12. | సబైన్ | : | పొలిటికల్ థియరీ |
| 13. | సుదీప్తోకవిరాట్ | : | మాన్ ఇన్ పొలిటికల్థియరీ |
| 14. | సి.యల్.వేపర్ | : | పొలిటికల్ థాట్ |


**ప్రశ్నలు :**

(1) ఉదారవాదము అనగానేమి? ఉదారవాద లక్షణములను వివరించండి?

(2) వాస్తవిక ఉదారవాదము ముఖ్య లక్షణములను వివరింపుము?

(3) ఆధునిక ఉదారవాదాన్ని వివరించి దాని అవరతణకు దారీ తీసిన కారణాలు చర్చిము?


రచయిత

డా॥. అనగాని హరికృష్ణ

## పాఠం 9

### వ్యక్తి శ్రేయోవాదం (Individualism)

విషయసూచిక


9.0 లక్ష్యం

9.1 వ్యక్తి శ్రేయోవాద అర్థం, పరిచయం.

9.2 వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంత ఆవిర్భావం, వికాసం.

9.3 వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంత ప్రధాన సూత్రాలు.

9.3.1 వ్యక్తి ప్రాధాన్యత.

9.3.2 తక్కువ అధికారాలతో ఉత్తమ ప్రభుత్వం.

9.3.3 రాజ్య జోక్యం లేకుండుట.

9.3.4 రక్షణ విధులు మాత్రమే.

9.3.5 రాజ్యం తప్పని సరియైన చెడు సంస్థ.

9.4 వ్యక్తి శ్రేయోవాద వాదనలు.

9.4.1 జీవ శాస్త్ర వాదం.

9.4.2 నైతిక వాదం.

9.4.3 ఆర్థిక వాదం.

9.4.4 రాజకీయ వాదము.

9.4.5 శాస్త్రీయ వాదము.

9.4.6 అనుభవంతో కూడిన పరిస్థితి.

9.5 ఆధునిక వ్యక్తి శ్రేయోవాదం.

9.6 విమర్శనాత్మక సమీక్ష.


### 9.0 లక్ష్యం :

వ్యక్తి శ్రెయోవాదాంలో వ్యక్తికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన్నారు. వ్యక్తి శ్రేయోవాదుల వ్యక్తికి అవసరమైన వాదములను తెలియచేయుటయే, ఈ పాఠం యొక్క లక్ష్యం.

### 9.1 వ్యక్తి శ్రేయోవాద అర్థం, పరిచయం :

వ్యక్తి శ్రేయోవాదం ఫ్రాన్స్ దేశంలో ఉద్భవించింది. ఫ్రెంచి భాషలో "లేస్ పేర్" [Laissez Fire]వ్యక్తిని స్వతంత్రంగా జీవించ నివ్వాలి" అని అర్థం. అంటే వ్యక్తికి పూర్తి స్వేచ్ఛ. స్వాతంత్ర్యం అవసరం. ప్రభుత్వం గాని , మరే యితర ప్రభుత్వ సంస్థగాని వారి జీవితంలో జోక్యం కల్గించుకోరాదు. ఈ తత్వం రాజ్యధికారిని

కంటే వ్యక్తి స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇస్తుంది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అతనిపై ఏవిధమేన నిర్బంధం ఉండరాదు. శాంతి భద్రతల పరిరక్షణకే రాజ్య కార్యకలాపాలు పరిమితమై వుండాలి. వ్యక్తి జీవితంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంటే వారి వ్యక్తిత్వం దెబ్బ తింటుంది. వ్యక్తి స్వేచ్ఛ ఎంత అధికమైతే శాస్త్ర పరిశోధన, పరిశ్రమ, వర్తక వ్యాపారాలు, సాంఘిక కార్యకలాపాలు, క్రీడలు, కళలు, సాహిత్యం మొదలైన రంగాలలో అతని అభివృద్ధికి అంత దోహదం చేస్తుంది. ఈ వాదపు సారం ఏమంటే వ్యక్తికి అధిక స్వేచ్ఛనివ్వాని, రాజ్య పరిధి పరిమితంగా వుండాలి. వ్యక్తి తన బాగు తాను చూచుకోగలడు అనేది ఈ సిద్ధాంత ప్రధాన లక్షణం. రాజ్యం సమాజ శ్రేయస్సుకే తప్ప సాంఘిక, ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొని సమాజ సంక్షేమానికి , సమగ్ర వికాసానికి పని చేయరాదు. ఈ సిద్ధాంతం రాజ్య, సమాజ పరిధులను నిర్ణయిస్తుంది. సమాజం వ్యక్తుల సమూహం వ్యక్తి వికాసం చేందితే అతనితో బాటు సమాజం కూడా వికానం చెందుతుంది. అంటే వ్యక్తి వికాసమే సామాజిక వికాసానికి ఆధారం.

ప్రాచీన కాలం నుండి ఈ వాదమును సమర్థించిన వారున్నారు. జాన్‌లాక్ , J.S. మిల్. , హెర్‌బర్ట్ స్పెన్సర్ వంటి రాజనీతి తత్వవేత్తలు, ఆడమ్‌స్మిత, రికార్డో, రాబర్ట్ మల్థస్ వంటి ఆర్థిక శాస్త్రవేత్తలు, డిలాక్విల్లి వంటి ఫ్రెంచి రయితలు రాజ్యానికి పరిమితమైన అధికారాలు మాత్రమే ఉండాలన్నారు. రాజ్యానికి అపరిమితమైన అధికారాలు ఉంటే , వ్యక్తి సామాజిక ఆర్థిక రంగాల్లో అవసరమైన జోక్యం కల్గించుకుంటుందని వారి అభిప్రాయం. అటువంటి పరిస్థితిలో వ్యక్తి వికాసం జరగదు. రాజ్యం సరశక్తి వంతము, సర్వ సమర్ధవంతము , సర్వ వ్యాప్తము కాకుండా దాని అధికారాలు వ్యక్తి రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకి పరిమితమై వుండాలి. ప్రకృతి సిద్ధమైన శాసనాలు సివిల్, క్రిమినల్ చట్టాలు, వ్యక్తికి న్యాయం చేకూర్చటానికి సరిపోతాయని వారి భావన. అదేవిధంగా ఉత్పత్తి, పంపిణి వర్తక వ్యాపారాలు, ఎగుమతి దిగుమతి విధానాలలో వ్యక్తికి పూర్తి స్వేచ్ఛ వుండాలని ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం. అన్ని రంగాలలో వ్యక్తికి పూర్తి స్వేచ్ఛ వుంటే ఆర్థికాభివృద్ధి త్వరగా జరుగుతుంది. ఈ వాదం రాజ్య నీయంతృత్వాధికారాలను వ్యతిరేకిస్తూ ఉదయించింది. ఈ అధికారాలు వ్యక్తి స్వేచ్ఛను, అతని ప్రధాన అవసరాలను అణచివేశాయి. వ్యక్తి లక్ష్యాలకు భిన్నంగా రాజ్య లక్షణాలు ఉండరాదని ఈ వాదాన్ని సమర్థించే వారంటారు. రాజ్య నియంతృత్వానికి ప్రతిక్రియగా వ్యక్తి వాదం ఉద్భవించింది.

ఈ సిద్ధాంతం ప్రకారం రాజ్యానికి పరిమితమైన అధికారాలు ఉంటాయి. అవి (1) శాంతి భద్రతలు పరిరక్షణ, (2) న్యాయ వ్యవస్థ, (3) ప్రకృతి సిద్ధమైన శాసనాలను ఆదరించటం, (4) ప్రజల సాంఘిక ఆర్థిక కార్యకలాపాలను స్వేచ్ఛగా నిర్వర్తించుకోవటానికి తగిన వాతావరణం కల్పించుకోవటం. (5) పాలనా వ్యవస్థ కొనసాగించటానికి మాత్రమే అవసరమైన పన్నులు వసూలు చేయటం (6) అంతరంగిక కల్లోల నుంచి శతృవుల దాడి నుంచి ప్రజలను కాపాడటం , (7) అరాచక పరిస్థితుల నుంచి వ్యక్తికి రక్షణ కల్పించటం మరియు (8) నేర పరిశోధన, నేరస్తులకు శిక్ష విధించటం.

వ్యక్తిత్వవాదం రాజ్యానికి పైన చెప్పిన అధికారము కట్టపెడుతుంది. సాంఘిక ఆర్థిక రంగాల్లో రాజ్యం జోక్యం చేసుకోకూడదు.

## 9.2 వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంత ఆవిర్భావం , వికాసం :

18వ శతాబ్ద నిరపేక్ష రాజరిక ప్రభుత్వాల పనితీరు కొంతమంది రాజనీతి తాత్వికులను వ్యక్తి హక్కులను గురించి ఆలోచించేటట్లు ప్రేరించాయి. వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంతం అస్పష్ట స్వరూపాన్ని లాక్, రూసోల్లా సామాజిక ఒడంబడిక సిద్ధాంతంలో కనుక్కోవచ్చు, వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంత స్పష్టమైన రూపాన్ని దర్శించడానికి ప్రపంచం 19వ శతాబ్ది వరకు నిరీక్షించాల్సి వచ్చింది. ప్రారంభంలో ఇది రాజ్య తిరుగులేని జోక్యం పట్ల నిరసన ఉద్యమంగా ఆరంభమైంది. ప్రజాస్వామ్య వికాసాన్ని గట్టిగా సమర్ధించింది.

18వ శాతాబ్దంలో ఫ్రాన్సులో ఈ భావన ప్రాచుర్యానికి కృషి చేసిన "పిజి మొక్రోటీ" లను వారిని ఆర్ధిక వ్యక్తి శ్రేయోవాదానికి జనకులుగా పేర్కొనవచ్చు. పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో రాజ్య నియంత్రణను వ్యతిరేకించాయి. పారిశ్రామిక పెట్టుబడిదారి వాదన ప్రగతికి అవరోధంగా ఉన్న ప్రతిబంధాకాలను తొలగించటమే తమ ముఖ్య ఆశయామని వీరు పేర్కొన్నారు. స్వేచ్ఛ వ్యాపార విధానం గట్టి సమర్ధకుడైన ఆడమ్‌స్మిత్ చేతిలో జోక్యరహిత సిద్ధాంతం మరింత అభివృద్ధి సాధించింది. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో, వాణిజ్య రంగాల్లో రక్షిత విదానాన్ని సమర్ధించే "మర్కంటలీజమే" నకు వ్యతిరేకంగా రూపు దిద్దుకున్న విధానంగా ఈ "లేసెఫేర్" విధానాన్ని విశదీకరించవచ్చు ఆడమ్‌స్మిత్, అనేకమంది ఇతర సాంప్రదాయ బ్రిటిష్ శాస్త్ర వేత్తలు ప్రియమైన సిద్ధాంతంగా దీన్ని భావించవచ్చు. ఆడమ్‌స్మిత్ రాసిన "వెల్త్ ఆఫ్ నేషన్స్" అనే గ్రంధంలో వ్యక్తి శ్రేయోవాదాన్ని గట్టిగా సమర్ధించారు. స్వేచ్ఛ వ్యాపార విధానాన్ని సమర్ధించే వారందరికి ఇది ఒక బైబిలు అని చెప్పటంలో అతిశయోక్తి లేదు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో వ్యక్తి స్వేచ్ఛగా వ్యవహించడానికి అవకాశముండాలని ఆడమ్‌స్మిత్ పేర్కొన్నాడు.

వ్యక్తి శ్రేయోవాదాన్ని ఒక సామాజిక, ఆర్ధిక తత్వంగా తీర్చిదిద్దిన ఘనత బ్రిటన్‌కు చెందిన J.S. మిల్. , హెర్‌బర్ట్ స్పెన్సర్‌లకే దక్కుతుంది. వీరితోపాటు ఇంగ్లాండ్‌కు చెందిన కిన్స్, రికార్డో, ముల్ధస్‌లు, ఫ్రాన్స్‌కు చెందిన బిసోడెయిట్ డిటాక్విల్లీలు, జర్మనీకి చెందిన కాంట్ , పిచీ హంబోల్ట్‌లు వ్యక్తి శ్రేయోవాద సమర్ధకులుగా చెప్పవచ్చు. వీరందరి మద్దతు ఉన్నప్పటికీ J.S. మిల్. , స్పెన్సర్‌ల ఆలోచనలోనే ఇది ఒక సాంప్రదాయ సామాజిక, రాజకీయ తత్వంగా ఆవిర్భవించింది. వ్యక్తి విధుల పరిధిలోకి రాజ్య ప్రవేశాన్ని నిరోధించటానికి చేసిన గట్టి ప్రయత్నమే వ్యక్తి శ్రేయోవార రాజనీతి సిద్ధాంతములకందమని చెప్పవచ్చు.

## 9.3 వ్యక్తి శ్రయోవాద సిద్ధాంత ప్రధాన సూత్రాలు :

### 9.3.1 వ్యక్తి ప్రాధాన్యత :

వ్యక్తికి అధిక ప్రాధాన్యత వ్యక్తి వాదం ఇచ్చింది. సమాజం కంటే వ్యక్తియే ముఖ్యం. వ్యక్తి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం పెంపొందాలంటే అతనిపై రాజ్యం అజమాయిషీ వీలైనంత తక్కువగా ఉండాలని ఈ సిద్ధాంతం ప్రతిపాదించింది.

### 9.3.2 తక్కువ అధికారాలతో ఉత్తమ ప్రభుత్వం :

వ్యక్తికి వీలయినంత వరకు ఎక్కువ స్వేచ్ఛ, రాజ్యానికి వీలయినన్ని తక్కువ అధికారాలు , విధులు ఉండాలి. రాజ్య విధులు పెరిగితే వ్యక్తి స్వేచ్ఛకు హాని జరుగుతుంది. తక్కువగా పాలించే ప్రభుత్వమే ఉత్తమ ప్రభుత్వం అని వ్యక్తి శ్రేయోవాదులు ప్రకటించారు.

### 9.3.3 రాజ్యం జోక్యం లేకుండుట :

వ్యక్తుల అర్ధిక వ్యవహారాలలో రాజ్యం జోక్యం ఏ మాత్రము ఉండరాదు. సమాజంలో స్వేచ్ఛయుత వాతావరణంలో రాజ్యం జోక్యం చేసుకోలెనపుడు, వ్యక్తుల మధ్య ఉండే పోటి వలన ఉత్పత్తి పెరుగుతుంది. ధరలు తగుతాయి, వ్యక్తులు తమ కోర్కెలను తక్కువ ఖర్చుతో తీర్చుకొనగలుగుతారు. ప్రతి వ్యక్తికి తనకు కావలసిన దేమిలో, దానిని ఎట్లా సాధించాలో తనకు తెలుసు. అతువలన రాజ్యం జోక్యం అవసరం.

### 9.3.4 రక్షణ విధులు మాత్రమే :

రాజ్యం పోలీసు రాజ్యం (Police State) అన్నారు. వ్యక్తి వాదులు రాజ్యం విధులు, ప్రజల శాంతి భద్రతల రక్షణకు , దేశ రక్షణకు న్యాయ పాలనకు మాత్రము పరిమితమై ఉండాలి, అని ఆడమ్‌స్మిత్ వివరించారు. ఆధునిక రాజ్యాలు సమాజ సంక్షేమం పెంపొందిచుటకు నిర్వహించే విధిని , వ్యక్తుల స్వేచ్ఛకే వదలాలి.

### 9.3.5 రాజ్యం తప్పని సరియైన చెడు సంస్థ :

రాజ్యం తప్పని సరియైన చెడు సంస్థ (necessary evil) అని వ్యక్తి వాదులు అభిప్రాయపడినారు. (The State is an evil but a necessary evil) అయితే రాజ్యాన్ని రద్దుచేయాలి అని కోరలేదు. రాజ్యాధికారం పెరుగుతున్న కోలది వ్యక్తులు ఆలోచనా శక్తిని కొల్పోతారు. అతని చోరవను కించపరుస్తుంది. అతడి అంతర్గత శక్తులు వికాసం పొందవు. కాని రాజ్యము లేనిదే దేశంలో అంతరంగిక శాంతి భద్రతలు రక్షింపబడవనుట సత్యం. దేశాన్ని రక్షించేది ప్రభుత్వ సైన్యం. రక్షణ చేయని ప్రభుత్వ పాలనలో దేశ రక్షణ కర్తవ్యాన్ని ప్రజలు గుర్తించరు. రాజ్యం తప్పని సరిగా వుండి తీరాలి. కావున రాజ్యము తప్పనిసరి చెడు సంస్థగా ఉండక తప్పదు.

## 9.4 వ్యక్తి శ్రేయోవాద వాదనలు :

ప్రముఖులైన రాజనీతి అర్ధిక తత్వవేత్తల అభిప్రాయాలు సేకరించిన తర్వాత వ్యక్తి వాదం ఎంత వరకు సమర్ధనీయమో తెలుసుకోవాలి.

### 9.4.1 జీవ శాస్త్ర వాదం :

జీవ శాస్త్రజ్ఞులు మానవ లక్షనాలు స్థిరమైనవి, వారసత్వంగా వచ్చేవని చెబుతారు. శక్తి వంతుడే మనుగడ సాధించగలుగుతాడు. రాజ్యం జోక్యం వల్ల మనుషులు బలహీనులు, శక్తి హీనులుగా మరి

సమాజానికి భారంగా వుంటారని వాదించాడు. ప్రకృతి సిద్ధాంత ప్రకారం వారు నశించాలి. వారికి రక్షన కల్పించటం వల్ల ప్రతిభ, అర్హత, శక్తి సామర్థ్యాలు, తెలివితేటలు వృధా అవుతాయి. సాంఘీక, రాజకీయ, ఆర్థిక , సంస్కృతిక విద్యా రంగాలలో రాజ్యం జోక్యం చేసుకొంటే అసమర్థతను బలపర్చటం అవుతుంది.

### 9.4.2 నైతిక వాదము :

వ్యక్తి శ్రేయోవాద ప్రతిపాదకులు నైతిక ప్రాతిపదిక ఆధారంగా ఆలోచించినట్లైతే రాజ్య జోక్యం వ్యక్తి మూర్తిమత్వాన్ని నాశనం చేస్తుందంటారు. రాజ్య జోక్యం వ్యక్తి మూర్తిమత్వాన్ని గుణశీలాలను దెబ్బతీస్తుందనే వాదనము కంటే జె.ఎస్. మిల్, హమ్ బోల్ట్ మొదలైన తాత్వికులు ప్రతిపాదించారు. వ్యక్తి నిర్వహించాల్సిన ఒక పనిని రాజ్యం తన భజస్కంధాలపై వేసుకున్నప్పుడు వ్యక్తిలో బాధ్యత రాహిత్యం, స్వయం సంయమనం లోపించే ప్రమాదముందని వివరిస్తున్నారు. వ్యక్తి ఇతరులపై ఆధారపడే మానసత్వం పెరగడమే కాక, చోరవ, ఉత్సాహం నశించే అవకాశముంది. ఉద్యమిత్వం, ఉత్సాహం, ప్రేరణ, ప్రోత్సాహకాల వంటి లక్షణాలు కనుమరుగయ్యే ప్రమాదముంది. వ్యక్తి ప్రగతికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టటానికి వ్యక్తికి పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఉన్నపుడు మాత్రమే వ్యక్తి తన సృజనాత్మక శక్తులను వికసింపజేసుకోవడానికి ప్రయత్నించి తన సర్వతో ముఖవికాసానికి కృషి చేస్తాడని, వ్యక్తి శ్రేయోవాద సమర్థకులంటారు. ఒక పరిమితికి మించిన పరిధిలో రాజ్య జోక్యం వ్యక్తి నైతిక ప్రగతిని కుంటు పరుస్తుంది. స్వశక్తికి, చోరవకు చోటున్నప్పుడే వ్యక్తి సర్వముఖ వికాసాన్ని సాధించుకోగలుతాడు. మితిమీరిన రాజ్య జోక్యాన్ని వ్యక్తి వికాసాన్ని కుంటుపరచటంతో పాటు, సమాజాన్ని కూడా స్తబ్ధిత పాలు చేస్తుంది. వ్యక్తి స్వేచ్ఛపై పరిమితులు చెడుకు దారితీస్తాయి. ప్రతిదాని కోసం ప్రభుత్వంపై ఆధారపడే స్వభావం వ్యక్తిని పరాన్నభుక్కుగా తయారు చేస్తుంది. వ్యక్తి పరిపూర్ణ ప్రగతి సాధానకు వీలుగా అన్ని కార్యకలాపాల్లో వ్యక్తి పాల్గొనటానికి పూర్తి స్వేచ్ఛనిస్తూ రాజ్యం తన విధులను భాగా పరిమితి చేసుకోవాలి. రాజ్యం మితిమీరిన జోక్యం వ్యక్తి సమాజ వికాసాల రెండింటికి అవరోధం కాబట్టి నైతికంగా ఆలోచించినప్పటికి రాజ్యం తక్కువ జోక్యం చేసుకోని వ్యక్తికి ఎక్కువ స్వేచ్ఛ నివ్వడమే సబబు అని పేర్కొంటున్నారు.

### 9.4.3 ఆర్థిక వాదము :

ఆర్థికాంశం ఆధారంగా కూడా వ్యక్తి శ్రేయోవాదాన్ని బలపరటం జరిగింది. ప్రతి వ్యక్తికి తన స్వప్రయోజనాన్ని పెంపొందించుకోనే పూర్తి అవకాశం ఉన్నప్పుడు ఆర్థికాభివృద్ధికి దారి తీస్తుందని వ్యక్తి శ్రేయోవాద సమర్థకుల వాదన. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో రాజ్యం జోక్యం చేసుకోకూడదు. ఇందువల్ల వ్యాపార, వాణిజ్య రంగాలకు ఇతోధికమైన లాభాలు సమకూరతాయి. ఆత్యధిక ఉత్పత్తికి అంకాశమన్నందున సమాజానికెంతో ప్రయోజనం ఒనగూడుతుంది. వ్యక్తుల మధ్య ఉత్పత్తి విషయంలో స్వేచ్ఛయుత పోటి నెలకొన్నందున పారిశ్రామిక ఉత్పత్తుల్లో పరిణాత్మక అభివృద్ధి సాధానకు అంకాశమేర వాడటంతో పాటు తక్కువ ధరలకు ఉత్పత్తులు లభించే వీలు కూడా ఉంటుంది. తత్ఫలితంగా ఉత్పత్తి దారులు, వినియోగ దారులిరువురి ప్రయోజనం పొందే అవకాశముంటుంది. రాజ్య జోక్యానికి బదులుగా జోక్యరహిత విధానం స్వేచ్ఛయుత పోటీ, స్వేచ్ఛ వ్యాపార విఫణీ ద్వారానే సమాజం ప్రయోజనం పొందుతుంది.

కావున ఆర్థిక రంగంలో కూడా రాజ్యం ఎంత తక్కువ జోక్యం చేసుకుంటే అంత మంచిదనే వాదన్ని సమర్థిసూ ఆర్థిక రంగా ప్రతివాదనగా ఆడమ్‌స్మిత్ వ్యక్తి శ్రేయోదాదాన్ని సమర్ధించాడు. అంతేకాక వ్యక్తి ప్రయోజనానికి. సమజ ప్రయోజనానికి మధ్య వైరుధ్యం లేదని నిరూపించటానికి ప్రయత్నించాడు. ఎంత తక్కువ ప్రభుత్వం పాలిస్తే అది అంత మంచి పాలన అని ఆడమ్‌స్మిత్ నోక్కి వక్కాణించాడు. రాజ్య స్వభావం అనేది ఆర్థిక కార్యకలాపాల నిర్వహణ కనులమైంది కాదు , దగా మోసం అరికట్టడానికి మిన మిగతా ఆర్థిక కార్యకలాపాల్లో రాజ్య జోక్య మనవసరమని వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంత అభి ప్రాయం.

### 9.4.4 రాజకీయ వాదము :

రాజ్యం తిరుగులేని నిరపేక్ష అధికార వాదనలను వ్యతిరేకంగా వెలువడ్డ నిరసన వెల్లువ ప్రతి రూపమే ఈ సిద్ధాంత రాజకీయపరమైన సమర్ధనగా రూపు దాల్చింది. పరిమిత ప్రభుత్వం, సహజ హక్కుల సిద్ధాంత ప్రతి పాదకుడైన జాన్‌లాక్‌ను వ్యక్తి శ్రేయోవాద ఆధ్యాత్మిక ప్రవక్తగా అభి వర్ణించవచ్చు. ఇతని అభిప్రాయం ప్రకారం మానవులకు ప్రాకృతిక వ్యవస్థలోనే కొన్ని సహజ హక్కులుండే వ్యక్తుల కన్న ఈ సహజ హక్కులను పరిరక్షించుటకుద్దేశించిన కృత్రిమ వ్యవస్థ స్వరూపమే రాజ్యమని పేర్కొన్నాడు. అందువల్ల వ్యక్తుల హక్కుల రక్షణ కవసరమైన మేరకే అవసరమైన విధులను మాత్రమే రాజ్యం నిర్వహించాలని అంతకుమించి అధికారాన్ని రాజ్యం చేయుతలచినట్లైతే, అది తమ హక్కులపై జరుగుతున్న రాజ్య అన్యాయ ఆక్రమణగా భావించి రాజ్యం ఆ ప్రయత్నాన్ని నిరోధించటానికి ప్రజల ప్రయత్నించడం సమరనీయమాని పేర్కొడం జరిగింది. కాని 19వ శతాబ్ద వ్యక్తి శ్రేయోవాదులు స్వేచ్ఛ వ్యాపార విధానాన్ని పరిమిత రాజ్య కర్తవ్యాలను సహజ హక్కులు సిద్ధాంత ఆధారంగా కాకుండా యదార్థంగా రాజ్యం సాధించిన ఫలితాల ఆధారంగా సమర్థించారు. వీరి అభిప్రాయం ప్రకారం ప్రజల సమస్త అవసరాలను సంతృప్తి పరచడం ఆధునిక రాజ్యానికి అసాధ్యమని వివరిస్తూన్నాడు. ఉదా॥ శాసన సభల సభ్యులకు సాంకేతిక పరమైన పూర్వరంగం లేనందన ఆధునిక ఆర్థిక వ్యవస్థ స్వరూప, స్వభావాలను విశ్లేషించే అటువంటి సాంకేతిక విషయాలపై చట్టాలను రూపొందించటానికి అవసరమైన పరిజ్ఞానం లోపిస్తుదంటారు. ఇందువల్ల వీరు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఉద్యోగాలపై ఆధారపడాల్సి రావడం వల్ల "ఉద్యోగ స్వామ్య నియంతృత్వం" ఆవిర్భ విస్తుందని వీరు పేర్కొంటున్నారు. ఇటు వంటి పరిణామాన్ని నిరోధించటాలంటే ప్రభుత్వం అధికారాలు తగ్గించటంతో పాటు రాజ్య కర్తవ్య పరిధిని నియంత్రించాలని కూడా అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే రాజ్య పనిభారం అధికమైందని ఒకవేళ రాజ్య అధికారాలు మరింత పెరిగినట్లైతే అది తప్పక పాలనలో అసమర్థత చోటు చేసుకోవడం అనివార్యమౌతుందని తెలుపుతున్నరు. రాజ్య ఆదనపు ప్రతి అధికారం విధుల నిర్వహణలో లోపం, అలసత్వానికి దాని తీస్తుందని వీరి వాదన. ప్రవేటు రంగానికి అప్పంగినట్లైతే ఈ విధానాన్ని ఎంతో సమర్థవంతంగా నిర్వహించే వీలుందని విశదీకరిస్తున్నారు. కావున ఎంత తక్కువ పరిపాలనను నిర్వహిస్తే ఆ ప్రభుత్వం అంత ఉత్తమమైందిగా ఆవిర్భవిస్తుందని వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంతం సమర్థకుల అభిప్రాయం.

### 9.4.5 శాస్త్రీయ వాదము :

వ్యక్తి శ్రేయోవాదం జీవపరిమాణ సిద్ధాంతానికి అనుగుణంగా ఉందని చెప్పటం జరుగుతుంది. హెర్‌బర్ట్ స్పెన్సర్‌ను ఈ శాస్త్రీయ వాదన ప్రతి పాదకుల్లో ముఖ్యుడని తెలుపవచ్చు. జంతు ప్రపంచంలో అమల్లో ఉన్న "బలమున్న వాడే బతుకుటకు యోగ్యుడు" అనే సూత్రాన్ని మానవ సమాజానికి కూడా వర్తింపజేయాలనేది స్పెన్సర్ వాదన. ఈ జీవన్మరణ పోరాటంలో బలవంతులకు మాత్రమే బతికే హక్కున్నది. బలహీనమైన అసమర్ధ జీవులు మరణంపాలు కావాల్సిందే. ఈ వాదన ప్రకారం రాజ్యం నిరుపేదలకు, నిస్సహాయులకు చేతకాని వారికి, బలహీనులకు, రోగ గ్రస్తులకు, అసమర్ధులకు సహాయ చేయకూకూడదంటుంది. ఒక వేళ ప్రభుత్వం పై వర్గాల వారికి సహాయంఅందించిట్లైతే సమాజంలో అసమర్ధుల నిలయమౌతుంది. ప్రభుత్వం సంక్షేమ కార్య క్రమామాలను చేపట్టి సహామందిచటకుంటే ప్రకృతి సిద్ధమైన పరిస్థితుల్లో జోక్యం చేసుకోవడమే తప్ప మరకటి కాదు.

వ్యక్తులు ప్రభుత్వ సహాయం, నియంత్రణకు లోనుకాకుండా తమ భవిష్యత్తు తామా తీర్చిదిద్దటానికి ప్రయత్నించాలని వీరు పేర్కొన్నారు. రాజ్యం ఒక రక్షిత సంబంధమైన విధులను మాత్రమే నిర్వహించాలి తప్ప, సంక్షేమ విధుల్లో జోక్యమ చేసుకోవడం అనుచితమని ఈ శాస్రీయ వాదన సమర్ధుల అభిప్రాయం.

### 9.4.6

గత అనుభవాన్ని ఆధారంగా చేసుకోని వ్యక్తి శ్రేయోవాద భావన ఏర్పడింది. ఆహారము, వేష భాషలు, సంస్కృతి, మతము, వర్త వ్యాపారులపై రాజ్యం విధించే ఆంక్షలు సమజాభివృద్ధిని కుంటు పరుస్తాయని ఈ వాదం సమర్ధించింది. ఈ నిర్భంధాలు సామర్ధ్యాని, అభివృద్ధిని అణచి వేస్తాయి.

### 9.5 ఆధునిక వ్యక్తి శ్రేయోవాదం :

19 వశతాబ్ధ చివరి భాగంలో వ్యక్తి శ్రేయోవాదం త్వరితగతిగా ప్రాముఖ్యాన్ని కోల్పోగా, నిరపేక్ష, సమిష్టివాద సిద్ధాంతాలు ఎనలేని ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. లేసాపేర్ విధానం వల్ల ఉత్పన్నమైన అనేక సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించటంలో వ్యక్తి శ్రేయోవాదం విఫలత నొందింది. వ్యక్తి శ్రేయోవాదానికి వ్యతిరేకంగా నూతనంగా ఆవిర్భవించిన సిద్ధాంతాలు కూడా విపరీత ధోరణుల్లో నడిచి మితిమీరిన రాజ్య నియంత్రణకు దారి తీశాయి. పర్యవస్తానంగా ఈ నూతన సిద్ధాంత నిరంకుశత్వ ధోరణులకు నిరసనంగా మార్పు చెందిన రూపంలో మరోసారి వ్యక్తి శ్రేయోవాదం ఆవిర్భవించింది. మునపటి వ్యక్తి శ్రేయోవాదానికి ఈ నూతన సిద్ధాంతానికి మధ్య బేధం ఉన్నందున దాని ఆధునికి వ్యక్తి శ్రేయోవాదం అంటున్నారు.

అనేక మంది రాజనీతి తత్వవేత్తలు రాజ్యాధికారుల విస్తృతి పట్ల ఆందోళన వ్యక్తపరచారు. కాని J.S. మిల్ ప్రతిపాదించిన సంప్రదాయ వ్యక్తి శ్రేయోవాదం పట్ల ఆసక్తి కనపరచలేదు. వీరందరు ఆధునిక వ్యక్తి శ్రేయోవాదాన్ని అభిలాషించారు. సాంప్రదాయక వ్యక్తి శ్రేయోవాదం వ్యక్తి, ఒక యూనిట్‌గా

ప్రాధాన్యతన్విగా ఆధానిక సమాజంలో సంక్లిష్ట పరిస్థితుల దృష్ట్యా వ్యక్తి ఒంటరిగా ఏమీ సాధాంచలేడని గుర్తించటం జరిగింది. అందుచేత గ్రాహమ్ వాలెస్, నార్మన్ ఏంజల్ వంటి ఆధునిక తత్వవేత్తలు వ్యక్తి స్థానాన్ని కొందరి వ్యక్తుల సభ్యత్వంతో కూడిన సంస్థకు ఇవ్వటం జరిగింది.

ఆధునిక వ్యక్తి శ్రేయోవాదం ఆవిర్భంచటానికి 3 ప్రధాన కారణాలు తోడ్పడుతున్నాయి. అవి 1. బహుతా వాదా సిద్ధాంతం, 2. రాజ్యధికారాల పెరుగుదల , 3. పార్లమెంటరీ సంస్థల ప్రజల విశ్వాసాన్ని కోల్పటం బహుతో వాదం రాజ్య నిరపేక్ష ఆధికారాన్ని నిరసించింది. రాజ్యంతోపాటు మానవ ప్రగతి అనేక ఆర్థిక , సామాజిక, మతపరమైన అనేక ఐచ్చిక సంస్థలు పనిచేస్తున్నాయని వివరించింది. వ్యక్తుల జీవన ప్రగతి సాధానలో రాజ్యనికి ఎంత ప్రాముఖ్యత ఉందో అంతే ప్రాముఖ్యతను ఈ సంస్థలకు కూడా ఉందని పేర్కొంది. ఈ సిద్ధాంతం రాజ్య నిరపేక్ష స్వభావాన్ని దెబ్బతీసి, సంస్థల ప్రాముఖ్యాని పెంచడంతోపాటు రాజ్యం స్థాయిని కూడా అనేక సంస్థల్లో ఒకటి అని చెప్పడం ద్వారా రాజ్యం స్థాయి తగ్గించ వేసింది.

పార్లమెంట్ ప్రభుత్వం విధానంలో అధికార పార్టీ తనకున్న తిరుగులేని మెజారిటీని ఆసరగా తీసుకోని, వ్యక్తి స్వేచ్ఛలను కాలరాస్తుందని దీనికి సరైన పరిష్కారం రాజ్యాధికారాలను, విధులను వికేంద్రీకరించాల్సిన అవసరముందని భావించటం జరిగింది. ఇది ఆధునిక వ్యక్తి శ్రేయోవాద ఆవిర్భావానికి దోహదం చేసింది. ప్రజా సంక్షేమం పెరుగుతూ దినదినాభివృద్ధి చెందుతున్న రాజ్యాధికారాలు, రాజ్యంచే విధించిన నియమ నిబంధనల నిర్భంధాలపట్ల వెలువడే నిరసనభావం రాజ్యాధికారాలను ప్రశ్నించటానికి దారితీసింది. ఆధునిక వ్యక్తి శ్రేయోవాదం రాజ్యాధికారాలను బాగా పరిమితం చేయాలని భావిస్తున్నది. రాజ్యం తిరుగులేని అధికారాలను చెలాయించటానికి బదులుగా, వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయటానికి అవసరమైన మేరకే పరిమిత విధులను నిర్వహించాలంటుంది. అంతేకాక రాజ్యం అనివార్యమైన సంస్థ ఏమికాదని, అవకాంముంటే దాని తొలగించి, దాని స్థానంలో మరో అనువైన వ్యస్థను ఏర్పాటు చేసుకోవచ్చని కూడా ఆధునిక వ్యక్తి శ్రేయోవాదం బాధించటం గమనార్హమైన విషయం.

## 9.6 విమర్శనాత్మక సమీక్ష :

వ్యక్తి వాద భావాన్ని అనేక మంది సమర్ధించినప్పటికి దానిపై విమర్శలు కూడా అధికంగానే ఉన్నాయి.

1. వ్యక్తి వాద భావదృక్పధం త్రోసివేయతగినది. వ్యక్తి స్వేచ్ఛ, రాజ్యాధికారము, పరస్పర వైరుధ్యం అనేభావన అర్థం లేనిది. రాజాధ్యికారము నిబంధనలు సక్రంమంగా వుంటేనే వ్యక్తి స్వేచ్ఛ సాధ్యం అవుతుంది. మితిమీరిన స్వేచ్ఛ అరాచకానికి దారితీస్తుంది. బలవంతులు, రౌడీలు స్వేచ్ఛను అనుభవించి మంచివానికి అల్లరి పెడతారు. వాస్తవానికి సమాజంలో అధికులు స్వేచ్ఛను అనుభవించలేరు. బలవంతులైన కొద్ది మంది మాత్రమే అన్ని అధికారాలను చేజిక్కించుకుంటారు.

2. వ్యక్తి వాద భావనను సమర్ధించేవారికి రాజ్య ప్రాధాన్యత తెలియలేదు. మానవజాతి సర్వతోముఖ వికాసానికి రాజ్యం చేసేకృషిని తక్కువ అంచనా వేశారు. ప్రముఖ రాజనీతి తత్వవేత్త అరిస్టాటిల్ కూడా నైతిక విలువలు కాపాడటానికి రాజ్య వ్యవస్థ అవసరం అన్నాడు. అనేక సంక్షేమ కార్య క్రమాలు చేపట్టి బీదవానికి , బలహీకులకు న్యాయం చేకూర్చి వారి సామాజికాభివృద్ధికి తోడ్పడి ఆర్థిక హక్కులను పరిరక్షించి, అభివృద్ధి మార్గంలో సమాజాన్ని నడిపించటానికి రాజ్యం తోడ్పడుతుంది. ఎడ్మండ్ బర్క్ ఈ విధంగా అన్నారు. The state is a Partnership in varied activities such as culture, art, architeculture, Economy and such partnership promotes vitrue and perfection.

3. స్వేచ్ఛావాదం అర్థవంతంగా వుండాలంటే సమగ్రమైన పోటి స్వేచ్ఛ విఫణి అవసరం. అనారోగ్య పోటీ పరిస్థితిల్లో గుత్తాధిపత్య పరిస్థితి ఏర్పడి అధికోత్పత్తికైనా , లేక అల్పోత్తికైనా దారి తీస్తుంది. ఇలాంటి ఆర్థిక వ్యవస్థలో అస్థిర పరిస్థితులు ఏర్పడతాయి. కాబట్టి రాజ్యం జోక్యం కల్గించుకోవలసిన వస్తుంది. పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తి కృత్రిక కోరతకు, దొంగ నిల్వలకు దారి తీస్తుంది. ఈ పరిస్థితుల్లో పేదల సముద్ధరణకు రాజ్యం చోరవ తీసుకోవాలి.

4. వ్యక్తి స్వేచ్ఛావాదంలో అనేక వైరుద్యాలు ఉన్నాయి. ఒక వైపు వ్యక్తి సంక్షేమానికే రాజ్యం వుండాలని అంటూనే మరో వైపు వ్యక్తికి రాజ్యంతో సబంధం లేదంటున్నారు. ఈ వాదన అర్థరహితమైనది. సమాజానికి, వ్యక్తికి పరస్పర నిబంధనలు వుండాలి. వ్యక్తి సంక్షేమం సమాజ సంక్షేమానికి భిన్నం కాదు. సమాజ శ్రేయస్సే వ్యక్తి శ్రేయస్సు. సామాజికాభివద్ధి, సంక్షేమాలకు రాజ్యం బాధ్యత వహించవలసి వుటుంది.

5. గ్రహం వాలాస్, నార్మన్ ఏంజల్ ఈ మధ్య కాలంలో వ్యక్తివాద భావాన్ని మరోదృష్టితో పరిశీలించి దానిని ఆధునిక వ్యక్తి శ్రేయోవాద భావం అన్నారు. సాంప్రదాయక వ్యక్తి వాద భావం అంటే వారికి నిరాశ నిస్పృహలు కలిగి ఈ నూతన భావాన్ని ప్రచారం చేశారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పరచాలని ఏంజిల్ భావించారు. ప్రస్తుత పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, ప్రాతినిధ్య విధానాన్ని వాలస నిశితంగా విమర్శించాడు. దాని స్థానంలో ప్రాదేశిక ప్రాతినిధ్యం వృతిపరమైన ప్రాతినిధ్యం వుడటం మంచిదన్నాడు. అనాదిగా వస్తున్న వ్యక్తి శ్రేయోవాదభావం వల్ల పెట్టుబడిదారీ విధానం ప్రబలి బీదవారికి దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించాడు. ఆధునిక వ్యక్తి శ్రేయోవాద భావన సాంఘిక వర్గాలనూ సంఘాలనూ బలపరుస్తుంది. వ్యక్తుల కార్యకలాపాలలో రాజ్యం కొంత వరకు జోక్యం కల్గించుకోవచ్చునని వీరి అభిప్రాయం వారు మానవ వ్యక్తిత్వాన్ని గౌరవిస్తారు. పరిమితంగా రాజ్య జోక్యాన్ని వారంగీకరించినా అపరిమిత జోక్యం అవినీతికి, అసమర్థతకు , అధికార దౌర్జన్యానికి దారి తీస్తుందని భావించారు. ఆధునిక వాదులు రాజ్యాధికారంలో మధ్యమార్గాన్ని అవలంబించి ఈ విధానం వ్యక్తి వికాసానికి రాజ్య సంక్షేమానికి తోడ్పడుతుందన్నారు.

చదవలసిన గ్రంథాలు :-

చదవలసిన గ్రంథాలు :


1. J.Salwyn Schapiro : Liberalism its Meaning and History
2. Mul ford Q. Sibley : Polital Ideas and Ideologies

3. George H. Sabine : A History of Political Theory
4. R.P. Sharma : Modern Western political Thought (from Hobbes to the present day)
5. W. Ebenstein : Modern Political Thought
6. M. Freeden : The Liberalism an Ideology of social reforms
7. L.T. Hobhouse : Liberalism
9. H.J. Laski : The Rise of European Liberalism
9. Lawremce C. Wanlass : Genttlle's History of Political Thought
10. M.P. Jan : Political Theory, Liberal Marxian
11. అంద్రూ హాకర్ : పొలిటికల్ థీయరీ
12. సబైన్ : పొలిటికల్ థీయరీ
13. సుదీప్తోకవిరాట్ : మాన్ ఇన్ పొలిటికల్థీయరీ
14. సి.యల్.వేపర్ : పొలిటికల్ థాట్


ప్రశ్నలు : (1) వివిధ వాదములను వివరించండి?

(2) వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా వివరింపుము?


రచయిత

డా॥. అనగాని హరికృష

## పాఠం 10

### అరాచక వాదం (Anarchism)

విషయసూచిక

10.0 పరిచయం.
10.1 అరాచక వాదుల విధానాలు, వూహలు.
10.2 అరాచక వాద నిర్వచనాలు.
10.3 అరాచక వాదంలో ప్రధాన భావాలు.
10.3.1 అన్యాయానికి అసమానత్వానికి ఆధారంగా రాజ్యం.
10.3.2 పెట్టుబడి దారీ విధానం, ప్రైవేటు ఆస్తి పట్ల వ్యతిరేకత.
10.3.3 మతం, చర్చి పట్ల వ్యతిరేకత.
10.3.4 స్వేచ్ఛ, స్వాతంత్ర్యం , సౌభ్రాతృత్వం, అధికార కేంద్రీకరణకు నిలమైన సమాజ నిర్మాణం.
10.3.5 ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థలో అపనమ్మకము.
10.4 అరాచక వాదం విమర్శనాత్మక పరిశీలన.
10.5 లోపాలు.
10.5.1 నైతిక విలువల పతనానికి రాజ్యం బాధ్యాతకాదు.
10.5.2 రాజ్యాధికారం స్వేచ్ఛకు ప్రతిబంధకంగా కాదు.
10.5.3 అరాచక వాదుల ఆశయ సాధాన అసంభవము.
10.5.4 రుగ్మత కంటే నివారణే ప్రమాధకమైంది.
10.5.5 మానవ స్వభావంపై అమిత నమ్మకం.
10.5.6 ఊహత్మక లేక కాల్పనిక భావన మాత్రమే.
10.6. సమీక్ష.

### 10.0 పరిచయం :

అరాచక వాద సిద్ధాంతం రాజ్య కార్యకలాపాల పరిధిని గురించి వివరిస్తుంది. రాజ్య అస్తిత్వాన్ని సవాలు చేసి అన్ని రకాలైన రాజ్య కార్యకలాపాలను నిశితంగా విమర్శిస్తుంది. ఇది కమ్యూనిజానికి తుది ఘట్టం అంటారు కొందరు. బ్రిటన్, అమెరికా, ప్రాన్స్, రష్యాలకు చెందిన కొందరు ప్రముఖులు ఈ సిద్ధాంతాన్ని సమర్థించారు. కమ్యూనిష్టులు, నాస్తిక వాదులు[Nihilists] ఉగ్రవాదుల రంగ ప్రవేశంతో అరచకవాదం ప్రబలింది. ప్రాచీన గ్రీసులో ఉదాసీనవాదులు [Stoics] నిరాశావాదులు [Cynics]ఈ కోవకు

చెందిన వారని రాజనీతి తత్త్వవేత్తల అభిప్రాయము. మధ్యయుగంలో కూడా కొందరు పండితులు, తాత్వికులు రాజ్యమన్నా, రాజ్యాధికారమన్నా తీవ్రమైన నిరసన తెలిపినారు. పాశ్చత్య దేశాలలో 19వ శతాబ్దంలో ఈ భావానికి ఒక స్వరూపం వచ్చింది. సామాజిక, రాజకీయ స్వేచ్ఛలను కాలరాచే ప్రభుత్వ నిర్భంధ విధానానికి ఎదురు చెప్పి వ్యక్తి గౌరవాన్ని ఎక్కువ చేయడానికి ఈ సిద్ధాంతం సహాయకారి అయింది. ఆదర్శవాదం సమగ్ర మానవ వికాసానికి దోహదం చేస్తే, దానికి ప్రతికూల వైఖరి నవలంభించి రాజ్యం వ్యక్తి వికాసానికి ధ్వంసం చేస్తుందంటుంది అరాచక వాదం.

రాజ్యం అనివార్యం అనే ప్రాచీన గ్రీకు భావనను సమర్ధించిన అరిస్టాటిల్‌ను కూడా విమర్శించారు. మానవ జాతి విమోచనకు అడ్డుగావున్న సాంఘిక, రాజకీయ , మతనిర్భంధాలను వ్యతిరేకించారు. రాజ్యాన్ని రద్దు చేసి మానవునికి గౌరవ ప్రదమైన న్యాయం చేకూర్చాలనేది వీరి ఆశయం. రాజ్యానికి బదులు వ్యక్తులు, సమూహాలు, మండలాలు, ప్రాంతాలు, జాతులు మధ్య స్వేచ్ఛ సహకారాలు సక్రమంగా వుంటే చాలునని వీరి అభిప్రాయం. ప్రభుత్వం అనే వ్యవస్థను రద్దు చేసి నిర్భందాలను తొగిస్తేనే సామాజిక, రజాకీయ స్వేచ్ఛ సాధ్యం అంటారు. వీరు వాస్తవానికి ప్రభుత్వరంగా కాని, ప్రైవేట్ సంస్థలు విధించే నిర్భంధాలకు పూర్తి విముఖత చూపుతుంది. నిర్భంధాలకు రాజ్యం ప్రతిరూపం, జైళ్ళు, పోలీసులు, సైన్యం రాజ్య నిర్భంధానికి సాధానాలు. ఇవి వ్యక్తి స్వేచ్ఛను కబళిస్తాయి. రాజకీయ అధికారం అవాంఛనీయం, అనవసరం, ప్రైవేట్ ఆస్తులను , నూత నిర్భంధాలను ఈ మధ్యకాలంలో కూడా నిరసించారు.

### 10.1 అరాచక వాదుల విధానాలు, వూహలు :

వీరి విధానాలు రెండు రకాలు :

(1) పరిణాత్మకము.

(2) విప్లవాత్మకము.

పరిణామ విధానంలో విశ్వాసమున్న అరాచకవాదులను తాత్విక అరాచకవాదులు అని కూడా అంటారు. వీరు శాంతి, అహింస పరిణామ మార్గాలను అనుసరిస్తారు. వీరిలో ప్రముఖులు లియోటాల్‌స్టాయి. హెన్రీ డేవిడ్ దోరో, మహాత్మగాంధీ, జాన్ రస్కిన్, ప్రేమ, సమారస్యము దయా ద్వారా అరాచక సమాజాన్ని స్థాపించచాలని వారి కోరిక. ఈ ప్రధాన అధర్మాల సాధానకు సక్రమమైన విధానాలనే అవలంభించాలని వారి విశ్వాసం. దోపిడి దారుల హృదయ పరివర్తనకు అహింసా సామరస్య విధానాలే అనువైనవని వారు భావించారు. సమాజం మానవ సమూహం అనీ, సమాజ పరివర్తనకు హింస, రక్త పాతము లేని విధానాలే ఉత్తమమైనవని వారి విశ్వాసం.

విప్లవాత్మక అరాచకవాదులు సమాజ పరివర్తనకు హింసావిధానమ్ సరియైన మార్గమని అంటారు. క్రోపోట్కిన్, బాకునిన్, ప్రొధాన్‌లు ఈ కోవకు చెందినవారు. పరిమాణ మార్గంలో వారికి విశ్వాసం లేదు. శాంతి, అహింస, సమారస్య విధానలు వారి దృష్టిలో పనికి రానివి. దోపిడీ విధానాన్ని, అసమానతలను, అన్యాయాలను తొలగించటానికి అవి ఏమాత్రం పరికిరావు. చర్చి, ప్రైవేటు ఆస్థి, పెట్టుబడిదారీ విధానం,

రాజ్యం అనేవి స్వార్థపరుల చేతుల్లో ఉండటంచేత వాటిని నిర్మూలించటానికి శాంతియుత విధానాలు పరికిరావు. అందుకు హింసా విధానమే తగిన మార్గము.

కమ్యూనిస్టులవలె వీరికీ మొండివైఖరి, విద్వేషము, వర్గ విభేధాలలో విశ్వాసముంది. వ్యూహాలు, విధానలలో శ్రామిక సంఘవాదుల అభిప్రాయాలు కూడా ఇవే. అరాచకవాదులు, కమ్యూనిష్టులు, శ్రామిక సంఘవాదులవలె పరిణామ విధానాలను వ్యతిరేకిస్తారు. పెట్టుబడిదారీ విధానము, ప్రైవేటు ఆస్తి, రాజ్యము భావలను వారు నిరసిస్తారు. యూరప్‌లోని శ్రామికులకు అనేక పత్రికల ద్వారా వారి అభిప్రాయాలను ప్రచారం చేశారు. బాంబులు విసిరేవారు (Bomb throwers) లాంటి విచిత్రమైన పేర్లతో క్లబ్బులు స్థాపించారు. సోవియట్ యూనియనలో నాస్తికదులు విప్లవాత్మకమైన తత్వాన్ని ప్రచారం చేసి సాంప్రదాయ బద్దమైన సంస్థలలో విలువను నిర్మూలించారు. వారివద్ద సరిపడ డబ్బు లేకపోవటం, ప్రభుత్వ నిర్బంధాలు, విప్లవ సిద్ధాంతాల వల్ల ఈ సిద్ధాంతం కనుమరుగైపోయింది.

## 10.2 అరాచక వాద నిర్వచనాలు :

ఏదో ఒక అధికారానికి గాని లేక చట్టానికిగాని విధేయత చూపించడం వల్ల నాగరిక జీవనం గడపటం అవసరమైన ఉత్పత్తి. వినియోగం తదితర విభిన్న అవసరాలను తృప్తిపరిచేటందుకు వీలుగా అనేక భౌగోళిక , వృత్తిపరమైన సమూహాల మధ్య ఐచ్ఛికంగా ఏర్పడి, ప్రభుత్వం అవసరం లేకూండా సహకార సూత్రాల పైన ఏర్పడి పనిచేసే జీవన విధానంతో కూడిన సమాజమే “అరాచక వాదమని” క్రోపోట్కిన్ నిర్వచించాడు. “అన్ని రకాల నిర్బంద ప్రభుత్వాలను వ్యతిరేకించే సిద్ధాంతం అరాచక వాదం” స్వేచ్ఛ సాధన అరాచక వాద అత్యుత్తమ లక్ష్యమని వ్యక్తిపై ఉన్న సమాజ నిర్బంధ నియంత్రణలను తొలగించటం ద్వారా స్వేచ్ఛ మార్గాన్ని సుగమం చేయాలనేది అరాచక వాధమని బెట్రెండ్ రస్సెల్ నిర్వచనమిచ్చాడు.

రాజకీయాధికారం ఏ స్వరూపంలోనైనా అవసరమైందనీ, అవాంఛనీయమైందనీ చెప్పే సిద్ధాంతమే అరాచకవాదం. కానీ సంప్రదాయం రాజ్యం పట్ల గల]వ్యతిరేకతను కూడా ఆస్తి, వ్యవస్థీకృత మతాధికారం పట్ల గల వ్యతిరేకతను కూడా అరాచకవాదం జోడిస్తున్నారని ఎప్.డబ్ల్యు. కోకర్ పేర్కొన్నాడు.

రాజ్యమనేది పౌర సంక్షేమానికి వ్యతిరేకమనీ , న్యాయము సమానత్వము, హేతువాదము, వ్యక్తి స్వేచ్ఛలను అణగ త్రొక్కుతుందనీ , ఆస్థి అవినీతికి , బానిసత్వానికి కూడా అవినీతిపరుడే అవుతాడనేది అరాచక వాదమని విలియం గాడ్విన్ పేర్కొన్నాడు.

## 10.3 అరాచక వాదంలో ప్రధాప భావాలు :

రాజ్య నిరంకుశత్వానికీ, ఆదర్శవాదానికీ వ్యతిరేకంగా అరాచకవాదం వాడుకలోకి వచ్చింది. వ్యక్తి స్వేచ్ఛకే ప్రాధాన్యం ఇవ్వటం చేత దానిని అణచి వేసి అన్ని విధానలనూ నిరసిస్తుంది. అరాచకవాదతత్వాన్ని సమర్థిస్తున్న ఈ క్రింది భావాలను చూద్దాం.

### 10.3.1 అన్యాయానికి అసమానత్వానికి ఆధారంగా రాజ్యం :

అరాజకవాదులు రాజ్యం అనేది అవసరమైన చెడు అని, అందువల్ల ప్రజలు దానిని వ్యతిరేకంగా పోరాడి రాజ్యాన్ని అంతమొందించాలని పేర్కొంటారు. రాజ్యం అవాంఛీయం, అవసరమైందనీ దీని వల్ల ఎటువంటి ప్రయోజనంలేదని వీరి భావన సమాజ ప్రగతికి ఇది గొప్ప అవరోధమని, సమాజ జీవనాన్ని దయనీయమైన స్థితికి దిగజార్చుతుందని భావిస్తున్నారు. అన్యాయం, అసమానత్వాన్ని కాపాడే స్వభావం గల రాజ్యాం అన్ని రకాల చెడులకు అవకాశమిస్తూందంటారు. స్వభావికంగా మంచివారైనా ప్రజలు రాజ్యాధికారం వల్ల తమ మంచితనాన్ని కోల్పోతారంటుంది. ప్రజలు నిష్కల్మషత్వాన్ని కోల్పోయి అసంతోషం పాలవుతారు. రాజ్యం వ్యక్తుల స్థితిని దిగజార్చి నేరస్తులవటానికి దోహదం చేసి, తదుపరి వారిని పలురకాలుగా శిక్షిస్తూ తన అధికారాన్ని చెలాయిస్తుంది అని అరాజకవాదుల వాదన రాజ్యాపకరణమైన చట్టం చెడుకు ప్రతీక అని విధిలేక రాజ్యాధికారానికి వెరచి తమకు ఇష్టం లేకపోయిన చట్టానికి విధేయతా చూపెడతారని అరాజక వాదం చెబుతుంది.

భయం, బహిష్కరణ , నిర్బందం, అహంకారం వంటి అవగుణాలపైన ఆధారపడిందే రాజ్యాధికారం. మనిషిలోని మంచితనాన్ని పునరుజ్జీవింపజేయాలంటే రాజ్యం అంతరించాలంటారు. అరాచకవాదులు, సహకార ప్రాతిపదికపై పనిచేసే ఐచ్ఛిక సంస్థలపై ఆధారపడి పని చేసే సహాకార జీవన విధానానికి అంకుర్పాణ జరగాలని వీరు వాంఛిస్తారు. అరాజక వాద సమాజమనేదీ రాజ్యరహిత, వర్గరహిత వివాదరహితంగా ఉంటుంది. రాజ్యమంటే అధికారమని, అధికారం తప్పక అవినీతికి తావిస్తుందని అరాచకవాదులు నొక్కి చెబుతారు. మానవుని స్వార్థపరునిగా , అహంకారంతో , అణచివేతదారునిగా మార్చి తన స్వలాభాం కోసం ఎల్లవేళల ప్రయత్నించే స్థితిని, దిగజర్చుతుందంటారు. రాజ్యం ఏ ఉపయోగకరమైన పనిచేయటంలేదు. అది లేకూండా కూడా మానవుడు జీవించగలడంటారు. అరాచకవాదు.

### 10.3.2 పెట్టుబడిదారీ విధానం, ప్రైవేటు ఆస్తి పట్ల వ్యతిరేకత :

అరాచకవాదం పెట్టుబడి దారి విధానాన్ని , దాని నీడలో అభివృద్ధి చెందే ప్రైవేటు ఆస్తి వ్యవస్థలను ఖండిస్తుంది. పనిచేసేవారు పతనావ్యవస్థ, అనుభవించడం, పనిచేయకుండా ఇతరుల శ్రమదోపిడిపై ఆధారపడి జీవిస్తూ ఆనందాన్ని అనుభవించటాన్ని వీలైన చెడు వ్యవస్థను పెట్టుబడిదారీ నెలకొల్పుతుందని వీరు పేర్కొంటున్నారు. అసంఖ్యాక ప్రజలు కడు పేదరికాన్ని, కొద్దిమంది భోగలాల సత్వాలకు నిలయమైన జీవితాలు గడపటానికి అవకాశమివ్వడమే కాక, దుబారా, అవినీతి, దుర్వినియోగం, నిరుద్యోగం మొదలైనవి సమస్యల ఆవిర్భావానికి పెట్టుబడిదారి విధానం దారితీస్తుందని వివరిస్తున్నారు. అందుచేత రాజ్యంతో పాటు పెట్టుబడిదారి విధానాన్ని కూడా నాశనమొనర్చాలని వాదిస్తున్నారు. పెట్టుబడి దారీ విధానాన్ని కూటిక వేళ్లతో పెకిలించి వేయాలిని అరాచక వాదం కోరుకోరుతుంది. తత్ఫలితంగా ప్రైవేటు ఆస్తి దానవంతట అదే రద్దువుదుందని, ప్రైవేటు ఆస్తిపై హక్కు అనేది వ్యక్తులకు బదులుగా స్వేచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో ఉండాలని పేర్కొటుంది. ప్రైవేటు ఆస్తి దోపిడీల ఫలితమైందని "క్రోపాట్కిన్" పేర్కొన్నాడు. అరాచక

వాదులు ప్రైవేటు ఆస్తిని , వేతన విధానాన్ని ఖండిస్తుంది. ఇది పెట్టుబడిదారీ విధానంలో అభివృద్ధి చెంది, ప్రజలను అనే బాధలకు గురిచేస్తున్నది. అందుచేత పెట్టుబడిదారీ విధానాన్ని కూకటి వేళ్లతో పెకిలించి నామరూపాలు లేకుండా చేయాలని అరాచక వాదం పేర్కొనంటుంది. పెట్టుబడిదారీ విధానం పతనంలో ప్రైవేటు ఆస్తి వ్యవస్థ అంతరించిపోతుందని వివరిస్తున్నది. వ్యక్తులకు బదులుగా ఆస్తిపై హక్కు అనేది స్వచ్ఛంద సామాజిక సంస్థలచేతిలో ఉండాలని సూచిస్తున్నది. రాజ్యం దాంతోపాటు పెట్టుబడి దారీ విధానాన్ని నాశనం చేయాలనీ ఈ సిద్ధాంతం ఉద్దేశిస్తున్నది. పెట్టుబడి విధానం అసంఖ్యాక ప్రజలు కడు పేదరికాన్ని బహుకొద్దిమంది మాత్రమే భోగలాలసత్వాలకు నిలయమైన జీవితం గడపటానికి అవకాశమివ్వడమే కాక, ఈ క్రింది దుర్వినియోగం, దుబారా, అనైతికత, అసమర్ధత నిరుద్యోగులు, ఇత్యాది సమస్యల ఆవిర్భావానికి తోవిస్తుంది కూడా వీరు పేర్కొంటున్నారు. పని చేస్తూ పస్తులుండటం పని చేయకుండా ఇతరుల శ్రమను దోపిడి చేస్తూపంచభక్ష్య పరమాన్నలు (భోజనం) భుజించటానికి పెట్టుబడి దారీ విధానంలో అవకాశం ఉందని అటువంటి నిర్హేతక వ్యవస్థను నిర్మూలించటానికి అత్యుత్తమని అరాచక వాదం ప్రతి పాదిస్తున్నది.

### 10.3.3 మతం, చర్చిపట్ల వ్యతిరేకత :

ఆరచక వాదులు చర్చి మతాన్ని ఖండిస్తూ రాజ్యం పెట్టుబడి దారీ విధానాలతో కలసి మతం పనిచేస్తుంది. తమను అన్యాయాలకు, అక్రమాలకు గురిచేస్తు తమ బాధాలకు కరణభూతమైన సమాజ *వ్యవస్థతో సరిపెట్టుకోమని మతం భోధిస్తూ తమధర్మానికి తాము భాధ్యాలనే నిర్హేతుక వాదాన్ని* మతం సమర్థిస్తుందని అరాచక వాదం వివరిస్తున్నది. కాబట్టి మతం అనేది సమాజ ప్రగతికి అవరోధంగా పనిచేసే ఒక తిరోగమన శక్తి అంటారు. అరాచక వాదులు. అందుచేత చర్చి, వాటి మిత్రులైన రాజ్యం, ప్రైవేటు ఆస్తులతో సహా సమూలంగా నాశనం చేయాలని ఈ సిద్ధాంతం ప్రతిపాదిస్తుంది. ఆర్థిక, రాజకీయ ఏర్పాట్లోతో అనేక భాదలకు గురి అవుతున్న ప్రజలు అజ్ఞానం, అమాయకత్వం, అనాగరికత, భయభక్తి మూఢాచారాలు నిలయమైన సమాజ యధాతధి స్థితిని కొనసాగించటానికి మతం ఏకైన లక్ష్యంగా పెట్టుకొని ప్రయత్నిస్తుందని క్రోపాట్కిన్ పేర్కొన్నాడు.

### 10.3.4 స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, అధికార కేంద్రీకరణకు నిలయమైన సమాజ నిర్మాణం :

రాజ్యాధికారం, భయం, బహిష్కరణ, నిర్భంధం అహంకాలపై ఆధారపడి మంచి వారిని చెడుగా మారుస్తుదని అరాచక వాదం భావిస్తుంది. అందువల్ల రాజ్యం అనేది ఒక శాపమంటారు. స్వేచ్ఛ, సౌబ్రాత్రుత్వం పరస్పర సహకార నియమైన అరాచక సమాజ స్థాపనలోని ఈ సమస్యను, పరిష్కారముందని వారు విశదీకరిస్తూన్నారు. అరాచక వాదులు వ్యక్తి హోదా గౌరవంపై ఎక్కువ గౌరవముంచుతారు. రాజ్యాధికారం నుంచి విముక్తి చెందిన వ్యక్తి ఐచ్ఛిక, సమూహంలో సభ్యుడుగా ఎటువంటి అరమిరికలు లేకుండా హృదయపూర్వకంగా పని చేస్తాడని అరాచక వాదులు తలుస్తున్నారు. వివిధ ఉత్పత్తి కార్యకలాపాల నిర్వహణకు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంఘాలు నిర్వహిస్తాయి. ఒక వేళ ప్రజలకు గృహవసతి అవసరం

ఉన్నట్లు అయితే గృహ నిర్మాణ కార్య క్రమంలో అనుభవం ఉన్నవారంతా ఒక ఐచ్ఛికంగా ఏర్పడ్డ సంఘాన్ని ఏర్పరచి అసమాజ అవసరాన్ని నెరవేర్చుకుంటారు. అదే విధంగా భోధనా వ్యాసంగంలో అభిరుచిగల వారంతా ఒక సమూహంగా ఏర్పడి విదార్జనాభిలోషులైన వారికి బోధిస్తారు. ఈ సంఘాలన్నీ తమ అధికారాలు తామే ఎన్నుకొని తమ విధానాలను తామే నిర్ణయించుకుంటారు. ఐచ్ఛిక ప్రాతిపదికతో ఒకరితో ఒకరు సహరించుకోంటారు. వీరు ఐచ్ఛికంగా ఏర్పడ్డ వారు కావున పరస్పర సహాకారంతో సమర్ధవంతంగా తమ విధులను నిర్వహిస్తారని భావిచవచ్చు. ప్రతి వ్యక్తి తమ ఇష్టం వచ్చిన సమూహంలా ఉండవచ్చు అవసరమనుకుంటే దాని వదిలి వేరోక సంఘంలో చేరే వ్యక్తి స్వేచ్ఛ అతనికి ఉంటుంది. ఒక వేళ ఈ సంఘాల మధ్య ఏమైనా వివాదాలున్నట్లైతే ఐచ్ఛిక ప్రాతి పదికపైన ఏర్పరచిన మధ్య వర్తిత్వ న్యాయస్థానాలకు నివేదించడం ద్వారా పరిష్కరించుకుంటారు. ఏవిధమైన వ్యవస్థలో ఎవరు పని లేకూండా సోమరులుగా ఉండటం గాని, మరోకరు నిరంతరం పని చేయటం గాని జరుగదు, ఎక్కడా నిర్భంధం ఉండదు. కాని ప్రతి చోట ఒక క్రమం ఉంటుంది. పరస్పర సహాకర, సమన్వయాలకు నిలమైన అతి సుందమైన సమాజ నిర్మాణాన్ని అరాచక వాదులు వర్ణించారు.

ధనిక, పేద తాతమ్యాలకు తావుండని వివాదాలకు వీల్లేని రాజ్య అవసరం లేని ఐచ్ఛకతకు ఆలవాలమైన సమాజ స్థాపనయే అరాజకవాదుల లక్ష్యం ప్రజల బాధలను మరితం అధికం చేయటం తప్ప రాజ్యం చేసిన మేలేమి లేదంటారు. రాజ్యం నిర్వహించే అన్ని విధులను అంతకంటే సమర్ధవంతంగా ఐచ్ఛిక సంస్థలు నిర్వహించగలవంటారు. అరాచక వాదులు, రాజ్యం నిర్వహిస్తున్న రక్షణ విద్యాపరమైన బాధ్యతలను ఐచ్ఛిక సంఘాలు నిర్వహిచగలుగుతాయని వీరు పేర్కొంటారు. రాజ్యమనేది అనివార్యమైనట్లు వ్యవస్థ కాదని, అవసరమనుకుంటే అంతమొందించుకోవచ్చనే వీరి భావన. అరాచక వాదమంటే అస్తవ్యస్థత అరాచకం మాత్రమే కాదని గుర్తించుకోవాలి. ఇది రాజ్యం, దానిచే పరిరక్షిత మౌతున్న సామాజిక సంబంధం పట్ల మాత్రమే వ్యతిరేకతను వ్యక్తపరుస్తున్నది.

### 10.3.5 ప్రజా ప్రాతి నిధ్య వ్యవస్థలో అపనమ్మకము :

అరాచకవాదులకు ప్రజాస్వామ్యంలోనూ, ప్రజాప్రతినిధ్య సంస్థలలోను విశ్వాసం లేదు. ఈ సంస్థలు తమ విధులను సరిగా నిర్వర్తించవనీ, ప్రధాన సిద్దాంతాలైన స్వేచ్ఛ, సమానత్వము , న్యాయాల వికాసానికి తోడ్పడవనీ వారి విమర్శ. రాజ్యపాలన చేసేవారికి శక్తి సామర్ధ్యాలు వుండవని, ఇవి కాలవారికి రాజకీయాధికారం లభించదని వీరి వాదన. పాలకులు వారి వర్గపు సంక్షేమానికే కృషి చేస్తారు. తప్ప సామాన్య ప్రజానీకపు సంక్షేమం పట్టించేకోరు. ప్రజలకు న్యాయం చేకూరని ఈ సంస్థల ప్రయోజనం ఏమిటని ప్రశ్న.

### 10.4 అరాచక వాదం - విమర్శనాత్మక పరిశీలన :

రాజ్యం , ప్రభుత్వం నిర్భంధ అధికార అవసరంలేనటువంటి శాంతి, స్నేహం ప్రేమ అభిమానాలకు నిలయమై ప్రజలందరు నివసిస్తూ, ప్రతి ఒక్కరు తమ కిష్టమైన విధులను హృదయపూర్వకంగా నిర్వహిచండం

వల్ల అత్యుత్తమ స్వేచ్ఛ, సమాజం ఏర్పడుతుందని అరాచకవాదుల భావన. ఇది అత్యంత రమ్యంగా ఉందనడంలో సందేహం లేదు. అందువల్ల కొందరేమంటారంటే ఇది ప్రయత్నించి సాధించగల ఆశయమంటే, మరికొందరు ఇది ఆచరణ సాధ్యం కానటువంటి భావన అని పేర్కొంటూ తిరస్కరిస్తున్నారు. వీరు వహించిన సమాజం ప్రజలందరూ భగవత్సరుపులైతే తప్ప, ఈర్ష్య, అసూయ, ద్వేషం , కుట్ర, కుతంత్రాలతో కూడిన మానవ మాత్రులకు పనికిరాదని భావన కూడా ఉంది.

**10.5 లోపాలు :** అరాచవాద సిద్ధాంతంలో ప్రధానంగా ఈ క్రింది పేర్కొన్న లోపాలున్నాయని విమర్శకుల భావన.

**10.5.1నైతిక విలువల పతనానికి రాజ్యం బాధ్యురాలు కాదు :**

అరాచక వాదులు రాజాన్ని రద్దు చేయాంటారు. కాని ఇదిసాధనం కాదు. వాంఛనీయం కూడా కాదు. నైతిక విలువలు, మానవుల పతనానికి రాజ్యమే భాధ్యురాలనే భావన సరైందికాదని విమర్శకుల భావన. కాని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రాజ్యాల చరిత్ర రాజ్యమనేది అత్యావశ్యకమైన వ్యవస్థ అని, మానవ నైతిక ప్రగతికి రాజ్యం ఎంతగానో తోడ్పడుతుందని వీరు పేర్కొనంటున్నారు. మానవుని ప్రాధమిక అవసరాలు తీర్చటం ఉద్దేశించిన రాజ్యం, మానవునికి ఉత్తమ జీవితాన్ని అందించే ప్రయత్నంలో ఇంకా కొనసాగుతుందనే అరిస్టాటిల్ మహాశముని అభిప్రాయం ఈ సందర్భంలో గమనార్హమైంది. అరాచక వాదులు ఐచ్ఛిక సంస్థలు సహాకర ప్రాతిపదికపై పనిచేయాలని వాంఛిస్తారు. అధికారమనేది అవసరం లేనటువంటి సమాజస్థాపన అనే అధికారమనేది మరొ రూపంలో ప్రత్యక్షమౌతుంది.

**10.5.2 రాజ్యాధికారం స్వేచ్ఛకు ప్రతిబంధకం కాదు :**

స్వేచ్ఛ, అధికారమనేది పరస్పర వ్యతిరేకమైనవనీ అరాజకవాదుల వాదన ఇది ఆమోదయోగ్యమైందని విమర్శకుల భావన. వీరు యదార్థంగా నిజమైన అధికరమునేది వ్యక్తి స్వేచ్ఛను హరించకపోగా దానిని గట్టి పరిరక్షణగా పని చేస్తుందంటారు. ఒక వేళ రాజ్యం రద్ధైనట్లైతే అస్తవ్యస్తత అరాజకం చోటు చేసుకుంటాయంటారు. అటువంటి పరిస్థితిల్లో ప్రగతి పూజ్యమవటంతోపాటు రాజ్య వ్యవస్థ కింద ఇంతకు ముందు వ్యక్తి అనుభవించిన స్వేచ్ఛ కూడా అంతర్ధానమవుతుందని విమర్శకులు వాదిస్తున్నారు. వ్యక్తి ప్రగతికి సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నాయి. అందువల్ల అన్ని రాజ్యాల్లో స్వేచ్ఛ ప్రమాదం పాలవుతుందనే భావన సరైందికాదు. అంతేగాక రాజ్యం పేదరికాన్ని అసంతోషాన్ని అభివృద్ధి చేస్తుందనటం కూడా సబబైందికాదు. రాజ్యం ప్రజలకు ఎంతో సేవలు, ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందుతున్నారు అనడంలో సందేహంలేదు.

**10.5.3 అరాచక వాదులు ఆశయ సాధన అసంభవమే :**

అరాచక వాదులు సృష్టించ దలచిన ప్రజలకు బాధా, దోపిడి , నిర్బంధ అనే ఎలా ఆకాంక్షలు ఉండకూడదని, రాజ్య రహిత, వర్గరహిత, మతరహిత సమాజంలో ప్రజలెల్లరు సుఖంగా ఉంటారు.

### 10.5.4 రుగ్మత కంటే నివారణే ప్రమాధకరనమైంది :

శ్రామిక సంఘ వాదులు, శున్యవాదులు , కమూనష్టుల వలె తమ ధ్యేయ సాఫల్యత కొరకు అరాచక వాదులు హింస, అసూయ, సంకుచితత్వం మొదలైన పద్ధతులపై ఆధారడతారు. హత్యలు, తిరుగబాట్లు అంతమొందించడం అనే సాధనాల ద్వారా అరాచక వాదుల ప్రేమ, సహాయం, సహకాలకు నిలయమైన సమాజాన్ని స్థాపించటానికి ప్రయత్నిస్తారు. అరాచక వాదులు చూపిచే ఔషదం, రుగ్మత కంటే ప్రమాధరకరమైందని కూడా పేర్కొటం జరుగుతుంది.

### 10.5.5 మానవ స్వభాంపై అమిత నమ్మకం :

అరాచక వాదుల మానవ స్వభావంపై ఎనలేని విశ్వాసముంచుతున్నారు. రాజ్యం లేకపోతే ప్రజలు పరస్పర స్నేహ సహాకారాల్లో నివసిస్తారనేది నమ్మదగిందిగా లేదని విమర్శకుల అభిప్రాయం. ఇది నిజమైనట్లైతే రాజ్యం అవసరం అసలే లేకుండేది. రాజ్య ఆవిర్భావ అనంతరమే ప్రజలంతా శాంతి సౌభాగ్యాలతో జీవించారనే ఒక సత్యమే అరాచక వాద సిద్ధాంతం నిరుపయోగతను నిరూపించటానికి చాలని విమర్శకుల వాదన.

### 10.5.6 ఊహాత్మక లేక కాల్పనిక భావన మాత్రమే :

ప్రపంచలో ఎక్కడ కూడా అమలుకు నోచుకోని అత్యంత ఉదాత్తమైన ఆశయాలను అరాచక వాదులు ప్రతిపాదిస్తున్నారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు అరాచక వాదులు ఉండాలనే ఆశించే పరిస్థితులను హస్తియశకాంతరం తేడా ఉందని, అందువల్ల వారి భావనలన్నీ కాల్పనికమైనవేనని, ఒక వేళ నిజమైతే ఆత్యంత అవాంచనీయమైన సమాజం ఏర్పడటానికి దోహద పడతాయని ఆశించటం మాత్రమే మిగిలి ఉందని విమర్శకుల అభిప్రాయం.

## 10.6 సమీక్ష:

అరాచకవాద తత్వాన్ని నిష్పాక్షికంగా సమీక్షిస్తే దానిలో వున్న మంచి, చేడు తెలుస్తుంది. మితిమీరిన రాజ్యాధికారం మానవ స్వేచ్ఛను హరిస్తుంది. రాజ్యంలో అధికార వర్గాలు, మత సంస్థలు ఆస్తిపరులు సామాన్య ప్రజలను ఎలా పీడిస్తారో వివరించబడింది.

అరాచక వాదం ఆదర్శ ప్రాయమైనప్పటికి అందులో అనేక లోపాలున్నాయి. రాజ్యాన్ని ఒక నియంతృత్వ సంస్థగా చూపించారు కాని సామాజిక, ఆర్థిక మార్పులకు రాజ్యం ఏవిధమైన సాధనంగా ఉపయోగపడుతుందో వివరింపలేదు. రాజ్యము, ప్రభుత్వము చేసే నిబంధనలు లేకుండా వుండే విశృంఖల స్వేచ్ఛ పెడదాని త్రోక్కుతుంది. ఆ విధంగా అరాచక వాదం ఊహకు అందని భావంగానే మిగిలిపోతుంది. అరాచక వాదన సహజ భావన స్పష్టంగా లేదని చెప్పాలి. వాలంటరీ సంస్థల పాత్రలో అధికమైన ఆశలు పెట్టుకొనటం అవాస్తవికం. ఈ సంస్థల క్రమబద్ధమైన రాజకీయ సంస్థలకు ప్రత్యామ్నాయం కాజాలవు.

అరాచక వాదులు చేసిన సూచనలు మేలు కంటే కీడు ఎక్కువ చేస్తాయి. వారు సూచించిన విధానాలు, వ్యూహాలు అహింస, సామరస్యము, మానవశాంతికి అవరోధాలుగానే ఉన్నాయి. విప్లవాత్మకమైన మార్పు తేవాలన్న విధానం కూడా ఆచరణలో సాధ్యాంకాలేదు.

మానవ స్వభావం సహజంగా మంచిది. కాని తన జీవితంలో ఉండే ఆర్థిక, సాంఘిక పరిసరాలు బట్టి మానవ స్వభావం ఒకేరకంగా ఉండదు.

**చదవలసిన గ్రంథాలు :**


| | | | |
|---|---|---|---|
| 1. | J.Salwyn Schapiro | : | Liberalism its Meaning and History |
| 2. | Mul ford Q. Sibley | : | Politial Ideas and Ideologies |
| 3. | George H. Sabine | : | A History of Political Theory |
| 4. | R.P. Sharma | : | Modern Western political Thought (from Hobbes to the present day) |
| 5. | W. Ebenstein | : | Modern Political Thought |
| 6. | M. Freeden | : | The Liberalism an Ideology of social reforms |
| 7. | L.T. Hobhouse | : | Liberalism |
| 9. | H.J. Laski | : | The Rise of European Liberalism |
| 9. | Lawremce C. Wanlass | : | Genttlle's History of Political Thought |
| 10. | M.P. Jan | : | Political Theory, Liberal Marxian |
| 11. | అండ్రూ హేకర్ | : | పొలిటికల్ థీయరీ |
| 12. | సబైన్ | : | పొలిటికల్ థీయరీ |
| 13. | సుదీప్తోకవిరాట్ | : | మాన్ ఇన్ పొలిటికల్‌థీయరీ |
| 14. | సి.యల్.వేపర్ | : | పొలిటికల్ థాట్ |


**ప్రశ్నలు :**

(1) అరాచక వాదంలో ప్రధాన భావాలు లేవి? వారు ఆశించిన రాజ్య రహిత, వర్గరహిత సమాజస్థాపన సాధ్యమా?

(2) ఆరాచక అనగానేమి? విమర్శనాత్మకంగా వివరించండి?

(3) "సామాజిక ఆర్థిక మార్పులను సాధించుటలో రాజ్యం ఒక సాధము" చర్చించుము.


రచయిత

డా॥. అనగాని హరికృష్ణ

# పాఠం - 11

## సామ్యవాదం

11.0 సామ్యవాదం

11.1 కాల్పానిక లేక ఊహాత్మక సామ్యవాదం

11.2 శాస్త్రీయ సామ్యావాదం

11.3 నిర్వచనాలు

11.4 సామ్యవాద ముఖ్య లక్షణాలు

11.4.1. వ్యక్తి ప్రయోజనాలు, సమాజ ప్రయోజనాలు

11.4.2. పెట్టుబడి దారీ విధానాన్ని వ్యతిరేకిస్తుంది

11.5 సామ్యవాధం - విమర్శనాత్మక పరిశీలన

11.6 సామ్యవాద ప్రాముఖ్యం

11.7 చదువదగిన పుస్తకాలు

11.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

### 11.0 సామ్యవాదం

వ్యక్తి శ్రేయోవాద సిద్ధాంతాన్ని వ్యతిరేకించే సిద్ధాంతాల్లో సామ్యవాదం అతిముఖ్యమైంది. పెట్టుబడిదారీ విధానాన్ని సామ్యవాదం అతి ప్రధాన శత్రువుగా భావిస్తుంది. ఉత్పత్తి సాధనాలు పంపకమనేది ప్రధానంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండ వ్యక్తి సమాజ శ్రేయస్సుకు కృషి చేయడాన్ని సామ్యవాదం అబిలషిస్తుంది. సామ్యవాద సిద్ధాంతాన్ని సమర్ధించేవారు అనియంత్రి త పెట్టుబడి దారీ విధానంలో కంటే, రాజ్య నియంత్రణ వల్లనే వ్యక్తి స్వేచ్చా స్వాతంత్ర్యాలకు భద్రత సమకూర్చవచ్చు అంటా రు. రాజ్యాధికార పరిధిని విస్తృత పరచడం ద్వారా అర్ధిక కార్యకలాపాలు అన్నింటిని రాజ్య నియంత్రణ పరిధిలోకి తేవాలంటా రు సామ్యవాద సిద్ధాంత సమర్థకులు.

లేసాఫేర్ విధానం లేదా జోక్యరహిత విధానమనేది అనేక పారిశ్రామిక దేశాల్లో కార్మికులను ఇతోధిక బాధలకు గురిచే సింది. లేసాఫేర్ సిద్ధాంతకర్తలు పెట్టుబడిదారీ విధానం సృష్టించిన అనేక సంక్లిష్టమైన ఆర్ధిక సమస్యలను వ్యక్తి శ్రేయోవాదం ప రిష్కరింపజాలదని తెలుసుకున్నారు. పారిశ్రామికీకరణ చెందిన సమాజం సృష్టించిన అనేక సవాళ్లను వ్యక్తి శ్రేయోవాదర ఎదు ర్కోలేక పోయింది. దీంతోపాటు పారిశ్రామిక రంగంలో అనేక మార్పులు తెచ్చి ఉత్పత్తి స్వభావాన్నే మార్చివేసింది. ఫలితంగా ఆర్థికాభివృద్ధి ఊపందుకుంది. అయితే ఇది సాంఘిక, ఆర్ధిక రంగాల్లో అనేక నూతన సమస్యల ఆవిర్భావానికి తావిచ్చింది. స్వేచ్ఛాయుత పోటీ ఏకస్వామ్యాల ఏర్పాటుకు దారితీసింది. ఈ ఏకస్వామ్యాల పోటీని ఎదుర్కోడం చిన్నతరహా ఉత్పత్తిదారుల కు విషమ సమస్యగా పరిణమించింది. వినియోగదారుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించి ఏకస్వామ్యాల ఇతోధికంగా ధర లను పెంచివేశాయి. పారిశ్రామిక విధానం వల్ల జరిగే ఉత్పత్తులవల్ల ధనికుడు మరింత ధనికుడైతే, పేదవాడు మరింత పేదవా డైనాడు. శ్రామికుల పరిస్థితులు దుర్భరమయ్యాయి. కల్తీలేని పెట్టుబడిదారీ విధానం, సామాజిక శ్రేయస్సుకు గొడ్డలిపెట్టుగా త య్యారైంది.'' అత్యధిక లాభాలను ఆర్జించాలనే పెట్టుబడిదారుల ఆశల బలిపీఠంపై, సమాజ శ్రేయస్సు సాధన లక్ష్యం బలిపశు

వుగా మారింది". ప్రణాళికరహితమైన ఉత్పత్తి విధానం అనేకసార్లు ఆదాయ ఉద్యోగితా స్థాయిలో పెనుమార్పులకు అవకాశమిచ్చింది. సంపద పంపకంలో నానాటికి పెరుగుతున్న తారతమ్యాలు సమాజంలో ఉద్రిక్తతలకు కారణం అయ్యాయి. పరిశ్రమలన్ని పెద్ద పట్టణాల్లో కేంద్రీకృతమవడంవల్ల ఉపాధినేతలమంటూ ప్రజలు గ్రామాల నుంచి పట్టణాలకు తరలి వచ్చారు. వీరందరూ సరైన వసతలు లేని మురికి వాడల్లో నివసించాల్సి వచ్చింది. దీనివల్ల అంటువ్యాదులు, ఆకలి బాధలు, అనైతిక ప్రవర్తనల వంటి సమస్యలు ఉద్భవించాయి.

ఇటువంటి దయనీయమైన పరుస్థితుల్లో జీవిస్తూ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు తమ కష్టసుఖాలను చెప్పుకోనారంభించారు. దీనివల్ల వారిలో ఐక్యత పెరుగుదలకు దారితీసి కార్మిక సంఘాలు ఏర్పాటు అయ్యాయి. కాని ఆదిలోనే కార్మిక సంఘాలు యజమానుల నిరాదరణను, అణచివేతను చవిచూడాల్సి వచ్చింది. యజమని, కార్మిక సంబంధాల్లో పొరపొచ్చలు చోటు చేసుకున్నాయి. ఫలితంగా అనేక దేశాల్లో కార్మిక వ్యతిరేక చట్టాలు ఆమోదించటం జరిగింది. ఈ రకమైన కార్మిక వ్యతిరేక విధానాలు, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ధోరణులు, ఆర్థిక సంక్షోభాల ప్రభావ ఫలితంగా సామ్యవాదం ఆవిర్భవించింది. సామ్యవాదం ఆధునిక కాలంలో ఆవిర్భవించిన భావం కాదు. అతిప్రాచీన కాలంలో మనకు సామ్యవాద జాడలు కన్పిస్తాయి. కాకపోతే ఈ సిద్ధాంతం 19వ శతాబ్దంలో బహుళ ప్రచారంలోకి వచ్చిందనవచ్చు.

సోషలిజం అనే పదం సోషియస్ అనే పదం నుంచి ఆవిర్భవించింది. సోషియస్ అంటే సమాజం అని అర్థం. సోషలిజం అంటే సమాజానికి సంబంధించింది లేక సామాజిక వ్యవస్థ అని ఆర్థం. మొట్టమొదట ఈ పదాన్ని పూర్ మాన్స్ గార్డియన్ అనే పత్రికలో ఉపయోగించారు.

**11.1 కాల్పా**

దూర విద్య కేంద్రం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

సామ్యవాద జాడలు అతి ప్రాచీన కాలంలోనే మనకు గోచరిస్తున్నందున సామ్యవాద పరిణామాన్ని సంక్షిప్తంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైన ఉంది. సామ్యవాద జాడలు మనకు గ్రీకు తత్వవేత్తల రచనల్లో దర్శనమిస్తాయి. ప్లేటో తాను రచించిన రిపబ్లిక్ అనే గ్రథంలో కమ్యూనిజాన్ని గురించి వివరించాడు. పాలక వర్గం వారికి సొంత ఆస్తి అక్కరలేదని ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకొని పాలించాలని పేర్కోన్నాడు. ఆర్థిక, రాజకీయాధికారాలు రెండు ఒకేచోట కేంద్రీకృతం కాకుండా చూశాడు. ఇతడు వివరించిన కమ్యునిజం కేవలం పాలక వర్గానికే వర్తిస్తుంది. తప్ప మొత్తం సమాజానికి వర్తించదు. ఇతడు వివరించిన కమ్యూనిజంలో రెండు ముఖ్యాంశాలున్నాయి. ఒకటి ఆస్తుల విషయంలో కమ్యూనిజం. మరోకటి బాధ్యతల విషయంలో కమ్యూనిజం కాని ఇవి ఆచరణ సాధ్యం కానందున ప్లేటో మొట్టమొదటి కాల్పనిక సామ్యవాదిగా పేర్కోవచ్చు. ప్లేటో బోధించిన విధానాలను బట్టి అతనిని సామ్యవాద సిద్ధాంత ఆద్యుడనవచ్చు. దీని తరవాత సామ్యవాద భావనల జాడలు మనకు ఓల్డ్ టెస్టమెంట్‌లోగో చరిస్తాయి. శ్రామికుల, బలహీనుల, స్త్రీల ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పిన మొదటి గ్రంధంగా దీన్ని పేర్కొనవచ్చు. ప్రాచీన క్రైస్తువుల ఆలోచనల్లో నీది నాది అనే భావనకు తావు లేదని చెప్పవచ్చు.

ప్లేటో తరవాత సామ్యవాదాన్ని గూర్చి ఆలోచించిన విరిలో థామస్ మోర్ ముఖ్యుడు. తాను రాసిన యుటోపియా అనే గ్రథంలో ధనిక, పేద తారతమ్యాన్ని, ప్రైవేట్ ఆస్తిని తీవ్రంగా దుయ్యబట్టాడు. సమాజంలో అన్ని అనర్థాలకు, అసమానతలకు ప్రైవేటు ఆస్తియే మూలమని పేర్కొన్నాడు రాజ్యాధ్వర్యంలోనే ఉత్పత్తి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించాడు.

19వ శతాబ్ద ప్రారంభంలో అనేకమంది తాత్వికులు సామ్యవాద సిద్ధాంత ప్రగతికి దోహదం చేశారు. వారిలో రాబర్ట్ ఓవెన్, సెయింట్ సైమన్ శిశిమాండీ, చార్లస్ పోరియర్‌లు పేర్కోదగ్గవారు. వీరి భావాలన్ని ఊహాత్మకమైనవని, ఆదర్శప్రాయమైన

వనీ, అందుచేత ఆచరణ సాధ్యంకాదని అనేకమంది పేర్కొన్నారు. కాల్పనిక సామ్యవాదం ఒక్క కార్మికుల శ్రేయస్సు మాత్రమే కాక, ఎల్లజనుల శ్రేయస్సును కాంక్షిస్తుంది. విప్లవాత్మక పద్ధతులకు బదులుగా పరిణామాత్మక పద్దతులనే చేపట్టాలని భావిస్తు ంది.

రాబర్ట్ ఓవెన్ ఒక ఫాక్టరీ యజమాని న్యూలానార్క్ మిల్లుల యజమానిగా కార్మికుల సమస్యల పట్ల మానవతా దృక్ప థాన్ని అవలంబించాడు. పెట్టుబడిదారీ విధానాన్ని మానవతా లక్ష్యాలను సమన్వితం చేయడానికి కృషి చేశాడు. లాభార్జన ధ్యే యంతో ఆయన కార్మికులను పిల్చి పిప్పి చేయలేదు. కార్మికులకు హేతుబద్దరీతిలో వేతానాలను చెల్లించినప్పటికీ తనకు లాభ ాలు సంక్రమించాయని తెల్పాడు. యజమానులకు, కార్మికులకు మధ్య సహకార సామరస్యాలను పెంపొందించడానికి విశేష మైన కృషిచేశాడు. జీవనభృతి సముపార్జనకై కార్మికులు దినమంతా విరామం లేకుండా పనిచేయాల్సి వచ్చేది. బాల కార్మికుల శ్రమ దోపిడికి గురయ్యేది. కార్మికులకు న్యాయం కల్పించి వారి నైతిక, భౌతిక ప్రగతికి కృషి చేయాలని దీక్షబూనాడు. బర్ట్ ఓ వెన్ కృషి ఫలితంగా పని గంటల తగ్గింపు, బాల కార్మికులచే పనిచేయించటం వంటి రుగ్మతలను అరికట్టాడు. పోటికి బదులు గా సహకార ప్రాతిపదికగా యజమాని కార్మిక సబంధాలు ఉండాలని, తద్వార తాను ఒక నూతన సాంఘిక, ఆర్థిక వ్యవస్థ స్థాప నకై ఓవెన్ ప్రయత్నించాడు. ఉత్తర అమెరికాలోని ఇండియానాలో న్యూహార్మొని అనే సహకార ప్రాతిపదికపై పనిజేసే కాలనీని స్థాపించాడు. కాని సహకారానికి నిలయమైన నూతన సమాజ నిర్మాణ యత్నంలో ఓవెన్ విఫలుడయ్యాడు. కాని 19వ శతాబ్ద సామ్యవాద తత్వానికి విలువైన కానుకనందించిన వ్యక్తిగా చరిత్రలో ఓవన్ స్థిరస్థాయిగా నిలిచాడనటంలో అతిశయోక్తి లేదు.

రాబర్ట్ ఓవెన్ ఇంగ్లాండులో సామ్యవాదాన్ని ప్రవేశపెట్టినపుడు ఫ్రాన్స్‌లో సెయింట్ సెమన్ భూస్వామ్య వ్యవస్థలోని లోపాలను విమర్శించాడు. ఈయన తాను రచించిన న్యూపిస్టియానిటీ అనే గ్రంథంలో బీదల సంక్షేమం పట్ల ఎక్కువ ఆసక్తి చూపాడు. సంఘం యావత్ బీదల నైతిక భౌతిక పరిస్థితుల అభివృద్ధి కోసం కృషి చేయాలని, తదనుగుణంగా సంఘాన్ని పునర్ వ్యవస్థీకరించాలని భావించాడు. సెయింట్ సైమన్ దుష్టమైన భాగస్వామ్య వ్యవస్థపై ధ్వజమెత్తాడు. మతాధిపతులు, భాస్వా ముల ప్రమేయం లేకుండా ఉత్పత్తి ప్రక్రియ నిర్వహించాలని వివరించాడు. భాస్వాములు మతాధికార వర్గాల వారు సమాజాని కి శత్రువులు మాత్రమే కాదని, పరాన్నభుక్కులని తీవ్రంగా విమర్శించాడు. అందుచేత ఈవర్గాల వారిని నిర్మూలించి కార్మిక నాయకులకే పరిశ్రమల నిర్వహణ బాధ్యతలను ఇవ్వాలని కోరాడు. శ్రామికులే పారిశ్రామిక నాయకులైతే స్వప్రయోజనం కోసం కాకుండా, సమాజ శ్రేయస్సును దృష్టి యందుంచుకొని పనిచేస్తారని పేర్కొన్నాడు. సామ్యవాద ఆలోచన విధానంపై కూ డా ప్రభావం చూపాయి. జర్మనీలో మార్క్స్, ఫ్రాన్స్‌లో ఆగస్టి కామ్టీ, లూయిస్ బ్లాంక్, ఇంగ్లాండ్‌లో జాన్ స్టూవర్ట్‌మిల్. ఈయన అలోచన ప్రభావానికి గురైన వారిలో ప్రముఖులనవచ్చు. సామ్యవాదం పట్ల సానుకూలత లేని అనేకులు సామ్యవాద భావాల ప్రభావానికి లోనైవారు. అందుచేత మార్క్స్ 19వ శతాబ్ద రాజనీతి తత్వ విధానంపై ఆదిలో ప్రభావాన్ని చూపింతిన వారిలో సెయింట్ సైమను ఒకరు అని పేర్కొన్నాడు.

సామ్యవాద ఆలోచనసంపదకు తనవంతు కానుకను అందించిన ప్రెంచి సామ్యవాదుల్లో చార్లెస్ పోరియర్ (1772 - 1837) ఒకరు. సమాజ సంతోషాన్ని పెంపొందించటానికి గాను 1620 మంది వ్యక్తులతో కూడిన స్వతంత్ర సమూహాలుగా సమా జాన్ని పునర్మవ్యవస్థీకరించాలని సూచించాడు. ఈ విధంగా వ్యవస్థీకృతమైన సభ్యులు ఎటువంటి నిర్భంధం లేకుండా తమకి ష్టమైన పనులను చేపట్టాలని తెలిపాడు. తద్వారా చేస్తున్న పనిలో ఆనందాన్ని అనుభవించాలే తప్ప లాభార్జన ధ్యేయంగా పనిని

చేయకూడాదని తెలిపాడు. చార్లెస్ పోరియర్ ఆలోచనలు ఆచరణ సాధ్యం కానప్పటికి, పారిశ్రామిక సమాజ సమస్యపట్ల అవగాహనను సృష్టించడం ద్వారా సామ్యవాద తత్వ ప్రగతి తోడ్పడిందనవచ్చు.

19వ శతాబ్దంలో ఆవిర్భవించిన క్రైస్తవ సోషలిజం, క్రైస్తవ సిద్ధాంతాలకు సామ్యవాద సూత్రాలకు మధ్య సమన్వయం సాధించే అవకాశముందని పేర్కొన్నది. క్రైస్తవ సుగుణాలైన ప్రేమ, సోదర భావం, దయ, దాక్షిణ్యాలను సామ్యవాద సిద్ధాంతంలో మేళవించి సమాజ ప్రగతికీ కృషిచేయవచ్చని ఇది భావిస్తున్నది. క్రైస్తవ సోషలుస్టుల్లో ఇంగ్లాడుకు చెందిన ప్రెడరిక్ డెనిసన్, చార్లెస్ కిన్స్లీ, మారిస్లు ఫ్రాన్స్‌కు చెందిన డిలామెనియాస్ మొదలైనవారు పేర్కోదగ్గవారు. వీరందరూ పేద ప్రజలను దురశ, పేరాశలకు లోనైన భాస్వాములు పారిశ్రామిక వేత్తల విషవలయం నుంచి కాపాడటానికి చర్చి ప్రయత్నించాలని కోరారు. క్రైస్తవ సామ్యవాదులు ఉత్పత్తి విషయంలో పోటి స్థానంలో సహకారాన్ని ప్రవేశపెట్టాలని కాంక్షించారు. సమాజంలో ధనిక, పేద తారతమ్యాలు తొలిగించడానికి రాజ్యం కృషి చేయాలని భావించారు. అంతేకాక శ్రామికుల్లో సహకార ఉద్యమం బలపడాలని, సహకార సంస్థలను పటిష్టం చేసి, శ్రామికులు దోపిడికి గురికాకుండా వారి సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఉన్నత ఆశయాలతో క్రైస్తవ సామ్యవాద ఉద్యమం ప్రారంభించినప్పటికీ, వారు తమ లక్ష్య సాధనలో అనుకున్నంత ప్రగతిని సాధించలేదు. వారు స్థాపించిన సహకార సంఘాలు, అనేక ఇతర వ్యవస్థలు ఎంతోకాలం కొనసాగలేవనేది గమనార్హమైన విషయం.

**11.2 శాస్త్రీయ సామ్యావాదం:**

సామ్యవాద ఉద్యమాన్ని మౌలికమైన మలుపు తిప్పిన ఘనత కార్ల్ మార్క్స్ (1818-83) ఫ్రెడరిక్ ఎంగెల్స్ (1820-95) లకు దక్కుతుంది. 1848 సంవత్సరంలో వీరిచే ప్రచురితమైన కమ్యూనిస్ట్ మానిఫెస్ట్ సామ్యావాద ఉద్యమానికి శాస్త్రీయ ప్రాతిపదిక కల్పించి, అత్యంత ప్రజామోదమైన ఉద్యమంగా సామ్యవాదాన్ని తీర్చిదిద్దింది. బ్రిటిష్, ఫ్రెంచి తత్వవేత్తల బోధనలవలె కాకస వీరి సిద్దాంతం ఆచరణ ప్రయత్నంలో హింస, రక్తపాతాలకు తావు ఇస్తుంది. సెయింట్ సైమన్, రాబర్ట్ ఓవన్, చార్లెస్ సోరియర్‌లు వివరించిన సామ్యవాదాన్ని ఊహాత్మక లేక కాల్పనిక సామ్యవాదంగా గుర్తించగా, మార్క్స్ ప్రతిపాదించిన సామ్యవాదం శాస్త్రీయ సామ్యవాదంగా ఘనితికెక్కింది. మార్క్స్ సామ్యవాద లక్ష్య ప్రాశస్త్యాన్ని వివరించడమే కాకా దాన్ని చేరుకోడానికి అవసరమైన మార్గాన్ని కూడా వివరించి శాస్త్రీయ సామ్యవాదానికి జనుకుడైనాడు. మార్క్స్ తన సిద్ధాంతంలో చారిత్రక భౌతిక వాదం, మిగులు విలువ వర్గపోరాటం, శ్రామిక విప్లవం పెట్టుబడిదారీ విధాన నిర్మూలనలో విప్లవ మార్గం అనివార్యతలను విశధీకరించాడు. వర్గరహిత సమాజస్థాపనే అంతిమ లక్ష్యంగా పేర్కొన్నాడు. అదే ఊహాత్మక సామ్యవాదుల తత్వంలో లక్ష్య ప్రాముఖ్యముంది కాని, మార్గ నిర్దేశం లోపిస్తుందని పేర్కోటం జరిగింది. కాల్పనిక, శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతాల మధ్య ఎనలేని భేదముందనే విషయాన్ని గమనించాలి. దీంతో పాటు సామ్యవాదంలో మరిన్ని శాఖలు ఆవిర్భవించాయి. ఫెబియనిజమ్, శ్రామిక సంఘువాదం, వృత్తి సంఘం సామ్యవాదం అనేవి వీటిలో పేర్కోదగ్గవి. ఇవన్ని కూడ ఉత్పత్తి కారకాల జాతీయికరణ దోపిడి విధానాన్ని అంతమొందించటం, పేదిరిక నిర్మూలన, చక్కటి పరిస్థితుల ఏర్పాటు జాతీయ సంపద సమానంగా పంచటం వంటి సాధారణ సూత్రాలను విశదీకరిస్తున్నాయి.

**11.3 నిర్వచనాలు**

రాజనీతి శాస్త్రంలో సామ్యవాదం నిర్వచనం విషయంలో వైరుధ్యం మరే ఇతర పద నిర్వచనంలో రాలేదనడంలో అతిశయోక్తి లేదు. ఇది ఒక సజాతీయత గల భావం కానందున దీనికొక స్పష్టమైన లేక నిర్దిష్టమైన నిర్వచనాలుమివ్వటం చాలా కష్టం అని చెప్పవచ్చు. ఇప్పటి వరకు అనేక నిర్వచనాలు ఇవ్వటం జరిగింది. కాని వాటిలో స్పష్టత లోపిస్తున్నదనవచ్చు. ఇందు

కు గల కారణం ఈ భావానికి గల స్థూల గంభీర స్వభావమే ఒక్కొక్కరు ఈ ఒక్కొక్క దృక్పథాన్ని నొక్కిచెబుతూ మాత్రమే సా మ్యవాదాన్ని నిర్వచించటానికి ప్రయత్నించారు. వ్యక్తిని పీడిస్తున్నటువంటి రుగ్మత స్వభావం, ప్రకృతినీ బట్టి వైద్యం మరినట్లు గా, సామ్యవాదాన్ని నిర్వచించే వ్యక్తుల స్వభావాన్ని బట్టి నిర్వచనాలు కూడా మారాయని పేర్కొనటం జరిగింది. ఈ అశాన్ని బల పరుస్తు రామ్సేమూరు పరిసరాలను బట్టి రంగులు మార్చే ఊసరవెల్లి స్వభావాన్ని సామ్యవాదానికి ఉందని విశధీకరించాడు. కా గా రాపాపోర్టు తన నెవరైనా నీవు సోషలుస్టువా అని ప్రశ్నిస్తే తనకు తెలియదంటానని, సోషలిజాలను అర్థం చేసుకోనే రీతిని అ నుసరించే ఒక వ్యక్తి సోషలిస్టో కాదో తెలుస్తుందని పెర్కోంటూ సామ్యవాదం అనే పద నిర్వచనంలో ఉన్న సమస్యను చూపిం చాడు. డా. షాడ్వెల్ మానవ మేధస్సు అత్యంత కలవరానికి గురి చేసిన అతి సంక్లిష్టమైన బహుముఖ స్వభావం గల సమస్యే సామ్యవాదమని పేర్కోన్నాడు. కాగా సి.ఇ.యమ్. జోడ్. ప్రచి ఒక్కరు ధరించడం వల్ల ఆకారాన్ని కోల్పోయిన టోపీలాంటిదే సామ్యవాదమని అభివర్ణించాడు.

సామ్యవాదం నిర్వచన విషయంలో బిన్నాభిప్రాయాలున్నప్పటికీ సామ్యవాద తత్వ సారాంశాన్ని వివరించే కొన్ని నిర్వచ నాలను ఇవ్వటం జరిగింది. వాటిలో కొన్ని ముఖ్యమైనవి

1. ఉత్పత్తి కారకాలు, పంపిణీల సమిష్టి యాజమాన్యం, ప్రజాస్వామిక నిర్వహణ ద్వారా దోపిడిని అంతమొందించాలనే ఉద్దేశం గల శ్రామిక వర్గ ఉద్యమమే సామ్యవాదం అని హ్యుగన్ సామ్యవాదాన్ని నిర్వచించాడు.

2. ఒక కేంద్ర ప్రజాస్వామ్య ప్రభుత్వం చేత ఇప్పుడున్న దానికంటే మేలైన పంపిణీ విదానాన్ని తదనుగుణమైనటువంటి ఉత్పత్తి విదానాన్ని సాదించాలనే ఆశయం గల సిద్ధాంతమే సామ్యవాదమని బ్రిటిష్ విజ్ఞాన సర్వస్వం వివరిస్తున్నది.

3. "ఏదైనా ఒక సమయంలో సాధ్యమైనంత ఎక్కువ స్వేచ్ఛా, న్యాయాలను ప్రసాదించగలిగే ఆర్థిక వ్యవస్థను సాధించాలనే ఆశ యం గల ప్రజాస్వామిక ఉద్యమమే సామ్యవాదం" అని సెల్లర్స్ నిర్వచించాడు.

4."ఉత్పత్తి వినిమయం సమిష్టి ఆధీనంలో ఉండి, అవి అందరికి సమానంగా లాభించాలనే ఆశయం గల ఉద్యమమే సామ్య వాదం" గా హబర్ట్బ్లాండ్ వివరించాడు.

5. "సమాజంలో పరిపూర్ణమైన పంపిణి విధానాన్ని నెలకొల్పి మానవుల ఉన్నత పథానికి కొని పోవాలనుకునే వాడే సోషిలిస్టు" అ ని ప్రొఫెసర్ ఇలీ నిర్వచించాడు.

6. "సామ్యవాదమంటే ఆదాయల సమానత్వమే తప్ప మరొకటి కాదు" అని జార్జ్ బెర్నార్డ్ షా పేర్కొన్నాడు.

7. పోటీయుత ప్రైవేటు పెట్టుబడిని సమష్టి పెట్టుబడిగా మార్చాలనేది సామ్యవాద సంపూర్ణ సారాంశమని" షాపెల్ పేర్కొన్నాడు

8. జి.డి.హెచ్.కోల్ అభిప్రాయంలో సామ్యవాదం నాలుగు సన్నిహిత సంబంధం గల లక్షణాల సమన్వితం (1) వర్గ భేదాలను బహిష్కరించే మానవ సమాజం (2) అతి ధనవంతులు గాని, కడు నిరుపేదలు కాని లేనటువంటి సాంఘిక విధానం (3) ఉత్ప త్తి సాధనాల సమిష్టి యాజమాన్యం (4) ప్రజలు తమతమ శక్తి సామర్థ్యాలనుసరించి పరస్పరం సేవ చేసుకునే బాధ్యత ఉండ టం అనేవి.

9. ఉత్పత్తి సాధనాలు సమష్టి సమాజ నియంత్రణకు యాజమాన్యానికి లోనుగావించి, ప్రజలందరి ప్రయోజనాల సాధన కనుగ ుణంగా సామాజిక పునర్నిర్మాణం జరగాలనే ఉద్యమాన్ని లేక సాద్ధాంతాన్ని సామ్యవాదమనవచ్చని ప్రొ.అప్పాదొరై పేర్కొన్నాడు.

ఉత్తత్తి సాధానలపై యాజమాన్యాన్ని యావత్ సమాజపరంగా ఉండేవిధంగా సమాజాన్ని వ్యవస్థికరించాలనే విధానం లేక సిద్ధాంతామే సామ్యవాదం.

పై నిర్వచనాలను, పరిశీలననుబట్టి సామవాదం అనేది ఒక ఆర్థిక ప్రాతిపదిక గల సిద్ధాంతమనీ, ఇది ఒక రాజకీయో ద్యమమని విదితమౌతున్నది. సామ్యవాదాన్ని అవలంబించే సంస్థల, వ్యక్తుల అభిప్రాయంననుసరించి, దీన్ని చేపట్టే కాలమాన పరిస్థితులను బట్టి తన స్వభావాన్ని మార్చుకుంటుంది. ఏది ఏమైనప్పటికీ అన్ని రకాల సామ్యవాద సిద్ధాంతాలకు వర్తించే కొన్ని సారుప్య లక్షణాలను సామ్యవాద సిద్ధాంతానికి ఉన్నాయనవచ్చు. సామ్యవాద నిర్వచన విషయంలో భిన్నత్వమున్నప్పటీకీ, ఇందులో కొన్ని ముఖ్య లక్షణాలునాయి. సామ్యవాద సిద్ధాంతం అనేక రూపాలుండి వివిధ సిద్ధాంతాలుగా రూపొందినప్పటికీ, అన్ని ఈ కింది లక్షణాలున్నాయి.

**11.4 సామ్యవాద ముఖ్య లక్షణాలు:**

11.4.1. వ్యక్తి ప్రయోజనాలు, సమాజ ప్రయోజనాలు అధిక ప్రాముఖ్యమైనవి:

సామ్యవాదం వ్యక్తి కంటే సమాజానికే అధిక ప్రాముఖ్యమిస్తుంది. సమాజ సమిష్టి ప్రయోజనం కొరకు వ్యక్తిత్వ ప్రయోజనాలను తజించాలంటుంది. సామ్యవాదం యావత్ సమాజ శ్రేయస్సుకు అనుగుణంగా ఉత్పత్తి ప్రక్రియను పూర్తిగా పునర్వ్యవస్థికరించాలని కోరుతుంది, పారిశ్రామిక, ప్రగతి, శాస్త్రీయ విజ్ఞాన ఉపయోగం మొదలైలవన్ని సమాజ శ్రేయస్సు దృష్టియందుచుకొనే ప్రోత్సహించినవి, కొద్దిమంది వ్యక్తులకు లాభాలను సంపాదించే వస్తువులకు బదులుగా సమాజంలోని ప్రజలందరి ప్రయోజనాలకు ఉపయోగపడే వస్తువులను మాత్రమే ఉత్పత్తి చేయాలంటుంది. సామ్యవాదం, ఉత్పత్తిదారుల లాభర్జనకు బదులుగా ప్రజా ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యమిచ్చి ఆలోచిస్తుంది. శ్రామికుని శ్రమ ఫలితం, పెట్టుబడిదారుల దోపిడీకి గురికాకుండ చేసినట్లైతే శ్రామికులు పూర్తి ఉత్సాహ, ఆనందాలతో పనిచేయటానికి అవరాశముంటుందని, తద్వారా ఉత్పత్తి పెరగడంలో దీనివల్ల వచ్చే ఫలితాలు శ్రామికులే అనుభవించగలుగుతారంటుంది. సామ్యవాదం. సమాజ సంక్షేమ పథంలో వ్యక్తుల చర్యలు అవరోధం కాకుండా చూసేటందుకు గాను, రాజ్యం, మానవుల చర్యలను నియంత్రించాలని సామ్యవాదం నొక్కిచెబుతుంది.

**11.4.2. పెట్టుబడి దారీ విధానాన్ని వ్యతిరేకిస్తుంది:**

లాభార్జనే ప్రధాన సూత్రంగా పనిచేస్తున్నటువంటి పెట్టుబడిదారీ వ్యవస్థను అంతమొందించాలని సామ్యవాదం భావిస్తుంది. ఉత్పత్తి పెంచడంలోని ప్రధాన ధ్యేయం కాదనీ లాభర్జన దీని అంతిమ లక్ష్యమని పేర్కొంటూ పెట్టుబడిదారీ విధానం సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలను పెంచడం ద్వారా, ధనిక, పేద వర్గాల ఆవిర్భావానికి దోహదం చేసిందని సామ్యవాదులు భావిస్తున్నారు. అంతేకాక పెట్టుబడీదారీ సమాజం అన్యాయానికి, అనవసర వ్యయానికి నిలయమైందని కూడా వివరిస్తున్నారు. అందుచేత సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి పంపిణి విధానంలో మార్పులు తేవాలని సామ్యవాదం ఆశిస్తుంది. శ్రామిక వర్గపు ప్రధాన శత్రువు పెట్టుబడిదారీ విధానం. ప్రజా ప్రయోజన సంరక్షురాలైన రాజ్యమే, పెట్టుబడీదారీ నియంతృత్వం నుంచి ప్రజలను పరిరక్షించాలని, ఇది పెట్టుబడీదారీ విధానాన్ని కూకటి వేళ్లతో పెకలించేయడం వల్లనే సాధ్యమావుతుందని, ఆపనిని రాజ్యమే చేయాలని సామ్యవాదులు భావిస్తున్నారు, ఇది ప్రజాస్వామిక ఆశయాలకు ప్రతిబంధకమని, ప్రభుత్వ యంత్రాంగంపై ధనవంతుల ప్రభావాన్ని తగ్గించి, ధనవంతుల దోపిడి ప్రభావంనుండి కార్మికులు కాపాడబడాలంటే పెట్టుబడిదారీ విధానాన్ని నాశనం చేయాలంటుంది సామ్యవాదం కార్మికులకు కనీస వేతనాలను మాత్రమే చెల్లించి మిగులును లాభాల రూపంలో పెట్టుబడిదారులు తమ జేబులు నింపుకుంటారని తెలుపుతున్నది. చాలీచాలని జీతాలలో కార్మికులు అనారోగ్యం పాలవుతారని, ఇది కార్మికుల్లో పెట్టుబడిదారుల పట్ల ద్వేషాన్ని ప్రబలడానికి దోహదమౌతుంది. అంతేకాక ఇది కార్మికుల్లో వర్గచైతన

్యం అంకురించడానికి కూడా కారణమౌతుంది. పర్యవసానంగా సమాజం అసూయ, ద్వేషం, పగలకు నిలయమౌతుంది. ఇది స మాజ ప్రయోజనానికి అంత శ్రేయస్కరమైన ధోరణి కాదు. పెట్టుబడీదారీ విధానంలో చోటు చేసుకున్న నిరాశ, నిస్పృహలు, అ సంతృప్తి చివరకు రాజ్య స్థిరత్వానికే ప్రమాదకరంగా పరిణమిస్తాయని. అందుచేత పెట్టుబడీదారీ నామరూపాలు లేకుండా నాశ న మొనర్చాలంటుంది సామ్యవాదం.

3. ప్రజలు ఆర్థిక స్థాయిలో అసమానతలను రూపుమాపి సమానవకాశాలను కల్పించాలని సామ్యవాదం ఆశిస్తుంది. ఆదాయ స మానత్వం సాధించడం ద్వారా సమాన సామర్థ్యం పెంపొందుతుందని సామ్యవాద విశ్వాసం. ఆర్థిక అసమానతల నిర్మూలన దా ్వరా అనేక ఇతర అసమానతలు తొలగించవచ్చుని సామ్యవాదం భావిస్తుంది.

4. పెట్టుబడిదారీ విధానంలో శ్రామికులు పొందుతున్న కనీస వేతనం వారి నిత్యవసర వస్తువుల కొనుగోలుకు కూడా సరిపోదు. కాని పారిశ్రామికవేత్తలు రవ్వంత పనిచేయకుండా లేక నమమాత్రపు పనిద్వార విలాసాలు భోగభాగ్యాలు అనుభవిస్తుండగా చ మటోడ్చే కార్మికుడు కనీస అవసరాలు లేక ఆకలి దప్పులతో అలమటించాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో పారిశ్రామికవేత్తలు మూలధనాన్ని ఇతర దేశాల్లో పెట్టుబడులకు మళ్లించడం కూడా జరుగుతున్నది. పెట్టుబడిదారులు నిరంతరం లాభాలను పొం దడానికి ధరలను అధికంగా ఉంచేటందుకు గాను ఉత్పత్తి ప్రక్రియలో నూతన ప్రయోగాలను, సాంకేతిక రంగంలో అవసరమై న మార్పులను ప్రవేశపెట్టడం పట్ల నిరాసక్తత చూపిస్తారని పేర్కొనటం జరుగుతుంది. వీటిన్నిటికి పరిష్కారం పెట్టుబడి దారీ ని ర్మూలమే అని సామ్యవాదం భావిస్తుంది.

5. సామ్యవాదం పోటిని తొలగించాలంటుంది. ప్రస్తుత పోటి వాధానం దుర్వినియోగానికి దుబారాకు తావిస్తుంది. ఆర్థిక సమా నత్వం లోపించి ధనిక, పేద తారతమ్యాలున్న సమాజంలో నిజమైన పోటికే అవకాశం మృగ్యం అనిచెప్పవచ్చు. శ్రామికుడు తన శ్రమను అమ్ముకోనట్లైతే మలమల మాడాల్సి వస్తుంది. ఈ పరిస్థితులు యజమాని ఎంత ఇస్తే, అంతకు ఒప్పుకొని పనిచేసే స్థితికి, శ్రామికుడ్ని దిగజారుస్తున్నది. ఈ పరిస్థితిని గ్రహించి సామ్యవాదులు పోటి స్థానంలో సహకారాన్ని నెలకొల్పారని కాంక్షి స్తున్నారు. డా. హడెన్ గెస్ట్ అభిప్రాయం ప్రకారం “స్థానిక, జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో పోటి స్థానంలో సహకారాన్ని ప్రవేశ పేట్టేదే సామ్యవాదం అని విశదీకరించాడు. పోటి అనేది సంఘ వ్యతిరేకమైందని, పోటీలో విజయం పొందలనే తపనతో అనేక అవాంచనీయ పద్ధతులను చేపట్టడాన్ని ప్రోత్సహిస్తుందని భావించటం జరిగింది. అప్రతిహతమైన పోటీ భావన ఏకస్వామ్యాల ఏర్పాటుకు, మానవ నైతిక పతనానికి కూడా దారితీస్తుంది. అందుచేత సామ్యవాదం అనేక అనర్థాలకు కారణమౌతున్న పోటి భావనను పరిమార్చి సహకార భావనను చిగురింప చేయాలని ప్రయత్నిస్తుంది. తద్వార సామాజిక అశాంతి స్థానంలో ప్రశాంతత ను పెంపొందించవచ్చుని పేర్కొంటున్నారు.

6. సామ్యవాదం సమానత్వ స్థాపనకు కృషి చేస్తుంది. ఆర్థిక అసమానత్వం పెట్టుబడిదారీ సమాజ అతిముఖ్య లక్షణం కాగా స మాజంలో ఎక్కువ సమానత్వాన్ని ప్రవేశపెట్టడమే సామ్యవాద సిద్ధాంత ప్రదాన ఆశయం. సమానతా సారధ్యమే సామ్యవాదపు మౌలికాంశం. శ్రామిక వర్గపు మేధస్సును సామ్యవాదం వైపు ఆకర్షించటానికి తోడ్పడ్డ అతిముఖ్యమైన చోదక శక్తియే ఈ సామ్య వాధ సిద్ధాంతంలోని సమానతర అంశం. కాని సామ్యవాదం సంపూర్ణ సమానత్వాన్ని ఆశించదు. ప్రస్తుత ప్రపంచంలో ఇది అసా ధ్యమూ, అవాంచనీయమూ అని సామ్యవాదులకు తెలిసిన విషయమే. కాని సామ్యవాదం ఆశించేదేమంటే, అందరికి అవకాశా లు సమానంగా, అందుబాటులోకి తేవాలనేదే. యోగ్యత, అర్హత, సమర్థతల్లో ఉన్న తేడాలను సామ్యవాదం గుర్తిస్తుంది. వ్యక్తు ల సామర్థ్యంలో తేడాలను బట్టే, వారి ఆర్థిక స్థాయిలో కూడా తేడాలుంటాయి. అయితే ఈ తేడాలు పెట్టుబడిదారీ విధానంలో

మరి ఎక్కువగా ఉంటాయని సామ్యవాదం అంటున్నది. కొంతమంది రచయితల అభిప్రాయం ప్రకారం సామ్యవాదం ప్రజల నందరిని సమాన ధనికులుగాగాని, లేక సమాన పేదలుగా గాని తయారు చేస్తుందన్నారు. కాని ఇది సత్యదూరం అని సామ్య వాదం భావిస్తుంది.

7. సామ్యవాదం భూమి రూపంలో ఉన్న ప్రైవేటు ఆస్తిని నిర్మూలించాలంటుంది. భూమి ప్రకృతి ప్రసాదించిన వరమని, అందు వల్ల ప్రతి వ్యక్తికి దీనిపై హక్కు ఉండరాదు. తాను సృష్టించిన దానిమీద తప్ప ఏ ఇతర వస్తువు మీద వ్యక్తికి హక్కు ఉండదు. భూమి మానవ సృష్టి కాదు. ఏ ఒక్కరి కృషి ఫలితంగా ఏర్పడలేదు. అందువల్ల భూమి ప్రజలందరికీ చెందుతుంది. భూమి విష యంలో సొంత హక్కును సామ్యవాదం అంగీకరించదు. అయితే భూస్వామ్య వ్యవస్థ ఏ విదంగా రూపుమాపాలనే విషయంలో సామ్యవాదుల్లో ఏకాభిప్రాయం లేదు. కొంతమంది అభిమతాన్ని అనుసరించి భూస్వాముల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేస ుకోవాలని, అందుకు నష్టపరిహారం కూడా చెల్లించనవసరం లేదంటున్నారు. కాని మరికొంతమంది భూస్వాములకు నష్టపరిహ రం ఇవ్వాలనే వారున్నారు. కాగా మార్క్స్, ఏంగెల్స్‌లు భూస్వాములను సమూలంగా అంతమొందించాలని పేర్కొన్నారు.

8. సామ్యవాదం ప్రైవేటు ఉద్యమిత్వాన్ని రద్దు చేయాలంటుంది. పెట్టుబడిదారీ విధానం రద్దుతో ప్రైవేటు ఉధ్యమం కూడా అ ంతమొందాలని కోరుతుంది. ఉత్పత్తి కారకాలన్ని రాజ్య నియంత్రణలోనే ఉండాలి. మరోవిదంగా చెప్పాలంటే సామ్యవాదం ఉ త్పత్తి సాధనాలన్నింటిని "జాతీయీకరణ" కానిలేక సామాజీకరణ చేయాలని యత్నిస్తుంది. ప్రైవేట్ ఉద్యమిత్వం అంటే ప్రైవేట్ దోపిడి లేక చోరత్వమే తప్ప మరొకటి కాదంటారు సామ్యవాదులు.

9. సామ్యవాదం సమాజ ఆంగిక సంబంధాన్ని నొక్కి చెబుతుంది. వ్యక్తి స్వేచ్ఛా పరిరక్షణకు అనుగుణంగా సమాజాన్ని వ్యవస్థీక రించడం పట్ల దృష్టిని కేంద్రీకరుస్తుంది. స్వాతంత్ర్యం అంటే నిర్బంధం లేక పరిమితులు లేకపోవడం కాదు. స్వేచ్ఛ అంటే వ్యక్తి పరిపూర్ణమైన జీవితం గడపడానికి అవసరమైన అవకాశాలన్ని అందుబాటులో ఉండి తాను ఉత్తమ మనుకుంది చేయటానికి అవకాశముండటమే. ప్రస్తుత వ్యవస్థలో కార్మికునికి స్వేచ్ఛ లేదు. ఎంత మేధాసంపత్తి కల్గిన వాడైనప్పటికి ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితుల్లో నిరాశ, నిస్పృహలకు గురువుతున్నాడు. స్వేచ్ఛ లేక సమానత్వమనేది నేటి సమాజంలో కనుమరుగైనాయి. రే పు ఎలా గడుస్తుందనే భద్రత లేని భావం నుంచి వ్యక్తికి విముక్తి ఏర్పడ్డప్పుడు మాత్రమే వ్యక్తి తన నైతిక, భౌతిక ప్రగతి కొరకు కృషిచేయటమే కాక, తనలోని సృజనాత్మక శక్తులను వెలువరించ గలుగుతాడని సామ్యవాదం విశధీకరిస్తుంది. సోషలిస్టు రాజ్యం వ్యక్తి స్వేచ్ఛను హరించివేయకుండా, వ్యక్తి స్వేచ్ఛా సాధనకు అవరోదంగా ఉన్న వాటిని నిర్మూలించే సాధనంగా ఉపక రిస్తుందని సామ్యవాదులు పేర్కొంటున్నారు. అంతేకాక వ్యక్తి నిజమైన స్వేచ్ఛను పెట్టుబడీదారి విధానంలో కాకుండా సామ్యవా ద రాజ్య వ్యవస్థలోనే అనుభవించగలడని సామ్యవాదం భావిస్తుంది.

10. పెట్టుబడిదారీ విధానం శ్రామికులను పీడనకు గురుచేయటం ద్వారా ప్రైవేట్ ఆస్తిని పోగు చేస్తుంది. ఈ ఆస్తిని మరింత పీ డనకు ఉపయోగించి మరింత సంపదను ఒనగూర్చుతుంది. ప్రైవేట్ ఆస్తి పీడనకు మూలం మాత్రమే కాదు దాని ధ్యేయం కూ డా అదే. పీడించి సంపాదించిన ఆస్తిని అనుభవించే అవకాశం లేకుండా చేస్తే మిగతా పీడనాలన్ని వాటంతటవే అంతర్ధానమవు తాయనీ సామ్యవాదం భావిస్తుంది. ప్రైవేటు ఆస్తి రద్దై సమానావకాశాలు అందుబాటులోకి వచ్చి, జాతీయికరణ జరిగిన తరువా త పంపిణీ అతి ప్రాముఖ్యం కాగా, మరో అంశంగా తయారవుంతుంది. కాని ఇది పెట్టుబడిదారీ విధానంలో అమల్లో ఉన్నదాని కి భిన్నంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సామ్యవాద దశలో ప్రతివాడు తన సామర్థ్యాన్ని బట్టి పనిచేయటం, పనిని బ

ట్టి ప్రతిఫలం తీసుకోవటం జరుగుతుంది. తద్వారా ప్రజలందరు పనిచేసి సృష్టించిన సంపదను పంచుకుంటారని ఇటువంటి దశలో రాజ్య అవసరం కూడా లేకండా పోతుందని సామ్యవాదం భావిస్తుంది.

**11.5 సామ్యవాధం - విమర్శనాత్మక పరిశీలన:**

సామ్యవాద సిద్ధాంతం ఎంతో బహుళ ప్రచారం పొందినప్పటికి, ఈ మధ్యకాలంలో సామ్యవాదం అనేక నిశిత విమర్శలకు గురైంది. సామ్యవాద మూల్యాంకనలో భాగంగా ఈ సిద్ధాంత ప్రయోజనాలను కూడా పరిశీలించడం అనుచితం కాదు. సామ్యవాదం అనవసరమైన పోటిని అంతమొందించటమే కాక, పెట్టుబడిదారీ విధానాన్ని కూడ నిర్మూలిస్తుంది. ఆర్థిక అసమానతలను తొలగించటం ద్వారా అత్యుత్తమ సమాజ స్థాపనకు కృషిచేస్తుంది. పెట్టుబడిదారీ విధానం మానవ శీలాన్ని పతనావస్థకు తీసుకెళ్లటంతోపాటు, అన్యాయ, అక్రమాలను ప్రోత్సహింస్తుందని కూడా చెప్పటం జరిగింది. కాగా సామ్యవాద వ్యవస్థ ఉన్నత విలువలకు నిలయమైన శీల సంపదల పెరుగుదలకు దోహదం చేస్తుంది. సామ్యవాద విధానంలో మానవ ప్రవర్తనలో స్వలాభాపేక్షకు బదులు సంఘ సేవా తత్పరతే ప్రముఖప్రాత వహిస్తుంది. సామ్యవాదం ప్రజాస్వామాన్ని ఆర్థిక రంగానికి కూడా విస్తరించడం ద్వారా, ప్రజాస్వామ్యానికి యదార్థ ప్రాతిపదితను సృష్టిస్తుంది. ప్రైవేట్ ఆస్తిని అంతమొందించి ఆస్తి వ్యవస్థను దోపిడికి మూలమైన సాధనంగా కాక, సేవా సాధనంగా రూపొందిస్తుంది. ఆస్తి అందరీకి చెందిందై ఉండి. ఫలితాలను అందరు సమిష్టిగా అనుభవిస్తారు. కాని సామ్యవాదంపై అనేక మిమర్శలు కూడా వెలువడ్డాయి. సామ్యవాదం అవినీతి,బంధుప్రీతి, లంచగొండితనం కుట్ర కుతంత్రాలు వంటి చెడు పనులకు తావిస్తుందని విమర్శించటం జరిగింది. సామ్యవాదం అధికారం కేంద్రీకరణకు ఆలవాలమై ఎనలేని జాప్యానికి నిలయమైన వ్యవస్థ అని మరికొందరు విమర్శించారు. సామ్యవాద వ్యవస్థలో ప్రభుత్వాదికారులు ఇతోధికంగా పెరగటం వల్ల ఉద్యోగిస్వామ్య ప్రాముఖ్యం అధికమవటంతో పాటు భాధ్యతారాహిత్యం కూడా పెరిగే అవకాశముందని విమర్శించటం సామ్యవాద విధానం జాతీయీకరణను ప్రోత్సహిస్తుంది. తత్ఫలితంగా ప్రభుత్వరంగం దేశ ప్రగతిలో కీలకపాత్ర వహిస్తుంది. అయితే ప్రభుత్వ రంగ నిర్వహణ అసమర్ధతకు అవకాశమివ్వవచ్చని కూడా విమర్శించటం జరుగుతుంది

సామ్యవాదంలో మానవ ప్రగతికి వ్యతిరేక లక్షణాలున్నాయని విమర్శకులు అంటున్నారు. ప్రైవేటు రంగం స్థానంలో, ప్రభుత్వ యాజమాన్యాన్ని ప్రవేశపెట్టడం వల్ల వ్యక్తిలో చొరవ, శ్రమ పడాలనే ఉత్సాహం లోపిస్తాయని పేర్కొంటున్నారు. సామ్యవాద సిద్ధాతం విమర్శకుల అభిప్రాయాన్ననుసరించి వ్యక్తికి తన ఇష్టం వచ్చినంత ఆస్తిని సంపాదించుకోడానికి, అనుభవించటానికి, తన తదనంతరం తన వారసులకు సంక్రమింపజేసుకునే హక్కు ఉన్నప్పుడు మాత్రమే వ్యక్తి హృదయపూర్వకంగా శ్రమించి ఉత్పత్తిని పెంచటానికి కృషిచేస్తాడని అంటున్నారు. సామ్యవాదం ఈ హక్కును అంగీకరించదు. అందువల్ల వ్యక్తిలో శ్రమించాలనే కోరిక కనుమరుగౌతుందని విమర్శకులు అంటున్నారు. సామ్యవాధంలో రాజ్య ప్రగతి కొరకు శ్రమిస్తాడనే ప్రమేయాన్ని విమర్శకులు అంగీకరించటం లేదు. సామ్యవాదం వ్యక్తి శక్తియుక్తుల్లో ఉన్న తారతమ్యాన్ని గుర్తించక అందరిని ఒకే గాటకడుతుందని, ఇది సరైనటువంటి భావన కాదనే విమర్శకు లోనైంది. మానవ నైజంలో మౌళిక మార్పు సంభవించేంత వరకు సామ్యవాదం వ్యవస్థ స్థాపాన సాధ్యం కాదని విమర్శించటం జరుగుతుంది. పోటీని నిర్మూలించడం వల్ల ఉత్పత్తి చేసిన

వస్తువుల శ్రేష్టత కూడా లోపించే ప్రమాదముందని వాదిస్తున్నారు. సామ్యవాద వ్యవస్థ వినియోగదారుని సార్వభౌమత్వం విషమ పరీక్షకు లోనవుతుందని విమర్శించటం జరిగింది.

సామ్యవాద వ్యవస్థ కల్పించే ఆర్థిక భద్రతకు మూల్యంగా వ్యక్తి స్వేచ్ఛను పణంగా పెట్టవలసి వస్తుందని కొంతమంది విమర్శకులు అంటున్నారు. స్వేచ్ఛ స్థానంలో విధి నిర్వహణకు, క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యమిస్తుందని విమర్శించటం జరిగింది. కాగా ఈనాటి వరకు గల అనుభవం ప్రకారం రాజ్యం కార్యకలాపాలు యాంత్రింకంగా తయారై అశేష జన సముహల జనావసరాలను సంతృప్తి పరచటంలోను, శ్రామికులను నియంత్రించటంలోను, ఉత్పత్తి సక్రమంగా పంపిణీ జరిగేటట్లు చూడటంలో అపజయం పాలైనాయని తెలుపటం జరిగింది.

**11.6 సామ్యవాద ప్రాముఖ్యం:**

పై విధంగా సామ్యవాదా సిద్ధాంతం అనేక విమర్శలకు గురైనప్పటికి దీనికి ఎంతో ప్రాముఖ్యముందనండంలో సందేహం లేదు. సామ్యవాద ఉద్యమ ప్రభావానికి లోనై ప్రపంచంలోని అనేక పెట్టుబడిదారీ ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం కోసం అనేక సంస్కరణలను, చట్టాలను ప్రవేశపెట్టాయి. కనీస వేతన నిర్ణయం, పనిగంటల తగ్గింపు, చక్కటి పని పరిస్థితులను ఏర్పరచటం, ధరలను అదుపులో పెట్టడం జరిగింది. సాంఘిక, ఆర్థిక సమానత్వాన్ని సాధించి వ్యక్తి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను పరిరక్షించి, స్వేచ్ఛా. సమానత్వాల మధ్య సమన్వయం సాధింతి సమసమాజ స్థాపన లక్ష్యంగల సిద్ధాంతమే సామ్యవాదం.

**11.7 చదువదగిన పుస్తకాలు**

1. జి.హెచ్. సభైన్ మరియు టి.యల్.థార్సన్ : ఎ హిస్టరీ ఆఫ్ పొలిటికల్ థీయరీ
2. డేవిడ్ మెక్ లెల్లాన్ :మార్క్సిజం ఆఫ్టర్ మార్క్స
3. శాంటియాగ్ కారిలో :యూరో కమ్యూనిజం అండ్ ది స్టేట్
4. అవివేరి :వెరైటీస్ ఆఫ్ మార్క్సిజం

**11.8 నమూనా పరీక్షా ప్రశ్నలు**

1. సామ్యవాదం అనాగనేమి వివరింపుము.
2. కాల్పనిక సామ్యవాదం గురించి వివరింపుము
3. సామ్యవాదం రకాలు వివరింపుము.

# పాఠం - 12

## మార్క్సిజం

12.1 లక్ష్యాలు

12.2 పరిచయం

12.3 మార్క్స్ కమ్యూనిజంలో అస్పష్టతలు

12.4 లెనినిజం

12.5 లెనిన్‌కు పూర్వం రష్యాలో విప్లవ కార్యకలాపాల అభివృద్ధి

12.6 లెనినిజం అంటే ఏమిటి?

12.7 లెనిన్ సామ్రాజ్యవాద సిద్ధంతం

12.8 లెనిన్ పార్టీ సిద్ధాంతం

12.9 లెనిన్  విప్లవ పంథా

12.10 లెనిన్  రాజ్య సిద్ధాంతం

12.11 ట్రాట్స్కీ

12.12 రష్యాలో సామాజిక ఆర్థిక పరిస్థితులు - ట్రాట్స్కీ భావాలు

12.13 ట్రాట్స్కీ శాశ్వత విప్లవ సిద్ధాంతం

12.14 స్టాలినిజం

12.15 ఒక్క దేశంలో సోషలిజం

12.16 చదువదగిన పుస్తకాలు

12.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

**12.1 లక్ష్యం**

ఈ పాఠం ముఖ్యంగా సిద్ధాంతంలోను, ఆచరణలోను, మార్క్స్ ప్రతిపాదించిన కమ్యూనిజం ప్రదర్శిస్తూ వచ్చిన విభిన్న దృక్పధాలను గురించి చర్చించటానికే ఉద్దేశించబడింది. ఐతే అటువంటి విభిన్న దృక్పధాల ఆవిర్భావానికి కారణమైన కమ్యూనిస్ట్ సిద్ధాంతంలోని అస్పష్టతలను గురించికూడా తెలుసుకోవాలి.

**12.2 పరిచయం**

కమ్యూనిజం సిద్ధాంతంగా భావించబడే మార్క్సిజాన్ని మార్క్స్, ఎంగిల్స్ ప్రతిపాదించారని మనందరికీ తెలుసు. గతంలో తాత్వికులందరూ కేవలం ప్రపంచాన్ని విశ్లేషించారేకాని దాన్ని మార్చడం ఎలాగో చెప్పలేదని, తమ తాత్విక చింతనాలక్ష్యం ప్రపంచాన్ని మార్చటమేనని పేర్కొని, కమ్యూనిజాన్ని సామాజిక విప్లవ సాధనకు దోహదపడే సిద్ధాంతంగా రూపొందించి ముందు తరాలకు అందించారు మార్క్స్, ఎంగిల్స్.

తమ అధ్యయనానికంతటికీ మార్గదర్శక సూత్రంగా (Guiding Thread) మార్క్స్, ఎంగిల్స్ ప్రతిపాదించిన గతితార్కిక చారిత్రక భౌతిక వాదతాత్విక దృక్పథం ప్రకారం భౌతిక సామాజిక ఉత్పత్తి సంబంధాలే నిర్దిష్టమైన పునాదిగా ఏర్పడిన సామాజిక జీవనంలో సాంస్కృతిక, రాజకీయ, శాసన పరమైన ఉపరితలం ఏర్పడుతుంది. దీనిని అనుసరించే నిర్దిష్టమైన వివిధ సామాజిక చైతన్య రూపాలు ఏర్పడతాయి. ఆ విధంగా మానవుల భౌతిక సామాజిక ఉత్పత్తి, తమ సామాజిక, రాజకీయ, మేధోజీవన లక్ష్యాన్ని నిర్ధారిస్తుంది. కాని భౌతిక సామాజిక ఉత్పత్తి శక్తులే పరిణామం చెందుతూ ఒక నిర్దిష్ట దశలో ఉత్పత్తి సంబంధాలను అధిగమిస్తాయి. దీనితో పాత సమాజంలో ఉత్పత్తి సంబంధాలు, పెరుగుతున్న ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి అవరోధంగా తయారవుతాయి. ఇదే సామాజిక విప్లవం. ఆవిష్కరించబడే దశ. సామాజికాభివృద్ధి ఈ దశకు చేరాలంటే ఉత్పత్తి శక్తులు ఏమేరకు అభివృద్ధి చెందటానికి వీలుంటుందో ఆ మేరకు పాత సమాజంలోనే అభివృద్ధి చెంది తీరాలి. ఈ దశలో సంభవించే సామాజిక విప్లవమే పాత సమాజాన్ని రూపుమాపి ఒక నూతన వ్యవస్థలు ఇలా ఆవిష్కరించబడ్డవే. వర్గ సమాజ చరిత్రలో పెట్టుబడిదారీ సామాజిక వ్యవస్థ చివరిది. దీని పతనంతో వర్గ సమాజ చరిత్ర అంతమై శ్రామిక వర్గం ఆధ్వర్యంలో సామాజిక విప్లవం వరసగా కార్మికవర్గ నియంతృత్వం, సోషలిజం సమాజం అనే దశలను అధిగమించి వర్గరహితమైన కమ్యూనిజం సమాజంగా ఏర్పడుతుంది. మార్క్స్, ఎంగిల్స్ ప్రతిపాదించిన సిద్ధాంతాలలో అంతః సూత్రంగా కనిపించే తాత్విక దృక్పథం ఇదే. కానీ సామాజికాభివృద్ధి క్రమాన్ని అధ్యయనం చేయటానికి, ముఖ్యంగా దాన్ని మార్చటానికి మార్క్సిజాన్ని సూక్ష్మదర్శినిగాను, దూరదర్శినిగాను చేసుకున్న చాలామంది కమ్యూనిష్టులు దాన్ని (మార్క్సిజాన్ని) అర్థంచేసుకోవటంలోను, ఆచరించటంలోను విభిన్న ధోరణులు ప్రదర్శిస్తూ వచ్చారు. (కాలం గడచినకొద్దీ మార్క్ ప్రతిపాదించిన కమ్యూనిజంలో ఎన్నో సైద్ధాంతిక అస్పష్టతలు వెలికివస్తూ ఉండటమే దీనికి కారణమని "డేవిడ్ మెక్‌లెలాన్" తన గ్రంథం "మార్క్సిజం ఆఫ్టర్ మార్క్స్" లో పేర్కొన్నారు.)

**12.3 మార్క్స్ కమ్యూనిజంలోని అస్పష్టతలు**

మార్క్సిజంలో అస్పష్టతకు ఒక కారణం తాను చనిపోయేంతవరకు మార్స్ తన రాతలన్నింటినీ సరిగా ప్రచురించకుండా రాతప్రతుల రూపంలోనే చిందరవందరగా వదిలిపోవడమే. తన సిద్ధాంతాలన్నింటికి తుదిరూపం ఇవ్వకపోవటమనేదటుంచి తానప్పటికే ప్రచురించిన సిద్ధాంతాలకన్నా తానేర్పరచుకొన్న భావాలన్నింటినీ పునఃపరిశీలించే అవసరం ఉందేమో అన్నంతగా ఆయన వదిలివెళ్ళిన చిత్తుప్రతులలో దర్శనమిస్తాయి. ఆయన చనిపోయేనాటికి మార్క్సిజం అంటే "మానిఫెస్టోలోను" అతి సంక్లిష్టమైన 'కాపిటల్' గ్రంధంలోను ఆయన వెలిబుచ్చిన భావాల సమాహారమే. 1930లో ప్రచురణ పొందిన ఆయన యువకుడుగా వ్రాసిన రాతలు, 1941లో ప్రచురింపబడిన "గ్రండ్రిస్" కమ్యూనిష్టుల ఆచరణ - ఆలోచన సరళిపై అమిత ప్రభావాన్ని చూపెట్టాయి. నిజానికి మార్క్స్ తత్వచింతనాభివృద్ధికి (కనీసం పశ్చిమ దేశాల కమ్యూనిజం వరకైనా) మార్క్స్ చనిపోయేంతవరకూ అప్రకటితంగా, అనామకంగా పడిపుండి అటుతరువాత కనుగొనబడి ప్రచురించబడిన మార్క్స్ చిత్తు ప్రతులే ఎక్కువ దోహదం చేశాయంటే అతిశయోక్తికాదు. ఈ రాతల్లో నిర్దిష్టత, స్పష్టత లోపించటం సహజమే.

కమ్యూనిజం సిద్ధాంతంలో మనకు ఒకరకమైన ఊగిసలాట కనిపిస్తుంది. దీనికి కారణం అతి సంక్లిష్టమైనదిగా కనిపించే మార్క్స్ ఆలోచనాధోరణి నిర్దిష్టమైన, స్పష్టమైన, సులభమైన సూత్రీకరణలకు సాధారణంగా లొంగకపోవటమే. యువకుడుగా ఉండగా "మార్క్స్" తన గురువు "హెగెల్" లో ఈ ఊగిసలాటను గమనించారు. అదే ఊగిసలాట శిష్యుడికి అబ్బటం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. ఇద్దరూ గతితార్కికులే. అందులో మార్క్సిస్టు గతితర్కం అవధులు లేనిది కావటంవల్ల

ఇంకా క్లిష్టంగా దర్శనమిస్తుంది. దీనికి కారణం ఆత్మాశ్రయమైన సిద్ధాంతాన్ని వస్త్వాశ్రయమైన ఆచరణను మార్క్సిజం "గతితార్కిక ఏకత" గా విశ్వసించటమే. మార్క్స్ కూడా తాను బ్రతికినంతకాలం రాజకీయార్థిక విషయాలకు సంబంధించి తన భావాలను పరిస్థితుల కనుగుణంగా మార్చుకుంటూనే అభివృద్ధి పర్చుకున్నారు.

కమ్యూనిజంలో మరొక సమస్య ఆచరణకు సంబంధించినది. మార్క్స్ తన అనుయాయుల్ని ప్రపంచాన్ని విశ్లేషిస్తూ కూర్చోమనలేదు. దాన్ని మార్చమని పిలుపిచ్చాడు. ప్రపంచాన్ని మార్చే క్రమంలో మార్క్సిస్టు ఏమేరకు కృతకృత్యులయ్యారో ఆ మేరకు కమ్యూనిజం "ప్రజాఉద్యమ సిద్ధాంతంగా" (Doctrine of Mass Movement) రూపొందించింది. ఈ విషయంలో కమ్యూనిజానికి మిగతా ప్రజా ఉద్యమాలకు గల తేడా, దానిలోగల, దోపిడీని విప్లవాత్మకంగా ప్రతిఘటించగల శక్తి, అలాంటి శక్తిలో విశ్వాసాన్ని పెంపొందించగల చారిత్రక, శాస్త్రీయ దృక్పథంలోను గమనించవచ్చు. ప్రపంచాన్ని మార్చటమే తక్షణ కర్తవ్యమైనప్పుడు దాని నిర్వహణకు అవసరమైన సూత్రీకరణలు, సాధారణీకరణలు తక్షణ కర్తవ్యానికి అనుగుణంగా కాలయాపన లేకుండా నిర్ధారించుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. పైగా అంతిమ విజయం పీడితులదేనని కమ్యూనిజం పేర్కొంది. ప్రపంచంలో కోట్లాది ప్రజానీకం కమ్యూనిజం "విశ్వాసం" గా జీవిస్తున్నారు. తమ విముక్తి పోరాటాలలో మార్క్స్ ప్రతిపాదించిన అసలు సిద్ధాంతానికి దూరమౌతూ కమ్యూనిజాన్ని మూఢంగా విశ్వసిస్తున్నవారు లేకపోలేదు.

కమ్యూనిజంలో ద్యోతకమయ్యే విభిన్న ధోరణులకు గల మరొక కారణం మారుతున్న ప్రపంచమే. మార్క్స్ కాలంనాటికి ఇప్పటికీ ప్రపంచం ఎంతో మారింది. మార్క్స్ దృష్టికేరాని ప్రపంచంలోని ఎన్నో ప్రాంతాలు ఎన్నో మార్పులకి లోనయ్యాయి. జర్మనీలో సోషలిస్టు విధానాలను ఆయన గమనించటమేకాదు, రష్యాలో విప్లవం సంభవించవచ్చునని కూడ తలచింది నిజమే. కాని ఆయన పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఇంగ్లాండ్‌లోను, ఉత్తర అమెరికాలోను విప్లవ కార్య రంగం ఏర్పడిందని సిద్ధాంతీకరించారు. అయినప్పటికీ ఏ రకమైన పారిశ్రామిక అభివృద్ధిని సాధించని మూడవ ప్రపంచ దేశాల ప్రజానీకం ఆయన సిద్ధాంతాలను ఆచరించడంలో చూపుతున్న ఉత్సాహం మనల్ని తికమక పెడుతుంది. కమ్యూనిస్టు విప్లవం రావాలంటే ఆర్థిక జీవనం అభివృద్ధిచెంది తద్వారా విప్లవానంతర కాలంలో కనీసం ఒక మేరకు రాజకీయ స్వేచ్ఛ లభించే అవకాశం ఉండాలని మార్క్స్ సిద్ధాంతం. కానీ మూడవ ప్రపంచ దేశాలలో రాజకీయ స్వేచ్ఛ కొరకు అవసరమైన ఆర్థికాభివృద్ధి సాధనకు మార్క్స్ సిద్ధాంతాన్ని జాతీయ వాదంతో జతచేసి ప్రజా బాహుళ్యాన్ని ఉత్తేజ పరచగల ఒక కొత్త భావనగా రూపొందించటం జరుగుతున్నట్టు మనం గమనించవచ్చు.

మార్క్సిస్ట్ సిద్ధాంత వారసత్వాన్ని కొనసాగిస్తున్నామని భావించేవారి ఉద్దేశంలో అతి ముఖ్యమైన ఆర్థిక, సామాజిక, రాజకీయ, తాత్వికాంశాలపై మార్క్స్ వెలిబుచ్చిన భావాలలో ఊగిసలాట ధోరణి గోచరిస్తుంది. (ఆయన చర్చించిన విలువల సిద్ధాంతం (Theory of value) ఆర్థిక విశ్లేషణకు దోహదపడుతుందో లేదో కాపిటల్ మూడవ భాగం ప్రచురించే వరకు స్పష్టంగా తెలియదు.) వస్తువు విలువను దాని వెలగా మార్చవచ్చా అన్న ప్రశ్నకు ఆయన చెప్పిన పరిష్కారం కూడా ఆయన అనుయాయులలో చాలామందికి సంతృప్తి ఇవ్వలేదు. పెట్టుబడిదారీ సమాజం పతనం ఖాయమని సిద్ధాంతీకరించిన మార్క్స్ అది ఎలా సంభవమో స్పష్టంగా పేర్కొనలేదు. లాభాలరేటు పడిపోవటం ద్వారా సంభవిస్తుందా? లేక అధిక ఉత్పత్తి - అల్ప వినిమయ పరిస్థితులవల్ల సంభవిస్తుందా? ఇలాంటి అతిముఖ్యమైన విషయాలను స్పష్టంచేయకుండా చర్చకు అనువుగా సమస్యను తెరచిపెట్టి ఉంచినందువల్ల ఇంకా ఇప్పటికీ దీన్ని గురించి చర్చ కొనసాగుతూనే ఉంది. ఇలాంటి అస్పష్టతలవల్ల పెట్టుబడిదారీ

వ్యవస్థ పతనాన్ని కోరే మార్క్స్ అనుయాయులు వారివారి వివేచన సామర్థ్యాన్ని బట్టి, పరిస్థితులనుబట్టి సూత్రీకరణలు చేసుకొనే అవకాశం ఏర్పడింది. అదీగాక ఆయన ఆర్థిక విశ్లేషణ చేసిననాటికి పెట్టుబడిదారీ వ్యవస్థలో గుత్తాదిపత్యం రాలేదు. పెట్టుబడి గుత్తపెట్టుబడిగా మారుతుందని చెప్పడం నిజమే, కాని అదెలా చలిస్తుందో తెలిపే సూత్రాలను స్పష్టంచేయలేదు. సామ్రాజ్యవాద దశను ఆయన ఊహించనేలేదు. మార్క్స్ తత్వదర్శనంలో సామ్రాజ్యవాద దశ విశ్లేషణకు అంతగా ప్రాముఖ్యంలేని విషయమే ఐనా, పేట్టుబడిదారీ (Capitalist World Order) ను విశ్లేషించే ఆధునిక మార్క్సిస్టులకు అది మౌలికాంశమే.

సామాజికాంశాల సిద్ధాంతీకరణలో కూడా మార్క్సిజంలో అస్పష్టత గోచరిస్తుంది. కమ్యూనిస్టు మానిఫెస్టోలో సమాజం రెడువర్గాలుగా చీలిపోయి ఉందని చెప్పారాయన. మిగులు విలువ సిద్ధాంతాన్ని చర్చించే సందర్భంలో మధ్యతరగతి గురించి పేర్కొన్నారు. రెండువర్గాలుగా చీలిన సమాజంలో ఈ మూడోవర్గం ఎక్కడణ్ణుంచి వచ్చిందో బెర్న్‌స్టయిన్ లాంటి మార్క్సిస్టులకి కూడా అంతుచిక్కని విషయంగానే మిగిలింది. వర్గం అనేదాన్ని కూడా మార్క్స్ నిర్దిష్టంగా నిర్వచించలేదు. కాగా రైతాంగాన్ని ఆయన విప్లవశక్తిగా పరిగణించకపోవడం అటుంచి హేళనగా మాట్లాడారు. సామాజిక విప్లవంలో రైతాంగానిది కేవలం సహాయక పాత్రే. కానీ మార్క్సిజం పాక్ దిశగా పయనించి చైనాలో రైతాంగాన్ని విప్లవశక్తిగా మార్చిన విషయం మనం ఎరిగిందే. దీనివల్ల మార్క్సిజం స్పష్టత , నిర్దిష్టత లోపించిన సరళమైన సిద్ధాంతంగా దర్శనమిస్తుంది.

మార్క్స్ ప్రతిపాదించిన అన్ని సిద్ధాంతాలకన్నా అస్పష్టమైంది ఆయన రాజకీయ సిద్ధాంతం తన కాలంలోనే అదిక ప్రాబల్యం పొందిన జాతీయవాదాన్ని గురించి తన సిద్ధాంతీకరణలో శ్రద్ధగా పరిశీలించినట్లు కనిపించదు. సమకాలీన రాజకీయ సంఘటనలకు ఆయన స్పందించిన మాట నిజమే. దీన్ని మనం ఆయన గ్రంధాలు పద్దేనిమిదవ బ్రమైరీ, క్లాస్ వార్ ఇన్ ఫ్రాన్స్ లలో గమనించవచ్చు. రాజ్యాన్ని గురించి మార్క్స్ ఒక సమగ్రమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించనేలేదు. అలాంటి సిద్ధాంతాన్ని ప్రతిపాదించటం తనొక్కడికే సాధ్యమని ఆయన భావించికూడా ఆపని చేయలేదు. దీని ఫలితంగా ఆయన అనుయాయులు పెట్టుబడిదారీ రాజ్య సిద్ధాంతాన్ని ప్రతిపాదించే క్రమంలో ఆయన్ని అధిగమించిపోయారు. యధార్ధరాజకీయాల దృష్ట్యా పార్టీకి, నాయకత్వానికి, జన బాహుళ్యానికి మధ్య ఉండవలసిన సంబంధాలను ఆయన ఎక్కడా చర్చించలేదు. కమ్యూనిస్టులీగ్ మొదటి ఇంటర్నేషనల్‌లో క్రియాశీలకంగా ఆయన పాల్గొన్న అవి కమ్యూనిస్టు పార్టీ అంతటి దృఢమైన, సమగ్రమైన వ్యవస్థలుకావు. ప్రజా ఉద్యమాలను లేవదీసే, జనబాహుళ్యమే పునాదిగాగల పార్టీలు ఆయన చనిపోయాకే ఆవిర్భవించాయి. శ్రామక వర్గ విముక్తిని శ్రామికులే సాధిస్తారని ఆయన సిద్ధాంతీకరించారు. కానీ శ్రామిక వర్గ నాయకత్వం (ఆయనతో సహా) బూర్జువావర్గాల నుండే రావడం మనం గమనించవచ్చు. వీరందరూ తాము మార్క్సిస్టులమేనని భావిస్తారు. రాల్ఫ్‌మిలీ బాండ్ అన్నట్టు మార్క్స్ సిద్ధాంతంలో విశ్వముంటేచాలు వర్గ గుణగణాలతో సంబంధంలేకుండా ఎవరైనా మార్క్సిస్టునని చెప్పుకోవచ్చు. తమకు అర్థమైన మేరకు దాన్ని వారు ఆచరిస్తున్నారుకూడా. కమ్యూనిజంలో విభిన్న ధోరణులకు ఇది బలీయమైన కారణం.

కమ్యూనిస్టు సిద్ధాంతంలో ఆఖరి సమస్యగా తత్వ శాస్త్రాన్ని పేర్కొనవచ్చు. తత్వం ఆదర్శభూయిష్టమైనదనీ సామాజిక విప్లవానంతర దశలో దాని అవసరం ఉండదని మార్క్స్ భావించారు. అయినా విప్లవాలు ఇంకా సుదూరంలోనే ఉన్నా కారణ తత్వ శాస్త్రం అవసరం ఎంతగా ఉందో వివిధ కమ్యూనిస్టు సిద్ధాంత కర్తల భావాలను పరిశీలిస్తే తెలుస్తుంది. మార్క్స్, ఎంగెల్స్ భావాలలో కూడా - వారెంత శాస్త్రీయంగా వివరించ ప్రయత్నించినా తాత్విక భావాల వాసన కనిపిస్తూనే ఉంది. మార్క్సిజంలో అంతర్లీనంగా ప్రవహించే హెగెల్ తత్వాన్ని పునరుక్తి చేసేందుకా అన్నట్లు లూకాష్ (Lucacs) మార్క్స్ చిన్నప్పటి తరాల్ని ప్రచురించి ప్రచారంలోకి తెచ్చారు. 1930ల తర్వాత మార్క్స్ చిన్నప్పటి రాతల్లో మానవీయత (Humanism), 'పరాయీకరణ' (Al

ienation) అనే భావాలను అవాంఛనీయమైన ప్రశక్తి కలిగించి 'యువమార్క్స్' ప్రతిపాదించింది సరైందా లేక వృద్ధమార్క్స్ (Old Marx) భావాలు సరైనవా? అని మీమాంసకు అవకాశమేర్పడి పశ్చిమ దేశాల కమ్యూనిస్టు భావజాలం (Western Marxism) లో 'ఫ్రాంక్‌ఫర్ట్ స్కూల్' స్ట్రక్చరలిస్టు మార్క్సిజం అనే రెండు భిన్న భావనా సాంప్రదాయాలు ఆవిర్భవించాయి.

నిర్దిష్టతలోపించి, అస్పష్టమైన, వంశాత్మకమైన భావాలతో మార్క్సిజం ఒక సువిశాలమైన తత్వ శాస్త్రాన్ని ప్రతిపాదించింది. మార్క్స్ మరణానంతరం ఆయన తత్వ శాస్త్రం ఆధారంగా తాము కలలుగనే కమ్యూనిస్టు వ్యవస్థ స్థాపన కోసం ఎందరో మేధావులు, విప్లవకారులు తమతమ దేశ కాలమాన పరిస్థితులకనువైన సూత్రాలను రూపొందించుకొని ఆచరించటం మొదలైంది. దేశ, కాల, మేధోజీవన స్థాయిల్లో బేధాలున్నట్లే ఆయా దేశాలలో ఆవిర్భవించి ఆచరించబడుతున్న కమ్యూనిస్టు సిద్ధాంతాల్లో విభిన్న ధోరణులు గోచరిస్తాయి. ఎన్నో రకాల కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆవిర్భవించిన అవన్నీ కొద్దో గొప్పో మార్క్సిజం మూలాధారంగా జనించినవే. మార్క్సిజం సాగిన కొత్తదారులెన్నో ఉన్నాయి. అందులో ముఖ్యమైనవిగా భావించే కొన్నింటినే మనం చర్చిస్తాం.

**12.4 లెనినిజం (1870 -1924)**

ప్రపంచ చరిత్రలోనే ప్రప్రథమ సమసమాజ స్థాపకుడుగా, బోల్షివిక్ విప్లవ కారుడుగా, మార్క్సిస్టు మనోపాధ్యాయాల్లో ఒకడుగా కీర్తించబడుతున్న లెనిన్ ఆధునిక ప్రపంచానికి సుపరిచితులే. "1917లో" రష్యాలో లెనిన్ నాయకత్వంలో "బోల్షివికుల" సాధించిన విప్లవం ప్రపంచ కార్మిక వర్గానికే మార్గమైంది. జారు చక్రవర్తులపాలనలో నలిగిపోయిన రష్యా, అక్టోబర్ విప్లవంలో సోషలిస్టు సమాజంగా ఏర్పడింది. దీన్ని సాధించింది బోల్షివిక్ పార్టీ దాని నాయకుడు "వ్లాదిమిర్ లెనిన్" జారు రష్యాను సోషలిస్టు రష్యాగా సామాజిక విప్లవం ద్వారా సాధించటానికి వారికి మార్గదర్శకంగా పనిచేసింది మార్క్సిస్టు సిద్ధాంతమే.

**12.5 లెనిన్‌కు పూర్వం రష్యాలో విప్లవ కార్య కలాపాలు అభివృద్ధి**

రష్యాలో సామాజిక విప్లవ సాధనకు లెనిన్‌కంటే ముందే బీజాలేర్పడ్డాయి. 1872లోనే మార్క్స్ కాపిటల్ గ్రంధం రష్యన్ భాషలోకి అనువదించబడింది. ఇది కాపిటల్ అనువాదాలన్నింటిలోనికి మొదటిది. అంతకుముందే 1860లో మార్క్స్ 'పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ' ని 'పాపులిస్ట్ రివల్యూషనరీస్'గా ఏర్పడ్డ ఒక విప్లవ సంఘపు సభ్యుడు ట్కాచేవ్ (Tkatchev) రష్యన్ భాషలోకి అనువదించాడు. పాపులిస్టుల మార్క్సిస్టు సిద్ధాంత అధ్యయనం కొన్ని అంశాలకే పరిమితమైనప్పటికీ వారు దాన్ని సీరియస్‌గానే పాటించారు. మార్క్స్, ఎంగెల్స్ రష్యాలో విప్లవ పరిణామాలకు ఆకర్షితులైనవారు కూడా. విప్లవకరమైన కార్మికవర్గంలో లేకపోయినప్పటికీ గ్రామీణ పేద రైతాంగం ప్రముఖ శక్తిగా రష్యాలో విప్లవాన్ని సాధించవచ్చునన్న రష్యన్ పాపులిస్టుల వాదనను అంగీకరించే స్థితికి కూడా మార్క్స్ చేరారు. అయితే విప్లవం జరిగే క్రమంలో తీసుకోవాలని ఆయన ప్రతిపాదించిన జాగ్రత్తలు అన్నీ యిన్నీ కావు. అవి పాపులిస్టుల గుండే ధైర్యాన్నే చెదరగొట్టాయి. అయితే ఇంకా అప్పటికి పాపులిస్టులు క్రియాశీలక సంఘంగా రూపొందనే లేదు. అలాంటి పరిస్థితులు రష్యాలో 1890 తర్వాతనే ఏర్పడ్డాయి. రష్యన్ మార్క్సిస్టులు 1883లో జెనీవాలో గ్రూప్ ఫర్ ది ఎమాన్సి పేషన్ ఆఫ్ లేబర్ అనే ఒక విప్లవ సంఘంగా ఏర్పడ్డారు. ఇందులో సభ్యుల సంఖ్య ముగ్గురే. వాళ్ళు జార్జ్ ప్లెఖనోవ్, పావెల్ ఆక్సెల్ రాడ్, వేరాసచేలిచ్. ఇందులో ప్లెఖనోవ్, తాను మార్క్సిస్టుననే ప్రకటించుకున్నాడు. ఆయనే 20వ శతాబ్దారంభం వరకు రష్యన్ మార్క్సిస్టు వర్గానికి నాయకుడు, ఎందరో విప్లవకారులకు సిద్ధాంతాలు బోధించిన శిక్షకుడు. చెప్పుకోతగ్గ ఆయన చివరి గ్రంధం ఫండమెంటల్ ప్రాబ్లమ్స్ ఆఫ్ మార్క్సిజం 'Marxism is a Complete The

oretical System' అన్న వాక్యంతో మొదలవుతుంది. ఊహత్మక సోషలిజం (Utopian Socialism) ఆది భౌతికవాదం, ఫ్రెంచి భౌతికవాదం బెర్న్‌స్టయిన్ భావాలలోని రివిజనిజం మీద ఆయనచేసిన వాఖ్యాలు పశ్చిమ దేశాలలో సంచలనాన్నే రేపా యి. చారిత్రక భౌతికవాదం దృక్పథంతో కళాత్మక విలువల్ని (Aesthetics) ప్లేఖనోవ్ పరిశిలించారు. లాఫర్గ్, మెహరింగ్‌తో కలసి ప్లేఖనోవ్ కళ నిస్సందేహంగా వర్గ విలువలకు ప్రతిబింబమేనని అంతిమ నిర్ణయంలో కళాఖండంలోని వస్తువే ప్రదానం కాని రూపం కాదని సిద్ధాంతీకరించారు. మార్క్సిస్టు సంప్రదాయక దృఢత్వానికి (Marxist orthodoxy) సిద్ధాంతాలు ప్రబ లంగా దోహదం చేశాయి. అవి 19వ శతాబ్దాంతం వరకు విశ్వసించబడుతూనే వచ్చాయి. ప్లేఖనోవ్ చేసిన సూత్రీకరణలు ఎంత చిత్రంగా ఉంటాయె ఆయన సిద్ధాంతాల సారాన్ని పరిశిలించిన తెలుస్తుంది. ఆయన ఉద్దేశ్యంలో 1890 నాటికి రష్యా పెట్టు బడిదారీ దేశమే. ఎందుకంటే అర్ధ బానిసలు లేరంటే మార్కెట్టూ, వేతన కూలీలూ మాత్రమే ఉన్నరని అర్ధం. మార్క్స్ కాపిటల్ ఏడవ అధ్యాయం అధారంగా రష్యాలో పరిస్థితుల్ని పరిశీలించి ప్లెఖనోవ్ ఉత్పత్తి క్రమంలో పెట్టుబడి రష్యాలో ఎప్పుడో జొరబ డిందని (1890నాటికే) భావించారు. రష్యాలో ఫ్యాక్టరీ తరహ ఉత్పత్తి వచ్చినట్లేనని, దానితో శ్రామిక వర్గం కూడ ఏర్పడిందని, వారే రాబోయే విప్లవాలకు నాయకత్వం వహించి దాన్ని సాధిస్తారని సిద్ధాంతీకరించారు. 1917 అక్టోబర్ విప్లవం విజయం సాధిం చేనాటికి రష్యా సామాజికంగా, ఆర్ధికంగా ఎంత వెనుకబడివుందో తెలిసిన వారినెవరినైనా ప్లెఖనోవ్ సిద్ధాంతం ఆశ్చర్యంలో ము ంచెత్తక మానదు. ముఖ్యంగా ప్రదర్శించిన ధోరణికి ప్లెఖనోవ్ అవగాహన భిన్నమైనది.

1880 నుండి 1898లో ప్లెఖనోవ్, ఆయన అనుయాయుల ఆధ్వర్యంలో రష్యన్ సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీ ఆవి ర్భవించే వరకు సుమారు 18 సంవత్సరాల కాలం రష్యన్ కమ్యూనిస్ట్ ఉద్యమంలో స్థబ్దత కనిపిస్తుంది. పార్టీ ఆవిర్భవించిన నా టినుండి దాని సభ్యులు ఆర్ధికాంశాలకు ప్రాధాన్యమిచ్చేవారుగాను రాజకీయాంశాలకు ప్రాధాన్యం ఇచ్చేవారుగాను ఆంతరంగిక ంగా చీలిపోయి ఉన్నప్పటికీ కొంతకాలం వరకు ఐక్యంగానే పనిచేశారు. శ్రామికుల రోజువారీ ఆర్థిక ధ్యేయాలకన్నా విప్లవరాజకీ య ధ్యేయాలకే పార్టీ ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, మార్క్సిస్ట్ తాత్విక సాంప్రదాయంలో దృఢవిశ్వాసంగల సిద్ధాంత కర్తల (Or thodox Marxists) చెప్పుచేతల్లో మాత్రమే పార్టీ నడవాలని ప్లెఖనోవ్ వాదించారు. దీని ప్రభావం ఆయన తర్వాతి కాలంలో రష్యన్ విప్లవోద్యమాలకు నాయకత్వం వహించిన వారిపై ప్రత్యేకంగా లెనిన్‌పై అపారంగా తాను జీవించినంతకాలం పార్టీ నా యకత్వం సాంప్రదాయక మార్క్సిస్ట్ సిద్ధాంత కర్తల చేతుల్లోనే ఉండాలని లెనిన్ విశ్వసించటమే కాదు ఆచరించటానికి సర్వదా ప్రయత్నించారు కూడా.

లెనిన్ 1900వ సంవత్సరంలో సైబీరియా ప్రవాసం నుండి తిరిగి వచ్చిన తరువాత సాంప్రదాయక కమ్యూనిస్టు సిద్ధాం తాల ఆధారంగా పార్టీని దృఢమైన వ్యవస్థగా రూపొందించే కార్యక్రమాన్ని చేపట్టిన ప్లెఖనోవ్‌కు తన మద్దతును ప్రకటించారు. దీనికి ప్రజలు మద్దతు సంపాదించటం కోసం 'ఇస్క్రా' పత్రికను లెనిన్ స్థాపించారు. రష్యాలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఏర్పడే ఉందా లేదా? ఒకవేళ ఉంటే విప్లవంలో రైతాంగం పాత్ర ఎలాంటిది? అనే విషయాలపై రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ లో అభిప్రాయబేధాలు పొడసూపాయి. చివరకు ఈ బేధాలే పార్టీ బోల్షివిక్కులు, మెన్షివిక్కులుగా చీలిపోవటానికి అంకురార్పణ చేశాయి. ఈ బేధాల గురించి లెనిన్ 'వాటీజ్ టు బి డన్' అనే వ్యాసంలో చర్చించారు. పార్టీ చీలికపై వ్యక్తిగత వైషమ్యాల ప్రభావం అంతో ఇంతో లేకపోలేదు. 1905/6 సంవత్సరాల మధ్య మెన్షివిక్కులు, బోల్షివిక్కులు విప్లవంలో రైతాంగం పాత్ర గురించి భిన్నాభిప్రాయాలకు తావివ్వటంతో పార్టీ చీలిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. మెన్షివిక్కులు రైతాంగ పాత్రపై అపనమ్మ

కాన్ని ప్రదర్శించారు. పార్టీ కార్యకలాపాలు బహిరంగంగానే (Legal)) బోల్షివిక్కుల్లో ప్రముఖుడు మార్టోవ్ (Karl Koutsky) లెనిన్ బోల్షివిక్ పార్టీనాయకత్వంలోనే, రష్యా మొదటి ప్రపంచ యుద్ధంలో కూరుకుపోయివున్న సమయంలో నవంబర్ 1917 విప్లవాన్ని విజయవంతంగా నడిపి ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్ట్ వ్యవస్థకు అంకురార్పణ చేశారు. ఈ విప్లవ విజయానికి మార్క్సిస్ట్ సిద్ధాంతం, ఆచరణకి దోహదపడ్డాయి. మార్క్సిస్ట్ తత్వ శాస్త్రాన్ని సైద్ధాంతికంగాను, ఆచరణలోను లెనిన్ ఎన్నో కొత్త పుంతలు తొక్కించారు. స్థూలంగా లెనినిజం అంటే ఆచరణలో "మార్క్సిజమే".

**12.6 లెనినిజం అంటే ఏమిటి?**

స్టాలిన్ 1924లో ప్రచురించిన 'ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం' అనే గ్రంథంలో లెనినిజం అంటే సామ్రాజ్యవాద దశలోని శ్రామిక వర్గ విప్లవాన్ని గురించి, మార్క్సిజమేనని సాధికారికంగా నిర్వచించారు. సామాజిక విప్లవం సాధించటానికి రష్యా పరిస్థితులకు అన్వయించిన మార్క్సిజమే లెనినిజం అని కూడ అనే గ్రంథంలో స్టాలిన్ పేర్కొన్నారు. కానీ దానిని ఆయన అంగీకరించ లేదు.

20వ శతాబ్దం ఆరంభంలో రష్యా పరిస్థితి ఆర్థికంగా వెనుకబడ్డ ఎన్నో వలస దేశాల పరిస్థితులకన్నా భిన్నమైనదేమీకాదు. కాబట్టి లెనిన్ మార్క్సిజాన్ని రష్యా కన్వయించటంతో సరిపుచ్చక సామ్రాజ్యవాద దశను అర్థంచేసుకునేంత విశాలంగా దాన్ని సైద్ధాంతికంగా విస్తరింపజేశారు. ఆయన సిద్ధాంతము ఆచరణ సామ్రాజ్యవాద దశలో ఆర్థికంగాను పారిశ్రామికంగాను వెనుకబడ్డ వలసదేశాలపై ఎంతో ప్రభావాన్ని చూపెట్టాయి.
అందుకే ...

Leninism is an adoption of Marxism to non industrialised economies and to Societies with a predominantly peasant populations.

అనవచ్చు. లెనినిజానికి ఎంతోప్రాముఖ్యం కలగటానికి కారణం ప్రపంచంలో అలాంటి సమాజాలెన్నో ఉండటమే.

తాను అత్యంత విశ్వాస పాత్రుడైన మార్క్సిస్ట్‌నని చెప్పుకున్నాడు లెనిన్. సాంప్రదాయక మార్క్సిస్ట్ సిద్ధాంతాలను సామ్రాజ్యవాద దశలోని సామాజిక పరిస్థితులకు అన్వయించ వీలైయేంత ఆధునికంగా ప్రతిపాదించి, రష్యాకన్వయించి విజయాన్ని సాధించాడు లెనిన్. ఈ క్రమంలో ఆయన మార్క్సిజంలో ఎన్నో మార్పులు, చేర్పులు చేస్తూ ఆచరణ యోగ్యమైన నూతన సిద్ధాంతాలను ప్రతిపాదించారు. మార్క్స్ తన సిద్ధాంతాలు ప్రతిపాదించే కాలంనాటికి పెట్టుబడికి గుత్తలక్షణాలు ఏర్పడి సామ్రాజ్య వాదానికి దారితీయటం ఇంకా సంభవించలేదు. మారిన నూతన పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించే క్రమంలో లెనిన్ మార్క్సిజాన్ని పునర్వ్యక్తీకరించిన వలసే వచ్చింది. దీని ఫలితమే మార్క్సిజం లెనినిజంగా భావించబడుతున్న ఎన్నో సిద్ధాంతాల సంచయం. ఈ నవీన సిద్ధాంతాల ప్రాతిపదనతో మార్క్సిస్ట్ తత్వ శాస్త్రాన్ని సుసంపన్నం చేశాడు లెనిన్. ఇందులో ముఖ్యమైనవి సామ్రాజ్యవాద సిద్ధాంతం, పార్టీ సిద్ధాంతం, విప్లవ పంథా, బూర్జువా శ్రామిక వర్గ విప్లవాలపై ఆయన భావాలు, రాజ్య సిద్ధాంతం , గతితార్కిక భౌతికవాదం మొదలైనవి.

**12.7 లెనిన్ సామ్రాజ్యవాద సిద్ధాంతం**

పెట్టుబడిదారీ వ్యవస్థ మారే స్వభావంలోనే సామ్రాజ్యవాదం ముడిపడి ఉందని లెనిన్ గమనించారు. పెట్టుబడి పెరుగుతూ విస్తరిస్తూపోయే క్రమంలో అది ఇక పెరగటానికి విస్తరించటానికి అవకాశంలేని దశకు చేరుతుంది. ఇదే పెట్టుబడి దారీ వ్యవస్థ సామ్రాజ్యవాద దశ, దాని అత్యున్నత దశ, ఆఖరిదశ కూడా. ఈ దశలో పెట్టుబడి అంతుకు ముందున్న స్వేచ్ఛా

విఫణిలోని పోటీని ధ్వంసంచేసి గుత్త పెట్టుబడిగా ఆవిర్భవిస్తుంది. 20వ దశాబ్దారంభానికి పారిశ్రామిక పెట్టుబడి కార్టెల్స్ ద్వారా గుత్త పెట్టుబడికి మారటం పూర్తయింది. అదే కాలంలో పారిశ్రామికోత్పత్తికి సహాయం చేసేందుకు ఏర్పడ్డ బ్యాంకుల్లోని ఫైనాన్స్ పెట్టుబడి కూడ గుత్త పెట్టుబడిగా మారింది. ఒకానొక దశలో పారిశ్రామిక పెట్టుబడి, ఫైనాన్స్ పెట్టుబడి కలగలసిపోయి ఫైనాన్షియల్ ప్రభువర్గం (Financial Oligarehy) ఏర్పడింది. అట్లా ఏర్పడ్డ గుత్తపెట్టుబడికి లాభాలు సంపాదించాలనే వాంఛ విపరీతమైనది, అత్యంత బలీయమైనదీను. దీని పరిణామాలు మూడు:

1. పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలు పారిశ్రామికంగా వెనుకబడిన దేశాలు ఇంతకుముందు వలే తయారైన సరుకులను ఎగుమతిచేయటం పోయి సరాసరి పెట్టుబడి ఎగుమతి అవుతుంది. దీని ఫలితంగా 2. ఆర్థికంగా వెనుకబడ్డ దేశాల్లోని అశేష ప్రజానీకపు శ్రమ, వనరులు దోపిడీకి గురౌతాయి. ఇందుకోసం 3. శ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు ప్రపంచాన్ని తమ మధ్య పంచుకోటానికి ప్రయత్నిస్తాయి. లెనినుద్దేశంలో ప్రపంచ పంపకం 20వ శతాబ్దారంభానికే పూర్తయింది.

పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛా విఫణి దశ. పోటీ దశలను అధిగమించి ఆర్థిక గుత్త పెట్టుబడిగా అభివృద్ధి చెందటం అనేది పెట్టుబడిదారీ విధానపు రుజువర్తనాభివృద్ధిదే. అందుకే సామ్రాజ్యవాదం గుత్తపెట్టుబడి కన్నబిడ్డే. యుద్ధం సామ్రాజ్యవాదంలోని అనివార్య గుణమే. సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచమంతా విస్తరించి, ఇక విస్తరించటానికి వీలులేని అత్యున్నత దశకు చేరుతుంది. సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ తన క్రియాశీలతను కోల్పోయి మొద్దుబారి (Moribund) పోతుంది. వైరుధ్యాల పుట్టగా ఆవిర్భవించిన పెట్టుబడిదారీ వ్యవస్థ తాను పెరుగుతూ తనలోని వైరుధ్యాలను కూడా సమాంతరంగా పెంచుకుంటూనే వస్తుంది. అత్యున్నత దశకు చేరిన పెట్టుబడిదారీ విధానంలో (సామ్రాజ్యవాద దశలో) దానిలోని వైరుధ్యాలు కూడా అత్యున్నతంగా అభివృద్ధిచెంది చివరకు తమ పుట్టుకనిచ్చిన పెట్టుబడిదారీ వ్యవస్థనే అంతమొందిస్తాయి. ఈ దశలో పెట్టుబడికి, శ్రమకు గల వైరుధ్యం శ్రామికుల్ని ఏకంచేసి పెట్టుబడిదారీ వ్యవస్థ తన ఉనికికే ప్రమాదాన్ని సృష్టించుకుంటుంది. ఈ దశలోని మరొక వైరుధ్యం మార్కెట్లకోసం ముడిసరుకుల కోసం పెట్టుబడిదారీ దేశాల మధ్యనే గల వైరుధ్యం, ఇంకొక వైరుధ్యం వలస దేశాల ప్రజలకు, వలస పాలకులకు మధ్యగల వైరుధ్యం. యుద్ధాలు, వలసల్లో చెలరేగుతున్న జాతీయోద్యమ పోరాటాలతో సామ్రాజ్యవాద దశలో ప్రపంచం అట్టుడిగి పోతున్నట్టు కనిపిస్తుంది. నాలుగు వందల ఏళ్ళ క్రితం ఆవిర్భవించి, ఎన్నో అంతర్గత దశలను గడిచి పెట్టుబడిదారీ విధానం తన చివరి మజిలీ చేరి అంతరించిపోవటానికి సిద్ధంగా ఉందని లెనిన్ సిద్ధాంతీకరించారు.

ఈ సిద్ధాంతాన్ని లెనిన్ తన పత్రం ఇంపీరియలిజం ది హయ్యస్ట్ స్టేజ్ ఆఫ్ కాపిటలిజం లో 1916లో రేఖామాత్రంగా ప్రతిపాదించారు. రేఖామాత్రమేనని చెప్పటానికి కారణం ఈ పత్రానికి ఆయన ఏ పాపులర్ ఔట్‌లైన్ అని ఉపనామాన్ని ఇచ్చారు. ఈ సిద్ధాంతాన్ని లెనిన్ తన స్వంతమని కూడా చెప్పుకోలేదు. అంతకుముందు బ్రిటిష్ ఉదారవాద ఆర్థిక చరిత్రకారుడు హబ్సన్ ఇంకా హిల్ఫర్‌డింగ్, ముఖ్యంగా బుకారిన్ గ్రంథం 'ఇంపీరియలిజం అండ్ వరల్డ్ ఎకానమీ' ఆయనను ఎంతగానో ప్రభావితం చేసినట్లు ఆయన సిద్ధాంతం తద్వారానే మనకు తెలుస్తుంది.

కమ్యూనిస్ట్ విప్లవ రాజకీయ దృక్పధాలు లెనినిజంలో అభివృద్ధి చెందిన క్రమాన్ని తెలుసుకోవటానికి సామ్రాజ్యవాదాన్ని గురించి ఆయన విశ్లేషణ కీలకమైన అంశంగా గోచరిస్తుంది. కానీ ఈ సిద్ధాంతం ఏ మేరకు సాంప్రదాయక మార్క్సిస్ట్ తత్వానికి అనుగుణంగా ఉన్నందున విషయంపై తీవ్రమైన భేదాభిప్రాయాలున్నాయి. సి.యల్. వేపర్. మాటల్లో

His theory of imperialism, infact, in so far as it is a defence of Marxism, is both dishonest and untrue: in so far as it is true it is not a defence but an effective renunciation of the teachings of the master.

ఇలాంటి విమర్శల్లో కొద్దో గొప్పో నిజం లేకపోలేదు. కాని ఈ విమర్శకులు మార్క్సిజాన్ని కరుడుగట్టిన నిశ్చల సిద్ధాంతంగా భావిస్తున్నారు. మార్క్సిజంలో సిద్ధాంతము ఆచరణ గతితార్కికాంశాలుగా పేర్కొంటే రెండూ ఏ మేరకు ఎలా మార్పు చెందవలసిన అవసరం ఉంటుందో స్పష్టమే. ఆచరణ శీలిగా, సిద్ధాంత కర్తగా లెనిన్ ప్రతిపాదించిన మార్క్సిస్ట్ సామ్రాజ్యవాద సిద్ధాంతంలోని శాస్త్రీయతా, అశాస్త్రీయతలు అప్పుడు మాత్రమే అర్థమవుతాయి.

**12.8 లెనిన్ పార్టీ సిద్ధాంతం**

పార్టీ వ్యవస్థీకరణ సంబంధించి ఆయన 1902లో 'ఇస్క్రా' లో రాసిన వ్యాసం 'వాటీస్ టు బి డన్' లో చర్చించి ప్రతిపాదించిన సూత్రీకరణలు మార్క్సిస్ట్ విప్లవకారునిగా ఆయన ప్రతిపాదించిన మొదటి సిద్ధాంతం. ఇందులో కార్మిక సంఘాల తక్షణ ఆర్థిక లాభాపేక్షల (Economism) మీద మార్క్సిస్ట్ రివిజనిజం మీద ఆయన సైద్ధాంతిక దాడి జరిపారు. ఈ సిద్ధాంతంలో లెనిన్ పార్టీ వ్యవస్థీకరణకు సంబంధించి చేసిన సూత్రీకరణల ప్రభావం ప్రపంచ దేశాల కమ్యూనిస్ట్ పార్టీలన్నింటిపైన అపారం. పార్టీ అంటే ఆయన మాటల్లో

A small, compact core, consisting of reliable, experienced and hardened workers, with responsible agents in the principal districts and connected by all the rules of strict secrecy with the organizations of revolutionists, can, with the wide support of the masses and without an elaborate set of rules, perform all the functions of a trade union organisation, and perform them, moreover, in the manner the social democrats desire.

ఈ సూత్రీకరణ తద్వారా ఏర్పడే పార్టీ ఖచ్చితంగా మార్క్సిస్ట్ సిద్ధాంతానికి అనుగుణంగా లేదన్న స్పృహ ఆయనకు లేకపోలేదు. శ్రామిక వర్గ విముక్తి కేవలం శ్రామిక వర్గం చేతుల్లోనే ఉంటుందన్న మార్క్స్ వ్యాఖ్యాన్ని ఎన్నో చోట్ల పేర్కొన్న, విప్లవ నాయకత్వం గురించి మాట్లాడినప్పుడల్లా లెనిన్ అశేష శ్రామిక వర్గానికి తన పార్టీ సిద్ధాంతంలో ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇవ్వకపోవటాన్ని గమనించవచ్చు. దీనికి కారణాన్ని పేర్కొంటూ లెనిన్ శ్రామికుల్లో ఇంకా విప్లవ చైతన్యం రాలేదని ఇది వారికి వారి వర్గం నుండి కాక బయటనుండి మాత్రమే లబించాల్సి ఉంటుందనీ వివిధ దేశాల చరిత్రలు పరిశీలిస్తే శ్రామికవర్గాలు తమంతట తాము కేవలం ట్రేడ్ యూనియన్ మనస్తత్వం కన్నా ఉన్నతమైన విప్లవ చైతనాన్ని పెంపొందించుకోలేక పోయినట్లు కనిపిస్తుందని, అందుకు కొద్దిమందితో కూడిన పార్టీ అవసరం అనివార్యమని లెనిన్ సిద్ధాంతికరించారు. శ్రామికుల్ని వాళ్ళమానాన వాళ్ళని వదిలేస్తే ట్రేడ్ యూనియనిస్టులుగా కాగలరేమో కానీ సోషలిస్టులు కాలేరని, సోషలిస్టు భావాలు వారికి మధ్య తరగతి మేధావులనుండే రావాలని పేర్కొంటూ లెనిన్ మార్క్స్ సిద్ధాంతంనుంచి చాలా దూరమే జరిగినట్లు తోస్తుంది. శ్రామిక వర్గంలో అపనమ్మకాన్ని ప్రదర్శించినట్లుగా కూడా తోస్తుంది.

పార్టీ వ్యవస్థలో వృత్తి విప్లవకారులు "(Professional Revolutionaries)" ఉంటారు. ఎందుకంటే, లెనిన్ ఉద్దేశంలో "the struggle against the political policy requires special qualities" శ్రామికుల్లోని సహజోద్వేగతకు (Spontaneity) వృత్తి విప్లవకారుల్లో గుణాత్మకమైన చైతన్యానికి మధ్య గిరిగీసి లెనిన్ శ్రామిక వర్గ విప్లవాన్ని క్రమ

శిక్షణా మార్గంలో నడపటానికి గుణాత్మక చైతన్యం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పాడు. అది సాంప్రదాయక మార్కిస్ట్ తాత్విక దృఢ చిత్తుల్లో మాత్రమే ఉంటుందని వారు చాలా కొద్దిమందే ఉంటారని వారితోనే పార్టీ ఏర్పడాలని లెనిన్ పేర్కొన్నాడు. అలా గని ఆయన ప్రజాసంఘాలకు వ్యతిరేకత ప్రదర్శించలేదు. ఆయన పేర్కొన్నట్టు -

We must have such circles, trade unions and organisations everywhere in as large a number as possible and with the widest variety of functions but it would be absurd and harmful to compound them with the organisation of revolutionaries, to efface the broad line between them to make still move hazy the all too faint recognition of the fact that in order to 'Serve' the mass movement we must take people who will devote themselves exclusively to social democratic activities, and that such people must train themselves patiently and steadfastly to be professional revolutionaries.

శ్రామిక వర్గానికి అగ్రగామిగా (Vanguard of the proletariat) నిలిచి విప్లవ కార్యకలాపాలను నడిపించే బాధ్యత పార్టీదే. శ్రామిక వర్గాన్ని నడిపించే క్రమంలో పార్టీ సభ్యులు చేయకూడని పొరపాట్లు రెండు. మొదటిది: ప్రజల నాడి తెలుసుకోకుండా ముందుకు చొచ్చుకుపోవటం (Running ahead) రెండవది: ప్రజా చైతన్యంకన్నా వెనుకబడటం (Logging behind).

ప్రజాస్వామిక కేంద్రీకరణ (Democratic Centralisation) అనే సూత్రంపై పార్టీ పనిచేయాలి. అంతర పార్టీ ప్రజాస్వామ్యానికి లెనిన్ వ్యతిరేకికాదు. కానీ ఆ కాలపు రష్యా పరిస్థితుల్లో అది సాధ్యంకాదని పేర్కొంటూ మొండి ఘటాలైన ఊహావాదులు మాత్రమే దాన్ని కోరతారని -

The leadership would therefore have to be chosen through the oligarichical principle of co-operation అన్నాడు లెనిన్. ఇది చాలామంది మార్కిస్టుల విమర్శలకు గురైంది.

విప్లవ రాజకీయ పార్టీ అనే ఆయుధం లేకుండా అధికారం కోసం పోరాడే శ్రామిక వర్గానికి మిగిలేది ఏదీ లేదని చెప్పాడు లెనిన్. అయితే సబైన్ విమర్శించినట్లు పోట్టీ బూర్జువా మధ్యతరగతి మేధావులు విప్లవకారులు కాలేరన్న మార్క్స్ సిద్ధాంతాన్ని కాదని లెనిన్ వారితో పార్టీ ఏర్పాటును కోరటం మార్క్సిజానికి లెనిన్ ఎంతో దూరం కావటమే. అయినప్పటికీ ప్రపంచంలోని కమ్యూనిస్ట్ పార్టీలన్నింటిని నిర్మితికి, విప్లవాచరణకు లెనిన్ పార్టీ సిద్ధాంతమే ఇప్పటికీ బ్లూ ప్రింట్‌గా ఉపయోగపడుతున్నది. తన సిద్ధాంతంపై వచ్చిన అనేక విమర్శలకు సమాధానం చెపుతూ లెనిన్ తాను ప్రతిపాదించిన కాలంనాటి నిర్దిష్టమైన చారిత్రక పరిస్థితులనుంచి దాన్ని విడదీసి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పరిశీలించరాదని అన్నారు. మార్క్స్ తన రాతల్లో పార్టీ అవసరాన్ని గురించి పేర్కొన్నాడు గానీ ఒక సమగ్రమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదు. ఎంత విశ్వజనీనిత లోపించిన సిద్ధాంతమైన అలాంటి దాన్ని ఒకదాన్ని మార్కిస్ట్ దృక్పథంతో ప్రతిపాదించి మార్క్సిజాన్ని ఆచరణగా మలిచాడు లెనిన్.

**12.9 లెనిన్ విప్లవ పంథా**

కార్మికోద్యమాలు విప్లవ రూపం ధరించకుండా ఏమీ సాధించలేవు. కానీ విప్లవాలను నడిపించగల చాతుర్యం, పద్ధతులు ఎలాంటివో మార్క్స్ ఎక్కడా చెప్పలేదు. బోల్షివిక్ విప్లవకారునిగా లెనిన్ కార్మిక వర్గ విప్లవ పంథాను సిద్ధాంతీకరించారు. బోల్షివిక్ విప్లవాచరణ ద్వారా లెనిన్ అనుభవంలోంచి వచ్చిన సూత్రాలివి.

ఆరంభంలో లెనిన్‌కూడా ప్లెఖనోవ్ వలెనే రష్యా మౌలికంగా పెట్టుబడిదారీ దేశమేనని, కాబట్టి విప్లవం కార్మికవర్గ విప్లవమే అవుతుందని విశ్వసించారు. 1916 వరకు లెనిన్ ప్రజాస్వామిక విప్లవాన్ని గురించే ఆలోచించాడు గానీ రష్యాలో సోషలిస్టు విప్లవం వస్తుందని భావించలేదు. రష్యన్ కమ్యూనిసస్టులందరిలోను ఈవిషయంలో 1916 వరకు ఏకాభిప్రాయమే ఉంది. అభిప్రాయ భేదాలేమైనా ఉంటే ఏ ఏవర్గాలు ఐక్యపరచి ఈ విషయన్ని సాదించాలన్నా విషయంపై అంగీకారం కుదిరినా లెనిన్‌కు ఇది అంతగా ఆమోదయోగ్యం కాలేదు. 1905 విప్లవం విఫలమైన తర్వాత లెనిన్ కు ఉదారవాదులపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.

నిజానికి సోషలిస్టు విప్లవపంథాన గురించి లెనిన్ ప్రతిపాదించిన సూత్రాలు విప్లవకారుడుగా రష్యా సమస్యల్ని అర్ధం చేసుకొనే క్రమంలో వెలువరించినవే. విప్లవంలో ఉదారవాదుల భాగస్వామ్యాన్ని తిరస్కరించిన తర్వాతే లెనిన్ ఎదుట రష్యన్ రైతాంగం నిలిచింది. విప్లవంలో రైతాంగం పాత్ర ఆశాజనకంగా ఉండవచ్చని లెనిన్ భావించారు. కేవలం కార్మిక వర్గమే విప్లవం తేగల శక్తి కలదని, రైతాంగానికి ఆశక్తి లేదని, దాన్ని 'Sack of Potatos' గా వర్ణించి హేళన చేసిన మార్క్స్ భావాలకు లెనిన్ ఉద్దేశ్యాలకు ఎంత తేడా కనిపిస్తుందో వేరే చెప్పనవసరం లేదు. ఆవిదంగా మార్క్సిస్టు సోషలిస్టు విప్లవ తత్వంలో రైతాంగానికి విప్లవ గుణాలాపాదించి సామాజిక విప్లవంలో దానికి భాగస్వామ్యం కల్పించిన మొదటి మార్క్సిస్టు విప్లవకారుడిగా లెనిన్ ను పేర్కొనవచ్చును. మెన్షివిక్కులు సహజంగానే దీనిని ఆమోదించలేకపోయారు. నిజానికి ఇది మెన్షివిక్కులతో బోల్షివిక్కుల్ని కలవనీయకుండా చేయటానికి ఆయన వేసిన ఎత్తుగడల్లో భాగమైన అయ్యుండవచ్చని కొందరు భావిస్తారు. 1905లో ఆయన రాసిన టు టాక్టిక్స్ లో విప్లవానంతరం ఏర్పడే సమాజాన్ని "రివాల్యూషనరీ డెమోక్రటిక్ డిక్టేటర్‌షిప్ ఆఫ్ ది ప్రొలెటేలియట్ అండ్ పిజాంట్రీ" అని వర్ణించారు. రైతాంగాన్ని కలుపుకోవలసిన అవసరాన్ని వివరిస్తూ లెనిన్ ఇంకా ఇలా అన్నాడు:

...it is not only by the prospect of radical agrarian reform that the peasantry is attached to the revolution, but by all its general and permanent interests as well. Even when fighting with the proletariat, the peasantry stands in need of democracy, for only a democratic system is capable of accurately expressing its interests and ensuring its predominence as a mass, as the majority. The more enlightened the peasantry becomes, the more consistently and resolutely will it stand for a through – going democratic revolution: for, unlike the bourgeoisie, it has nothing to fear from the peoples' supremacy, but on the contrary stands to gain by it.

విప్లవానంతరం భూమిని జాతీయంచేసి చిన్న చిన్న కమతాలుగా రైతులకు పంచాలని 1906లో నాల్గవ పార్టీ కాంగ్రెస్ లో ప్రతిపాదించారు లెనిన్. రాబోయే విప్లవం సామాజిక ఆర్థికాంశాలలో బూర్జువా ప్రజాస్వామిక విప్లవమే అయినా అది దాని రాజకీయ రూపంలో సోషలిస్టు విప్లవమేనన్న లెనిన్ సిద్ధాంతం ఒక పట్టాన అర్థంకానిది. సామాజిక విప్లవంలో ఎత్తుగడల ప్రాధాన్యం ఎంతటిదో బోల్షివిక్ విప్లవ చరిత్రే చెబుతుంది. ప్రాంతీయ ప్రభుత్వాలు 1917 మొదట్లో మెన్షివిక్కులు, సోషల్ రివల్యూషనరీస్ ఆసరాతో బోల్షివిక్కుల్ని నిర్బంధాలకు గురిచేస్తున్నప్పుడు ఇక విప్లవం ఏ మాత్రం బూర్జువా ప్రజాస్వామిక విప్లవం కానేరాదని, అది సోషలిస్టు విప్లవమే కావలసిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొంటూ లెనిన్ -

All hops for a peaceful development of Russian revolution have vanished for good .This is the objective situation; either complete victory for the military dictatorship, or victory for the workers armed uprising... The slogan All power to the soviets was a slogan for peaceful development of the revolution which was possible in April, May, June and up to July5-9, upto the time when actual power passed in to the hands of the military dictatorship. This slogan is no longer correct , for it does not take into account that power has changed hands and that the revolution has infact been completely betrayed by the social Revolutionaries and Mensheviks.అన్నాడు.

1917లో మిలటరీ జనరల్ కొర్నిలోవ్ ఆధిపత్యంలో జరిగిన కుట్ర భగ్నమై వామ పక్ష రాజకీయానిది పైచేయి అయింది. మాస్కో సోవియట్, సెయింట్ పీటర్స్ బర్గ్ సోవియట్ బోల్షివిక్కుల వశమయ్యాయి. ట్రాట్స్కీ బోల్షివిక్కులలో చేరాడు. ఇంకా అప్పటికీ ప్రవాసంలోనే ఉన్న లెనిన్ ఈ అదను గమనించి బోల్షివిక్కులు రాజ్యాధికారాన్ని సంపాదించటానికి సమయం ఇదేనని పిలుపునిచ్చారు. అయినా జూలై ఓటమిని ఇంకా మర్చిపోని బోల్షివిక్కులు అందుకు సుముఖత చూపనప్పుడు పార్టీనుంచి, కేంద్ర కమిటీనుంచి రాజీనామా చేస్తానని బెదిరించారు. సాధారణ సభ్యుల్ని కేంద్ర కమిటీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నడపమని పిలుపునిచ్చారు. అప్పటికీ బోల్షివిక్కుల్లో కదలిక లేకపోవటంతో తానే స్వయంగా అక్టోబర్ మధ్యలో సెయింట్ పీటర్స్ బర్గ్, ఎన్నో సంవత్సరాల ప్రవాస జీవనం తర్వాత లెనిన్ పోరాటాన్ని బాహాటంగా నడిపించటానికి బయటకొచ్చారు. ఈ విప్లవానికి ప్రణాళికలు సిద్ధంచేసి తూ.చ. తప్పకుండా నిర్వహించినవాడు ట్రాట్స్కీ అక్టోబర్ 24 1917 న ఈ విప్లవం మొదలై నవంబర్ నాటి బోల్షివిక్కుల విజయంతో ముగిసింది. ఈ విప్లవాన్ని గురించి రాస్తూ డేవిడ్ మెక్‌లెలాన్ (one of the easiest and blodless in all History ) అన్నారు.

దీనివల్ల అవగతమయ్యే విషయం ఒక్కటే. విప్లవ గమనంలో పంథాలు ఎత్తుగడలు ఎంతో ప్రాధాన్యం వహిస్తాయి. ఎక్కడ పొరపాటు జరిగినా విప్లవం అణగారిపోతుంది. అయితే సరియైన పంథా, ఎత్తుగడలు మార్క్సిస్ట్ సమాజానికి విప్లవ సిద్ధాంతాన్ని సైద్ధాంతికంగాను ఆచరణలోనూ కాచి వడపోసిన లెనిన్‌వంటి విప్లవకారులకే సాధ్యమవుతుంది. మార్క్స్ వీటిని గురించి ఎక్కడా చెప్పలేదు.

**12.10 లెనిన్ రాజ్య సిద్ధాంతం**

రాజ్యాన్ని గురించి లెనిన్ రాసిన గ్రంథాల్లో 'స్టేట్ అండ్ రివల్యూషన్' అత్యంత ప్రముఖమైనది. లూసియో కొలెట్టి అన్నట్టు (Lenins greatest) సోషలిస్టు విప్లవానంతరం రాజ్య స్వభావాన్ని గురించి ఆయన 1916లో బుఖారిన్‌తో చేసిన చర్చల ఫలితమే ఈ గ్రంథం. విప్లవానంతరం రాజ్యం అంతరించిపోవలసిన అంశాన్ని బుఖారిన్ నొక్కి చెప్తే లెనిన్ దాన్ని త్రోసి పుచ్చారు. దోపిడీ వర్గాలను అణచ టానికి (to expropriate the expropriators) రాజ్య యంత్రాంగం ఆవశ్యకతను లెనిన్ గుర్తించారు. అటు తరువాత 1917లో లెనిన్ భావాలలో మార్పు వచ్చింది. స్టేట్ అండ్ రివల్యూషన్‌లోని భావాలు ఎక్కువగా బుఖారిన్‌వే.

లెనిన్ నిర్వహించిన ప్రకారం రాజ్యం ఒక వర్గాన్ని మరొక వర్గం పీడించటానికి ఉపయోగపడే హింసాత్మకమైన బల ప్రయోగ వ్యవస్థ. అది పార్లమెంటరీ వ్యవస్థ అయినా అంతే. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని గురించి పేర్కొంటూ లెనిన్ స్టేట్ అండ్ రివల్యూషన్‌లో To decide once every few years which member of the ruling class is to repress and crush the people through parliament this is the real essence of the bourgeos Parlimentarism, not only in parliamentary constitutional monarhies but also in the most democratic republics అన్నారు. మార్క్స్ పారిస్ కమ్యూన్ గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ లెనిన్ విప్లవ ధ్యేయం రాజ్యాన్ని అంతం చేయటమేనని పేర్కొన్నారు. అయితే కమ్యూనిస్టు వ్యవస్థ ఏర్పడ్డ తర్వాత కూడా కొంతకాలం వరకూ బూర్జువా రాజ్య వ్యవస్థ ఉంటుంది కానీ బూర్జువా వర్గం ఉండదని లెనిన్ పేర్కొన్నారు. సోషలిస్టు విప్లవం  విజయం సాదించిన తర్వాత రాజ్యం అంతరించి పోవటం మొదలవటమేకాదు, అది అప్పటికే పూర్తిగా కుళ్ళిపోయి ఉంటుందని లెనిన్ అన్నారు.

రాజ్యాన్ని విప్లవనంతర దశలో సాయుధశ్రామిక పాలకవర్గం గా కూడా పేర్కొన్నారు. అయితే ఇది కూడా అంతరించి పోతుందా? దీనికి సమాదానం అవుననే. ఏ మేరకు ప్రజాభిపాయానికి దూరమైన ప్రజావ్యతిరేక కార్యాలను నిర్వహిస్తుందన్నదానిపై ఆదారపడి ఉంటుంది. విప్లవానంతర రాజ్యం శ్రామికవర్గ నియంతృత్వంగా ఉంటుందని లెనిన్ పేర్కొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ అంతకుముందే సృష్టించిన భారీ పరిశ్రమాల్ని క్రమశిక్షణతో సాయుధ శ్రామిక రాజ్య యంత్రాంగం సహాయంతో శ్రామికులు నిర్వహిస్తారు. రాజ్యాధికారులందరూ శ్రామిక వర్గపు ఆజ్ఞలన్నింటినీ నిర్వర్తించే బాధ్యతాయుతులైన సాంకేతిక నిపుణులుగా, గణకులుగా ప్రవర్తించాలి. వీరందరూ ఎప్పటికప్పుడు మారుతూ ఈ కార్యకలాపాలు అందరూ నిర్వహించగల స్థితికి చేరి అలవాటుగా మారుతుంది. ఈ విధులు అతి సాధారణమైన పనులుగా మిగులుతాయి. దానితో రాజ్యం అంతరించటం మొదలవుతుంది. మరి పార్టీ ఏమవుతుంది? పార్టీ శ్రామిక వర్గ సహచరుడుగా, వారిని విద్యా వంతుల్ని చేసే వ్యవస్థగా అశేష ప్రజానీకాన్ని సోషలిజంవైపు నడిపించే వ్యవస్థగా శ్రామిక వర్గ నాయకుడిగా శ్రామికుల సామాజిక జీవనాన్ని బూర్జువా వర్గం సహాయం లేకుండానే నడిపించగల వ్యవస్థగా మారుతుంది.

రాజ్యాధికారం శ్రామిక వర్గం మొత్తానికి లభిస్తుందా? లేక ఆ పార్టీకి మాత్రమే లభిస్తుందా? అన్న విషయంలో కొంత అస్పష్టతలేకపోలేదు. రాజ్యమెప్పుడూ అంతం అవుతుందన్న విషయం కూడా లెనిన్ ఇదమిద్ధంగా తేల్చి చెప్పలేదు. 1918లో తనకు తానే ఈ ప్రశ్న వేసుకుని ఇలా సమాధానం చెప్పారు.

We shall have managed to convene more than two congresses; before the time comes to say see; how our state is withering away. It is too early for that. To proclaim the withering away of the state prematurely would distort the historical perspective.

కాని రష్యాలో కార్మిక వర్గ నియంతృత్వ పార్టీ నియంతృత్వంగా మారిపోయింది. దీనికి కారణాలు మూడు. ఒకటి: పార్టీ చేతుల్లోనే అధికారం మొదటినుంచి ఉండటం, రెండు: ఉద్యోగి సౌమ్యం పెరిగి పోవటం, మూడు: వీటిని ఎదిరించగల శక్తి కార్మిక వర్గానికి లేకపోవటం. ఆయన బ్రతికున్న కాలంలోనే రష్యాలో ఉద్యోగి స్వామ్యం ఎంతగా బలిసిందంటే, ఆయన మాటల్లోనే If  we take that huge bureauratic machine, that gigantic heap, we must ask; who is directing whom? I doubt very much whether it can truthfully be said that the communists are di

recting that Pheap. To tell truth they are not directing, they are being directed. సోషలిస్టు విప్లవానంతరం రాజ్యం ఇలా తయారవుతుందని మార్క్స్ ఊహించి ఉండడు. సామ్రాజ్యవాదం, పార్టీ, విప్లవం, రాజ్యం మొదలైన అంశాలేగాక లెనిన్ గతితార్కికాన్ని, శ్రామిక వర్గ నియంతృత్వాన్ని, జాతుల సమస్యని మరెన్నో ఇతర అంశాల ను స్పృశించి మార్క్సిస్టు దృక్పథంతో సూత్రీకరణలు చేశారు. ఆ క్రమంలో మార్క్సిస్టు తత్వ శాస్త్రాన్ని ఆచరణలో కొత్త దారులు తొక్కించి సాంప్రదాయిక మార్క్సిజానికి భిన్నమైన తనవైన సిద్ధాంతాలు ప్రకటించారు. ఈ సిద్ధాంతాల సమాహారాన్నే మనం లెని నిజంగా పేర్కొంటాం. ఆధునిక కాలంలో మార్క్సిజం, మార్క్సిజం - లెనినిజంగా చలామణి అవుతున్న విషయం అందరికీ విది తమే.

**12.11 ట్రాట్స్కీ:**

మార్క్సిస్టు దృక్పథంలో లియోన్ ట్రాట్స్కీ ప్రతిపాదించింది శాశ్వత విప్లవం (Permanent Revolution) అనే సిద్ధాంతమే. 1879లో ఒక ధనికయూదు కుటుంబంలో జన్మించారు. ట్రాట్స్కీ విప్లవభావలన్నా జర్నలిజమన్నా అమిత ప్రీతి. ఇస్క్రా గ్రూపులో లెనిన్‌తో కలసి చాలాకాలం పనిచేశాడు కాని1903 నుంచి లెనిన్ కి వ్యతిరేకంగా మారారు. 1904 తర్వాత మె న్షివిక్కులతో గాని బోల్షివిక్కులతో గాని సంబంధం పెట్టుకోకుండా స్వతంత్రంగా జీవించారు. శ్రామికవర్గ చైతన్యంలో ట్రాట్స్కీ కి గల అపరిమిత విశ్వాసం లెనిన్ ప్రతిపాదించిన సంకుచితమైన పార్టీ వ్యవస్థను నిరాకరించేందుకు నిజానికి మెన్షివిక్కుల్నే మి ంచిపోయాడు ట్రాట్స్కీ. తన రిపోర్ట్ ఆఫ్ ది సైబీరియన్ డెలిగేషన్ ఆన్ ది సెకండ్ కాంగ్రెస్' లో ట్రాట్స్కీ లెనిన్‌ను విమర్శిస్తూ తనకున్న అపరిమితమైన తెలివి తేటలతో పార్టీని అస్తవ్యస్తంగా తయారు చేశాడని ఎద్దేవా చేశారు. ట్రాట్స్కీ ఉద్దేశంలో పార్టీ శ్రామికవర్గం నుండి రావాలి, సాధ్యమైనంత ఎక్కువ మంది శ్రామికులు అందులో సభ్యులై దాని పరిధిని విస్తృతం చేయాలి. బోల్షివిక్ పార్టీని నిశితంగా విమర్శించిన 1904 నాటి ఆయన కరపత్రం అవర్ పొలిటికల్ టాస్క్సులో లెనిన్ గురించి రాస్తూ ఆయన భావాలు రోజువారి ఆర్థిక విషయాలను (Economism) దాటిపోవటం లేదని విమర్శించారు. బోల్షివిక్కుల్ని, మెన్షివి క్కుల్ని కలిపి విమర్శిస్తూ ట్రాట్స్కీ -

If the economists have sought to feel from the enormity of their task by assigning themselves the humble role of matching at the tail of history, the ‘Politicists’ have resolved the problem by striking to transform history into their own tail అన్నాడు ట్రాట్స్కీ.

పార్టీలోని రెండు వర్గాలు (బోల్షివిక్కులు, మెన్షివిక్కులు) ఎలా ఉన్నాయంటే ఒక వర్గం తానే శ్రామిక వర్గాన్ని అనుకు ంటుందని, ఇక రెండో వర్గం శ్రామిక వర్గాన్ని విప్లవీకరించుకుంటున్న దాన్ని ట్రాట్స్కీ విమర్శించారు. కానీ సారాంశంలో దాని పరిణామాలను భవిష్యత్తులో అనుభవించవలసి ఉంటుందని, రాబోయే కాలంలో పార్టీ శ్రామిక వర్గంగా, కేంద్ర కమిటీయే పా ర్టీగా చివరకు ఎవరో ఒక నియంతే కేంద్ర కమిటీగా ప్రవర్తించటం సంభవిస్తుందని ట్రాట్స్కీ ముందే ఊహించారు. 1905 విప్ల వానంతరం ఈ భావాలను ట్రాట్స్కీ ఇంకా దృఢంగా విశ్వసించటం మొదలుపెట్టారు. 1917 వరకు పార్టీలోని రెండు గ్రూపుల మధ్య సయోధ్య కోసం పనిచేస్తూ ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బోల్షివిక్కుల్దే సరైన పంథా అని, వారు మాత్రమే తాను కలలు కన్న విప్లవాన్ని అవగాహన చేయగలరని భావించి వారికి దగ్గరయ్యారు. అక్టోబరు విప్లవానికి బ్లూప్రింట్, 1917 రూపొందించి తు.చ. తప్పకుండా దాన్ని నడిపించి దాని విజయానికి కారణమైనవాడు ట్రాట్స్కీయే.

పార్టీ నిర్మాణాన్ని గురించి ట్రాట్స్కీ భావాలు అంతా ప్రాముఖ్యమైనవేమీ కావు. కానీ కమ్యూనిస్టు సిద్ధాంత చరిత్రలో ఆయన ప్రాముఖ్యం రష్యన్ సమాజ విశ్లేషణను గూర్చిన భావాలలోను, ఆ సమాజంలో విప్లవ సానుకూల, ప్రతికూలతలను గూర్చి ఆయన చేసిన చర్చలలోను ఉంది.

**12.12 రష్యాలో సామాజిక ఆర్థిక పరిస్థితులు - ట్రాట్స్కీ భావాలు**

రష్యన్ యూదు ప్రవాసీ, జర్మన్ పార్టీలో వామపక్షీయుడు అయిన పార్వస్‌ను ట్రాట్స్కీ 1904లో మ్యూనిక్‌లో కలవటం ఆయన భావాలలో ఎంతో మార్పు కలగటానికి కారణంగా పేర్కొన్నారు. 1904లో ఇస్క్రాలో 'వార్ అండ్ పీస్' అనే మకుటంతో పార్వస్ ఎన్నోవ్యాసాలు ప్రచురించారు. మార్కెట్లకోసం, పారిశ్రామికోత్పత్తి కోసం జరిగే పెట్టుబడిదారీ దేశాల విస్తీర్ణదృష్ట్యా 'జాతి రాజ్యం' (Nation State) అర్థంలేని మాటగా తయారవుతుంది, అది పెట్టుబడిదారీ దేశాల మధ్య యూద్ధాలకు దారితీస్తుందని, ఈ యుద్ధాలలోకి రష్యా అనివార్యంగా లాగబడుతోందని, అయితే రష్యన్ సమాజం ఇంకా అభివృద్ధి చెందిన దృష్ట్యా అట్టి యుద్ధాల వల్ల ఆ సమాజం చిన్నాభిన్నమయ్యే ప్రమాదం ఉందని, అలాంటి పరిస్థితి విప్లవానికెంతో అనుకూలమైందని సిద్ధాంతీకరించారు. పార్వస్ తన వ్యాసాల్లో ఆయన మాటల్లోనే.

The world progress of the capitalist development brings about a political upheaval in Russia. In turn, this will effect political development in all capitalists countries. The Russian revolution will shake the political foundations of the capitalist world and the Russia proletariat will assume the role of the avant grade of the social revolution. పార్వస్ తనను సామాజిక విప్లవానికి చాలా దగ్గరగా లాగాడని శ్రామిక వర్గం అధికారం చేపట్టటమే తమ ధ్యేయంగా విప్లవాలు నిర్వహించే సమయం ఆసన్నమైందని తాను విశ్వసించటం ప్రారంభమైంది పార్వస్ వల్లనేనని ట్రాట్స్కీ చెప్పుకున్నారు. పార్వస్‌కు 'విప్లవ వ్యాపారి' (The Merchant of Revolutions) అనే పేరుంది. ఇది ఎంతటి సార్థక నామమో పై విషయం ద్వారా గమనించవచ్చు.

పార్వస్ భావాలను ట్రాట్స్కీ సమూలంగా గ్రహించి రష్యన్ సామాజికార్థిక రాజకీయ నేపథ్యానికి, 1905 విప్లవంనాటి తన అనుభవాలను జోడించి సమకాలిన రష్యాలో విప్లవ పరిస్థితిని గురించి విశ్లేషణాత్మకంగా సిద్ధాంతాలు ప్రతిపాదించారు. వీటిని రెండు భాగాలుగా విభజించవచ్చు. ఒకటి: అసమాభివృద్ధి (Uneven Development) కి సంబంధించిన సామాజికార్థిక విశ్లేషణ, రెండు: అలాంటి అసమాభివృద్ధిని తొలగించటానికి అవసరమైన 'శాశ్వత విప్లవం' (Theory of permanent revolution) అనే సిద్ధాంతం. ఈ రెండూ కలసిన ట్రాట్స్కీ సిద్ధాంతం కార్లడషర్ మాటల్లో .....The most radical restatement, if not revisionism, of the prognosis of socialist revolution undertaken since Marx Communist Manifesto.

రష్యన్ సామాజిక వ్యవస్థను విశ్లేషిస్తూ ట్రాట్స్కీ రష్యా ఆదిమసమాజ లక్షణాలు కలిగి మందకొడితనాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. ఇప్పటి వరకు అది నిర్దిష్టమైన లక్షణాలు కలిగి నిరంతరమూ బాహ్య సమాజాల ప్రభావాల ఒత్తిడులకు లోనై మాత్రమే బ్రతుకుతున్నదని, రష్యాతన మిగులు ఉత్పత్తిని తానే తింటూ పోలెండ్, స్వీడన్, లిథువేనియాలకన్నా వెనుకబడి ఉన్నదా అన్నట్టు కనుబడుతున్నదని ట్రాట్స్కీ పేర్కొన్నారు. రష్యాలో ఏ మాత్రం పారిశ్రామికాభివృద్ధి జరిగిన అది ప్రభుత్వం దయాదాక్షిణ్యాలతో రష్యన్ సమాజంలో కృత్రిమంగా అతికించబడ్డదే (Grafting) గానీ, సహజంగా జరగలేదని అన్నాడు టాట్రస్కీ.అది

కూడా ఇతరదేశాలతో పెట్టుబడిదారీ వర్గాల నుండి అరువుతెచ్చుకున్నదే, కృత్రిమమైనదే. కృత్రిమ పారిశ్రామికీకరణం ఎంత బలీయమైనదంటే రష్యా సమాజంగా పారిశ్రామిక సమాజంగా మారి అభివృద్ధి చెందకుండానే శ్రామికవర్గానికి పుట్టుకనిచ్చింది . ఈ విధంగా రష్యా పెట్టుబడిదారీ దశను చేరకుండానే సోషలిస్టు విప్లవం రావచ్చు. కాని పరిస్థితి ఎంత విచిత్రమైనది అంటే రష్యాలో రాచరికం ఉంది, దాని చెంతనే రైతాంగం ఉంది దానిదాపునే ప్రగతిశీలమైన కార్మికవర్గము ఉంది. ఈ పాతకొత్తల కలగాపులగంలో రాజకీయ అస్థిరతను సృష్టించి విప్లవానికి సమాజాన్ని సానుకూల పర్చగలిగే మధ్య తరగతి రష్యాలో లేకపోయింది.

ఇంత అభివృద్ధి జరిగినా నిరపేక్ష రాజ్య వ్యవస్థ (Absolute State) ఇంకా నిలిచి ఉన్నందుకు విస్మయాన్ని ప్రకటిస్తూ, ఈ పరిస్థితి ఉదారవాదులు భావిస్తున్నట్టు విప్లవానికి ప్రతికూలం కాకపోగా విప్లవమే ఏకైక మార్గంగా భావించే స్థితికి రష్యాని చేర్చిందని, సాధారణంగా రావటానికి వీలులేని విప్లవాన్ని నిరపేక్ష రాజ్యాధికారంగా తనకు, ప్రజలకి మధ్య పూడ్చ వీలులేని అగాధాన్ని సృష్టించి త్వరితం చేస్తుందన్నదాన్ని ట్రాట్స్కీ సిద్ధాంతీకరించారు.

**12.3 ట్రాట్స్కీ - శాశ్వత విప్లవ సిద్ధాంతం**

అటు తర్వాత ఆయన ప్రతిపాదించిన "శాశ్వత విప్లవం" అనే సిద్ధాంతం ఈ విశ్లేషణనుండి జనించిందే. రష్యాలో కార్మిక వర్గానికి ప్రముఖమైన స్థానముంది. ఇది సంఖ్యను బట్టిగాక రష్యన్ సమాజంలో దాని స్థానాన్ని బట్టి మాత్రమే. పెద్దపెద్ద పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు (కొద్దిమందే అయినా) కుటీర పరిశ్రమల్లో పనిచేసేవారికి తేడా ఉంది. రష్యన్ పారిశ్రామిక వ్యవస్థ భారీ శ్రామిక వ్యవస్థేకాని వేరుకాదు. బూర్జువ సాంస్కృతిక పంకిలంలో కూరుకుపోయిన పశ్చిమ దేశాల పారిశ్రామిక సమాజాలవలె కాక రష్యన్ సమాజం బాహ్య పరిస్థితులకు తెరిచి ఉంచబడింది. రష్యా శ్రామిక వర్గం పరిశ్రమలను కుంటుపడగొట్టి పశ్చిమ దేశాలలోవలె పట్టణ ప్రాంతాలను కంట్రోల్ చేయగలదు. కాబట్టి శ్రామిక వర్గం ఆర్థికంగా వెనుకబడ్డ రష్యాలాంటి దేశాలలో పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాల శ్రామిక వర్గంకన్నా త్వరితంగా విప్లవాలను సాధించగలదని ట్రాట్స్కీ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన మూడు ముఖ్యాంశాలు రష్యాలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అవి: 1) ఆర్థికంగా వెనుకబడిన పెట్టుబడిదారీ వ్యవస్థ, 2) రాజకీయంగా ప్రాధాన్యతలేని పెట్టుబడిదారీ బూర్జువా వర్గం, 3) విప్లవ భావాలు గల శక్తివంతమైన కార్మిక వర్గం. కార్లకౌట్స్కీని ఉటంకిస్తూ రష్యా భవితవ్యం దేశంలో ఉన్న ఒకేఒక బలీయమైన వర్గం చేతుల్లో ఉందని అది శ్రామిక వర్గమేనని ట్రాట్స్కీ అన్నారు. రాజకీయాధికారం చేపట్టటానికి శ్రామిక వర్గ చైతన్యం ఒక మేరకు అవసరమే కాని శ్రామిక వర్గం మెజారిటీ ప్రజకానవసరంలేదు. దృఢ నిశ్చయంతో పనిచేయగల మైనారిటీ అయినా ఆ పనిచేయగలదు. ఇందుకు రైతాంగ సహకారం తప్పనిసరి. వారి సమస్యలు కూడా విప్లవాత్మకంగా మాత్రమే సాధించబడతాయని వారు గుర్తిస్తారు. కాని నాయకత్వం తప్పనిసరిగా కార్మిక వర్గం చేతుల్లోనే ఉండాలి. భూమి పంపకంతో రైతాంగంలో అనేక వర్గాలేర్పడతాయి కాబట్టి కార్మిక వర్గం తప్పనిసరి. సోషలిస్టు పద్ధతులనే అనుసరించాలి. శ్రామిక వర్గ ప్రభుత్వం మరెన్నో విప్లవాత్మకమైన మార్పులు సామ్యవాద పద్ధతుల్లో తీసుకురావటం అనివార్యమవుతుంది. కాబట్టి అది ప్రజాస్వామిక విప్లవం (Democratic Revolution) కాదు. ప్రజాస్వామిక విప్లవంలో ఒకరకంకూడా కాదు. శ్రామిక వర్గం ప్రజాస్వామిక విప్లవాన్ని అధిగమించకుండా 'శ్రావిక వర్గ నియంతృత్వ ప్రజాస్వామ్యాన్ని' (Democracy of the proleterian Dictatorship) రక్షించుకోలేదు.

ఈ విషయంలో భ్రమలకు తావులేదు. అలాంటి భ్రమలు ప్రమాదభరితమైనవిగా పరిణమిస్తాయి కూడా. అలాంటి భ్రమలు విప్లవాన్ని 'సోషల్ డెమొక్రసీ' గా దిగజార్చుతాయని ట్రాట్స్కీ అన్నారు. ఇదే ఆయన ఉద్దేశంలో పరిపూర్ణమైన విప్లవం ఆయన

మాటల్లోనే........ the idea of uninterupted revolution ... an idea which connected the liquidation of absolution and feudalism with a socialist revolution. ఈవిప్లవసాధనకు ఆంతరంగికంగా ఏవైనా తీవ్రమైన వ్యతిరేకత పొడచూపినట్లయితే దానిని అణచివే యడానికి బయటనుంచి సహాయం కావాలసి ఉంటుంది. అలాంటి సహాయం లేకుండా శ్రామికవర్గ నియంతృత్వం మనగలగ టం అనుమానాస్పదమేనన్నాడు టాట్రోస్కీ. ఆయన మాటల్లోనే -

Without direct state support of the European Protetariat the working class of Russia cannot remain in power and convert its temporary domination into a lasting socialist dictatorship. అక్టోబర్ విప్లవనంతరం బోల్షివిక్ పార్టీకి లభించింది ఇదే.

లెనిన్ తర్వాత మార్క్సిజాన్ని రష్యన్ పరిస్థితులకు అన్వయించి అంతే చేవగల నూతన సిద్ధాంత ప్రతిపాదనలను ఆవి ష్కరించారు ట్రాట్స్కీ. లెనిన్ తర్వాత సోవియట్ నాయకత్వాన్ని చేపట్టగల అర్హతను సంపాదించిన కొద్దిమందిలో ట్రాట్స్కీ మొదటి వరుసలోవాడే. కానీ చరిత్ర మరోలా శాసించింది. స్టాలిన్ విధానాలను వ్యతిరేకిస్తూ వచ్చినందువల్ల 1927లో పార్టీ నుండి, 1928లో మాస్కో నుండి, 1929లో రష్యానుండి బహిష్కరించబడ్డారు.

**12.14 స్టాలినిజం**

1924 జనవరిలో లెనిన్ మరణానంతరం స్టాలిన్ సోవియట్ అధినేత అయ్యారు. సోవియట్ సోషలిస్టు వ్యవస్థ నిర్మా ణ క్రమంలో స్టాలిన్ నిర్వహించిన పాత్ర అత్యంత కీలకమైనది, వివాదాస్పదమైనదిగా పేర్కొంటారు. ఆయన ప్రతిపాదించి, ఆ చరించిన విధానాలపైననే సోవియట్ యూనియన్ ప్రపంచంలోనే బలమైన పారిశ్రామిక, మిలటరీ శక్తిగా రూపొందించింది. జా తీయతాభావానికి, కమ్యూనిజాన్ని జోడించి ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిని సాధించిన బడుగుదేశంగా, వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవించే ప్రపంచంలోని ఎన్నో బడుగు దేశాలకు సోవియట్ యూనియన్ ఆదర్శప్రాయమైన నమూనాగా రూపొందిం చటానికి స్టాలిన్ జరిపిన కృషి అపురూపమైనట్టిది. అయితే అందుకు ఆయన అనుసరించిన పద్ధతులు, విధానాలు ఎన్నో విమ ర్శలకు గురయ్యాయి. తన పదవిని నిలుపుకోవటం కోసం పార్టీలో తనను వ్యతిరేకించిన వారందరినీ నిర్దాక్షిణ్యంగా అణిచివేసి నవాడుగా, వ్యక్తి పూజకు అంకురార్పణ చేసినవాడుగా, ఆయన రష్యాలోను, రష్యా బయట ఇంకా ఇప్పటికీ విమర్శింపబడు తూనే ఉన్నారు. ఆయన విధానాలవల్ల సోవియట్ ప్రజానీకమూ పార్టీలోని అనేకమంది కార్యకర్తలే ఎన్నో కష్టాలపాలైయ్యారని పశ్చిమ దేశాల కమ్యూనిస్టులు ఇప్పటికీ చెబుతారు. స్టాలిన్ వేధింపులకు గురైన పార్టీ బాధ్యుల్ని గురించి పేర్కొంటూ 'స్టాలిన్: ఎ పొలిటికల్ బయోగ్రఫీ' అనే తన గ్రంథంలో కార్లడషర్ ఇలా పేర్కొన్నారు.

Among the men in the dock at the trials where all the members of Lenin's Politburo, except Stalin himself and Trotsky, who, however, though absent was the chief defendent. Among them, moreover, where one Ex-Premier, several Vice-Premiers, two Ex-Chiefs of the Communist international, the Chief of the Trade Union (Tomsky, who committed suicide before the trail). The Chief of the General Staff, the Chief Political Commissioner of the army, the Supreme Commanders of all the important military districts, nearly all Soviet

Ambassadors in Europe and Asia, and last but not the least, the two chiefs of the political police.

అధికారంలోనికి రాగానే ఆయన సోవియట్ యూనియన్‌ను ఎలాగైనా ప్రపంచంలోనే అద్వితీయ శక్తిగా రూపొందించాలనే ధ్యేయాన్ని ప్రకటించారు. దీనికి ఆయన పార్టీని, రైతాంగాన్ని, బోల్షివిక్ అంతర్జాతీయ దృక్పథాన్ని కూడా పణంగా పెట్టటానికి వెనుకాడినట్లు కనిపించదు. ఆర్థికాభివృద్ధిని గురించిన భవిష్య ప్రణాళికకు సంబంధించి పార్టీలో విభేదాలు తీవ్రమైన 1925 - 30 ల మధ్య పార్టీ, ఆర్థిక వ్యవస్థ రెండూ కూడా తీవ్రమైన ఒడిదుడుకులకు లోనయ్యాయి. సోవియట్ ప్రజానీకము (ముఖ్యంగా రైతాంగం) పార్టీ సభ్యులు తీవ్రమైన మనస్తాపానికీ, కష్టనష్టాలకు గురయ్యారు. పార్టీలోని విభేదాలను ఆయన వర్గ పోరాటంగా పేర్కొన్నారు. అలాంటి అస్త వ్యస్త పరిస్థితుల్లోనుండే స్టాలిన్ తిరుగులేని నాయకుడిగా బయల్పడ్డాడు. తన విధానాలన్నీ అమలు పరచటానికి అడ్డేమీలేకుండా పోయింది.

వ్యవసాయ భూముల్ని సమిష్ట వ్యవసాయ క్షేత్రాలుగా మార్చి, ప్రణాళికా క్షేత్రాలుగా మార్చి ప్రణాళికా బద్ధమైన భారీ పారిశ్రామికీ కరణకు రంగాన్ని సిద్ధంచేశారు. దీన్ని 'పైనుండి విప్లవం' (Revolution from above) అని వర్ణించాడు స్టాలిన్ . సోవియట్ యూనియన్ అమెరికాతో సమానమైన అద్వితీయ పారిశ్రామిక శక్తిగా రూపొందిన తీరు గమనిస్తే అందుకు సోవియట్లు స్టాలిన్ కాలంలో చెల్లించిన మూల్యమే కారణమేమోననిపించక మానదు.

తానూహించిన రీతిలో సోవియట్ సమాజాన్ని తీర్చి దిద్దటానికి అనువుగా మార్క్సిజాన్ని అన్వయించుకొని తనవైన సిద్ధాంతాలను స్టాలిన్ ప్రతిపాదించారు. సామ్రాజ్యవాద సిద్ధాంతం, పార్టీ సిద్ధాంతం, రాజ్య సిద్ధాంతం, వ్యూహాలు - ఎత్తుగడలు, విప్లవ పంథా మొదలైన లెనినిస్టు సిద్ధాంతాలతో కలిసి అవి మార్క్సిజం - లెనినిజంలోని భాగమేనని సబైన్ ఉద్దేశం.

సబైన్ పేర్కొన్నట్లు -

with the concept of the party and of imperialist capitalism, the theory of communism as a logical structure was complete. Yet it lacked what proved to be its main driving force as a political system. This was the concept of socialism in one country added by Stalin and his sole venture into theory.

మార్క్సిస్టు సిద్ధాంతకర్తగా ఆయన ప్రతిపాదించిన సమగ్రమైన సిద్ధాంతం 'ఒక్క దేశంలో సోషలిజం' (Socialism in one Country) ఒక్కటే అయినా, భాషా శాస్త్రంపై మార్క్సిస్టుగా ఆయన చేసిన వ్యాఖ్యాలు కూడా పరిశీలించదగ్గవే.

**12.15 ఒక్క దేశంలో సోషలిజం**

మార్క్సిజం అంతర్జాతీయ వాదం. అది ప్రపంచ కార్మిక వర్గాన్ని ఉద్దేశించి ప్రతిపాదించబడింది. ఏదో ఒక దేశంలో సోషలిస్టు విప్లవం జరిగి సమసమాజం ఏర్పడే అవకాశాన్ని గురించి సాంప్రదాయిక మార్క్సిజం ఎక్కడా పేర్కొనలేదు. ముఖ్యంగా వెనుకబడిన వ్యవసాయిక సమాజాల్లో విప్లవం వస్తుందని, సోషలిస్టుల సమాజం ఏర్పడుతుందని అది భావించదు. స్టాలిన్ ప్రతిపాదించిన 'ఒక్క దేశంలో కమ్యూనిజం' అనే సిద్ధాంతం సాంప్రదాయిక మార్క్సిజానికి కొత్తదే. 1917కు పూర్వం ఎప్పుడో ప్రవాసంలో ఉండగా ట్రాట్స్కీ ప్రతిపాదించి వదిలేసిన ఈ సిద్ధాంతానే స్టాలిన్ ట్రాట్స్కీకి వ్యతిరేకంగా 1924 తర్వాత పూర్తి వివరణలతో ప్రతిపాదించారు. లెనిన్ కూడా దాన్ని గురించి ప్రసావించిన ఆయన దానికంతగా ప్రాముఖ్యం ఇవ్వలేదు. ఒక బుకారిన్

మాత్రమే తుదివరకూ దానిలో విశ్వాసం ప్రదర్శించారు. 1924 వరకు స్టాలిన్‌కు కూడా అందులో విశ్వాసం లేదు. తాను రాసిన పుస్తకం లెనినిజం లో ఒక్క దేశంలో కమ్యునిజాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఏమన్నాడో గమనించాలి.

Overthrowing the power of the bourgoisie and establishing the power of the proletariat in one country does not yet ensure the complete victory of socialism. The principal task of socialism – the organisation of socialist production has still to be fulfiled. Can this task be fulfil can the final victory of socialism be achieved in one country without the joint efforts of the proletarians in several advanced countries? No, it can't.

కానీ 1924 తర్వాత 'ఒక్క దేశంలో కమ్యూనిజం విజయవంతం కాగలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు. ట్రాట్స్కీ తన 'శాశ్వత విప్లవ' సిద్ధాంతంలో రష్యాలో సోషలిజం సాధ్యం కాదన్న నిరాశాభావాన్ని వెలిబుచ్చటాన్ని 'అదోక రకమైన మెన్షివిజం' గా స్టాలిన్ హేళన చేశారు. రష్యాలో సోషలిజం సాధించే అవకాశం ఉందని అందుకు ఇతర దేశాలలోని కార్మిక వర్గపు మద్దతు నిజానికి అవసరమేనని స్టాలిన్ భావించారు. అలాంటి మద్దతు లభించకపోయినా రష్యాలో సోషలిజాన్ని స్థాపించవచ్చు. గానీ దాన్ని సంపూర్ణంగా సాధించలేమని అది తిరిగి బూర్జువా సమాజంగా మారే అవకాశాలు ఉండవచ్చని స్టాలిన్ పేర్కొన్నారు. 'ఒక్క దేశంలో కమ్యూనిజం' నిజానికి లెనిన్ సిద్ధాంతమేనన్నాడు స్టాలిన్. బలవంతపు సమిష్టి వ్యవసాయ క్షేత్రాల వ్యవస్థీకరణ, తద్వారా భారీ పరిశ్రమాభివృద్ధి సాధించి రష్యాను బలవత్తరమైన దేశంగా మార్చాలన్న ఏకైక లక్ష్యం తప్ప 'ఒక్క దేశంలో కమ్యూనిజం' సిద్ధాంతానికి గతితార్కిక చారిత్రక భౌతిక వాదపు వాసనాలేవీ లేవు. సమకాలీన ప్రపంచం చరిత్రలో అతిస్వల్ప వ్యవధిలో అమోఘమైన ఫలితాలిచ్చిన ఇంతటి అసమానమైన విధానాన్ని ఏ ప్రభుత్వము ఊహించి ఎరుగదు. కేవలం 10 సంవత్సరాలకాలంలో రష్యన్ మిలటరీ రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మన్ దాడిని తిప్పి కొట్టి అసమానమైన ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనిక శక్తిగా రూపొందింది. అసమానమైన పారిశ్రామికీకరణను సాధించింది. ఈ అభివృద్ధినంతటిని సాధించేందుకు అనుగుణమైన స్థిరమైన రాజకీయ వ్యవస్థను దానిని శక్తివంతంగా నిర్వహించగల పార్టీని రూపొందించింది నిరక్షరాస్యతలో కొట్టుమిట్టాడే రైతాంగాన్ని అక్షరాస్యుల్ని చేసి పారిశ్రామిక రంగానికి అవసరమైన సాంకేతికంగా బలమైన పారిశ్రామిక శక్తిని సృష్టించింది. భారీ పరిశ్రమలను నడిపించగల ఇంజనీర్లను, సాంకేతిక నిపుణులను, మేజర్లను, శాస్త్రజ్ఞులను, అతి కొద్ది కాలంలోనే తయారు చేయగలిగింది. దీనినే స్టాలిన్ పైనుండి మోపబడ్డ విప్లవం (Revolution from above) గా వర్ణించారు. రెండు శతాబ్దాలకు పైగా అష్టకష్టాలు పడి ఇంగ్లాండ్ సాధించిన పారిశ్రామికాభివృద్ధిని రష్యా రెండు దశాబ్దాలలో సాధించింది. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన పెట్టుబడిని సమకూర్చుకోవటం కోసం ఇంగ్లాండ్ రెండు దశాబ్దాలు అనుభవించిన కష్టనష్టాల్ని రష్యన్ ప్రజానీకం రెండు దశాబ్దాల్లోనే అనుభవించవలసి వచ్చింది.

**పెట్టుబడి ఆవిర్భవాన్ని, సంచయాన్ని గురించి పేర్కొంటూ మార్క్స్**

Capital comes into the world soiled with mire from top to toe, and oozing blood from every pore, అన్నాడు.

అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాలకు దీటుగా భారీ పారిశ్రామికాభివృద్ధిని సాధించటానికి రష్యా ధారపోసింది రక్తము, కన్నీళ్ళే. దీన్ని 'ఒక్క దేశంలో సోషలిజం' అనే మొండి సిద్ధాంతంతో నిర్దాక్షిణ్యంగా సాధించినవాడు స్టాలిన్. దీని ఫలితంగా రష్యాలలో ఏర్పడింది సోషలిస్టు సమాజమా లేక జాతి రాజ్యమా? అనే అనుమానాలు కలగడం సహజమే. రాజ్యమే ఉత్పత్తి శక్తుల

యజమాని అన్నంతవరకు రష్యా సోషలిస్టు సమాజమే. కానీ ఉత్పత్తి శక్తులను జాతీయం చేయటం (Nationalisation) సోషలిజం అవుతుందా? సబైన్ ఈ విషయాన్నే ప్రస్తావించి -The Concept of National State, which is also socialist, was from the stand point of marxism philosophy, a logical monostrosity ... అన్నారు.

మార్క్స్, ఆయన అనుయాయులు జాతీయతా భావాన్ని భూస్వామ్య వ్యవస్థ అవశేషమని, దేశభక్తి అని భావాన్ని బూర్జువా వర్గాలు శ్రామికుల్ని దోచుకోవటానికి ప్రచారంచేసే తప్పుడు చైతన్యంలో భాగమేనని భావిస్తారు. 'కమ్యూనిస్టు మేనిఫెస్టో' లో మార్క్స్ The Workig men have no Country అని ప్రకటించారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని కమ్యూనిస్టు రాజకీయ సిద్ధాంతంపై స్టాలిన్ ప్రతిపాదించిన 'ఒక్క దేశంలో కమ్యూనిజం' ప్రభావం ఎట్టిదో బేరీజు వేయవలసి ఉంటుంది . ఐతే మనుషులు తమ చరిత్రను నిర్మించుకుంటారు. కానీ దాన్ని వారు తమ ఇష్టానుసారం నిర్మించుకోవీలులేదు వారు నివసిస్తున్న పరిస్థితులను బట్టి వారి గతానుభవాన్ని బట్టి మాత్రమే వారు దాన్ని నిర్మించుకోగలరు అన్న మార్క్స్ తాత్విక సూత్రాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని మాత్రమే సోషలిస్టు రష్యా చరిత్రను దాని నిర్మాణతని బేరీజు వేయవలసి ఉంటుంది.

స్టాలినిస్టు రష్యాలో జరిగిన దురంతాలపై ఆయన మరణానంతరం రేగిన దుమారం అంతా ఇంతాకాదు. కృశ్చేవ్ కాలంనుండి ఇప్పటివరకు 'డి స్టాలినైజేషన్' పేరుతో ప్రక్షాళన కార్యక్రమం జరుగుతూనే ఉంది. స్టాలిన్ కాలంలో రష్యా ఉక్కు పిడికిలో ఉక్కిరిబిక్కిరి అయిన మాట వాస్తవమే. కానీ రెండవ ప్రపంచ యుద్ధానంతరం రష్యా అగ్రరాజ్యంగా ముందుకు రావటానికి కారణం స్టాలిన్ కాలంలో దృఢంగా నిర్మించబడ్డ ఆర్థిక పునాదేనన్న విషయం ఎవరూ కాదనలేనిది.

**12.16 చదువదగిన పుస్తకాలు**

1. జి.హెచ్. సబైన్ మరియు టి.యల్.థార్సన్ : ఎ హిస్టరీ ఆఫ్ పొలిటికల్ థీయరీ

2. డేవిడ్ మెక్ లెల్లాన్ :మార్క్సిజం ఆఫ్టర్ మార్క్స్

3. శాంటియాగ్ కారిలో :యూరో కమ్యూనిజం అండ్ ది స్టేట్

4. అవివేరి :వెరైటీస్ ఆఫ్ మార్క్సిజం

**12.17 నమూనా పరీక్షా ప్రశ్నలు**

1. మార్క్సియన్ కమ్యూనిజంలోని అస్పష్టతలను పరిశీలింపుము

2. మార్క్స్ భావాలను లెనిన్ ఏ విధంగా అన్వయించాడో వివరింపుము

3. మావోయిజాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలింపుము.